ॐ

THE

YAJURVEDA BHASHYAM

With

MAHARSHI DAYANANDA SARASWATHI'S COMMENTARY

VOLUME - 5

(23-30 Chapters)

Translated in English by : **DEVI CHAND M.A.**

Translated in to Telugu

By

BRAHMASRI **PANDITA LOKA MALAHARI**

SIDDHANTACHARYA

Editor

Acharya Dr. MARRI KRISHNA REDDY, M.A; M.Ed, Ph.D

Vaidika Sahitya Prachara Samithi, Hyderabad - 60.

2007

ఓ3మ్

పరమహంసపరివ్రాజకాచార్యేణ

శ్రీమన్మహర్షిదయానందసరస్వతీస్వామినా నిర్మితమ్

యజుర్వేద భాష్యమ్

(సంస్కృతభాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితం)

పంచమ సంపుటము

(23-30 అధ్యాయములు)

అనువాదకర్త

'చతుర్వేదభాష్యానువాదభాస్కర' - శతాధికగ్రంథకర్త

బ్రహ్మశ్రీ పండిత లోక మలహరి సిద్ధాంతాచార్య

పరిష్కర్త - సంపాదకులు

సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద

ఆచార్య డా॥ మట్టి కృష్ణారెడ్డి M.A., M.Ed., Ph.D

వైదిక సాహిత్య ప్రచార సమితి, హైదరాబాద్-60

2007

"వైదిక సాహిత్య ప్రచారసమితి" ప్రచురణలు

సంపూర్ణ "యజుర్వేదభాష్యమ్"	:	6 సంపుటములు
ద్వితీయ ముద్రణ	:	శ్రీ వ్యయ పుష్యం, జనవరి - 2007.
ప్రతులు	:	1000
వెల	:	**రూ. 1800/- లు** మాత్రమే.(6 సంపుటములకు కలిపి) (పోస్టేజి అదనము)
సర్వస్వామ్యములు	:	అనువాదక సంపాదకులవి
డి.టి.పి.	:	**వి. రామలింగారెడ్డి (బాలు)**
ముద్రణ	:	**సాయిలిఖిత ప్రింటర్స్**, ఖైరతాబాద్, హైదరాబాదు. ఫోన్ : 98490 05182

ప్రతులకు :

1. **వైదికసాహిత్య ప్రచారసమితి,** 3-30; హనుమాన్ నగర్, ఆర్యసమాజం ఎదురువీధి, చైతన్యపురి క్రాస్‌రోడ్డు; దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 60. ఆం.ప్ర., ఫోన్ : 040 - 24051322, 9849583929

2. **దిల్‌సుఖ్‌నగర్ ఆర్యసమాజం,** బాదంకాంప్లెక్స్, చైతన్యపురి క్రాస్‌రోడ్డు; దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060, ఫోన్ : 9849468084, 9395376410

3. వేదగిరి, తూంపల్లి గ్రామం, కొందుర్గు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ : 9441200322, 9849583929

4. **భీమాస్ డీలక్స్ హోటల్,** 34-38, జి.కార్ స్ట్రీట్, రైల్వేస్టేషన్ ఎదురుగా, తిరుపతి. ఫోన్ : 0877-2225521

5. **విశాలాంధ్ర బుక్‌హౌస్** (అన్ని బ్రాంచిలలో) హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, కాకినాడ.

పంచమ సంపుటము

23-30 అధ్యాయములు

అధ్యాయసూచిక

1)	23 వ అధ్యాయము	-	1947 - 2026
2)	24 వ అధ్యాయము	-	2027 - 2078
3)	25 వ అధ్యాయము	-	2079 - 2148
4)	26 వ అధ్యాయము	-	2149 - 2182
5)	27 వ అధ్యాయము	-	2183 - 2234
6)	28 వ అధ్యాయము	-	2235 - 2304
7)	29 వ అధ్యాయము	-	2305 - 2383
8)	30 వ అధ్యాయము	-	2384 - 2423

అథత్రయోవింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే పఞ్చషష్టిర్మన్త్రాః సన్తీతి వేదితవ్యమ్

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్న ఆ సువ ॥య.30.3॥

౧౩౦౭. హిరణ్యగర్భేత్యస్య ప్రజాపతిరృషిః, పరమేశ్వరో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథేశ్వరః కిం కరోతీత్యాహ. ఈశ్వరుడేమి చేయుచున్న దిందు చెప్పబడినది.

౧౩౦౭ హిరణ్యగర్భః సమవర్త్తతాగ్రే భూతస్య జాతః పతిరేకఽ ఆసీత్ ।

స దాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ ॥౧॥

ప.వి:- హిరణ్యగర్భ ఇతి హిరణ్య+గర్భః, సమ్, అవర్త్తత, అగ్రే, భూతస్య, జాతః, పతిః, ఏకః, ఆసీత్, సః, దాధార, పృథివీమ్, ద్యామ్, ఉత, ఇమామ్, కస్మై, దేవాయ, హవిషా, విధేమ. ॥౧॥

పదార్థః :- (హిరణ్యగర్భః) హిరణ్యాని సూర్యాదీని జ్యోతింషి గర్భే యస్య కారణరూపస్య సః (సమ్) సమ్యక్ (అవర్త్తత) (అగ్రే) సృష్టేః ప్రాక్ (భూతస్య) ఉత్పన్నస్య కార్యరూపస్య (జాతః) ప్రాదుర్భూతః (పతిః) స్వామీ (ఏకః) అసహాయోఽద్వితీయేశ్వరః (ఆసీత్) (సః) (దాధార) ధృతవాన్ ధరతి ధరిష్యతి వా. అత్ర ''తుజాదీనా''మిత్యభ్యాసదైర్ఘ్యమ్. (పృథివీమ్) విస్తీర్ణాం భూమిమ్ (ద్యామ్) సూర్యాదికాం సృష్టిమ్ (ఉత) (ఇమామ్) ప్రత్యక్షామ్. (కస్మై) సుఖస్వరూపాయ (దేవాయ) సర్వసుఖప్రదాత్రే పరమాత్మనే (హవిషా) ఆత్మాది సర్వస్వదానేన (విధేమ) పరిచరేమ సేవేమహి. విధేమేతి పరిచరణకర్మా..నిఘం. 3.4.॥౧॥

అన్వయః :-హే మనుష్యాః! యో భూతస్య జగతోఽగ్రే హిరణ్యగర్భః సమవర్త్తతాఽస్యసర్వస్యైకో జాతఃపతిరాసీత్స ఇమాం పృథివీముత ద్యాం దాధార తస్మై కస్మై దేవాయ యథా వయం హవిషా విధేమ తథా యూయమపి విధత్త.॥౧॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యదా సృష్టిః ప్రలయం గత్వా ప్రకృతిస్థా భవతి పునరుత్పద్యతే. తస్యా అగ్రే య ఏకః పరమాత్మా జాగ్రన్ సన్ భవతి. తదానీం సర్వే జీవా మూర్ఛితా ఇవ భవంతి. స కల్పాంతే ప్రకాశరహితాం పృథివ్యాదిరూపాం ప్రకాశసహితాం సూర్యాదిలోకప్రభృతిం సృష్టిం విధాయ ధృత్వా సర్వేషాం కర్మానుకూలతయా జన్మాని దత్వా సర్వేషాం నిర్వాహాయ సర్వాన్పదార్థాన్ విధత్తే. స ఏవ సర్వై రుపాసనీయో దేవోఽస్తీతి వేద్యమ్. ॥౧॥

పదార్థము :- ఓ మానవులారా! ఎవడు (భూతస్య) ఉత్పన్నమైన కార్యరూప జగత్తును (అగ్రే) మొదట (హిరణ్యగర్భః) సూర్య చంద్ర తారలు మున్నగు జ్యోతులు గర్భరూపమున ఎవని లోపలనున్నవో, ఆ సూర్యుడు మున్నగు కారణరూప పదార్థములందు గర్భము వలె వ్యాపకుడు, స్తుతింపదగినవాడు (సమవర్తత) చక్కగా వర్తమానమైయున్న మరియు నీ సమస్త విశ్వమునకు (ఏకః) ఒక్కడే (జాతః) ప్రసిద్ధమైన (పతిః) పాలనమొనర్చువాడై (ఆసీత్) ఉండునో (సః) అట్టి (ఇమామ్) ఈ (పృథివీమ్) విస్తారముతో గూడిన పృథివి (ఉత) మరియు (ద్యామ్) సూర్యాది లోకములను రచించి దీనిని (దాధార) ముక్కాలములందును ధరించియున్నాడో, అట్టి (కస్మై) సుఖస్వరూపుడు (దేవాయ) సుఖములను ప్రసాదించు పరమాత్మకు మే మెట్లు (హవిషా) సర్వస్వము దానమొనర్చి యాతని (విధేమ) సేవాపరిచర్యలొనర్చు చున్నామో, మీరును అట్లే యొనర్చు చుండుడు. ॥౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. సృష్టి ప్రలయమును పొందినప్పుడు ప్రకృతియందుగలిసి స్థిరమై యుండును. మరల యుత్పన్నమగును. అంతకు పూర్వమే పరమాత్మ ఒక్కడే జాగరూకుడై యుండును. అప్పుడు జీవులన్నియును మూర్ఛవంటి స్థితిలో చేరియుండును. కల్పాంతమునందు ప్రకాశరహితమగు పృథివ్యాదుల సృష్టి, ప్రకాశయుక్త సూర్యాదిలోకముల సృష్టియొక్క విధానము మరియు సకల ప్రాణులకు కర్మాను సారము జన్మలనిచ్చును, వీని నిర్వాహకమునకై సకల పదార్థముల విధానము జరుగును. అట్టి పరమాత్మయే సర్వజనులకు ఉపాసనీయదేవుడై యున్నాడని తెలిసకొనవలయును. ॥౧॥

1. God is te Creator of the universe, its one Lord, the Sustainer of luminous objects like the sun. He was present before the creation of the world. He sustains this Earth and the sun in past, present and future. Let us worship with self dedication of our soul, Him, the Embodiment of happiness.

౧౩౦౮. ఉపయామగృహీత ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, పరమేశ్వరో దేవతా, నిచృదాకృతిశ్ఛందః, పంచమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నద్విషయమే.

౧౩౦౮ ఉపయామగృహీతోఽసి ప్రజాపతయే త్వా జుష్టం గృహ్ణామ్యేష తే యో
నిః సూర్యస్తే మహిమా యస్తేఽహన్త్సంవత్సరే మహిమా సమ్బభూవ

యస్తే వాయావన్తరిక్షే మహిమా సమ్బభూవ యస్తే దివి సూర్యే
మహిమా సమ్బభూవ తస్మై తే మహిమ్నే ప్రజాపతయే స్వాహా దేవేభ్యః॥౨॥

ప.వి:- ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, ప్రజాపతయ ఇతి ప్రజా + పతయే, త్వా, జుష్టమ్, గృహ్ణామి, ఏషః, తే, యోనిః సూర్యః తే, మహిమా, యః, తే, అహన్, సంవత్సరే, మహిమా, సమ్బభూ వేతి సమ్+బభూవ, యః, తే వాయౌ అన్తరిక్షే, మహిమా, సమ్బభూవేతి సమ్+బభూవ, యః, తే, దివి, సూర్యే, మహిమా, సమ్బభూవేతి సమ్+బభూవ, తస్మై, తే, మహిమ్నే, ప్రజాపతయ ఇతి ప్రజా+పతయే, స్వాహా, దేవేభ్యః॥౨॥

పదార్థః :-(ఉపయామగృహీతః) యో యామైర్యమసంబంధిభిః కర్మభిరుప సమీపే గృహీతః సాక్షాత్కృతః (అసి) (ప్రజాపతయే) ప్రజాపాలకాయ రాజ్ఞే (త్వా) త్వామ్ (జుష్టమ్) ప్రీతం సేవితం వా (గృహ్ణామి) (ఏషః) (తే) తవ (యోనిః) జగత్కారణం ప్రకృతిః (సూర్యః) సవితృమండలమ్ (తే) తవ (మహిమా) మహాత్మ్యమ్ (యః) (తే) తవ (అహన్) దినే (సంవత్సరే) వర్షే (మహిమా) (సంబభూవ) సంభూతోఽస్తి (యః) (తే) (వాయౌ) (అంతరిక్షే) (మహిమా) (సంబభూవ) (యః) (తే) (దివి) విద్యుతి సూర్యప్రకాశే వా (సూర్యే) (మహిమా) (సంబభూవ) (తస్మై) (తే) తుభ్యమ్ (మహిమ్నే) మహితో భావాయ (ప్రజాపతయే) ప్రజాపాలకాయ (స్వాహా) సద్విద్యాయుక్తా ప్రజ్ఞా (దేవేభ్యః) విద్వద్భ్యః.॥౨॥

అన్వయః :-హే భగవన్ జగదీశ్వర! యస్త్వముపయామగృహీతోఽసి, తం జుష్టం త్వా ప్రజాపతయేఽహం గృహ్ణామి. యస్య తే ఏష యోనిరస్తి, యస్తే సూర్యో మహిమా, యస్తే ఽహన్ సంవత్సరే మహిమా సంబభూవ. యస్తే వాయావంతరిక్షే మహిమా సంబభూవ, యస్తే దివి సూర్యే మహిమా సంబభూవ. తస్మై మహిమ్నే ప్రజాపతయే తే దేవేభ్యశ్చ స్వాహా సర్వైః సంగ్రాహ్యా.॥౨॥

భావార్థః :-హే మనుష్యాః! యస్య పరమేశ్వరస్యేదం సర్వం జగన్మహిమానం ప్రకాశయతి తస్యోపాసనాం విహాయాన్యస్య కస్యచిత్తస్య స్థానే చోపాసనా నైవ కార్యా. యః కశ్చిద్ బ్రూయాత్

పరమేశ్వరస్య సత్త్వే కిం ప్రమాణమితి తం ప్రతి యదిదం జగద్వర్తతే తత్సర్వం పరమేశ్వరం ప్రమాణయతీత్యుత్తరం దేయమ్.॥౨॥

పదార్థము :- భగవంతుడవగు ఓ జగదీశ్వరా! ఏ నీవు (ఉపయామగృహీతః) యమాది యోగాభ్యాస సంబంధ కర్మలచే సమీపమందే సాక్షాత్కరింపబడి, అనగా హృదయాకాశమున ప్రకటితమై (అసి) ఉన్నావో, అట్టి (జుష్టమ్) సేవించబడిన లేక ప్రసన్నమొనర్చబడిన (త్వా) నిన్ను (ప్రజాపతయే) ప్రజాపాలకుడగు రాజు యొక్క రక్షణకై నేను (గృహ్ణామి) గ్రహణమొనర్చు చున్నాను. ఏది (తే) నీయొక్క (ఏషః) ఈ (యోనిః) ప్రకృతి జగత్తునకు కారణమై యున్నదో, ఏది (తే) నీ యొక్క (సూర్యః) సూర్యమండలము (మహిమా) మహద్రూపము మరియు (యః) ఏది (తే) నీయొక్క (అహన్) దినము (సంవత్సరే) సంవత్సరమునందు నియమ బంధనముద్వారా (మహిమా) గొప్పదనము (సమ్బభూవ) సంభావితమైయున్నదో (యః) ఏది (తే) నీయొక్క (వాయౌ) వాయువు మరియు (అన్తరిక్షే) అంతరిక్షము నందు (మహిమా) గొప్పదనము (సమ్బభూవ) ప్రసిద్ధమైయున్నదో (యః) ఏది (తే) నీయొక్క (దివి) విద్యుత్తు, అనగా సూర్యాదుల ప్రకాశము మరియు (సూర్యే) సూర్యునియందు (మహిమా) మహత్త్వము (సమ్బభూవ) ప్రత్యక్షమైయున్నదో (తస్మై) అట్టి (మహిమ్నే, ప్రజాపతయే) ప్రజాపాలనరూప మహత్త్వమున (తే) నీకొరకు మరియు (దేవేభ్యః) విద్వాంసులకొరకు (స్వాహా) ఉత్తమ విద్యతో గూడిన బుద్ధి ఎల్లరును పొందుట యోగ్యమై యున్నది. ॥౨॥

భావార్థము :- మానవులారా! ఏ పరమేశ్వరుని మహిమను ఈ విశ్వమంతయును ప్రకాశ మొనర్చు చున్నదో, యా పరమేశ్వరుని ఉపాసనను వదలి యాతని స్థానమున ఇతరముల నుపాసించవలదు. పరమేశ్వరునియునికిని గూర్చి ప్రమాణమేమి? యని ఎవడైన ప్రశ్నించినచో, దానికి ఈ వర్తమానమై యున్న జగత్తే పరమేశ్వరుని యునికికి ప్రమాణ మని సమాధాన మీయవలయును. ॥౨॥

2. O God, Thou art realisable through yoga. I serve Thee and accept Thee as protector of the King who takes care of his subjects. This primordial mater and the sun testify to Thy Greatness. Thy Majesty is discernible in the day and year. The Majesty is seen in the wind and firmament. Thy majesty is traceable in the luminous sun. For all that, for Thy protecting greatness and for the learned persons, we always sing praises!.

౧౩౦౯. యః ప్రాణత ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, పరమేశ్వరో దేవతా, త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. వెండియు విషయ మదియే.

౧౩౦౯ యః ప్రాణతో నిమిషతో మహిత్వైకఽఇద్రాజా జగతో బభూవ। యఽ ఈశే ఽఅస్య ద్విపదశ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ॥౩॥

ప.వి:- యః, ప్రాణతః, నిమిషత ఇతి ని+మిషతః, మహిత్వేతి మహి+త్వా, ఏకః, ఇత్, రాజా, జగతః, బభూవ, యః, ఈశే, అస్య, ద్విపద ఇతి ద్వి+పదః, చతుష్పదః, చతుఃపద ఇతి చతుః+పదః, కస్మై, దేవాయ, హవిషా, విధేమ.॥3॥

పదార్థః :-(యః) పరమాత్మా (ప్రాణతః) ప్రాణినః (నిమిషతః) నేత్రాదినా చేష్టాం కుర్వతః (మహిత్వా) స్వమహిమ్నా (ఏకః) అద్వితీయోఽసహాయః (ఇత్) ఏవ (రాజా) అధిష్ఠాతా (జగతః) సంసారస్య (బభూవ) (యః) (ఈశే) ఈష్టే (అస్య) (ద్విపదః) మనుష్యాదేః (చతుష్పదః) గవాదేః (కస్మై) ఆనందరూపాయ (దేవాయ) కమనీయాయ (హవిషా) భక్తివిశేషేణ (విధేమ) పరిచరేమ. ॥3॥

అన్వయః-హే మనుష్యాః యథా వయం య ఏక ఇన్మహిత్వా నిమిషతః ప్రాణతో ద్విపదశ్చతుష్పదోఽస్య జగతో రాజా బభూవ, యోఽస్యేశే, తస్మై కస్మై దేవాయ హవిషా విధేమ, తథాఽస్య భక్తివిశేషో భవద్భిర్విధేయః. ॥3॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే మనుష్యాః! య ఏక ఏవ సర్వస్య జగతో మహారాజాధి రాజోఽఖిలజగన్నిర్మాతా సకలైశ్వర్యయుక్తో మహాత్మా న్యాయాధీశోఽస్తి తస్యైవోపాసనేన ధర్మార్థకామమోక్షఫలాని ప్రాప్య సర్వే భవంతః సంతుష్యంతు.॥3॥

పదార్థము :- ఓ మానవులారా! మే మెట్లు (యః) ఏ (ఏకః, ఇత్) ఒక్కడు మాత్రమే (మహిత్వా) తన మహిమతో (నిమిషతః) నేత్రాదులచే చేష్టల నొనర్చుచు (ప్రాణతః) ప్రాణిరూప (ద్విపదః) రెండు కాళ్లుగల మనుష్యాదులు మరియు (చతుష్పదః) నాల్గుకాళ్లుగల గోవులు మున్నగు పశుసంబంధమగు ఈ (జగతః) జగత్తు యొక్క (రాజా) అధిష్ఠాత (బభూవ) యగుచున్నాడో మరియు (యః) ఎవడు (అస్య) ఈ ప్రపంచమునకు (ఈశే) సర్వోపరిస్వామియైయున్నాడో, అట్టి (కస్మై) ఆనందస్వరూపుడును (దేవాయ) అతి మనోహరుడగు పరమేశ్వరుని (హవిషా) విశేషభక్తిభావముచే (విధేమ) సేవింతుమో అటులనే విశేషభక్తిభావముతో మీరును సేవించుడు. ॥3॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఈ జగత్తంతటికిని ఒక్కడే ఎవడు మహారాజాధిరాజా, సమస్త జగదుత్పాదకుడు,సకలైశ్వర్య యుక్తుడు, మహాత్ముడు, న్యాయాధీశుడునై యున్నాడో ఆతనినే యుపాసించి మీరెల్లరును ధర్మార్థ కామమోక్షముల ఫలములను పొంది సంతుష్టులగుడు. ॥3॥

3. God by His grandeur is the sole Ruler of the moving world that breathes and slumbers. He is the Sovereign Lord of these men and cattle. Let us worship with devotion, Him, the Embodiment of happiness.

౧౩౧౦. ఉపయామగృహీత ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, పరమేశ్వరో దేవతా. వికృతిశ్ఛందః, మధ్యమః స్వరః. పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౩౧౦ ఉపయామగృహీతో౽సి ప్రజాపతయే త్వా జుష్టం గృహ్ణామ్యేష తే యోని
శ్చన్ద్రమాస్తే మహిమా। యస్తే రాత్రౌ సంవత్సరే మహిమా సమ్బభూవ యస్తే
పృథివ్యామగ్నౌ మహిమా సమ్బభూవ యస్తే నక్షత్రేషు చన్ద్రమసి మహిమా
సమ్బభూవ తస్మై తే మహిమ్నే ప్రజాపతయే దేవేభ్యః స్వాహా॥౪॥

ప.విః- ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, ప్రజాపతయ ఇతి ప్రజా+పతయే, త్వా జుష్టమ్, గృహ్ణామి, ఏషః, తే, యోనిః, చన్ద్రమాః, తే, మహిమా, యః, తే, రాత్రౌ, సంవత్సరే, మహిమా, సమ్బభూవేతి సమ్+బభూవ, యః, తే, పృథివ్యామ్, అగ్నౌ, మహిమా, సమ్బభూవేతి సమ్+బభూవ, యః తే, నక్షత్రేషు, చన్ద్రమసి, మహిమా, సమ్బభూవేతి సమ్+బభూవ, తస్మై, తే, మహిమ్నే, ప్రజాపతయ ఇతి ప్రజా+పతయే, దేవేభ్యః, స్వాహా.॥౪॥

పదార్థః :-(ఉపయామగృహీతః) ఉపయామేన సత్కర్మణా యోగాభ్యాసేన గృహీతః స్వీకృతః (అసి) (ప్రజాపతయే) ప్రజాపాలకాయ (త్వా) త్వామ్ (జుష్టమ్) సేవితమ్ (గృహ్ణామి) (ఏషః)(తే) తవ సృష్టౌ (యోనిః) జలమ్. యోనిరిత్యుదకనా..నిఘం. ౧.౧౨. (చంద్రమాః) చంద్రలోకః (తే) తవ (మహిమా) (యః) (తే) తవ (రాత్రౌ) (సంవత్సరే) (మహిమా) సంబభూవ (యః) (తే) (పృథివ్యామ్) అంతరిక్షే భూమౌ వా (అగ్నౌ) విద్యుతి (మహిమా) (సంబభూవ) (యః) (తే) తవ (నక్షత్రేషు) కారణరూపేణ నాశరహితేషు లోకాంతరేషు. (చంద్రమసి) చంద్రలోకే (మహిమా) (సంబభూవ) (తస్మై) (తే) తవ (మహిమ్నే) ప్రజాపతయే (దేవేభ్యః) (స్వాహా) సత్యాచరణ యుక్తాక్రియయా.॥౪॥

అన్వయః :-హే జగదీశ్వర! యస్త్వముపయామగృహీతో౽సి,తం త్వా జుష్టం ప్రజాపతయే ౽హం గృహ్ణామి. యస్య తే సృష్టావేష యోనిర్జలం యస్య తే సృష్టౌ చంద్రమా మహిమా యస్య

తే యో రాత్రా సంవత్సరే మహిమా చ సంబభూవ, యస్తే సృష్టౌ పృథివ్యామగ్నౌ మహిమా సంబభూవ. యస్య తే సృష్టౌ యో నక్షత్రేషు చంద్రమసి చ మహిమా సంబభూవ, తస్య తే తస్మై మహిమ్నే ప్రజాపతయే దేవేభ్యశ్చ స్వాహాఽస్మాభి రనుష్ఠేయా.॥౪॥

భావార్థః:-హే మనుష్యాః! యస్య మహిమ్నా సామర్థ్యేన సర్వం జగద్విరాజతే యస్యానంతో మహిమాఽస్తి యస్య సిద్ధౌ రచనావిశిష్టం సర్వం జగద్దృష్టాంతమస్తి తమేవ సర్వే మనుష్యా ఉపాసీరన్.॥౪॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! (ఉపయామగృహీతః) సత్కార్మ అనగా యోగాభ్యాసము మున్నగు ఉత్తమ కర్మలచే ఏ నీవు స్వీకరించబడినవాడవై (అసి) ఉన్నావో, అట్టి (త్వాజుష్టమ్) సేవించబడిన నిన్ను (ప్రజాతయే) ప్రజాపాలకుడగు రాజు రక్షణకై నేను (గృహ్ణామి) గ్రహణమొనర్తును, అనగా మనస్సునందు స్థిరపరతును. ఏ (తే) నీయొక్క ప్రపంచములో (ఏషః) ఏ ఇట్టి (యోనిః) జలముగలదో (తే) నీ జగత్తునందు (చన్ద్రమాః) చంద్రలోకము (మహిమా) గొప్పతనము ఏ (తే) నీయొక్క (యః) ఏ (రాత్రా) రాత్రి (సంవత్సరే) సంవత్సరమునందు, అది (మహిమా) గొప్పదనము (సమ్బభూవ) సంభవ మైనది, అగును, అవగలదు (యః, తే) ఏ నీ సృష్టియందు (పృథివ్యామ్) అంతరిక్షము, భూమి, మరియు (అగ్నౌ) అగ్నియందు (మహిమా) గొప్పదనము (సమ్బభూవ) సంభవించినదో, సంభవించుచున్నదో, సంభవించునో మరియు ఏ (తే) నీసృష్టియందు (యః) ఏ(నక్షత్రేషు)కారణరూపముచే నశించని లోకలోకాంతరములందు మరియు (చన్ద్రమసి) చంద్రలోకమందు అది (మహిమా) మహత్వము (సమ్బభూవ) సంభవమైనది, అగుచున్నది, కాగలదు. అట్టి (తే) నీయొక్క (తస్మై) ఆ (మహిమ్నే) గొప్పతనము (ప్రజాపతయే) ప్రజాపాలకుడగు రాజు (దేవేభ్యః) విద్వాంసులకొరకు (స్వాహా) సత్యాచరణముతో గూడిన క్రియను మనమెల్లరమును అనుష్ఠించవలసి యుండను. ॥౪॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవని మహిమ, సామర్థ్యములచే విశ్వము విరాజిల్లు చున్నదో, ఎవని మహిమలు అనంతములో దానిని సిద్ధిపరచుటకై రచనాత్మకముగ పూర్ణమైయున్న ఈ విశ్వమే దృష్టాంతమై యున్నది. కావున నాతని యుపాసనయే ఎల్లరకును యోగ్యమై యున్నది. ॥౪॥

4. O God, Thou art realisable through yoga. I serve Thee and accept Thee as Protector of the king who takes care of his subjects. This water and moon testify to Thy greatness. Thy Mjesty is seen in the night and year. Thy majesty is found in the Erth and fire. Thy Majesty is discernible in the immortal worlds and the moon. For all tht, for Thy protecting greatness and for the learned persons, we always sing praises!.

౧౩౧౧. యుంజంతీత్యస్య ప్రజాపతిర్ఋషిః, పరమేశ్వరో దేవతా, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునరీశ్వరః కీదృశోఽస్తీత్యాహ. మరల నా యీశ్వరు డెటులున్నాడు?

౧౩౧౧ యుఞ్జన్తి బ్రధ్నమరుషం చరన్తం పరి తస్థుషః। రోచన్తే రోచనా దివి॥౫॥

ప.వి:- యుఞ్జన్తి, బ్రధ్నమ్, అరుషమ్,చరన్తమ్, పరి,తస్థుషః,రోచన్తే, రోచనాః,దివి.॥౫॥

పదార్థః :-(యుంజంతి) యుక్తం కుర్వంతి (బ్రధ్నమ్) మహాంతమ్ (అరుషమ్) అరుఃషు మర్మసు సీదంతమ్ (చరంతమ్) ప్రాప్నువంతమ్ (పరి) సర్వతః (తస్థుషః) స్థావరాన్ (రోచంతే) ప్రకాశంతే (రోచనాః) దీప్తయః (దివి).॥౫॥

అన్వయః :-యే పరితస్థుషశ్చరంతం విద్యుతమివ వర్తమానమరుషం బ్రధ్నం పరమాత్మానమాత్మనా సహ యుంజంతి. తే దివి సూర్యే రోచనాః కిరణా ఇవ రోచంతే.॥౫॥

భావార్థః:-హే మనుష్యాః! యథా ప్రతిబ్రహ్మాండే సూర్యః ప్రకాశతే తథా సర్వస్మిన్ జగతి పరమాత్మా ప్రకాశతే. యే యోగాభ్యాసేనాఽన్తర్యామిణం పరమాత్మానం స్వమాత్మనా యుంజతే తే సర్వతః ప్రకాశితా జాయంతే.॥౫॥

పదార్థము :-ఎవడు (పరి) అన్నివైపులనుండి (తస్థుషః) స్థావరజీవులను (చరన్తమ్) పొందుచు విద్యుత్తువలె నుండునో (అరుషమ్) ఏదేని దెబ్బదగిలినంతమాత్రముననే శీఘ్రముగ ప్రాణములు వెడలునట్టి మర్మ స్థానముల రక్షణకై స్థిరమగుచు (బ్రధ్నమ్) సర్వోన్నతుడగు పరమాత్మకు తనయాత్మతో (యుఞ్జన్తి) సంయుక్తపరచుకొనెదరో వారు (దివి) సూర్యునియందు (రోచనాః) కిరణములవలె (రోచన్తే) పరమాత్మయందు ప్రకాశమాను లగుదురు.॥౫॥

భావార్థము :-మానవులారా! ప్రతి బ్రహ్మాండమునందును సూర్యుడు ప్రకాశించుచున్నటులనే సర్వజగత్తునందును పరమాత్మ ప్రకాశమానుడై యున్నాడు. యోగాభ్యాసముచే ఆ యంతర్యామి యగు పరమేశ్వరుని తమయాత్మయందు యుక్తపరుచుకొనువారు అన్నివైపులనుండి ప్రకాశమును పొందగలరు.॥౫॥

5. They, who unite their souls with God, Who pervades all stationary objects, and protects the vital parts of our body, shine in Him like beams in the Sun.

౧౩౧౨.యుంజంత్యస్యేత్యస్య ప్రజాపతిర్ఋషిః, సూర్యో దేవతా, విరాడ్గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

అథ కేనేశ్వరః ప్రాప్తవ్య ఇత్యాహ. ఎవడీశ్వరుని పొందగలడు?

౧౩౧౨ యుఞ్జన్త్యస్య కామ్యా హరీ విపక్షసా రథే। శోణా ధృష్ణూ నృవాహసా॥౬॥

ప.వి:- యుఞ్జన్తి, అస్య, కామ్యా, హరీఽ ఇతి హరీ, విపక్షసేతి వి+పక్షసా, రథే, శోణా, ధృష్ణూఽ ఇతి ధృష్ణూ, నృవాహసేతి నృ+వాహసా.॥౬॥

పదార్థః :- (యుంజంతి) (అస్య) జీవస్య (కామ్యా) కమనీయౌ (హరీ) హరణశీలౌ (విపక్షసా) వివిధైః పరిగృహీతౌ (రథే) యానే (శోణా) రక్తగుణవిశిష్టౌ (ధృష్ణూ) దృఢౌ (నృవాహసా) నృణాం వాహకౌ.॥౬॥

అన్వయః :-హే మనుష్యాః యథా శిక్షకాః కామ్యా హరీ విపక్షసా శోణా ధృష్ణూ నృవాహసా రథే యుంజంతి, తథా యోగినోఽస్య పరమేశ్వరస్య మధ్య ఇంద్రియాణి మనః ప్రాణాంశ్చ యుంజంతి.॥౬॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా మనుష్యాః సుశిక్షితైర్ద్రవ్యైర్యుక్తేన యానేన స్థానాంతరం సద్యః ప్రాప్నువంతి తథైవ విద్యాసత్సంగయోగాభ్యాసైః పరమాత్మానం క్షిప్రం ప్రాప్నువంతి.॥౬॥

పదార్థము :- ఓ మానవులారా! శిక్షణ నిచ్చు సజ్జను లెట్లు (కామ్యా) మనోహరములు (హరీ) కొనిపోవునట్టి (విపక్షసా) అనేక విధముల చక్కగా గ్రహించబడిన (శోణా) రక్తవర్ణముతో గూడిన (ధృష్ణూ) అతిదృఢమగు (నృవాహసా) మానవుల నొక చోటునుండి వేరొక చోటునకు జేర్చు రెండశ్వములను (రథే) రథమునందు (యుఞ్జన్తి) జోడించునట్లు యోగులు (అస్య) ఈ పరమేశ్వరునియందు ఇంద్రియములు, అంతఃకరణము, ప్రాణములను సంయుక్తమొనర్తురు. ॥౬॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. చక్కగా శిక్షణనిచ్చిన అశ్వములతో గూడిన రథముపై మానవులు ఒక చోటునుండి వేరొక చోటికి శీఘ్రముగ, క్షేమముగ జేరునట్లు, మానవులు విద్య, సజ్జనసాంగత్యము, యోగాభ్యాసములద్వారా పరమాత్మను శీఘ్రముగా పొందగలుగుదురు.॥౬॥

6. Just as experts yoke to the chariot two beautiful horses, controlled with difficulty and through diverse devices; tawny, stout, our bearers from one place to the other, so do the yogis yoke their organs of sense, mind, and vital breaths to God.

౧౩౧౩. యద్వాత ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ఇంద్రో దేవతా, నిచృద్ బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

పునర్మనుష్యః కస్య సంగం కుర్యాదిత్యాహ. మనుష్యుడెవనితో సంగమొనర్చవలయును?

౧౩౧౩ యద్వాతోఽఅపోఽఅగనీగన్ప్రియామిన్ద్రస్య తన్వమ్।
ఏతꣲస్తోతరనేన పథా పునరశ్వమావర్తయాసి నః॥౭॥

ప.వి:- యత్, వాతః, అపః, అగనీగన్, ప్రియామ్, ఇన్ద్రస్య, తన్వమ్, ఏతమ్, స్తోతః, అనేన, పథా, పునః, అశ్వమ్, ఆ, వర్తయాసి, నః.॥౭॥

పదార్థః :-(యత్) యం కలాయంత్రాశ్వమ్ (వాతః) వాయుః (అపః) జలాని (అగనీగన్) ప్రాప్నువంతి ((ప్రియామ్) కమనీయమ్ (ఇంద్రస్య) విద్యుతః (తన్వమ్) విస్తృతం శరీరమ్ (ఏతమ్) (స్తోతః) స్తావక (అనేన) (పథా) మార్గేణ(పునః) (అశ్వమ్) ఆశుగామినమ్ (ఆ) (వర్తయాసి) వర్తయేః (నః) అస్మాన్.॥౭॥

అన్వయః :-హే స్తోతర్యథా శిల్పిజనా ఇంద్రస్య ప్రియాం తన్వం వాత ఇవ ప్రాప్య యద్ యమపోఽగనీగ ంస్తథైతమశ్వమనేన పథా త్వం ప్రాప్నోషి. పునర్నోఽస్మానావర్తయాఽసి. తం భవంతం వయం సత్కుర్యామ. ॥౭॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే మనుష్యాః! యే యుష్మాన్ సుమార్గేణ గమయంతి తత్సంగేన యూయం వాయువిద్యుదాదివిద్యాం ప్రాప్నుత.॥౭॥

పదార్థము :-(స్తోతః) ఓ స్తుతించువాడా! శిల్పులెట్లు (ఇన్ద్రస్య) విద్యత్తుయొక్క ((ప్రియమ్) అతిసుందరమైన (తన్వమ్) విస్తారమగు శరీరమును (వాతః) వాయువువలె పొంది (యత్) ఏ కళాయంత్రరూపమగు అశ్వమును మరియు (అపః) జలములను (అగనీగన్) ప్రాప్తించుకొందురో, అట్లే (ఏతమ్) ఇట్టి (అశ్వమ్) శీఘ్రముగా నడచు ఈ కళాయంత్రరూపాశ్వమును (అనేన) పై దెలిపిన విద్యుద్రూప (పథా) మార్గమును నీవు పొందుదువు (పునః) మరల (నః) మమ్ము (ఆ, వర్తయాసి)చక్కగా అటునిటు గొనిపోవుదువు. అట్టి నీకు మేము సత్కార మొనర్తుము. ॥౭॥

భావార్థము :-ఈ మంత్రమున వాచక లుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! మిమ్ము ఉత్తమ మార్గమున గొనిపోవువారి సాంగత్యముచే మీరు వాయువు, విద్యుత్తు మున్నగు విద్యలను చక్కగా పొందుడు॥౭॥

7. O laudable learned person, just as artisans control the beautiful diffused from of electricity, swift like the wind, an erect electrical contrivances worked with water, so do ye prepare with the aid of electricity a fast moving machine, tht takes us from on place to the other!.

౧౩౧౪.వసవ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, వాయ్వాదయో దేవతాః, అత్యష్టి శ్ఛందః, గాంధారః స్వరః.

పునర్విద్వాంసః కిం కుర్వంతీత్యాహ. విద్వాంసు లేమి యొనర్చుదురు?

౧౩౧౪ వసవస్త్వాఽఞ్జన్తు గాయత్రేణ ఛన్దసా రుద్రాస్త్వాఽఞ్జన్తు త్రైష్టుభేన ఛన్దసాదిత్యాస్త్వాఽఞ్జన్తు జాగతేన ఛన్దసా। భూర్భువః స్వర్లాజీ 3 ఞ్ఛాచీ 3న్యవ్యే గవ్యఽఏతదన్నమత్త దేవాఽ ఏతదన్నమద్ధి ప్రజాపతే ॥౮॥

ప.వి:- వసవః, త్వా, అఞ్జన్తు, గాయత్రేణ, ఛన్దసా, రుద్రాః, త్వా, అఞ్జన్తు, త్రైష్టుభేన, త్రైష్టుభేనేతి త్రై+స్తుభేన, ఛన్దసా, ఆదిత్యాః, త్వా, అఞ్జన్తు, జాగతేన, ఛన్దసా, భూః, భువః, స్వః లాజీ౩న్, శాచీ౩న్, యవ్యే, గవ్యే, ఏతత్, అన్నమ్, అత్త, దేవాః, ఏతత్, అన్నమ్, అద్ధి, ప్రజాపత ఇతి ప్రజా+పతే.॥౮॥

పదార్థః :-(వసవః) ప్రథమకల్పా విద్వాంసః (త్వా) త్వామ్ (అంజంతు) కామయంతామ్ (గాయత్రేణ) గాయత్రీఛందోవాచ్యేన (ఛందసా) అర్థేన (రుద్రాః) మధ్యమకల్పా విద్వాంసః (త్వా) త్వామ్ (అంజంతు) (త్రైష్టుభేన) త్రిష్టుప్ప్రకాశితేనార్థేన (ఛందసా) (ఆదిత్యాః) ఉత్తమా విద్వాంసః (త్వా) (అంజంతు) (జాగతేన) జగతీఛందఃప్రకాశితేనార్థేన (ఛందసా) స్వచ్ఛందేన (భూః) ఇమం లోకమ్ (భువః) అంతరిక్షస్థాన్ (స్వః) ప్రకాశస్థాంల్లోకాన్ (లాజీన్) స్వస్వకక్షాయాం చలితాన్ (శాచీన్)వ్యక్తాన్ (యవ్యే) యవానాం భవనే క్షేత్రే జాతమ్ (గవ్యే) గోర్వికారే (ఏతత్) (అన్నమ్) (అత్త) భక్షయత (దేవాః) (విద్వాంసః) (ఏతత్) (అన్నమ్) (అద్ధి) భుంక్ష్వ (ప్రజాపతే) ప్రజారక్షక!॥౮॥

అన్వయః :-హే ప్రజాపతే! వసవో గాయత్రేణ ఛందసా యం త్వాఽఞ్జంతు, రుద్రాస్త్రైష్టుభేన ఛందసా యం త్వాఽఞ్జంత్వాదిత్యా జాగతేన ఛందసా యం త్వాఽఞ్జంతు, స త్వమేతదన్నమద్ధి. హే దేవాః! యూయం యవ్యే గవ్య ఏతదన్నమత్త. లాజీన్ శాచీన్ భూర్భువః స్వర్లోకాన్ ప్రాప్నుత చ.॥౮॥

భావార్థః :-యే విద్వాంసః సాంగోపాంగాన్ వేదాన్ మనుష్యానధ్యాపయంతి తే ధన్యవాదార్హా భవంతి.॥౮॥

పదార్థము :-(ప్రజాపతే) ప్రజాపాలనమొనర్చు ఓ రాజా! (వసవః) మొదటి శ్రేణికి జెందిన విద్వాంసులు (గాయత్రేణ) గాయత్రీ ఛన్దస్సుతో పఠించదగిన (ఛన్దసా) స్వచ్ఛందమగు అర్థముతో ఏ (త్వా) నిన్ను (అఞ్జన్తు) కోరెదరో (రుద్రాః) మధ్యమకక్షకు చెందిన విద్వాంసులు (త్రైష్టుభేన) త్రిష్టుప్ ఛందస్సుతో ప్రకాశపరచబడిన (ఛన్దసా) స్వచ్ఛందమగు అర్థముచే, ఏ (త్వా) నిన్ను (అఞ్జన్తు) కోరెదరో (ఆదిత్యాః) ఉత్తమ శ్రేణికి జెందిన విద్వాంసులు (జాగతేన) జగతీ ఛన్దముచే ప్రకాశితమొనర్చబడిన (ఛన్దసా) స్వచ్ఛందమగు అర్థముతో, ఏ (త్వా) నిన్ను (అఞ్జన్తు) కోరెదరో అట్టి నీవు (ఏతత్) ఇట్టి (అన్నమ్) అన్నమును (అద్ధి) భుజించుము (దేవాః) ఓ విద్వాంసులారా! మీరు (యవ్యే) యవలచేలలోనుత్పన్నమగు (గవ్యే) గోక్షీరములు పెరుగు మున్నగు ఉత్తమ

పదార్థములందు గలసియున్న (ఏతమ్) ఇట్టి (అన్నమ్) అన్నమును (అత్త) భుజించుడు. మరియు (లాజీన్) స్వంతకక్షలందు నడచుచు (శాచీన్) ప్రకటితములునగు (భూః) ఈ ప్రత్యక్షలోకము (భువః) అంతరిక్ష మందలి లోకములు (స్వః) ప్రకాశమునందు స్థిరమై యున్న సూర్యాది లోకములను పొందుడు. ।౮॥

భావార్థము :- సాంగోపాంగముగ నాలుగువేదములను మానవులకు చదివించు విద్వాంసులు ధన్యవాదార్హులై యుందురు. ।౮॥

8. O king, the protector of his subjects, the Vasus approach thee with Vedic verses in Gayatri Metre, Rudras approach thee with verses in Trishtup metre, Adityas approach thee with verses in jagati metre, eat thou this food, O learned people eat ye this food prepared from barley and co'w milk and its products, and move in Earth, ether, Heaven, and distinct planets moving in their orbits!.

౨౩।౯. కః స్విదిత్యస్య ప్రజాపతిర్ఋషిః జిజ్ఞాసుర్దేవతా, నిచృదత్యష్టి శ్ఛందః, గాంధారః స్వరః.

అథ విద్వాంసః కిం కిం ప్రష్టవ్యా ఇత్యాహ. విద్వాంసుల నేనేమి ప్రశ్నించవలయును?

౨౩।౯ కః స్విదేకాకీ చరతి కఽఉ స్విజ్జాయతే పునః ।

కిꣳస్విద్ధిమస్య భేషజం కిమ్వావపనం మహత్।౯॥

ప.విః- కః స్విత్, ఏకాకీ, చరతి, కః, ఊంఁ ఇత్యూంఁ స్విత్, జాయతే, పునరితి పునః, కిమ్, స్విత్, హిమస్య, భేషజమ్, కిమ్, ఊం ఉ ఇత్యూం, ఆవపనమిత్యా+వపనమ్, మహత్.।౯॥

పదార్థః:-(కః) (స్విత్) ప్రశ్నే (ఏకాకీ) అసహాయః (చరతి) గచ్ఛతి (కః)(ఉ) వితర్కే (స్విత్) (జాయతే) (పునః) (కిమ్)(స్విత్) (హిమస్య) శీతస్య (భేషజమ్) ఔషధమ్ (కిమ్) (ఉ) (ఆవపనమ్) సమంతాద్వపతి యస్మింస్తత్ (మహత్) విస్తీర్ణమ్. ।౯॥

అన్వయః :-హే విద్వాంసో వయం యుష్మాన్ కః స్విదేకాకీ చరతి; క ఉ స్విత్ పునః పునర్జాయతే? కిం స్విద్ధిమస్య భేషజం? కిము మహదావపనమస్తీతి పృచ్ఛామః ।౯॥

భావార్థః :-ఏతేషాం ప్రశ్నానాముత్తరస్మిన్మంత్ర ఉత్తరాణి కథితానీతి వేద్యమ్. మనుష్యా ఈదృశానేవ ప్రశ్నాన్ కుర్యుః.।౯॥

పదార్థము :-విద్వాంసులారా! మేము మిమ్ము అడుగుచున్నాము. ఏమన (కః స్విత్) ఎవడు (ఏకాకీ) ఏకాకీయై అనగా ఒంటరిగా (చరతి) తిరుగును? (ఉ) మరియు (కః స్విత్) ఎవడు (పునః) మాటి మాటికి (జాయతే) ప్రకటమగు చున్నాడు? (కిమ్, స్విత్) ఏది (హిమస్య) శీతమునకు (భేషజమ్) ఔషధము, మరియు (కిమ్ ఉ) ఏది (మహత్) గొప్ప (ఆవపనమ్) బీజావాపనమునకు స్థానము? ॥౯॥

భావార్థము :- పై ప్రశ్నలకు సమాధానము క్రింది మంత్రమున తెలుపబడినదని దెలియవలయును. మనుష్యు లట్టి ప్రశ్నలను సదా విద్వాంసుల నడిగి తెలిసికొనవలెను. ॥౯॥

9. Who moveth singly and alone? Who is brought forth to life again? What is the remedy of cold? What is the vast field for production?

౧౩౧౬. సూర్య ఇత్యస్య ప్రజాపతిరృషిః, సూర్యో దేవతా, అనుష్టుప్, ఛందః, గాంధారః స్వరః.

అథ పూర్వోక్తప్రశ్నానాముత్తరాణ్యాహ. పూర్వమంత్రమునందలి ప్రశ్నలకు సమాధానమిచ్చుచున్నాడు.

౧౩౧౬ సూర్యఽ ఏకాకీ చరతి చన్ద్రమా జాయతే పునః ।

అగ్నిర్హిమస్య భేషజం భూమిరావపనం మహత్॥౧౦॥

ప.విః- సూర్యః, ఏకాకీ, చరతి, చన్ద్రమాః, జాయతే,పునరితి పునః, అగ్నిః, హిమస్య, భేషజమ్, భూమిః, ఆవపనమిత్యా+వపనమ్, మహత్.॥౧౦॥

పదార్థః :-(సూర్యః) సవితా (ఏకాకీ) (చరతి) (చంద్రమాః) చంద్రలోకః (జాయతే) (పునః) (అగ్నిః) పావకః (హిమస్య) (భేషజమ్) (భూమిః) (ఆవపనమ్) (మహత్).॥౧౦॥

అన్వయః :-హే జిజ్ఞాసవో మనుష్యాః! సూర్య ఏకాకీ చరతి. పునశ్చంద్రమాః ప్రకాశితో జాయతే. అగ్నిర్హిమస్య భేషజం, భూమిర్మహదావపనమస్తీతి యూయం విత్త.॥౧౦॥

భావార్థః :-అస్మిన్ సంసారే సూర్యః స్వాకర్షణేన స్వస్యైవ కక్షాయాం వర్తతే. తస్యైవ ప్రకాశేన చంద్రాదయో లోకాః ప్రకాశితా భవంతి. అగ్నినా తుల్యం శీతనివారకం వస్తు, పృథివ్యా తుల్యం మహత్ క్షేత్రం కిమపి నాస్తీతి మనుష్యైర్వేదితవ్యమ్.॥౧౦॥

పదార్థము :-తెలిసికొనయోగ్యులగు జిజ్ఞాసువులారా! (సూర్యః) సూర్యుడు (ఏకాకీ) ఇతర సహాయములేక ఒంటరిగా తన కక్షయందే (చరతి) నడచును (పునః) మరల ఈ సూర్యుని ప్రకాశముచే (చన్ద్రమాః) చంద్రలోకము (జాయతే) ప్రకాశిత మగుచుండను (అగ్నిః) అగ్ని (హిమస్య) శీతమునకు

(భేషజమ్) ఔషధము (భూమిః) భూమి (మహత్) గొప్ప (ఆవపనమ్) బీజావాపన స్థానమని వీరెల్లరును దెలిసికొనుడు.॥౧౦॥

భావార్థము :-ఈ విశ్వమునందు సూర్యలోకము తన యాకర్షణశక్తిచే తన కక్షయందే వర్తమానమై యున్నది. మరియు దాని ప్రకాశముచేతనే చంద్రుడు మున్నగు లోకములు ప్రకాశితములై యున్నవి. శీతలమును దొలగించుటకు అగ్ని మరియు బీజావాపనమునకు భూమికి సమమైన పెద్దస్థానములు లేవని మనుష్యులు దెలిసికొనవలయును. ॥౧౦॥

10. The sun moves singly and alone. The Moon is brought to life again. Fire is the remedy of eold. The Earth is the vast field for production.

౧౩౧౭.కా స్విదాసీ దిత్యస్య ప్రజాపతిర్ఋషిః, జిజ్ఞాసుర్దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః ప్రశ్నానాహ. మఱల ప్రశ్నల జెప్పుచున్నాడు.

౧౩౧౭ కా స్విదాసీత్పూర్వచిత్తిః కిꣳస్విదాసీద్బృహద్వయః।
కా స్విదాసీత్పిలిప్పిలా కా స్విదాసీత్పిశఙ్గిలా॥౧౧॥

ప.విః-కా, స్విత్, ఆసీత్, పూర్వచిత్తిరితి పూర్వ+చిత్తిః, కిమ్, స్విత్, ఆసీత్, బృహత్, వయః, కా, స్విత్, ఆసీత్, పిలిప్పిలా, కా,స్విత్, ఆసీత్, పిశఙ్గిలా.॥౧౧॥

పదార్థః :-(కా) (స్విత్) (ఆసీత్) అస్తి (పూర్వచిత్తిః) పూర్వా చాసౌ చిత్తిః ప్రథమా స్మృతివిషయా (కిమ్) (స్విత్) (ఆసీత్) (బృహత్)మహత్ (వయః) యో వేతి గచ్ఛతి స పక్షీ (కా) (స్విత్) (ఆసీత్) (పిలిప్పిలా) ఆర్ద్రీభూతా చిక్కణా శోభనా. శ్రీర్వై పిలిప్పిలా. శ. ౧౩. ౨. ౬.౧౬. (కా) (స్విత్) (ఆసీత్) (పిశంగిలా) యా పిశం ప్రకాశరూపం గిలతి సా. పిశమితి రూపనామ. ॥౧౧॥

అన్వయః :- హే విద్వాంసః! వయం యుష్మాన్ ప్రతి కా స్విత్ పూర్వచిత్తిరాసీత్? కింస్విత్ బృహద్వయ ఆసీత్? కా స్విత్ పిలిప్పిలాఽఽసీత్కా స్విత్ పిశంగిలాఽఽసీదితి పృచ్ఛామః.॥౧౧॥

భావార్థః:-ఏతేషాముత్తరాణ్యుత్తరత్ర మంత్రే సంతి. యది విదుషః ప్రతి ప్రశ్నాన్న కుర్యుస్తర్హి విద్వాంసోఽపి న భవేయుః.॥౧౧॥

పదార్థము :- ఓ విద్వాంసులారా! మేము మిమ్ము ప్రశ్నించుచున్నాము (కా,స్విత్) ఏది (పూర్వచిత్తిః) స్మరణమునకు మొట్టమొదటి విషయము (ఆసీత్) ఐ యున్నది? (కిమ్ స్విత్) ఎయ్యది (బృహత్) గొప్పగా

(వయః) ఎగురునట్టి పక్షి (ఆసీత్) ఐయున్నది? (కా,స్విత్) ఏది (పిలిప్పిలా) మిక్కిలి మృదువు, నున్నని వస్తువు (ఆసీత్) ఐ యున్నది. మరియు (కా, స్విత్) ఎయ్యది (పిశఙ్గిలా) ప్రకాశస్వరూపమును మ్రింగివేయు వస్తువై (ఆసీత్) ఉన్నది? ॥౧౧॥

భావార్థము :-ఈ మంత్రమునకు సమాధానము తరువాయి మంత్రమున గలదు. ఇట్లు విద్వాంసులను ప్రశ్నించకున్న తాము విద్వాంసులు గాజాలరు.॥౧౧॥

11. What is the primary thought? What is the bird of mighty size? What is the majestic beautiful thing? What absorbs light?

౧౩౧౮.ద్యౌరాసీదిత్యస్య ప్రజాపతి ఋషిః, విద్యుదాదయో దేవతాః, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

అథ ప్రాక్ప్రశ్నోత్తరాణ్యాహ. పూర్వ ప్రశ్నలకు ప్రత్యుత్తరములు.

౧౩౧౮ ద్యౌరాసీత్పూర్వచిత్తిరశ్వఽ ఆసీద్బృహద్వయః ।

అవిరాసీత్ పిలిప్పిలా రాత్రిరాసీత్ పిశఙ్గిలా॥౧౨॥

ప.విః- ద్యౌః, ఆసీత్, పూర్వచిత్తిరితి పూర్వ+చిత్తిః, అశ్వః, ఆసీత్, బృహత్, వయః, అవిః, ఆసీత్, పిలిప్పిలా, రాత్రిః, ఆసీత్, పిశఙ్గిలా.॥౧౨॥

పదార్థః :-(ద్యౌః) దివ్యగుణప్రదా వృష్టిః. ద్యౌర్వై వృష్టిః, శత. కాం. ౧౩. ౨. ౬. ౧౬, (అసీత్) అస్తి (పూర్వచిత్తిః) ప్రథమస్మృతివిషయా (అశ్వః) యోఽశ్నుతే మార్గాన్ సోఽగ్నిః (ఆసీత్) (బృహత్) మహత్ (వయః) యో వేతి గచ్ఛతి సః (అవిః) రక్షణాదికర్త్రీ పృథివీ (ఆసీత్) (పిలిప్పిలా) (రాత్రిః) (ఆసీత్) (పిశంగిలా). ॥౧౨॥

అన్వయః :-హే జిజ్ఞాసవః! పూర్వచిత్తిర్ద్యౌరాసీద్ బృహద్వయోఽశ్వ ఆసీత్. పిలిప్పిలాఽవి రాసీత్పిశంగిలా రాత్రిరాసీదితి యూయం బుధ్యధ్వమ్.॥౧౨॥

భావార్థః :-హవనసూర్యరూపాద్యగ్నితాపేన సర్వగుణసంపన్నాఽన్నాదినా సంసారస్థితి నిమిత్తా వృష్టి ర్జాయతే తతః సర్వరత్నాఢ్యా భూర్భవతి. సూర్యాగ్నినిమిత్తేనైవ ప్రాణినాం శయనాయ రాత్రిర్జాయతే.॥౧౨॥

పదార్థము :-తెలిసికొను నిచ్ఛగల జిజ్ఞాసువులారా! (పూర్వచిత్తిః) మొట్టమొదటి స్మృతి విషయము (ద్యౌః) దివ్యగుణముల నిచ్చు వృష్టియై (ఆసీత్) ఉన్నది (బృహత్) గొప్పగా (వయః) ఎగురునట్టి (అశ్వః)

వూర్గవములందు వ్యాప్తవుగు, పక్షితుల్యవు అగ్ని (ఆసీత్) ఐ యున్నది. (పిలిప్పిలా) వర్షమువల్ల మిక్కిలిమెత్తగా, మృదువుగా, శోభాయమానము (అవిః) మున్నగు రక్షణాదులకు ఉత్తమ గుణములను ప్రకటించునట్టి పృథివి (ఆసీత్) ఐ యున్నది. మరియు (పిశఙ్గిలా) ప్రకాశస్వరూపమును మ్రింగివేయు, అనగా అంధకారమును గలిగించు (రాత్రీః) రాత్రి (ఆసీత్) ఐ యున్నదని మీ రెరుగవలయును. ॥౧౨॥

భావార్థము :-హవనము మరియు సూర్యరూపాది యగ్నులు తాపముచే సర్వగుణములతో గూడిన అన్నాద్యులద్వారా విశ్వస్థితిని గలిగించు వర్షము గలుగును. అట్టి వర్షముచే సర్వ ఓషధాదుల శ్రేష్ఠపదార్థములతో గూడిన పృథివి యగును. సూర్యరూపాగ్నిచేతనే ప్రాణుల విశ్రాంతికొరకు రాత్రియగు చున్నది.॥౧౨॥

12. Rain is the primary thought. Fire is like the mighty bird, Earth is the majestic, beautiful objects that protects us with corn. Night absorbs light.

౧౩౯౯.వాయురిత్యస్య ప్రజాపతిర్ఋషిః, బ్రహ్మాదయో దేవతాః, భురిగతిజగతీ ఛందః, నిషాదః స్వరః.

అథ విద్వద్భి ర్మనుష్యాః క్వ యోజనీయా ఇత్యాహ. మానవులు విద్వాంసుల నెక్కడ నియోగించవలయును?

౧౩౯౯ వాయుష్ట్వా పచతైరవత్వసితగ్రీవశ్ఛాగైర్న్యగ్రోధశ్చమసైః శల్మలి ర్వృద్ధ్యా।
ఏష స్య రాథ్యో వృషా పడ్భిశ్చతుర్భిరేదగన్ బ్రహ్మాకృష్ణశ్చ
నోఽవతు నమోఽగ్నయే ॥౧౩॥

ప.విః- వాయుః , త్వా, పచతైః, అవతు, అసితగ్రీవ ఇత్యసిత+గ్రీవః, ఛాగైః, న్యగ్రోధః, చమసైః, శల్మలిః, వృద్ధ్యా, ఏషః, స్యః రాథ్యః, వృషా, పడ్భిరితి పడ్+భిః, చతుర్భిరితి చతుః+భిః, ఆ, ఇత్, అగన్, బ్రహ్మా, అకృష్ణః, చ, నః, అవతు, నమః, అగ్నయే.॥౧౩॥

పదార్థః :-(వాయుః) ఆదివః స్థూలః కార్యరూపః (త్వా) త్వామ్ (పచతైః) పరిపాక పరిణామైః (అవతు) రక్షతు (అసితగ్రీవః) అసితా కృష్ణా గ్రీవా శిఖా యస్య సః (ఛాగైః) ఛేదనైః (న్యగ్రోధః) వటః (చమసైః) మేఘైః (శల్మలిః) వృక్షవిశేషః (వృద్ధ్యా) వర్ధనేన (ఏషః) (స్యః) సః (రాథ్యః) రథేషు హితా రథ్యాస్తాసు కుశలః (వృషా) వర్షకః (పడ్భిః) పాదైః. అత్ర వర్ణవ్యత్యయేన దస్య డః. (చతుర్భిః) (ఆ) (ఇత్) ఏవ (అగన్) గచ్ఛతి. (బ్రహ్మా) చతుర్వేదవిత్ (అకృష్ణః) అవిద్యాంధకారరహితః (చ) (నః) అస్మాన్ (అవతు) ప్రవేశయతు (నమః) అన్నమ్ (అగ్నయే) ప్రకాశమానాయ విదుషే. ॥౧౩॥

అన్వయః:-హే విద్యార్థిన్! పచతైర్వాయుశ్ఛాగైరసితగ్రీవశ్చమసైర్న్యగ్రోధో వృద్ధ్యా శల్మలి స్త్వాఽవతు. య ఏష రాథ్యో వృషస్య చతుర్భిః పద్భిరిత్త్వాఽగన్ యోఽకృష్ణో బ్రహ్మ చ నోఽస్మానవతు. తస్మా అగ్నయే విద్యయా ప్రకాశమానాయ నమో దేయమ్. ॥౧౩॥

భావార్థః :-హే మనుష్యాః! వాయుః ప్రాణేనాగ్నిః పాచనేన సూర్యో వృష్ట్యా వృక్షాః ఫలాదిభిరశ్వాదయో గత్యా విద్వాంసః శిక్షయా యుష్మాన్ రక్షంతి. తాన్ యూయం విజానీత విదుషస్సత్కురుత చ.॥౧౩॥

పదార్థము :-విద్యార్థీ (పచతైః) ఉత్తమ పాకములచే (వాయుః) స్థూలకార్యరూప పవనము (ఛాగైః) కోయునట్టి క్రియలచే (అసితగ్రీవః) నల్లని శిఖలు గలిగిన అగ్ని (చమసైః) మేఘములచే (న్యగ్రోధః) వటవృక్షము (వృద్ధ్యా) ఉన్నతితో గూడ (శల్మలిః) బూరుగుచెట్టు (త్వా) నిన్ను (అవతు) పాలించుగాక! ఏ (ఏషః) ఇట్టి (రాథ్యః) [రాచ] మార్గములందు నడచుటయందు యోగ్యము (వృషః) సుఖవర్షములను గలిగించు (స్యః) అట్టి (చతుర్భిః,పద్భిః;ఇత్) నాలుగు కాళ్లచేనడచునట్టిది నీకు (ఆఽగన్) ప్రాప్తించుగాక! (చ) మరియు నేది (అకృష్ణః) అవిద్యారూప అంధకారము నుండి వేరైయున్న (బ్రహ్మ) చతుర్వేదపారంగతుడగు విద్వాంసుడు (నః) మమ్ము సమస్త సద్గుణములందు (అవతు) చేర్పించుగాక! అట్టి (అగ్నయే) విద్యాప్రకాశకుడు నాల్గువేదముల నిష్ణాతుడును నగు విద్వాంసునకు (నమః) అన్నము నీయవలయును.॥౧౩॥

భావార్థము :-మానవులారా! వాయువు శ్వాస మున్నగు వానిని నడుపుట, అగ్ని అన్నాదులను పాకమొనర్చుట, సూర్యమండలము వర్షము, వృక్షములు ఫలాదులను,అశ్వములు మున్నగునవి ప్రయాణము ద్వారా మరియు విద్వాంసులు శిక్షణచే మీ రక్షణను యొనర్చుచుందురు. దానిని మీరు ఎరుగుడు. విద్వాంసులను సత్కరించుడు. ॥౧౩॥

13. O student, may air help thee with cooked viands black - necked fire with powers of digestion, fig tree with clouds, Shalmali tree with its increase. May the stallion, tht moves on the roads the chariot, bestower of happiness come unto thee on his four feet. May the learned scholar of the four Vedas, free from the darkness of ignorance fill us with virtues. May we offer him food!.

౧౩౨౦.సఀశితో రశ్మినేత్యస్య ప్రజాపతిర్ఋషిః, బ్రహ్మ దేవతా, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునర్విద్వాంసః కిం కుర్యు రిత్యాహ. విద్వాంసు లేమి చేయవలయును?

౧౩౨౦ సఀశితో రశ్మినా రథః సఀశితో రశ్మినా హయః ।

సఀశితో అప్స్వప్సుజా బ్రహ్మ సోమపురోగవః ॥౧౪॥

ప.విః-సంశిత ఇతి సమ్+శితః, రశ్మినా, రథః, సంశిత ఇతి సమ్+శితః, రశ్మినా, హయః, సంశిత ఇతి సమ్+శితః, అప్స్విత్యప్+సు, అప్సుజా ఇత్యప్సు+జా, బ్రహ్మ, సోమపురోగవ ఇతి సోమ+పురోగవః.॥౧౪॥

పదార్థః :-(సంశితః) సమ్యక్ సూక్ష్మీకృతః (రశ్మినా) కిరణసమూహేన (రథః) రమణసాధనః (సంశితః) (రశ్మినా) (హయః)అశ్వః (సంశితః) స్తుతః (అప్సు) ప్రాణేషు (అప్సుజాః) ప్రాణేషు జాయమానః (బ్రహ్మ) మహాన్‌యోగీ విద్వాన్ (సోమపురోగవః) సోమః ఓషధిగణబోధ ఐశ్వర్యయోగో వా పురోగామీ యస్య సః.॥౧౪॥

అన్వయః:-యది మనుష్యై రశ్మినా రథః సంశితో రశ్మినా హయః సంశితోఽప్స్వప్సుజాః సోమపురోగవో బ్రహ్మ సంశితః క్రియేత తర్హి కిం కిం సుఖం న లభ్యేత?॥౧౪॥

భావార్థః:-యే మనుష్యాః పదార్థవిజ్ఞానేన విద్వాంసో భవంతి తేఽన్యాన్ కారయిత్వా ప్రశంసాం ప్రాప్నువంతు.॥౧౪॥

పదార్థము :-ఏ మనుష్యులు (రశ్మినా) కిరణ సమూహముద్వారా (రథః) ఆనందమును సాధించునట్టి యానము (సంశితః) శ్రేష్ఠముగా సూక్ష్మనిపుణత్వముచే సిద్ధపరచబడిన (రశ్మినా) కళ్లెపు పగ్గము మున్నగు వానిచే (హయః) అశ్వము (సంశితః) బహుబాగుగా నడచుటయందు తీక్ష్ణత, అనగా ఉత్తమ క్రియ మరియు (అప్సు) ప్రాణములందు (అప్సుజాః) ప్రాణవాయువురూపమున సంచరించునట్టి పవనము లేక భాష్పము (సోమపురోగవః) ఓషధులబోధ మరియు ఏ ఐశ్వర్య యోగము ఇంతకు పూర్వము ప్రాప్తియగునో, అట్టి (బ్రహ్మ) విద్వాంసుడగు మహాయోగి (సంశితః) అతి ప్రశంసారూపమున నొనర్చబడినచో సర్వసుఖములు ప్రాప్తించును. ॥౧౪॥

భావార్థము :-పదార్థవిజ్ఞానముతో విద్వాంసులగువారు ఇతరులను గూడ విద్వాంసులుగ నొనర్చి ప్రశంసనీయులు గావలయును. ॥౧౪॥

14. Body is strengthened through penance, warm like the sun's rays. Organs are also strengthened through penance. Vital breaths are invigorated through penance. A learned yogi advances spiritually through the attainment of love for God.

౧౩౨౧.స్వయమిత్యస్య ప్రజాపతిర్‌ఋషిః, విద్వాన్ దేవతా, నిచృదనుష్టుప్ ఛందః,గాంధారః స్వరః.

అథ జిజ్ఞాసవః కీదృశా భవేయురిత్యాహ.

చదువవలయునని ఉత్తమ విద్య నభ్యసించవలయునని కోరువా రెటులుందురు?

౧౩౨౧ స్వయం వాజింస్తన్వం కల్పయస్వ స్వయం యజస్వ స్వయం జుషస్వ।
మహిమా తేఽన్యేన న సన్నశే ॥౧౫॥

ప.వి:- స్వయమ్, వాజిన్, తన్వమ్, కల్పయస్వ, స్వయమ్, యజస్వ, స్వయమ్, జుషస్వ, మహిమా, తే, అన్యేన, న, సన్నశ ఇతి సమ్+నశే.॥౧౫॥

పదార్థః:-(స్వయమ్) (వాజిన్) జిజ్ఞాసో (తన్వమ్) శరీరమ్ (కల్పయస్వ) సమర్థయస్వ (స్వయమ్) (యజస్వ) సంగచ్ఛస్వ (స్వయమ్) (జుషస్వ) సేవస్వ (మహిమా) ప్రతాపః (తే) తవ (అన్యేన) (న) (సన్నశే) సమ్యక్ నశ్యేత్. ॥౧౫॥

అన్వయః :-హే వాజింస్త్వం స్వయం తన్వం కల్పయస్వ. స్వయం విదుషో యజస్వ. స్వయం జుషస్వ చ యతస్తే మహిమా ఽన్యేన సహ న సంనశే.॥౧౫॥

భావార్థః :-యథాఽగ్నిః స్వయం ప్రకాశః స్వయం సంగతః స్వయం సేవమానోఽస్తి తథా యే జిజ్ఞాసవః స్వయం పురుషార్థయుక్తా భవంతి తేషాం మహిమా కదాచిన్న నశ్యతి.॥౧౫॥

పదార్థము :-(వాజిన్) బోధను కోరువాడా! నీవు (స్వయమ్) స్వంతముగ (తన్వమ్) నీ శరీరమును (కల్పయస్వ) సమర్థపరచుము (స్వయమ్) నీవు ఉత్తమ విద్వాంసులను (యజస్వ) సందర్శించుము (స్వయమ్) స్వయముగా వారి (జుషస్వ) సేవలనొనర్చుము. అందువల్ల (తే) నీయొక్క (మహిమా) గొప్పతనము మరియు నీ ప్రతాపము (అన్యేన) ఇతరులతో గూడ (న సంనశే) నష్టపరచుకొనకుము. ॥౧౫॥

భావార్థము :-ఏవిధముగ అగ్ని స్వయముగా ప్రకాశితమగునో, స్వయం లబ్ధమగునో మరియు స్వయముగా సేవకుప్రాప్తమగునో, అదేవిధముగ జ్ఞానమునాకాంక్షించువారు స్వయముగా పురుషార్థవంతుడగును. వారి ప్రతాపము, గౌరవము నష్టమెప్పుడునుగాదు. ॥౧౫॥

15. O seeker after knowledge, thyself strengthen the body, thyself walk in the company of the learned, and thyself serve them. Let not thy greatness be marred by any one!.

౧౩౨౨.న వా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, సవితా దేవతా, విరాడ్ జగతీ ఛందః, నిషాదః స్వరః.

అథ మనుష్యాః కీదృశా భవేయురిత్యాహ. మానవు లెటులుండవలయును?

౧౩౨౨ న వాఽఉఽఏతన్మ్రియసే న రిష్యసి దేవాఽ౨॥ఽఇదేషి పథిభిః సుగేభిః।
యత్రాసతే సుకృతో యత్ర తే యయుస్తత్ర త్వా దేవః సవితా దధాతు॥౧౬॥

ప.వి:- న, వై, ఊఁ ఇత్యూఁ, ఏతత్, మ్రియసే, న, రిష్యసి, దేవాన్ ఇత్, ఏషి, పథిభిరితి పథి+భిః, సుగేభిరితి సు+గేభిః, యత్ర, ఆసతే, సుకృత ఇతి సు+కృతః, యత్ర, తే, యయుః, తత్ర, త్వా, దేవః, సవితా, దధాతు.॥౧౬॥

పదార్థః :-(న) నిషేధే (వై) నిశ్చయేన (ఉ) వితర్కే (ఏతత్) (మ్రియసే) (న) (రిష్యసి) హింధి (దేవాన్) దివ్యాన్ గుణాన్ విదుషో వా (ఇత్) ఏవ (ఏషి) ప్రాప్నోషి (పథిభిః) మార్గైః (సుగేభిః) సుఖేన గంతుం యోగ్యైః (యత్ర) (ఆసతే) ఉపవిశంతి (సుకృతః) ధర్మాత్మానః (యత్ర) (తే) యోగినో విద్వాంసః (యయుః) యాంతి. (తత్ర) (త్వా) త్వామ్(దేవః) స్వప్రకాశః(సవితా) సకలజగదుత్పాదకః పరమేశ్వరః(దధాతు) ధరతు.॥౧౬॥

అన్వయః :-హే విద్యార్థిన్! యత్ర తే సుకృత ఆసతే, సుఖం యయుర్యత్ర సుగేభిః పథిభిస్త్వం దేవానేషి, యత్రైతదు వర్తతే స్థితస్త్వం న మ్రియసే న వై రిష్యసి, తత్రేత్ త్వా సవితా దేవో దధాతు.॥౧౬॥

భావార్థః :-యది మనుష్యా స్వస్వరూపం జానీయుస్తర్హి తేఽవినాశిత్వం విద్యుః. యది ధర్మ్యేణ మార్గేణ గచ్ఛేయుస్తర్హి సుకృతానందం ప్రాప్నుయుః. యది పరమాత్మానం సేవేరఀస్తర్హి సత్యే మార్గే జీవాన్ దధ్యుః. ॥౧౬॥

పదార్థము :-ఓ విద్యార్థీ! (యత్ర) ఎచ్చట (తే) అట్టి (సుకృతః) విద్వాంసులు, ధర్మాత్ములు నగు యోగులు (అసతే) కూర్చుందురో (యయుః) సుఖప్రాప్తినొందెదరో (యత్ర) ఎచ్చట (సుగేభిః) సుఖముగ పయనించదగిన (పథిభిః) మార్గములందు నీవు (దేవాన్) ఉత్తమోత్తమ దివ్యగుణములను లేక విద్వాంసులను (ఏషి) పొందుదువో మరియు నెచ్చట (ఏతత్) ఈ పై దెలిపిన వృత్తాంతములన్నియు (ఉ) ఉన్నవియో మరియు వానియందు స్థిరమైయున్న నీవు (న, మ్రియసే) నష్టమునొందవో (న, వైష్యసి) ఇతరులను నష్టపరచవో (తత్ర) అచ్చట (ఇత్) మాత్రమే (త్వా) నిన్ను (సవితా) సమస్త సృష్టినిర్మాతయగు పరమేశ్వరుడు (దేవః) స్వయంప్రకాశకుడగు నాతడు (దధాతు) స్థాపనమొనర్పుగాక!॥౧౬॥

భావార్థము :-ఏ మనుష్యులు తమ తమ నిజరూపముల నెరిగెదరో వారే అవినాశ భావము నెరుగ గలరు. ధర్మయుక్తమార్గమున నడచువారు సత్కర్మలనాచరించువారు పొందు యానందమును పొందగలరు. పరమాత్మను సేవించువారు జీవులను సత్యమార్గమున నడపగలుగుదురు. ॥౧౬॥

16. O Soul, thou art immortal and indestructible. By fair pths thou cultivatest noble qualities. May the resplendent God place thee in that place, where the godly yogis dwell, and derive pleasure!.

౧౩౨౩. అగ్నిరిత్యస్య ప్రజాపతిరృషిః, అగ్న్యాదయో దేవతాః, అతిశక్వర్యౌ ఛందసీ, పంచమః స్వరః.

అథ కే పశవ ఇత్యాహ. పశు వేదియను విషయము చెప్పబడుచున్నది.

౧౩౨౩ అ॒గ్నిః ప॒శురా॑సీ॒త్తేనా॑యజన్త స ఽఏ॒తం లో॒కమ॑జయ॒ద్ యస్మి॑న్న॒గ్నిః
స తే॑ లో॒కో భ॑విష్య॒తి తజ్జే॑ష్య॒సి పిబై॒తా ఽఅ॒పః। వా॒యుః
ప॒శురా॑సీ॒త్తేనా॑యజన్త స ఏ॒తం లో॒కమ॑జయ॒ద్యస్మి॑న్ వా॒యుః
స తే॑ లో॒కో భ॑విష్య॒తి తం జే॑ష్య॒సి పిబై॒తా ఽఅ॒పః।
సూర్యః॑ ప॒శురా॑సీ॒త్తేనా॑యజన్త స ఽఏ॒తం లో॒కమ॑జయ॒ద్ యస్మి॒న్త్సూర్యః॑
స తే॑ లో॒కో భ॑విష్య॒తి తం జే॑ష్య॒సి పిబై॒తా ఽఅ॒పః॥౧౭॥

ప.వి:- అ॒గ్నిః, ప॒శుః, ఆ॒సీ॒త్, తేన, అ॒య॒జ॒న్త॒, సః, ఏ॒తమ్, లో॒కమ్, అ॒జ॒య॒త్, యస్మి॑న్, అ॒గ్నిః, సః, తే॒, లో॒కః, భ॒వి॒ష్య॒తి, తమ్, జే॒ష్య॒సి, పిబ, ఏ॒తాః, అ॒పః, వా॒యుః, ప॒శుః, ఆ॒సీ॒త్, తేన, అ॒య॒జ॒న్త॒, సః, ఏ॒తమ్, లో॒కమ్, అ॒జ॒య॒త్, యస్మి॑న్, వా॒యుః, సః, తే॒, లో॒కః, భ॒వి॒ష్య॒తి, తమ్, జే॒ష్య॒సి, పిబ, ఏ॒తాః, అ॒పః, సూర్యః, ప॒శుః, ఆ॒సీ॒త్, తేన, అ॒య॒జ॒న్త॒, సః, ఏ॒తమ్, లో॒కమ్, అ॒జ॒య॒త్, యస్మి॑న్, సూర్యః, సః, తే॒, లో॒కః, భ॒వి॒ష్య॒తి, తమ్, జే॒ష్య॒సి, పిబ, ఏ॒తాః, అ॒పః.॥౧౭॥

పదార్థః :-(అగ్నిః) వహ్నిః (పశుః) దృశ్యః (ఆసీత్) అస్తి (తేన) (అయజంత) యజంతు (సః) (ఏతమ్) (లోకమ్) ద్రష్టవ్యమ్ (అజయత్) జయతి (యస్మిన్) లోకే (అగ్నిః) (సః) (తే) తవ (లోకః) (భవిష్యతి) (తమ్) (జేష్యసి) (పిబ) (ఏతాః) (అపః) జలాని (వాయుః) (పశుః) ద్రష్టవ్యః (ఆసీత్) (తేన) (అయజంత) (సః) (ఏతమ్) వాయ్వధిష్ఠాతృకమ్

(లోకమ్) (అజయత్) జయతి (యస్మిన్ (వాయుః) (సః) (తే) (లోకః) (భవిష్యతి) (తమ్) (జేష్యసి) ఉత్కర్షయసి (పిబ) (ఏతాః) (అపః) ప్రాణాన్ (సూర్యః) (పశుః) దృశ్యః (ఆసీత్) (తేన) (అయజంత) (సః) (ఏతమ్) సూర్యాధిష్ఠితమ్ (లోకమ్) (అజయత్) జయతి (యస్మిన్) (సూర్యః) (సః) (తే) (లోకః) (భవిష్యతి) (తమ్) (జేష్యసి) (పిబ) (ఏతాః) (అపః) వ్యాప్తాన్ ప్రకాశాన్.॥౧౭॥

అన్వయః :-హే జిజ్ఞాసో! యస్మిన్ సోఽగ్నిః పశురాసీత్తేనాఽయజంత. తేన త్వం యజ. యథా స విద్వాంస్తేనైతం లోకమజయత్తథైతం జయ, తం చేజ్జేష్యసి తర్హి సోఽగ్నిస్తే లోకో భవిష్యతి, అతస్త్వమేతా యజ్ఞేన శోధితా అపః పిబ. యస్మిన్ స వాయుః పశురాసీద్యేన యజమానా అయజంత. తేన త్వం యజ తథా స ఏతం లోకమజయత్తథా త్వం జయ, యది తం జేష్యసి తర్హి స వాయుస్తే లోకో భవిష్యతి. అతస్త్వమేతా అపః పిబ. యస్మిన్స సూర్యః పశురాసీత్తేనాఽయజన్త యథా స ఏతం లోకమజయత్ తథా త్వం జయ, యది త్వం తం జేష్యసి తర్హి స సూర్యస్తే లోకో భవిష్యతి. తస్మాత్త్వమేతా అపః పిబ.॥౧౭॥

భావార్థః:- హే మనుష్యాః! సర్వేషు యజ్ఞేష్వగ్న్యాదీనేవ పశూన్ జానంతు నైవ ప్రాణినోఽత్ర హింసనీయా హోతవ్యా వా సంతి య ఏవం విదిత్వా సుగంధ్యాదిద్రవ్యాణి సుసంస్కృత్యాఽగ్నౌ జుహ్వతి తాని వాయుం సూర్యం చ ప్రాప్య వృష్టిద్వారా నివర్త్య ఓషధీః ప్రాణాన్ శరీరం బుద్ధిం చ క్రమేణ ప్రాప్య సర్వాన్ప్రాణిన ఆహ్లాదయంతి. ఏతత్కర్తారః పుణ్యస్య మహత్త్వేన పరమాత్మానం ప్రాప్య మహీయంతే.॥౧౭॥

పదార్థము :- విద్యాభ్యాసజిజ్ఞాసూ! (యస్మిన్) చూడదగిన ఏ లోకమందు (సః) ఆ (అగ్నిః)అగ్ని (పశుః) చూడదగినదియై (ఆసీత్) ఉన్నదియో (తేన) దానిచే ఏవిధముగ యజ్ఞమును జేయువారు (అయజన్త) యజ్ఞమును జేయుదురో అదేవిధముగ నీవును యజ్ఞమునొనర్చుము ఎట్లు (సః) ఆ విద్వాంసుడు (ఏతమ్) ఈ (లోకమ్) చూడదగిన స్థానమును (అజయత్) జయించునో అట్లే దీనిని జయించుము (తమ్) దానిని (జేష్యసి) జయించితివేని ఆ (అగ్నిః) అగ్ని (తే) నీకు (లోకః) చూడదగినది (భవిష్యతి) కాగలదు. దీనిచే నీవు (ఏతాః) ఈ యజ్ఞముచే శుద్ధపరచబడిన (అపః) జలములను (పిబ) త్రాగుము (యస్మిన్) ఎందులో (సః) అట్టి (వాయుః) పవనము (పశుః) చూడదగినది (ఆసీత్) ఐయున్నదో మరియు దేనిచే యజ్ఞమునొనర్చువారు (అయజన్త) యజ్ఞము నొనర్చెదరో (తేన) దానిచే నీవు యజ్ఞము నొనర్చుము. ఎట్లు (సః) ఆ విద్వాంసుడు (ఏతమ్) ఈ వాయుమండలమున నుండునట్టి (లోకమ్) లోకమును (అజయత్) జయించునో, అట్లే నీవు జయించుము (తమ్) దానిని (జేష్యసి) జయించితివేని, ఆ (వాయుః) వాయువు (తే) నీకు (లోకః) చూడదగినది (భవిష్యతి) అగును. దీనిచే నీవు (ఏతాః) ఈ (అపః) యజ్ఞముద్వారా శుద్ధపరచబడిన ప్రాణరూప పవనమును (పిబ) ధారణ మొనర్చుము (యస్మిన్) దానియందు ఆ (సూర్యః)

సూర్యమండలము (పశుః) చూడదగినదై (ఆసీత్) ఉండును (తేన) దానిచే (అయజన్త) యజ్ఞమొనర్చువారు యజ్ఞమును జేయవలెను. ఎట్లు (సః) ఆ విద్వాంసుడు (ఏతమ్) ఈ సూర్యమండలము నిలుచునట్టి (లోకమ్) లోకమును (అజయత్) జయించునో అదేవిధముగ నీవు జయించుము. అట్టినీవు (తమ్) దానిని (జేష్యసి) జయింతువేని (సః) ఆ (సూర్యః) సూర్యమండలము (తే) నీకు (లోకః) చూడదగిన (భవిష్యతి) కాగలదు. దీనిచే నీవు (ఏతాః) యజ్ఞముచే శుద్ధపరచబడిన (అపః) విశ్వమునందు వ్యాప్తమగుచున్న సూర్యప్రకాశములను (పిబ) గ్రహింపుము. ॥౧౭॥

భావార్థము :- ఓ మానవులారా! సకల యజ్ఞములందును అగ్ని మున్నగు వానినే పశువులని యెంచుడు. కాని ఏప్రాణియు ఈ యజ్ఞముల మిషతో చంపవలదు. అవి చంపదగినవి, హోమమొనర్చదగినవి ఎంతమాత్రమును కావు. ఇట్లు దెలిసికొనినవారు సుగంధము, రోగనాశకము, పుష్టి వర్ధకము, క్రిమినాశకము మున్నగు ఉత్తమోత్తమ పదార్థములను ఉత్తమముగా సేకరించి, శోధించి అగ్నియందు హోమమొనర్చవలెను. అట్టివి సూక్ష్మాతి సూక్ష్మరూపము దాల్చి వాయువు మరియు సూర్యుని ప్రాప్తిజేసికొని వర్షముద్వారా ఆ ప్రదేశమునుండి విడివడి క్రమముగా జలము, ఓషధులు, ప్రాణము, శరీరము మరియు బుద్ధిని పొంది సకల ప్రాణులకు ఆనందము ప్రసాదించగలవు ఈ యజ్ఞకర్మనాచరించు పుణ్యాత్ములు దీనిఫలితముగా పరమాత్మను ప్రాప్తిజేసికొని సత్కారార్హులగుదురు. ॥౧౭॥

17. O seeker after knowledge, in this world, fire is a thing of beauty. Just as learned persosns perform yajnas with it, so shouldst thou do. Just as a learned persons masters this beutiful place of sacrifice, so shouldst thou do. If thou wilt properly manage the place of yajna, fire will manifest itself as a thing worth seeing. Drink thou the waters purified by the yajna!.

Air is a thing of beauty. Just as learned person perform yajnas with it, so shouldst thou do. Just as a learned person msters the atmosphere, the home of air, so shouldst thou do. If thou wilt master the atmosphere, air will look as a beautiful thing. Breathe thou the air purified by the yajna. Sun is a thing of beauty. The learned perform yajnas with its aid. Just as a learned person acquires full knowledge about the sun, so shouldst thou do. If thou wilt do it, sun will appear as a beautiful thing unto thee. Enjoy thou the beams of the sun purified through the yajna, and reigning of the universe.

౧౩౨౪. అథ ప్రాణాయేత్యస్య మంత్రస్య ప్రజాపతి ర్ఋషిః ప్రాణాదయో దేవతాః, విరాడ్ జగతీ ఛందః, నిషాదః స్వరః.

పునర్మనుష్యైః కిం కిం విజ్ఞేయమిత్యాహ. మానవు లేమేమి తెలుసుకొనవలయును?

౧౩౨౪ ప్రాణాయ స్వాహాఽపానాయ స్వాహా వ్యానాయ స్వాహా ।

అమ్బేఽఅమ్బికేఽమ్బాలికే న మా నయతి కశ్చన ।

ససస్త్యశ్వకః సుభద్రికాం కామ్పీలవాసినీమ్ ॥౧౮॥

ప.వి:-ప్రాణాయ, స్వాహా, అపానాయ, స్వాహా, వ్యానాయేతి వి+ ఆనాయ,స్వాహా అమ్బే, అమ్బికే, అమ్బాలికే, న,మా, నయతి,కః, చన, ససస్తి,అశ్వకః, సుభద్రికామితి సు+భద్రికామ్, కామ్పీలవాసినీమితి కామ్పీల+వాసినీమ్.॥౧౮॥

పదార్థః :-(ప్రాణాయ) ప్రాణపోషణాయ (స్వాహా) సత్యా వాక్ (అపానాయ) (స్వాహా) (వ్యానాయ) (స్వాహా) (అంబే) మాతః (అంబికే) పితామహి (అంబాలికే) ప్రపితామహి (న)నిషేధే (మా) మామ్ (నయతి) వశే స్థాపయతి (కః) (చన) కోఽపి (ససస్తి) స్వపితి (అశ్వకః) అశ్వ ఇవ గంతా జనః (సుభద్రికామ్) సుష్ఠుకళ్యాణకారికామ్. (కాంపీలవాసినీమ్) కం సుఖం పీలతి బధ్నాతి గృహ్ణాతీతి కంపీలః, స్వార్థేఽణ్, తం వాసయితుం శీలమస్యాస్తాం లక్ష్మీమ్.॥౧౮॥

అన్వయః :-హే అంబేఽంబికేఽమ్బాలికే కశ్చనాశ్వకో యాం కాంపీలవాసినీం సుభద్రికామాదాయ ససస్తి న మా నయతి, అతోఽహం ప్రాణాయ స్వాహాఽపానాయ స్వాహా వ్యానాయ స్వాహా చ కరోమి. ॥౧౮॥

భావార్థః :- హే మనుష్యాః! యథా మాతా పితామహీ ప్రపితామహ్యోఽపత్యాని సుశిక్షాం నయంతి తథా యుష్మాభిరపి స్వసంతానాః శిక్షణీయాః ధనస్య స్వభావోఽస్తి యత్రేదం సంచీయతే తాన్నిద్రాలూనలసాన్ కర్మహీనాన్ కరోతి. అతో ధనం ప్రాప్యాపి పురుషార్థ ఏవ కర్తవ్యః.॥౧౮॥

పదార్థము :-(అమ్బే) ఓ మాతా! (అమ్బికే) నాయనమ్మా! (అమ్బాలికే) ముని నాయనమ్మా! [తాతమ్మ] (కశ్చన) ఎవడు (అశ్వకః) అశ్వమువంటి శీఘ్రగామి మనుష్యుడో వాడు (కామ్పీల వాసినీమ్) సుఖమును పొందు మనుష్యులను వసింపజేయునట్టి (సుభద్రికామ్) ఉత్తమ కల్యాణమును ప్రసాదించు లక్ష్మిని గ్రహణమొనర్చుకొనును (ససస్తి) నిద్రించువాడు (మా) నన్ను (న, నయతి) వశపరచుకొన జాలడు. దీనిచే నేను (ప్రాణాయ) ప్రాణపోషణమునకై (స్వాహా) సత్యవాణి (అపానాయ) దుఃఖనాశనముకై (స్వాహా) సుశిక్షితవాణి మరియు (వ్యానాయ) శరీరమందంతటను వ్యాప్తమై యుండు ఆత్మకై (స్వాహా) సత్యవాణిని యుక్తపరచుచున్నాను.॥౧౮॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ తల్లి, నాయనమ్మ, తాతమ్మ తమ తమ సంతానములను ఉత్తమ విద్యలద్వార పురుషార్థపరులనుగా జేయుదురో అట్లు మీరును మీ సంతానములకు చక్కని శిక్షణ నీయుడు. ధనముయొక్క స్వభావమేమన! ఇది సంచయమై యున్నచోట ఆ వ్యక్తులను నిద్రాళువులు,

సోమరిపోతులు, కర్మహీనులనుగ జేసి వేయును. కావున ధనముల నార్జించియును మానవులు పురుషార్థపరులై ధర్మమార్గమున నడువవలయును.॥౧౮॥

18. O mother, grandmother, great - grandmother, I cannot be subdued by a man, who, though he be quick like a horse, and in full possession of wealth, the bringer of good fortune, and sustainer o an easeloving person, but lies in idle slumber. I utter truthful speech for the sustenance of vital breth. I use instructive speech for warding off misery I speak the truth for the preservation of my soul that pervades the body!.

౧౩౭౫. గణానాం త్వేత్యస్య ప్రజాపతిర్ఋషిః, గణపతిర్దేవతా, శక్వరీ ఛందః, ధైవతః స్వరః.

పునర్మనుష్యైః కీదృశః పరమాత్మోపాసనీయ ఇత్యాహ. మానవు లెటువంటి పరమాత్మ నుపాసించవలయును?

౧౩౭౫ గణానాం త్వా గణపతిగ్ం హవామహే ప్రియాణాం త్వా ప్రియపతిగ్ం హవామహే నిధీనాం త్వా నిధిపతిగ్ం హవామహే వసో మమ ఆహ మజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్ ॥౧౯॥

ప.వి:- గణానామ్, త్వా, గణపతిమితి గణ+పతిమ్, హవామహే, ప్రియాణామ్, త్వా, ప్రియపతిమితి ప్రియ+పతిమ్, హవామహే, నిధీనామితి ని+ధీనామ్, త్వా, నిధిపతిమితి, నిధి+పతిమ్, హవామహే, వసోఽఇతి వసో, మమ, ఆ, అహమ్, అజాని, గర్భధమితి గర్భ+ధమ్, ఆ, త్వమ్, అజాసి, గర్భధమితి గర్భ+ధమ్.॥౧౯॥

పదార్థః :-(గణానామ్) సమూహానామ్ (త్వా) త్వామ్ (గణపతిమ్) సమూహపాలకమ్ (హవామహే) స్వీకుర్మహే (ప్రియాణామ్) కమనీయానామ్ (త్వా) (ప్రియపతిమ్) కమనీయం పాలకమ్. (హవామహే) (నిధీనామ్) విద్యాదిపదార్థః పోషకాణామ్ (త్వా) (నిధిపతిమ్) నిధీనాం పాలకమ్ (హవామహే) (వసో) వసంతి భూతాని యస్మిన్స్త వసుస్తత్సంబుద్ధౌ (మమ) (ఆ) (అహమ్) (అజాని) జానీయామ్ (గర్భధమ్) యో గర్భం దధాతి తమ్. ఆ (త్వమ్) (అజాసి) ప్రాప్నుయాః (గర్భధమ్) ప్రకృతిమ్.॥౧౯॥

అన్వయః :- హే జగదీశ్వర! వయం గణానాం గణపతిం త్వా హవామహే, ప్రియాణాం

ప్రియపతిం త్వా హవామహే. నిధీనాం నిధిపతిం త్వా హవామహే. హే వసో! మమ న్యాయాధీశో భూయాః. యం గర్భధం త్వమాజాసి, తం గర్భధమహమాజాని.॥౧౯॥

భావార్థః :- హే మనుష్యాః! యః సర్వస్య జగతో రక్షక ఇష్టానాం విధాత్రైశ్వర్యాణాం ప్రదాతా ప్రకృతేః పతిః సర్వేషాం బీజాని విదధాతి తమేవ జగదీశ్వరం సర్వ ఉపాసీరన్.॥౧౯॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! మేము (గణానామ్) [ప్రాణి] గణములమధ్య (గణపతిమ్) గణములను పాలించునట్టి (త్వా) నిన్ను (హవామహే) స్వీకరించుచున్నాము (ప్రియాణామ్) అతిప్రియమగు సుందరుల మధ్య (ప్రియపతిమ్)అతిప్రియ సుందర ప్రాణులను పాలించు (త్వా) నిన్ను (హవామహే) ప్రశంసింతుము. (నిధీనామ్) విద్య మున్నగు పదార్థములను పుష్టిపరచువాని మధ్య (నిధిపతిమ్) విద్యాదిపదార్థములను రక్షించునట్టి (త్వా) నిన్ను (హవామహే) స్వీకారమొనర్తుము (వసో) ఓ పరమాత్మా! ఏ నీయందు సకల ప్రాణులు వసించునో అట్టి నీవు (మమ) మాకు న్యాయాధీశుడవగుము (గర్భధమ్) గర్భమువలె విశ్వమును ధారణమొనర్చునట్టి ప్రకృతిని ధరించు (త్వమ్) నీవు (ఆ అజాసి) జన్మములు మున్నగు దోషములు లేనివాడవై చక్కగా ప్రాప్తింతువో అట్టి (గర్భధమ్) ప్రకృతిని ధరించునట్టి నిన్ను (అహమ్) నేను (ఆ, అజాని) బాగుగానెరుగుదునుగాక.॥౧౯॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవడు సకల జగత్తును రక్షించువాడో, కాంక్షించిన సుఖములను ప్రసాదించువాడో, ఉత్తమరీతిలో ఐశ్వర్యములను ప్రసాదించునో, ప్రకృతి పాలనము మరియు సకల బీజములను విధానపరచుచున్నాడో అట్టి పరమేశ్వరునే ఎల్లరును ఉపాసించవలెను. ॥౧౯॥

19. O God, we invoke Thee, the troop-lord of troops. We invoke Thee, the Lord of the beloved ones. We invoke Thee, the Lord of the treasure of knowledge. I God, all beings reside in Thee. Thou art my judge. I know Thee full well free from birth, the Sustainer of matter that keeps the universe in its womb. Thou knowest matter!.

౧౩౨౯.తా ఉభావిత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజప్రజే దేవతే, స్వరాడనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

అథ రాజప్రజాజనాః పరస్పరం కథం వర్తేరన్నిత్యాహ. రాజు ప్రజలు పరస్పర మెటుల మెలగవలయును?

౧౩౨౯ తా౨ ఉభౌ చతురః పదః సమ్ప్రసారయావ స్వర్గే లోకే
ప్రోర్ణువాథాం వృషా వాజీ రేతోధా రేతో దధాతు ॥౨౦॥

ప.విః- తౌ, ఉభౌ, చతురః, పదః, సమ్ప్రసారయావేతి సమ్+ప్రసారయావ, స్వర్గ ఇతి స్వః +గే, లోకే, ప్ర, ఊర్ణువాథామ్, వృషా, వాజీ, రేతోధా ఇతి రేతః+ధాః, రేతః, దధాతు.॥౨౦॥

పదార్థః:-(తౌ) ప్రజారాజానౌ (ఉభౌ) (చతురః) ధర్మార్థకామమోక్షాన్ (పదః) ప్రాప్తవ్యాన్ (సంప్రసారయావ) విస్తారయావః (స్వర్గే) సుఖమయే (లోకే) ద్రష్టవ్యే ((ప్ర) (ఊర్ణువాథామ్) ప్రాప్నుయాథామ్, (వృషా) దుష్టానాం శక్తిబంధకః (వాజీ) విజ్ఞానవాన్ (రేతోధాః) యో రేతఃశ్లేషమాలింగనం దధాతి సః (రేతః) వీర్యం పరాక్రమమ్ (దధాతు).॥౨౦॥

అన్వయః :-హే రాజప్రజే! యువాం ఉభౌ తౌ యథా స్వర్గే లోకే చతురః పదః ప్రోర్ణువాథాం తథైతానావామధ్యాపకోపదేశకౌ సంప్రసారయావ. యథా రేతోధా వృషా వాజీ రాజా ప్రజాసు రేతో వీర్యం దధ్యాత్తథా ప్రజాపి దధాతు. ॥౨౦॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యది రాజప్రజే పితాపుత్రవద్వర్తేయాతాం తర్హి ధర్మార్థకామమోక్షఫలసిద్ధిం యథావత్ప్రాప్నుయాతాం యథా రాజా ప్రజాసుఖబలే వర్ధయేత్తథా ప్రజా అపి రాజ్ఞః సుఖబలే ఉన్నయేత్. ॥౨౦॥

పదార్థము :- ఓ రాజా! ప్రజలారా! మీరు (ఉభా) ఇరువురు (తౌ) ప్రజలు రాజపురుషులు, ఎట్లు (స్వర్గే) సుఖపూర్ణమగు (లోకే) దర్శించదగిన వ్యవహారములు లేక పదార్థములందు (చతురః) నాలుగు, ధర్మ, అర్థ, కామ, మోక్షములు (పదః) పొందదగిన వానిని (ప్రోర్ణువాథామ్) పొందెదరో, అట్లే వీనిని అధ్యాపకోపదేశకులమగు మే మిరువురము (సంప్రసారయావ) విస్తారపరచెదముగాక! (రేతోధాః) ఆలింగనము, అనగా ఇతరులను గలిసికొనుటకు మరియు (వృషా) దుష్టుల సామర్థ్యమును నీరు గార్చజేయుటకు అనగా వారి శక్తిని నిరోధించుటకు (వాజీ) విశేషజ్ఞానవంతులగు రాజు మరియు ప్రజలయందు (రేతః) తమ పరాక్రమమును స్థాపించెదరో, అదే విధముగ ప్రజలును (దధాతు) స్థాపించవలయును. ॥౨౦॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ రాజు మరియు ప్రజలు పితాపుత్రులవలె వర్తించెదరో వారు ధార్మార్థకామమోక్షముల ఫలమును యథా వతుగ పొందగలరు. రా జెట్లు ప్రజల సుఖము, బలములను వృద్ధిపరుచునో, అట్లే ప్రజలును రాజుయొక్క బలము, సుఖములను వృద్ధి పరచవలయును. ॥౨౦॥

20. The King and his subjects in unison, magnify the four stages of Dharma, Arth, Kama, Moksha, wherewith they reside happily in their country. The King, the chastiser of the wicked, full of knowledge, the possessor of strength and prowess, lends valour to his subjects.

౧౩౨౭. ఉత్సక్థ్యా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః న్యాయాధీశో దేవతా, భురిగ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునా రాజ్ఞా దుష్టాచారాః సమ్యగ్ దండనీయా ఇత్యాహ.

దుష్టాచారులను రాజు బాగుగా దండించవలయును.

౧౩౨౭ ఉత్సక్థ్యా॒ అవ గు॒దం ధే॑హి॒ సమ॒ఞ్జిం చా॑రయా వృషన్।
య స్త్రీ॒ణాం జీ॑వభో॒జనః ॥౨౧॥

ప.వి:-ఉత్సక్థ్యా ఇత్యుత్ + సక్థ్యాః, అవ, గు॒దమ్, ధే॒హి॒, సమ్, అ॒ఞ్జిమ్, చా॒ర॒య॒, వృ॒ష॒న్, యః, స్త్రీ॒ణామ్, జీ॒వ॒భో॑జ॒న ఇతి జీవ+భో॒జనః.॥౨౧॥

పదార్థః :-(ఉత్సక్థ్యాః) ఊర్ధ్వం సక్థినీ యస్యాస్తస్యాః ప్రజాయాః (అవ) (గుదమ్) క్రీడామ్ (ధేహి) (సమ్) (అంజిమ్) ప్రసిద్ధన్యాయమ్ (చారయ) ప్రాపయ. అత్ర సంహితాయామితి దీర్ఘః (వృషన్) శక్తిమన్ (యః) (స్త్రీణామ్) (జీవభోజనః) జీవా భోజనం భక్షణం యస్య సః.॥౨౧॥

అన్వయః :-హే వృషన్! యః స్త్రీణాం జీవభోజనో వ్యభిచారీ వ్యభిచారిణీ వా స్త్రీ వర్తేత, తం తాం చ నిగృహ్యోత్సక్థ్యాస్తాడయ స్వప్రజాయాం చ గుదమవ ధేహ్యఞ్జిం సంచారయ. ॥౨౧॥

భావార్థః:-హే రాజన్! యే విషయసేవాయాం క్రీడంతో జనాః క్రీడంత్యః స్త్రియో వా వ్యభిచారం వర్ధయేయుస్తే తాశ్చ తీవ్రేణ దండేన శాసనీయాః.॥౨౧॥

పదార్థము :-(వృషన్) ఓ శక్తిశాలీ! (యః) ఏ (స్త్రీణామ్) స్త్రీలమధ్య (జీవభోజనః) ప్రాణుల మాంసమును భుజించు వ్యభిచారుడు లేక పురుషుల మధ్య పై దెలిపినట్టి వ్యభిచారిణి, మాంసాహారిణి యగు స్త్రీ యున్నచో, అట్టి స్త్రీపురుషులను చక్కగా బంధించి (ఉత్సక్థ్యాః) తలక్రిందుల వ్రేలాడదీసి దండించి తన ప్రజలమధ్య (అవ, గుదమ్) ఉత్తమసుఖములను (ధేహి) ధారణమొనర్చుము. మరియు (అంజిమ్) ప్రకటించబడిన తన చక్కని న్యాయమును (సంచారయ) శ్రేష్ఠముగా నడిపించుము.॥౨౧॥

భావార్థము :- ఓ రాజా! విషయాదుల సేవనమందు రమించుచు వ్యభిచారమును వ్యాపింపజేయు స్త్రీ పురుషులను ప్రబలదండనముచే గట్టిగా శిక్షించుము.॥౨౧॥

21. O powerful king, punish the immoral person residing amongst women, and the degraded woman living amongst men, with feet upwards, and head downwards; spread happiness amongst your people, and establish your well established reign of justice!.

౧౩౨౮.యకాసకావిత్యస్య ప్రజాపతిర్ఋషిః రాజప్రజే దేవతే, విరాడనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మళ్ళీ నద్విషయమే.

౧౩౨౮ యకాసకౌ శకున్తికాహలగితి వఞ్చతి।
ఆహన్తి గభే పసో నిగల్గలీతి ధారకా ॥౨౨॥

ప.వి:- యకా, అసకౌ, శకున్తికా, ఆహలక్, ఇతి, వఞ్చతి, ఆ, హన్తి, గభే, పసః, నిగల్గలీతి, ధారకా.॥౨౨॥

పదార్థః :-(యకా) యః (అసకౌ) అసౌ ప్రజా (శకుంతికా) అల్పా పక్షిణీవ నిర్బలా (ఆహలక్) సమంతాద్ధలం విలేఖనమఞ్చతి సః (ఇతి) అనేన ప్రకారేణ (వంచతి) ప్రలంభతే (ఆ)(హంతి) (గభే) ప్రజాయామ్ (పసః) రాష్ట్రమ్ (నిగల్గలీతి) భృశం నిగలతీవ వర్తతే (ధారకా) సుఖస్య ధర్త్రీ.॥౨౨॥

అన్వయః :-యస్యాం గభే రాజా పసో రాష్ట్రమాహంతి సా ధారకా ప్రజా నిగల్గలీతి యతో యకాఽసకౌ శకుంతికా శకుంతికేవ వర్తతే తస్మాదిమామాహలగ్రాజా వఞ్చతీతి.॥౨౨॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యది రాజా న్యాయేన ప్రజాయా రక్షణం న కుర్యాదకృత్వా కరం గృహ్ణీయాత్తర్హి యథా ప్రజాః క్రమశః క్షీణా భవంతి తథా రాజాఽపి నష్టో భవతి. యది విద్యావినయాభ్యాం ప్రజాః సంరక్షేత్తర్హి రాజప్రజే సర్వతో వర్ద్ధేతామ్.॥౨౨॥

పదార్థము :-ఏ (గభే) ప్రజలలో రాజు తన (పసః) రాజ్యమును (అహన్తి) తెలిసికొనునో లేక ప్రాప్తించుకొనునో అట్టి (ధారకా) సుఖముల ధారణ మొనర్చునట్టి ప్రజలు (నిగల్గలీతి) నిరంతర సుఖములను మ్రింగుచున్నట్లుండును. మరియు దానివల్ల (యకా) అట్టి (అసకౌ) ఈ ప్రజలు (శకున్తికా) చిన్నపిచ్చుకలవలె దుర్బలురైయున్నారు. నీ ప్రజలను (ఆ హలక్) చక్కగా నాగలిచే భూమిని దున్నించు అనగా పంటచేలకు కప్పము (శిస్తు)ను పొందురాజు (వఞ్చతి) ప్రజలకు ఇబ్బందులు గలుగని విధముగా తమ శిస్తు ధనమును పొందుచున్నాడు.॥౨౨॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. రాజు న్యాయయుక్తముగ ప్రజలను రక్షించక పీడించి కప్పమునుగ్రహించుచుండినచో ప్రజలు నష్టపోవునట్లే రాజుకూడ నష్టమగును. అట్లుగాక విద్యావినయములతో ప్రజలను ఉత్తమముగా రక్షణచేయుచుండిన రాజు మరియు ప్రజలు అన్నివిధములుగ వృద్ధి యగుదురు. ॥౨౨॥

22. The king establishes his rule over his subjects, which aspiring after happiness, acquire it bit by bit. His subjects are weak like the tiny sarrow. ealises land revenue from the people to be spent on their advancement.

౧౩౭. యకో౽సకావిత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజప్రజే దేవతే, బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మళల నా విషయమే.

౧౩౭ యకో౽సకౌ శకున్తక౽ ఆహలగితి వఞ్చతి ।

వివక్షత౽ ఇవ తే ముఖమధ్వర్యో మా నస్త్వమభిభాషథాః॥౨౩॥

ప.వి:- యకః, అసకౌ, శకున్తకః, ఆహలక్, ఇతి, వఞ్చతి, వివక్షత౽ ఇవేతి వివక్షతః+ ఇవ, తే, ముఖమ్, అధ్వర్యో౽ ఇత్యధ్వర్యో, మా, నః, త్వమ్, అభి, భాషథాః.॥౨౩॥

పదార్థః:-(యకః) యః (అసకౌ) అసౌ రాజా (శకుంతకః) నిర్బలః పక్షీవ (ఆహలక్) సమంతాద్విలిఖితం యథా స్యాత్తథా (ఇతి) (వఞ్చతి) వంచితో భవతి (వివక్షత ఇవ) వక్తుమిచ్ఛోరివ (తే) తవ (ముఖమ్) ఆస్యమ్ (అధ్వర్యో) యో౽ధ్వరమివాచరతి తత్సంబుద్ధౌ (మా) (నః) అస్మాన్ (త్వమ్) (అభి) (భాషథాః) వదేః.॥౨౩॥

అన్వయః :-హే అధ్వర్యో! త్వం నో మాభిభాషథా మిథ్యాభాషణం వివక్షత ఇవ తే ముఖం మా భవతు. యద్యేవం యకో౽సకౌ కరిష్యసి తర్హి శకుంతక ఇవ రాజా౽౽హలగితి న వంచతి.॥౨౩॥

భావార్థః :-అత్ర వాచక లుప్తోపమాలంకారః. రాజా కదాచిన్మిథ్యాప్రతిజ్ఞః పరుషవాదీ న స్యాన్న కంచిద్వంచయేత్. యద్యయమన్యాయం కుర్యాత్తర్హి స్వయమపి ప్రజాభిర్వంచితః స్యాత్.॥౨౩॥

పదార్థము :-(అధ్వర్యో) యజ్ఞమువంటి ఉత్తమాచరణముగల ఓ రాజా! (త్వమ్) నీవు (నః) మా యెడ (మా, అభిభాషథాః) అసత్యమాడకుము. మరియు (వివక్షతః, ఇవ) అధిక ప్రసంగి [కోతలరాయడు] వదరుబోతు ముఖమువలె (తే) నీయొక్క (ముఖమ్) ముఖము గారాదు. ఒక వేళ ఈ విధముగ (యకః) ఏదైన (అసకౌ) ఈ రాజు ప్రగల్భము లాడుచున్నట్లైన (శకున్తకః) దుర్బలపక్షివలె (ఆహలక్) బాగుగా లోకువైపోవును (ఇతి) ఈ విధముగ (వఞ్చతి) వంచింపబడగలడు.॥౨౩॥

భావార్థము :-ఈ మంత్రమున వాచక లుప్తోపమాలంకారము గలదు. రాజు ఎన్నడును అసత్యపు ప్రతిజ్ఞల నొనర్చుట, కటువచనముల పలుకుటవంటివి చేయరాదు. ఎవ్వరిని గూడ వంచించగూడదు. రాజు అన్యాయ కారియగుచో ఒకప్పుడు తాను కూడ ప్రజలద్వారా తప్పక వంచితుడు గాగలడు. ॥౨౩॥

23. O harmless King, don't utter untruth before us. Let not thy tongue utter meaningless words like a prattler. A King who has got not control over his tongue will be extirpated like a weak sparrow, and defrauded by his subjects!.

౧౩౩౦.మాతా చేత్యస్య ప్రజాపతిర్ఋషిః, భూమిసూర్యౌ దేవతే, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౩౩౦ మాతా చ తే పితా చ తేఽగ్రం వృక్షస్య రోహతః।
ప్రతిలామీతి తే పితా గభే ముష్టిమతꣳసయత్ ॥౨౪॥

ప.విః- మాతా, చ తే, పితా, చ, తే, అగ్రమ్, వృక్షస్య, రోహతః, ప్రతిలామి, ఇతి, తే, పితా, గభే, ముష్టిమ్, అతꣳసయత్.॥౨౪॥

పదార్థః :- (మాతా)పృథివీవ వర్తమానా మాతా (చ) (తే) తవ (పితా) సూర్య ఇవ వర్తమానః పితా (చ) (తే) తవ (అగ్రమ్) ముఖ్యశ్రియమ్ (వృక్షస్య) వ్రశ్చితుం ఛేత్తుం యోగ్యస్య సంసారాఖ్యస్య రాజ్యస్య (రోహతః) (ప్రతిలామి)స్నిహ్యామి. (ఇతి)(తే) తవ (పితా) (గభే) ప్రజాయామ్ (ముష్టిమ్) ముష్ట్యా ధనగ్రాహకం రాజ్యమ్ (అతంసయత్) తంసయత్యలంకరోతి. ॥౨౪॥

ఇయం వై మాతాఽసౌ పితాభ్యామేవైనం స్వర్గం లోకం గమయత్యగ్రం వృక్షస్య రోహత ఇతి.శ్రీర్వై రాష్ట్రస్యాగ్రꣳ శ్రియమేవైనꣳ రాష్ట్రస్యాగ్రం గమయతి ప్రతిలామీతి తే పితా గభే ముష్టి మతꣳసయదితి. విడ్ వై గభో రాష్ట్రం ముష్టీ రాష్ట్రమేవావిశ్యాహంతి తస్మాద్ రాష్ట్రీ విశం ఘాతుకః.॥శ. కాం. ౧౨;అ ౨, బ్రాహ్మ.౫,కం.౭.॥౨౪॥

అన్వయః:- హే రాజన్ యది తే పృథివీవ మాతా చ సూర్య ఇవ తే పితా చ వృక్షస్యాగ్రం రోహతః యది తే పితా గభే ముష్టి మతం సయత్తర్హి ప్రజానోఽహం ప్రతిమీతి.॥౨౪॥

భావార్థః:-యౌ మాతాపితరౌ పృథివీ సూర్య వద్ధైర్య విద్యా ప్రకాశితై న్యాయేన రాజ్యం పాలయిత్వాగ్ర్యాం శ్రియం ప్రాప్య ప్రజా భూషయిత్వా స్వస్య పుత్రం రాజనీత్యా యుక్తం కుర్యాతాం తై రాజ్యం కర్తు మర్హేతామ్.॥౨౪॥

పదార్థము :-ఓ రాజా! ఒక వేళ (తే) నీయొక్క (మాతా) పృథివివలె సహనశీలము, మన్ననయొనర్చు నట్టి తల్లి (చ) మరియు (తే) నీయొక్క (పితా) సూర్యుని వలె తేజోవంతుడు పాలనయొనర్చు నట్టి తండ్రి

(చ) కూడ (వృక్షస్య) ఛేదన మొనర్చదగిన జగద్రూప వృక్షమువంటి రాజ్యమును (అగ్రమ్) ముఖ్యమగు శ్రీ, శోభ, లక్ష్మిపై (రోహతః) ఆరూఢులు [అధికారులు] అగుచో (తే) నీయొక్క (పితా) తండ్రి (గభే) ప్రజలయందు (ముష్టిమ్) పిడికిళ్లచే ధనము దీసికొను రాజ్యమును, ధనమును దీసికొని (అతంసయత్) ప్రకాశపరచినట్లైన (ఇతి) ఈవిధముగ ప్రజనైన నేను (ప్రతిలామి) అట్టి రాజును చక్కగా ప్రేమింతును.॥౨౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. తల్లిదండ్రులు పృథివి సూర్యుని వలె ధైర్యము, విద్యద్వారా ప్రకాశమును న్యాయముగ రాజ్యపాలన మొనర్చి ఉత్తమ లక్ష్మి, మరియు శోభను పొంది, రాజును సుశోభితునిగ జేసి తన పుత్రుని రాజనీతిజ్ఞునిగ నొనర్చునో అట్టివాడే రాజ్యమొనర్చుటకు తగినవాడగును. ॥౨౪॥

24. O king, thy forbearing and loving mother, and thy father brilliant and nourishing like the sun, ruler over the prosperity and riches of the sovereignty of this mundane universe. Thy father has beautified his rule for his subjects. I, as his subjects, do love him dearly!.

౧౩౩౧.మాతా చేత్యస్య ప్రజాపతిర్ఋషిః, భూమిసూర్యౌ దేవతే, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునర్మాతాపితరౌ కీదృశౌ భవేతామిత్యాహ. తల్లిదండ్రు లెటులుండవలయును.

౧౩౩౧ మాతా చ తే పితా చ తేఽగ్రే వృక్షస్య క్రీడతః ।

వివక్షతఽఇవ తే ముఖం బ్రహ్మన్ మా త్వం వదో బహు ॥౨౫॥

ప.వి:- మాతా, చ, తే, పితా, చ, తే, అగ్రే, వృక్షస్య, క్రీడతః, వివక్షతఽఇవేతి వివక్షతః + ఇవ, తే, ముఖమ్, బ్రహ్మన్, మా, త్వమ్, వదః బహు.॥౨౫॥

పదార్థః :- (మాతా) పృథివీవజ్జననీ (చ) (తే) (పితా) సూర్యవద్వర్తమానః (చ) (తే) (అగ్రే) విద్యారాజలక్ష్మ్యం (వృక్షస్య) రాజ్యస్య మధ్యే (క్రీడతః) (వివక్షత ఇవ) (తే) తవ (ముఖమ్) (బ్రహ్మన్) చతుర్వేదవిత్ (మా) (త్వమ్) (వదః) వదేః (బహు).॥౨౫॥

అన్వయః :- హే బ్రహ్మన్! యస్య తే మాతా చ యస్య తే పితా చ వృక్షస్యాగ్రే క్రీడతస్తస్య తే వివక్షత ఇవ యన్ముఖం తేన త్వం బహు మా వదః.॥౨౫॥

భావార్థః :- యౌ మాతాపితరౌ సుశీలౌ ధర్మాత్మానౌ శ్రీమంతౌ కులీనౌ భవేతాం తాభ్యాం శిక్షిత ఏవ పుత్రో మితభాషీ భూత్వా కీర్తిమాప్నోతి.॥౨౫॥

పదార్థము :-(బ్రహ్మన్) చతుర్వేద పారంగతుడవగు సజ్జనుడా! (తే) సూర్యునివంటి తేజస్వివగు నీ యొక్క (మాతా) పృథివివంటి తల్లి (చ) మరియు (తే) ఏ నీయొక్క (పితా) తండ్రి (చ) యును (వృక్షస్య) జగద్రూపరాజ్యమందు (అగ్రే) విద్యా రాజ్యముల శోభయందు (క్రీడతః) రమించెదరో, అట్టి (తే) నీయొక్క (వివక్షత ఇవ) అధిక ప్రసంగియగు మనుష్యుని ముఖమువంటి (ముఖమ్) ముఖముగలదో వానితో (త్వమ్) నీవు (బహు) అధికముగ (మా, వద) మాటలాడకుము.॥౨౫॥

భావార్థము :- ఎవని తల్లిదండ్రులు, సుశీలురు, ధర్మాత్ములు, శ్రీమంతులు, ఉత్తమ వంశస్థులో అట్టి వారిచే శిక్షితులైన పుత్రులు, ప్రమాణయుక్తులు మిత భాషులున్నై సత్కీర్తిని పొందగలుగుదురు. ॥౨౫॥

25. O master of all the four vedas, thy mother patient like the Earth, and thy father shining like the sun, enjoy with knowledge and grandeur the mastery of the universe. Thy mouth is eager to speak, but thou shouldst not talk much,

౧౩౩౨. ఊర్ధ్వమిత్యస్య ప్రజాపతిరృషిః, శ్రీర్దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునా రాజపురుషః కాముత్కృష్టాం కుర్య రిత్యాహ. మరల రాజపురుషులు ఎవరిని అభివృద్ధి పఱచవలెను.

౧౩౩౨ ఊర్ధ్వామేనాముచ్ఛ్రాపయ గిరౌ భారꣳహరన్నివ।

అథాస్యై మధ్యమేధతాꣳ శీతే వాతే పునన్నివ ॥౨౬॥

ప.విః- ఊర్ధ్వామ్, ఏనామ్, ఉత్, శ్రాపయ, గిరౌ, భారమ్, హరన్నివేతి హరన్+ ఇవ, అథ, అస్యై, మధ్యమ్, ఏధతామ్, శీతే, వాతే పునన్నివేతి పునన్+ ఇవ.॥౨౬॥

పదార్థః:-(ఊర్ధ్వామ్) ఉత్కృష్టామ్, (ఏనామ్)రాజ్యశ్రియా యుక్తాం ప్రజామ్, (ఉత్) (శ్రాపయ) ఊర్ధ్వం నయ, (గిరౌ) పర్వతే (భారమ్) (హరన్నివ) (అథ) (అస్యై) అస్యాః, (మధ్యమ్) (ఏధతామ్) వర్ధతామ్, (శీతే) (వాతే) వాయౌ, (పునన్నివ) పృథక్ కుర్వన్నివ.॥౨౬॥

ఉర్ధ్వామేనాముచ్ఛ్రాపయేతి. శ్రీర్వై రాష్ట్రమశ్వమేధః శ్రియమేవాస్మై రాష్ట్రమూర్ధ్వముచ్ఛ్రయతి, గిరౌ భారꣳహరన్నివేతి, శ్రీర్వై రాష్ట్రస్య భారః శ్రియమేవాస్మై రాష్ట్రం సంనహ్యత్యథో శ్రియమేవాస్మిన్ రాష్ట్రమధినిదధాతి. అథాస్యై మధ్యమేధతామితి శ్రీర్వై రాష్ట్రస్య మధ్యంశ్రియమేవ రాష్ట్రే మధ్యతోఽన్నాద్యం దధాతి శీతే వాతే పునన్నివేతి, క్షేమో వై రాష్ట్రస్య శీతం క్షేమమేవాస్మై కరోతి. శత. కాం.౧౩.అ.౨.బ్రా.౯.కం. ౨,౩,౪.౫.॥౨౬॥

అన్వయః :-హే రాజన్! త్వం గిరౌ భారం హరన్నివైనామూర్ధ్వాముచ్ఛ్రాపయ. అథాస్యై మధ్యం ప్రాప్య శీతే వాతే పునన్నివ భవానేధతామ్.॥౨౬॥

భావార్థః:-అత్రోపమాలంకారౌ. యథా కశ్చిద్భారవాట్ శిరసి పృష్ఠే వా భారముత్థాప్య గిరిమారుహ్యోపరి స్థాపయేత్తథా రాజా శ్రియమున్నతిభావం నయేత్. యథా వా కృషీవలా బుసాదిభ్యోఽన్నం పృథక్కృత్య భుక్త్వా వర్ధంతే, తథా సత్యన్యాయేన సత్యాసత్యే పృథక్ కృత్య న్యాయకారీ రాజా నిత్యం వర్ధతే.॥౨౬॥

పదార్థము :- ఓ రాజా! (గిరౌ) పర్వతముపైకి (భారమ్) బరువును (హరన్నివ) చేర్చువాని వలె (ఏనామ్) ఈ రాజ్యలక్ష్మితో గూడిన (ఊర్ధ్వామ్) ఉత్తమశ్రేణికి చెందిన ప్రజలను (ఉచ్ఛ్రాపయ) ఎల్లప్పుడును అధికాధికముగ ఉన్నతి పరచుచుండుము (అథ) ఇప్పుడు (అస్యై) ఈ ప్రజలయొక్క (మధ్యమ్) మధ్యభాగమగు లక్ష్మిని పొంది (శీతే) శీతల (వాతే) పవనమునందు (పునన్నివ) కర్షకుల కృషిచే శుద్ధమగుచున్న అన్నాదులవలె, వాయువుయోగముచే స్వచ్ఛమగుచున్నజలములవలె నీవు (ఏధతామ్) వృద్ధిని ప్రాప్తిజేసికొనుచుండుము.॥౨౬॥

భావార్థము :-ఈ మంత్రమున రెండు ఉపమాలంకారములు గలవు. బరువును మోయువాడు తన శిరము లేక వీపుపై భారమునెత్తుకొని పర్వతముపైకెక్కి భారమును పైన స్థాపించునట్లు లక్ష్మిని ఉన్నతమొనర్చుటకై ప్రయత్నించవలెను. కర్షకుడు పొల్లు, ఊక మున్నగువాని నుండి స్వచ్ఛమగు ధాన్యమును వేరుపరచి అట్టి యన్నమును తినుచు, తినిపించుచు వృద్ధియగునట్లు సత్యన్యాయములచే సత్యాసత్యములను వేరుపరచి న్యాయము నొనర్చు రాజు సదా యభివృద్ధినొందుచుండును. ॥౨౬॥

26. O king, like the man taking a load up to the mountain, always lift up these excellent subjects of thine full of sovereign wealth!.

౧౩౩౩. ఊర్ధ్వమేనమిత్యస్య ప్రజాపతిర్ఋషిః, శ్రీర్దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నవ్విషయమే.

౧౩౩౩ ఊర్ధ్వమేనముచ్ఛ్రయతాద్ గిరౌ భారꣳ హరన్నివ।
అథాస్య మధ్యమేజతు శీతే వాతే పునన్నివ ॥౨౭॥

ప.విః- ఊర్ధ్వమ్, ఏనమ్, ఉత్, శ్రయతాత్, గిరౌ, భారమ్, హరన్నివేతి హరన్+ ఇవ, అథ, అస్య, మధ్యమ్, ఏజతు, శీతే, వాతే, పునన్నివేతి పునన్+ ఇవ.॥౨౭॥

పదార్థః:-(ఊర్ధ్వమ్) అగ్రగామినమ్, (ఏనమ్) రాజానమ్, (ఉచ్ఛ్రయతాత్) ఉచ్ఛ్రితం కుర్యాత్, (గిరౌ) పర్వతే, (భారమ్) (హరన్నివ) (అథ) (అస్య) రాష్ట్రస్య (మధ్యమ్) (ఏజతు) సత్కర్మసు చేష్టతామ్ (శీతే) (వాతే) (పునన్నివ). ॥౨౬॥

అన్వయః :-హే ప్రజాస్థ విద్వన్! భవాన్ గిరౌ భారం హరన్నివైనం రాజానమూర్ధ్వ ముచ్ఛ్రయతాత్. అథాస్య మధ్యం ప్రాప్య శీతే వాతే పునన్నివైజతు. ॥౨౬॥

భావార్థః:-అత్రోపమాలంకారౌ. యథా సూర్యో మేఘమండలే జలభారం నీత్వావర్షయిత్వా సర్వానున్నయతి తథైవ ప్రజా రాజపురుషానున్నయేదధర్మాచరణాద్భిభీయాచ్చ. ॥౨౬॥

పదార్థము :-ప్రజలయందుండు విద్వాంసుడా! నీవు (గిరౌ) పర్వతముపైకి (భారమ్) బరువును (హరన్నివ)చేర్చునట్లు (ఏనమ్) ఈ రాజ్యసంబంధ (ఊర్ధ్వమ్) సమస్త వ్యవహారముల ముందుండువానిగ (ఉచ్ఛ్రయతాత్) ఉన్నతి యుక్తునిగ నొనర్చుము (అథ) ఆ పిదప ఎట్లు (అస్య) ఈ రాజ్యముయొక్క (మధ్యమ్) మధ్యభాగమగు లక్ష్మిని ప్రాప్తించుకొని (శీతే) శీతల (వాతే)పవనమునందు (పునన్నివ) శుద్ధియగుచున్న అన్నాదులవలె (ఏజతు) ఉత్తమకర్మలందు ప్రయత్నమొనర్చుచుండుము. ॥౨౬॥

భావార్థము:-సూర్యుడు మేఘమండలమునకు జలములను చేర్చి అచ్చటినుండి వర్షింపజేసి సమస్తమును వృద్ధిపరచునట్లు ప్రజలు రాజపురుషులను ఉన్నత పరచవలయును. అధర్మాచరణమునందు వెరచియుండ వలయును. ॥౨౬॥

27. O learned persons among the subjects, elevate this king in all administrative designs, as a labourer taks a load up to the mountain. Having thus contibuted to the prosperity of the State, aspire after pure deeds, like the corn purified in a cool breeze!.

౧౩౩౪. యదస్యా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ప్రజాపతిర్దేవతా, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౩౩౪ యదస్యా౾అꣳహుభేద్యాః కృధు స్థూలముపాతసత్।

ముష్కావిదస్యా ఏజతో గోశఫే శకులావివ ॥౨౮॥

ప.విః- యత్, అస్యాః, అꣳహుభేద్యా౾ ఇత్యꣳహు+భేద్యాః, కృధు, స్థూలమ్, ఉపాతసదిత్యుప + అతసత్, ముష్కౌ, ఇత్, అస్యాః, ఏజతః, గోశఫ౾ ఇతి గో + శఫే, శకులావివేతి శకులౌ+ ఇవ. ॥౨౮॥

పదార్థః:- (యత్) యః, (అస్యాః) ప్రజాయాః, (అంహుభేద్యాః) అంహుమపరాధం యా భినత్తి తస్యాః, (కృధు) హ్రస్వమ్. కృధ్వితి హ్రస్వనామ....3.2. (స్థూలమ్) మహత్ కర్మ, (ఉపాతసత్) ఉపభూషయేత్ (ముష్కౌ) మూషకౌ, (ఇత్) ఏవ, (అస్యాః) (ఏజతః) కంపయతః, (గోశఫే) గోఖుర చిహ్నే, (శకులావివ) హ్రస్వౌ మత్స్యావివ. ॥28॥

అన్వయః:- యద్యో రాజా రాజపురుషశ్చాస్యా అంహుభేద్యాః కృధు స్థూలం కర్మోపాతసత్తావస్యా ఏజతో గోశఫే శకులావివ ముష్కావిదేజతః.॥28॥

భావార్థః:- అత్రోపమాలంకారః. యథా ప్రీతిమంతౌ మత్స్యావల్పేఽపి జలాశయే నివసతస్తథా రాజరాజపురుషావల్పేఽపి కరలాభే న్యాయేన ప్రీత్యా వర్తేయాతాం, యది దుఃఖచ్ఛేదికాయాః ప్రజాయాః స్వల్పమహదుత్తమం కర్మ ప్రశంసయేతాం తర్హి తౌ ప్రజా ఉపరక్తాః కృత్వా స్వవిషయే ప్రీతిం కారయేతామ్.॥28॥

పదార్థము :-(యత్) ఏ రాజు లేక రాజపురుషుడు (అస్యాః) ఇట్టి (అంహుభేద్యాః) అపరాధములను వినాశపరచునట్టి ప్రజలయొక్క (కృధు) కొంచెము మరియు (స్థూలమ్) అధికములగు కర్మలను (ఉపాతసత్) సుశోభితమొనర్చవలయునో, ఆ యురువురును (అస్యాః) ఇట్టి (ఏజతః) కర్మలనొనర్చ జేయుదురో, అట్టి మీరు (గోశఫే) గోవుగిట్టలచే భూమి యందేర్పడిన గుంటలయందు (శకులావివ) రెండు చిన్నచేపలవలె (ముష్కౌ, ఇత్) ప్రజలనుండి సేకరించిన శిస్తుధనమును దొంగిలించుటకు భీతిల్లుదురు. ॥28॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఒక దాని నొకటి ప్రేమించుకొను చేపలు చిన్నచెరువు లేక గుంటయందున్నను నిరంతరము ఉత్సాహముగనున్నట్లే రాజు మరియు రాజపురుషులు కొద్ది పాటి శిస్తు లాభమునందు న్యాయముచేగూడిన ప్రీతితో వర్తించవలయును. దుఃఖములను దూరపరచు ప్రజల యొక్క చిన్నవిగాని, పెద్దవిగాని, చేసిన సత్కర్మలను ప్రశంస యొనర్చుచు వారిరువురును ప్రజలను ప్రసన్నులనుగ జేసి తమయందు వారికి ప్రీతిగలునట్లు మెలగవలయును. ॥28॥

28. The king and offcials, who contribute to the grandeur of their subjects in part of full, and both make them energetic, tremble when they unjustly realise taxes from them, just as tiny fishes tremble in the water below the cow's hooves.

1332. యద్దేవాస ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, విద్వాంసో దేవతాః, అనుష్టుప్ ఛందః గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మళల విషయ మయ్యదియే.

1332 యద్దేవాసో లలామగుం ప్రవిష్టీమినమావిషుః సక్థ్నా।
దేదిశ్యతే నారీ సత్యస్యాక్షిభువో యథా ॥29॥

ప.విః- యత్, దేవాసః, లలామగుమితి లలామ+గుమ్, ప్ర, విష్టిమినమ్, ఆవిషుః, సక్నా, దేదిశ్యతే, నారీ, సత్యస్య అక్షిభువఇత్యక్షి+భువః, యథా.॥౨౯॥

పదార్థః:-(యత్) యమ్, (దేవాసః) విద్వాంసః, (లలామగుమ్) యేన న్యాయేనేప్సాం గచ్ఛంతి ప్రాప్నువంతి తమ్. ((ప్ర) (విష్టిమినమ్) విశిష్టా బహవః ష్టీమా ఆర్ద్రీభూతాః పదార్థా విద్యంతే యస్మింస్తమ్, (ఆవిషుః) వ్యాప్నుయుః, (సక్నా) శరీరావయవేన, (దేదిశ్యతే) భృశముపదిశ్యేత, (నారీ) నరస్య స్త్రీ, (సత్యస్య) (అక్షిభువః) యదక్షిణి భవతి ప్రత్యక్షం తస్య. (యథా).॥౨౯॥

అన్వయః:-హే రాజన్! యథా సత్యస్యాక్షిభువో మధ్యేవర్తమానా దేవాసః సక్నా నారీవ యద్విష్టిమినం లలామగుం న్యాయం ప్రావిషుర్యథా చాఽప్తేన సత్యమేవ దేదిశ్యతే తథా త్వమాచర.॥౨౯॥

భావార్థః:-అత్రోపమాలంకారః. యథా శరీరాంగైః స్త్రీ పురుషౌ లక్ష్యేతే తథా ప్రత్యక్షాది ప్రమాణైః సత్యం లక్ష్యతే, తేన సత్యేన విద్వాంసో యథా ప్రాప్తవ్య మార్ద్రీభావం ప్రాప్నుయుస్తథేతరే రాజప్రజాస్థాః స్త్రీపురుషా విద్యయా వినయం ప్రాప్య సుఖ మన్విచ్ఛంతు.॥౨౯॥

పదార్థము :- ఓ రాజా! (యథా) ఎట్లు (సత్యస్య) సత్యము (అక్షిభువః) కన్నులయెదుట జరిగిన ప్రత్యక్షవ్యవహారమునందున్న (దేవాసః) విద్వాంసులు (సక్నా)తొడ మరియు తన శరీరాంగముచే (నారీ) స్త్రీ వలె (యత్) ఏది (విష్టిమినమ్) సుందరము మరియు తడి గలిగిన పదార్థముగలదో (లలామగుమ్) మనోవాంఛితఫలమును పొందునట్టి న్యాయమును (ప్రావిషుః) వ్యాప్తి గలదో లేక ఏవిధముగ శాస్త్రవేత్తలగు విద్వాంసులు సత్యమును (దేదిశ్యతే) నిరంతరము ఉపదేశించుచుందురో అదేవిధముగ మీరును ఆచరణ మొనర్చుచుండుడు. ॥౨౯॥

భావార్థము :-ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. శరీరాంగములచే స్త్రీపురుషులు లక్షింపబడుచున్నట్లు ప్రత్యక్షాది ప్రమాణములద్వారా సత్యము లక్షింప బడును. ఆ సత్యముచే విద్వాంసులు పొందదగు కోమలత్వమును పొందునటులనే రాజు మరియు ప్రజలయొక్క స్త్రీపురుషులెల్లరును విద్యచే వినయము పొంది సుఖముల నపేక్షింతురుగా. ॥౨౯॥

29. Just as we distinguish between man and woman from their organs, so we realise truth from visible evidence. Learned persons with the help of truth acquire humility and their desired objects.

౧౩౩౬.యద్ధరిణ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజా దేవతా, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః స రాజా కథమాచరేదిత్యాహ ఆ రాజెట్టుల ఆచరించవలయును?

౧౩౩౬ యద్ధరిణో యవమత్తి న పుష్టం పశు మన్యతే ।

శూద్రా యదర్యజారా న పోషాయ ధనాయతి ॥౩౦॥

ప.విః- యత్, హరిణః, యవమ్, అత్తి, న, పుష్టమ్, పశు, మన్యతే, శూద్రా, యత్, అర్యజారేత్యర్య + జారా, న, పోషాయ, ధనాయతి.॥౩౦॥

పదార్థః :-(యత్) యః, (హరిణః) పశుః, (యవమ్) (అత్తి) (న) (పుష్టమ్) (పశు) పశుమ్, (మన్యతే) (శూద్రా) శూద్రస్య స్త్రీ, (యత్) యా, (అర్యజారా) అర్యో స్వామివైశ్యో జారయతి వయసా హంతి సా, (న) నిషేధే, (పోషాయ) పుష్టయే, (ధనాయతి) ఆత్మనో ధనమిచ్ఛతి. ॥౩౦॥

అన్వయః :-యత్ యో రాజా హరిణో యవమత్తీవ పుష్టం పశు న మన్యతే స యదర్యజారా శూద్రేవ పోషాయ న ధనాయతి.॥౩౦॥

భావార్థః :-యో రాజా పశువద్వ్యభిచారే వర్తమానః ప్రజాపుష్టిం న కరోతి, స ధనాఢ్యా శూద్రా జారా దాసీవ సద్యో రోగీ భూత్వా పుష్టిం వినాశ్య ధనహీనతయా దరిద్రః సన్ మ్రియతే, తస్మాద్రాజా కదాచిదీర్ష్యాం వ్యభిచారం చ నాచరేత్. ॥౩౦॥

పదార్థము :-(యత్) ఏ రాజు (హరిణః) హరిణము [జింక] ఎట్లు (యవమ్) పంటచేలయందు పెరిగినయవలు మున్నగువానిని (అత్తి) తినునో, అట్లే (పుష్టమ్) పుష్టి (పశు) చూడదగిన తన ప్రజలను (నమన్యతే) సరకు చేయదో, అనగా ప్రజలు బలపరాక్రమములతో నుండుటను లక్ష్యముంచక తినుచుండునో ఆ రాజు (యత్) ఎవడు (అర్యజారా) యజమానుని లేక వైశ్యవంశమును పడుచుదనమునుండి వృద్ధులనుగాజేయు దాసియగు (శూద్రా) శూద్రస్త్రీవలె (పోషాయ) పుష్టికొరకు (న ధనాయతి) తన ధనమునే వాంఛించువాడు కాకుండును. ॥౩౦॥

భావార్థము :-ఏ రాజు వ్యభిచారమునందు పశువువలె సంచరించుచు ప్రజలను పుష్టిపరచడో, ఆతడు ధనాఢ్యురాలగు శూద్రస్త్రీయొక్క జారకర్మనొనర్చు దాసివలె శీఘ్రముగానే రోగిష్టియై తన సర్వశక్తులను నష్టపరచుకొని ధనహీనతచే దరిద్రుడై మరణించును. కావున రాజు సదా ఈర్ష్య, వ్యభిచారములను ఆచరించవలదు. ॥౩౦॥

30. A licentious king who squeezes money out of his subjects, like the deer who destroys the barley field, cannot see his people hrive. A Shudra maid servant who has got illicit connection with her master, does not desire the progress of her family.

౧౩౩౭. యద్ధరిణ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజప్రజే దేవతే, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః స రాజా కేన హేతునా నశ్యతీత్యాహ. ఆ రా జేకారణముచే నశించిపోవును?

౧౩౩౭ యద్ధరిణో యవమత్తి న పుష్టం బహు మన్యతే।

శూద్రో యదర్యాయై జారో న పోషమను మన్యతే ॥౩౦॥

ప. విః- యత్, హరిణః, యవమ్, అత్తి, న, పుష్టమ్, బహు, మన్యతే, శూద్రః, యత్, అర్యాయై, జారః, న, పోషమ్, అను, మన్యతే.॥౩౦॥

పదార్థః :- (యత్) యః, (హరిణః) (యవమ్) (అత్తి) భక్షయతి, (న) (పుష్టమ్) ప్రజాజనమ్ (బహు) అధికమ్ (మన్యతే) జానాతి (శూద్రః) మూర్ఖకులోత్పన్నః (యత్) యః (అర్యాయై) అర్యాయాః స్వామినో వైశ్యస్య వా స్త్రియాః (జారః) వ్యభిచారేణ వయోహంతా (న) నిషేధే (పోషమ్) పుష్టిమ్ (అను) (మన్యతే).॥౩౦॥

అన్వయః :- యద్యః శూద్రోఽర్యాయై జారో భవతి స యథా పోషం నాఽనుమన్యతే యత్ యో రాజా హరిణో యవమత్తీవ పుష్టం ప్రజాజనం బహు న మన్యతే. స సర్వతః క్షీణో జాయతే.॥౩౦॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యది రాజా రాజపురుషాశ్చ పరస్త్రీవేశ్యాగమనాయ పశువద్వర్తంతే తాన్ సర్వే విద్వాంసః శూద్రానివ జానంతి, యథా శూద్ర ఆర్యకులే జారో భూత్వా సర్వాన్ సంకరయతి తథా బ్రాహ్మణక్షత్రియవైశ్యాః శూద్రకులే వ్యభిచారం కృత్వా వర్ణసంకరనిమిత్తా భూత్వా నశ్యంతి.॥౩౦॥

పదార్థము :- (యత్) ఎవడు (శూద్రః) మూర్ఖకులమున జన్మించిన మూఢుడు (అర్యాయై) తనస్వామి అనగా ఎవరిసేవకుడో ఆ యజమాని భార్యతోనో లేక వైశ్యస్త్రీతోనో (జారః) వ్యభిచరించుచు తన ఆయువును క్షీణపరచుకొనువాడగుచున్నాడో, వాడెట్లు (పోషమ్) పుష్టి, మర్యాదలను (న అనుమన్యతే) ఆలోచించడో, లేక (యత్) ఏ రాజు (హరిణః) హరిణమువలె (యవమ్) మొలిచిపెరుగుచున్న యవలు మున్నగు చేలను (అత్తి) తినుచుండునో, అట్లే (పుష్టమ్) ధనైశ్వర్యములు, స్త్రీ, సంతానము, సుఖము మున్నగు వానితో

పుష్టియైయున్న తన ప్రజలను (బహు) అధికముగ (న మన్యతే) మాన్యత నీయడో ఆతడన్ని దిశలనుండి హీన క్షీణుడు, నష్టభ్రష్టుడై పోవును. ॥30॥

భావార్థము :-ఈ మంత్రమున వాచక లుప్తోపమాలంకార మున్నది. ఏ రాజు మరియు రాజపురుషులు పరస్త్రీ, వేశ్యాగమనములకై పశువులవలె వర్తింతురో, అట్టి వారిని విద్వాంసులు శూద్రునిగా భావించవలెను. శూద్రమూర్ఖజనము, శ్రేష్ఠులకులములందు వ్యభిచరించి ఎల్లరను వర్ణసంకర మొనర్చునట్లు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యకులములవారు శూద్రులతో వ్యభిచరించి వర్ణసంకరమునకు కారకులైన వినాశముపాలగుదురు. ॥30॥

31. A King, who destroys his subjects, like the deer the barley field, cannot see his people thrive.

A Shudra servant who has got illicit connection with his mistress, does not desire the progress of his family.

1338. దధిక్రాప్ణ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజా దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః స రాజా కస్యేవ కిం వర్ధయేదిత్యాహ. ఆ రాజు ఎవరివలె దేని నభివృద్ధి పఱచవలయును?

1338 దధిక్రావ్ణో౽ అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః।

సురభి నో ముఖా కరత్ ప్రణ౽ ఆయూꣳషి తారిషత్ ॥31॥

ప.వి:- దధిక్రావ్ణ ఇతి దధి+క్రావ్ణః, అకారిషమ్, జిష్ణోః, అశ్వస్య, వాజినః, సురభి, నః, ముఖా, కరత్ ప్ర, నః, ఆయూꣳషి, తారిషత్. ॥31॥

పదార్థః :-(దధిక్రాప్ణః) యో దధీన్ పోషకాన్‌ధారకాన్ వా క్రామ్యతి తస్య, (అకారిషమ్) కుర్యామ్ (జిష్ణోః) జయశీలస్య (అశ్వస్య) ఆశుగామినః (వాజినః) బహువేగవతః, (సురభి) ప్రశస్తసుగంధియుతాని, (నః) అస్మాకమ్ (ముఖా) ముఖాని, (కరత్) కుర్యాత్, ((ప్ర) (నః) (అస్మాకమ్) (ఆయూంషి) (తారిషత్) సంతారయేత్. ॥31॥

అన్వయః :-హే రాజన్! యథా౽హం దధిక్రావ్ణో వాజినో జిష్ణోరశ్వస్యేవ వీర్యమకారిషం తథా భవాన్ నః సురభి ముఖేవ వీర్యం ప్రకరన్న ఆయూంషి తారిషత్. ॥31॥

భావార్థః :-యథా౽శ్వశిక్షకా అశ్వాన్ వీర్యరక్షణనియమేన బలిష్ఠాన్ సంగ్రామే విజయనిమిత్తాన్ కుర్వంతి తథైవాధ్యాపకోపదేశకాః కుమారాన్ కుమారీంశ్చ పూర్ణేన బ్రహ్మచర్యసేవనేన విద్యాయుక్తాన్ విదుషీశ్చ కృత్వా శరీరాత్మబలాయ ప్రవర్త్య దీర్ఘాయుషో యుద్ధశాలీనాన్ సంపాదయేయుః. ॥31॥

పదార్థము :- ఓ రాజా! నేను (దధిక్రాన్ణః) ధారణ పోషణ మొనర్చువారికి లభించునట్టి (వాజినః) అధిక వేగము గలది (జిష్ణోః) జయించునది మరియు (అశ్వస్య) త్వరగాపరుగిడు తురగమువంటి పరాక్రమమును (అకారిషమ్) నేను చేయుచున్నట్లు నీవును (నః) మాయొక్క (సురభి) సుగంధముతో గూడిన (ముఖా) ముఖములవంటి పరాక్రమమును (ప్ర, కరత్) ఉత్తమముగ నొనర్చుము. మరియు (నః) మా యొక్క (ఆయూంపి) ఆయుష్యములను (తారిషత్) వాని యవధి [హద్దు] ని దాటించుము. ॥౩౨॥

భావార్థము :- అశ్వశిక్షకులు అశ్వములను పరాక్రమ రక్షణ నియమములద్వార బలిష్ఠము మరియు రణక్షేత్రములందు విజయమును సాధించునవిగా నొనర్చునట్లే అధ్యాపకోపదేశకులు విద్యల నభ్యసించు బాలబాలికలను సంపూర్ణ బ్రహ్మచర్యసేవనమున విద్వాంస, విదుషీ రత్నములుగ, శరీరాత్మల బలముకొరకు ప్రవృత్తమొనర్చి దీర్ఘాయుష్మంతులుగను, రణవిద్యకోవిదులుగను నొనర్చవలయును. ॥౩౨॥

32. I sing the praise of God, obtainable by him who deeply meditates upon Him, the Remover of miseries, and full of splendour. May He strengthen our vital breaths, and prolong days we have to live.

౧౨౩౯. గాయత్రీత్యస్య ప్రజాపతి ర్ఋషిః, విద్వాంసో దేవతాః, ఉష్ణిక్ ఛందః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౨౩౯ గాయత్రీ త్రిష్టుబ్జగత్యనుష్టుప్పఙ్క్త్యా సహ।

బృహత్యుష్ణిహా కకుప్సూచీభిః శమ్యన్తు త్వా ॥౩౩॥

ప.వి:- గాయత్రీ, త్రిష్టుప్, త్రిస్తుభితి త్రి+స్తుప్, జగతీ, అనుష్టుప్, అనుస్తుబిత్యను+స్తుప్, పంక్త్యా, సహ, బృహతీ ఉష్ణిహా, కకుప్, సూచీభిః, శమ్యన్తు, త్వా. ॥౩౩॥

పదార్థః :- (గాయత్రీ) గాయంతం త్రాయమాణా (త్రిష్టుప్) యయాఽధ్యాత్మికాధిభౌతికాధిదైవికాని త్రీణి సుఖాని స్తోభతే స్తభ్నాతి సా (జగతీ) జగద్వద్విస్తీర్ణా (అనుష్టుప్) యయాఽనుష్టోభతే సా. (పంక్త్యా) విస్తృతయా క్రియయా (సహ) (బృహతీ) మహదర్థా. (ఉష్ణిహా) యయా ఉషః స్నిహ్యతి తయా (కకుప్) లాలిత్యయుక్తా (సూచీభిః) సేవనసాధికాభిః. (శమ్యంతు) (త్వా) త్వామ్. ॥౩౩॥

అన్వయః :- హే విద్వన్! యే విద్వాంసః పంక్త్యా సహ గాయత్రీ త్రిష్టుబ్జగత్యనుష్టుబుష్ణిహా సహ బృహతీ కకుప్సూచీభిరివ త్వా త్వాం శమ్యంతు. తాంస్త్వం సేవస్వ. ॥౩౩॥

భావార్థః :-యే విద్వాంసో గాయత్ర్యాదిఛందో౽ర్థవిజ్ఞాపనేన మనుష్యాన్ విదుషః కుర్వంతి సూచ్యా ఛిన్నం వస్త్రమివ భిన్నమంతాన్యనుసంద ధత్యైకమంత్యే స్థాపయంతి తే జగత్కల్యాణకారకా భవంతి.॥33॥

పదార్థము :- విద్వాంసుడా! ఏ విద్వాంసులు (పంక్త్యా) విస్తారవంతమగు పంక్తి ఛందస్సుతో (సహ) గూడ ఏ (గాయత్రీ) గానమొనర్చు వారిని రక్షించు గాయత్రీ ఛన్దస్సు (త్రిష్టుప్) ఆధ్యాత్మిక, ఆధిదైవిక, అధిభౌతిక మను నీ మూడు దుఃఖముల నిలిపివేయునట్టి త్రిష్టుప్ ఛన్దస్సు (జగతీ) జగత్తువలె వ్యాప్తమైయున్న జగతీ ఛన్దస్సు (అనుష్టుప్) ఎద్దానివెనకనుండి ప్రాపంచిక దుఃఖములను స్థగితమొనర్చబడునో అట్టి అనుష్టుప్ ఛందస్సు (ఉష్ణిహా) ప్రాతఃకాలమునందు ప్రాప్తించునట్టి ఉష్ణిక్ ఛందస్సుతో గూడ (బృహతీ) గంభీరాశయముగల బృహతీఛందము (కకుప్) లలితపదముల అర్థముతో గూడి యున్న కకుప్ఛందస్సుతో (సూచీభిః) సూదులతో వస్త్రములను కుట్టునట్లు (త్వా) నిన్ను (శమ్యన్తు) శాంతియుక్తులుగ నొనర్చెదరో లేక సకల విద్యలను బోధించెదరో వారిని నీవు సేవించుము. ॥33॥

భావార్థము :-ఏ విద్వాంసులు గాయత్రీ మున్నగు ఛందస్సుల అర్థములను జూపుచు మానవులను విద్వాంసులను గా జేయుదురో, చిరిగిన వస్త్రములను సూదితో కుట్టునట్లు వేర్వేరుభావములు [మతములు] గలవారిని సత్యమార్గమునందు కలిపివేసెదరో మరియు వారిని ఒక్కమతము [ఏకాభిప్రాయము] గలవారినిగ జేయుదురో, వారు జగత్కల్యాణ కారకు లగుచున్నారు. ॥33॥

33. O king, may the vedic verses in Gayatri, Trishtup, Jagati, Anushtup, Pankti, Brihati, Ushnik and Kakup metres uttered by the subjects, pacify thee!.

౧౩౪౦. ద్విపదా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ప్రజా దేవతాః, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునర్విద్వాంసః కిం కుర్యురిత్యాహ. విద్వాంసు లేమి యొనర్చుదురు?

౧౩౪౦ ద్విపదా యాశ్చతుష్పదాస్త్రిపదా యాశ్చ షట్పదాః ।

విచ్ఛన్దా యాశ్చ సచ్ఛన్దాః సూచీభిః శమ్యన్తు త్వా ॥34॥

ప.వి:- ద్విపదా ఇతి ద్వి+పదాః, యాః, చతుష్పదా ఇతి చతుః+పదాః, త్రిపదా ఇతి త్రి+పదాః, యాః, చ, షట్పదా ఇతి షట్+పదాః, విచ్ఛన్దా ఇతి వి+ఛందాః, యాః, చ, సచ్ఛందా ఇతి సచ్ఛన్దాః, సూచీభిః, శమ్యన్తు, త్వా.॥34॥

పదార్థః :- (ద్విపదాః) ద్వే పదే యాసు తాః (యాః) (చతుష్పదాః) చత్వారి పదాని యాసు తాః, ((త్రిపదాః) త్రీణి పదాని యాసు తాః (యాః) (చ) (షట్పదాః) షట్పదాని యాసు తాః. (విచ్ఛందాః) వివిధాని ఛందాంస్యూర్జనాని యాసు తాః (యాః) (చ) (సచ్ఛందాః) సమానాని ఛందాంసి యాసు తాః,(సూచీభిః) అనుసంధానసాధికాభిః, క్రియాభిః, (శమ్యన్తు) (త్వా).॥34॥

అన్వయః :- యే విద్వాంసః సూచీభిర్యా ద్విపదా యాశ్చతుష్పదా యాస్త్రిపదా యాశ్చ షట్పదా యా విచ్ఛందా యాశ్చ సచ్ఛందాస్త్వాం గ్రాహయిత్వా శమ్యంతు శమం ప్రాపయంతు తాన్ నిత్యం సేవస్వ.॥34॥

భావార్థః :-యే విద్వాంసో మనుష్యాన్ బ్రహ్మచర్యనియమేన వీర్యవృద్ధిం ప్రాపయ్యారోగాన్ జితేంద్రియాన్ విషయాసక్తివిరహాన్ కృత్వా ధర్మ్యే వ్యవహారే చాలయంతి తే సర్వేషాం పూజ్యా భవంతి.॥34॥

పదార్థము :- ఏ విద్వాంసులు (సూచీభిః) సంధులను గలిపివేయునట్టి క్రియలద్వారా (యాః) ఏ (ద్విపదాః) రెండేసి పాదములుగలవియు (చతుష్పదాః) నాలుగేసి పాదములుగలవియు (త్రిపదాః) మూడు పాదములు గలవియు (చ) మరియు (యాః) ఏవి (షట్పదాః) ఆరుపాదములు గల ఏ (విచ్ఛన్దాః) అనేక విధములగు పరాక్రమముగలవి (చ) మరియు (యాః) ఏవి (సచ్ఛన్దాః) ఒకే విధమగు ఛందస్సులు గలవియో, అట్టిక్రియలను (త్వా) నీకు లబ్ధపరచి (శమ్యన్తు) శాంతిసుఖములను గలిగింతురో అట్టివారిని నీవు సదా సేవించుచుండుము. ॥34॥

భావార్థము :-ఏ విద్వాంసుడు మానవులను బ్రహ్మచర్య నియమమున వీర్యవంతులుగా, రోగరహితులుగా, జితేంద్రియులుగా, విషయాసక్తి రహితులుగా నొనర్చి ధర్మయుక్త వ్యవహారములందు నడిపించెదరో అట్టి వారు సర్వజనులకు పూజనీయులు, సత్కారయోగ్యులుగ నగుదురు. ॥34॥

34. O king, may the two-footed, four footed, three-footed, sixfooted metrical divisions, with different metres or one uniform metre, uttered by the subjects pacify thee.

1341. మహానామ్న్య ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ప్రజా దేవతా, భురిగుష్ణిక్ ఛందః, ఋషభః స్వరః.

పునర్విద్వాంసః కీదృశా భవేయురిత్యాహ. విద్వాంసు లెటులుండవలయును?

1341 మహానామ్న్యో రేవత్యో విశ్వా ఆశాః ప్రభూవరీః।

మైఘీర్విద్యుతో వాచః సూచీభిః శమ్యన్తు త్వా ॥35॥

ప.వి:- మహానామ్న్య ఇతి మహా+నామ్న్యః, రేవత్యః, విశ్వాః, ఆశాః, ప్రభూవరీరితి ప్ర+భూవరీః, మైఘీః. విద్యుత ఇతి వి+ద్యుతః, వాచః, సూచీభిః, శమ్యన్తు, త్వా.॥35॥

పదార్థః :-(మహానామ్న్యః) మహన్నామ యాసాం తాః, (రేవత్యః) బహుధనయుక్తాః (విశ్వాః) అఖిలాః, (ఆశాః) దిశః, (ప్రభూవరీః) ప్రభుత్వయుక్తాః (మైఘీః) మేఘానామివమాః, (విద్యుతః) (వాచః) (సూచీభిః) (శమ్యంతు) (త్వా) త్వామ్.॥35॥

అన్వయః :-హే జిజ్ఞాసో! సూచీభిర్యా మహానామ్న్యో రేవత్యః ప్రభూవరీర్విశ్వా ఆశా ఇవ మైఘీ ర్విద్యుత ఇవ చ వాచస్త్వా శమ్యంతు. తాస్త్వం గృహాణ.॥35॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యేషాం వాచో దిగ్వత్సర్వాసు విద్యాసు వ్యాపికా మేఘస్థా విద్యుదివ సర్వార్థప్రకాశికాః సంతి తే శాంత్యా జితేంద్రియత్వం ప్రాప్య మహాకీర్తయో జాయంతే.॥35॥

పదార్థము :-జ్ఞానార్జనము నొరనర్చు జిజ్ఞాసువా (సూచీభిః) సంధింపజేయు క్రియలతో ఏ (మహానామ్న్యః) గొప్ప పేరువహించిన (రేవత్యః) అనేక విధములగు ధనము మరియు (ప్రభూవరీః) ప్రభుత్వముతో గూడిన (విశ్వాః) సమస్త (ఆశాః) దిశల వలె (మైఘీః) మేఘముల కలవరము (విద్యుతః) విద్యుత్తు వలె గలదో, అట్టి (వాచః) వాణి (త్వా) నిన్ను (శమ్యన్తు) శాంతియుక్త మొనర్చు గాక! వానిని నీవు గ్రహించుము.॥35॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఎవని వాణి దిశలవలె సకల విద్యలందు వ్యాప్తియగుచు మేఘములందు ఇమిడియున్న విద్యుత్తు వలె అర్థమును ప్రకాశపరచునదై యున్నదో అట్టి విద్వాంసుడు శాంతితో జితేంద్రియత్వమును పొంది గొప్ప కీర్తిప్రతిష్ఠలను పొందును. ॥35॥

35. May the Mahanamni and Revati vedic verses, all far spread Supreme Regions, the lightning in the clouds, and the voices uttered by the subjects, satisfy the king.

౧౩౪౨.నార్య ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, స్త్రియో దేవతాః, భురిగుష్ణిక్ ఛందః, ఋషభః, స్వరః.

అథ కన్యాః కియద్ బ్రహ్మచర్యం కుర్యు రిత్యాహ.

కన్య లెంత బ్రహ్మచర్యము ననుష్ఠించవలయును?

౧౩౪౨ నార్యస్తే పత్న్యో లోమ విచిన్వన్తు మనీషయా।

దేవానాం పత్న్యో దిశః సూచీభిః శమ్యన్తు త్వా॥36॥

ప.వి:- నార్యః, తే, పత్న్యః, లోమ, వి, చిన్వన్తు, మనీషయా, దేవానామ్, పత్న్యః, దిశః, సూచీభిః, శమ్యన్తు, త్వా.॥౩౬॥

పదార్థః :-(నార్యః) నరాణాం స్త్రియః (తే)తవ,(పత్న్యః) స్త్రియః, (లోమ) అనుకూలం వచనమ్, (వి) (చిన్వంతు) సంచితం కుర్వంతు. (మనీషయా) మనస ఈషణకర్త్ర్యా ప్రజ్ఞయా, (దేవానామ్) విదుషామ్, (పత్న్యః) స్త్రియః (దిశః) (సూచీభిః) అనుసంధాన క్రియాభిః, (శమ్యంతు) (త్వా) త్వామ్.॥౩౬॥

అన్వయః :-హే విదుష్యధ్యాపికే! యాః కుమార్యో మనీషయా తే లోమ విచిన్వంతు తా దేవానాం నార్యః పత్న్యో భవంతు. హే కుమారి! యా దేవానాం పత్న్యో భూత్వా సూచీభిః దిశ ఇవ శుద్ధా విదుష్యః సంతి తాస్త్వా త్వాం శమ్యంతు.॥౩౬॥

భావార్థః:-యాః కన్యా ఆద్యే వయసి అషోడశాదాచతుర్వింశద్వర్షబ్రహ్మచర్యేణ విద్యాసుశిక్షాః ప్రాప్య స్వసదృశానాం పత్న్యః స్యుస్తాః దిశ ఇవ సుప్రకాశితకీర్తయో భవంతి. ॥౩౬॥

పదార్థము :- పండితురాలవు, అధ్యాపకురాలవునగు ఓ విదుషీమణీ! ఏ కుమారీరత్నములు (మనీషయాః) తీక్ష్ణబుద్ధిచే (తే) నీయొక్క (లోమ) అనుకూలమగు ఆజ్ఞలను (విచిన్వన్తు) సమకూర్చెదరో వారు (దేవానామ్) పండితులకు (నార్యః, పత్న్యః) పండితుల పత్నులగుదురు. ఓ కుమారీ ఏ పండితులకు (పత్న్యః) పత్నివగుదువో (సూచీభిః) సంధించు క్రియలద్వారా (దిశః) ఎవరు దిశలవలె శుద్ధ పాకవిద్యను చదివియున్నారో, అట్టివారు (త్వా) నీకు (శమ్యన్తు) శాంతిని, జ్ఞానమును ప్రాప్తింపజేయుదురుగాక!॥౩౬॥

భావార్థము :- ఏ కన్యలు మొదటి వయస్సునందు ౧౬ నుండి ౨౪ సంవత్సరముల వయస్సువచ్చు వరకు బ్రహ్మచర్యముద్వారా విద్య, ఉత్తమ శిక్షణలను పొంది తమకు సదృశులగు భర్తలకు పత్నులగుదురో వారు దిశలవలె ఉత్తమ ప్రకాశముతో గూడిన కీర్తిని పొందినవా రగుదురు. ॥౩౬॥

36. O learned teachress, the girls, who with sharp intellect, obey the order, become the wives of learned persons. O unmarried girl, the wives of learned persons, who through careful inspection learn the art of cooking, pure like the regions, grant thee knowledge and peace!.

౧౩౪౩.రజతా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః స్త్రియో దేవతాః, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తాః కీదృశో భవేయురిత్యాహ. ఆ కన్యలెటులుండవలెను?

౧౩౪౩ రజతా హరిణీః సీసా యుజో యుజ్యన్తే కర్మభిః।

అశ్వస్య వాజినస్త్వచి సిమాః శమ్యన్తు శమ్యన్తీః॥౩౭॥

ప.వి:- రజతాః హరిణీః, సీసాః, యుజః యుజ్యన్తే, కర్మభిరితి కర్మ+భిః, అశ్వస్య, వాజినః, త్వచి, సిమాః, శమ్యన్తు, శమ్యన్తీః.॥౩౭॥

పదార్థః:-(రజతాః) అనురక్తాః, (హరిణీః) ప్రశస్తో హరణం విద్యతే యాసాం తాః, (సీసాః) ప్రేమబంధికాః. అత్ర 'షిఞ్ బంధనే' ఇత్యస్మాదౌణాదికః క్సః ప్రత్యయోఽన్యేషామపీతి దీర్ఘః (యుజః) సమాహితాః, (యుజ్యంతే) (కర్మభిః) ధర్మ్యాభిః క్రియాభిః (అశ్వస్య) వ్యాప్తుం శీలస్య (వాజినః) ప్రశస్తబలవతః (త్వచి) సంవరణే. (సిమాః) ప్రేమ్ణా బద్ధాః, (శమ్యంతు) ఆనందంతు, (శమ్యంతీః) శమం ప్రాప్నువతీః ప్రాపయంత్యో వా.॥౩౭॥

అన్వయః :- యథా స్వయంవరా వాజినోఽశ్వస్య త్వచి సంయుజ్యంతే తథా కర్మభీ రజతా హరిణీః సీసా యుజః శమ్యంతీః సిమా హృద్యాన్ పతీన్ ప్రాప్య శమ్యంతు.॥౩౭॥

భావార్థః :-హే మనుష్యాః! యే సుశిక్షితాః స్వయంవరా భూత్వా స్త్రీపురుషాః స్వేచ్ఛయా పరస్పరస్మిన్ ప్రీతా వివాహం కుర్వంతి తే భద్రాన్ లావణ్యగుణస్వభావయుక్తాన్ సంతానానుత్పాద్య సదానందంతి.॥౩౭॥

పదార్థము :-స్వయంవర విధానముగ వివాహితలగు స్త్రీ లెట్లు (వాజినః) ప్రశంసనీయబలముగలవాడు (అశ్వస్య) ఉత్తమ గుణశాలియగు తన పతిని (త్వచి) కప్పుకొనుట [సంవరణమొనర్చుట] యందు (యుజ్యన్తే) సంయుక్తమగుదురో, అనగా పతిని వస్త్రాదులతో అలంకరించుటవంటి సేవలందు లీనమగుదురో, అట్లే (కర్మభిః) ధర్మయుక్త క్రియలద్వారా (రజతాః) అనురాగము, అనగా ప్రీతిని పొందినవారు (హరిణీః) ప్రశంసిత స్వీకృతి గలవారు, అట్టి (సీసాః) ప్రేమగలవారు (యుజః) సావధానచిత్తులై, శ్రేష్ఠకర్మలొనర్చువారు (శమ్యన్తీః) శాంతిని పొందినవారు, శాంతిని గలిగించువారు (సిమాః) ప్రేమచే బంధితురాండ్రగు స్త్రీలు తమ హృదయములకన్న మిన్నగా తమ పతులను ప్రాప్తించుకొని (శమ్యన్తు) ఆనందము ననుభవింతురుగాక!॥౩౭॥

భావార్థము :- మానవులారా! విద్యాసుశిక్షణములు గలిగి స్వయంవర విధానముచే వివాహితులగు స్త్రీ పురుషులు స్వేచ్ఛగా పరస్పరప్రేమ గలిగినవారై, లావణ్యము, చక్కని గుణములు, ఉత్తమస్వభావముగల సంతానము నుత్పన్నపరచి సదా ఆనందముతో గూడినవారగుదురు. ॥౩౭॥

37. Affectionate, fascinating, a morous wives, well trained in domestic economy, according to religious rites, are united for life with powerful husbands full of noble qualities, and placed under their protection. May they tranquil and peaceful, bound by the ties of affection, enjoy life.

౧౩౪౪.కువిదంగేత్యస్య ప్రజాపతిర్ఋషిః, సభాసదో దేవతాః, నిచృత్పంక్తి శ్ఛందః, పంచమః స్వరః.

అథాఽధ్యాపకాఽధ్యేతారః కీదృశాః స్యురిత్యాహ.

చదువువారు, చెప్పువారు ఎటువంటివారుగ నుండవలయును.

౧౩౪౪ కువిదఙ్గ యవమన్తో యవఞ్చిద్యథా దాన్త్యనుపూర్వం వియూయ।

ఇహేహైషాం కృణుహి భోజనాని యే బర్హిషో నమఽఉక్తిం యజన్తి॥౩౮॥

ప.విః- కువిత్, అఙ్గ, యవమన్త ఇతి యవ+మంతః, యవమ్, చిత్, యథా, దాన్తి, అనుపూర్వ మిత్యను+పూర్వమ్, వియూయేతి వి+యూయ, ఇహేహేతీహ+ ఇహ, ఏషామ్, కృణుహి, భోజనాని, యే బర్హిషః, నమఽ ఉక్తిమితి నమః + ఉక్తిమ్, యజన్తి.॥౩౮॥

పదార్థః :-(కువిత్) బహువిజ్ఞానయుక్తః, (అంగ) మిత్ర (యవమంతః) బహుయవాది ధాన్యయుక్తాః (యవమ్) ధాన్యసమూహమ్, (చిత్) అపి,(యథా) (దాంతి) ఛిందంతి (అనుపూర్వమ్) అను కూల్యమనతిక్రమ్య, (వియూయ) వియోజ్య సమ్మిశ్ర్య చ, (ఇహేహ) అస్మిన్నస్మిన్వ్యవహారే, (ఏషామ్) జనానామ్, (కృణుహి) కురు, (భోజనాని) పాలనార్థాన్యన్నాని, (యే) (బర్హిషః) జలస్య (నమ ఉక్తిమ్) నమసోఽన్నస్య వచనమ్, (యజంతి) సంగచ్ఛంతే.॥౩౮॥

అన్వయః :-హే అంగ! కువిత్ త్వమిహేహైషాం యథా యవమంతో కృషీవ యవం వియూయ చిదప్యనుపూర్వం దాంతి యే చ బర్హిషో నమఉక్తిం యజంతి తేషాం భోజనాని కృణుహి. ॥౩౮॥

భావార్థః :- అత్రోపమాలంకారః. హే అధ్యాపకాధ్యేతారో! యూయం యథా కృషీవలాః పరస్పరస్య క్షేత్రాణి పర్యాయేణ లునంతి బుసాదిభ్యోఽన్నాని పృథక్ కృత్వాన్యాన్ భోజయిత్వా స్వయం భుంజతే, తథైవేహ విద్యావ్యవహారే నిష్కపటతయా విద్యార్థిభిరధ్యాపకానాం సేవామ

ధ్యాపకై ర్విద్యార్థినాం విద్యావృద్ధిం చ కృత్వా పరస్పరాన్ భోజనాదినా సత్కృత్య సర్వ ఆనందంతు. ॥౩౮॥

పదార్థము :-(అఙ్గ) ఓ మిత్రవరా! (కువిత్) గొప్పవిద్వాంసుడవగు నీవు (ఇహేహ) ఈ వ్యవహారమందు (ఏషామ్) ఈ మనుష్యులతో (యథా) ఎట్లు (యవమన్తః) యవలు మున్నగు అనేక విధములగు పంటలను పండించువారు (యవమ్) యవలు మున్నగు వానిని ఊకమున్నగువానినుండి (వియూయ) వేరుపరచి (చిత్) మరియు (అనుపూర్వమ్) క్రమపద్ధతిలో (దాన్తి) ఛేదించువారి, (యే) ఎవరు (బర్హిషః) జలము మరియు (నమ ఉక్తిమ్) అన్నమునకు సంబంధించిన వచనములను (యజన్తి) చెప్పుచు సత్కరించెదరో, వారికి (భోజనాని) భోజనాదులను (కృణుహి) సమకూర్చుము. ॥౩౮॥

భావార్థము :-ఈ మంత్రమునం దుపమాలంకారము గలదు. ఓ అధ్యాపకులారా! విద్యార్థులారా! ఏ విధముగా కృషీవలురు పంటచేలయందు పరస్పరము పంటలను కోయుట, నూర్చుట, తూర్పారబట్టుట మున్నగు క్రియలొనర్చి ఇతరులను భుజింపజేయుచు తామును భుజించు చుందురో, అదే విధముగ ఇచ్చట విద్యావ్యవహారములందు నిష్కపట భావముతో విద్యార్థులను చదివించువారికి సేవ మరియు చదివించువారు విద్యార్థుల విద్యలను అభివృద్ధిపరచుచు పరస్పరము భోజనాది సత్కారముల నొనర్చుకొనుచు ఎల్లరును ఆనందముల ననుభవించవలెను. ॥౩౮॥

38. O king, just as farmers reap the barley - corn, winno and protect it; so shouldst thou arrange for food for those ngaged in the contemplation of God!.

౧౩౪౫.కస్త్వా చ్ఛ్యతీత్యస్య ప్రజాపతిర్ఋషిః, అధ్యాపకో దేవతా, భురిగ్గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునరధ్యాపకా విద్యార్థినాం కీదృశీం పరీక్షాం గృహ్ణీయురిత్యాహ.

శిక్షకులు విద్యార్థుల నెటుల పరీక్షించవలయును.

౧౩౪౫ కస్త్వాచ్ఛ్యతి కస్త్వా విశాస్తి కస్తే గాత్రాణి శమ్యతి। కఉ ఉ తే శమితా కవిః॥౩౯॥

ప.వి:- కః, త్వా, ఆచ్ఛ్యతి, కః, త్వా, వి, శాస్తి, కః,తే, గాత్రాణి, శమ్యతి, కః, ఉ ఇత్యు తే, శమితా, కవిః.॥౩౯॥

పదార్థః :-(కః) (త్వా) త్వామ్, (ఆచ్ఛ్యతి) సమంతాచ్ఛినత్తి, (కః) (త్వా) త్వామ్, (వి)(శాస్తి) విశేషేణోపదిశతి. (కః) (తే) తవ,(గాత్రాణి) అంగాని, (శమ్యతి) శామ్యతి శమం ప్రాపయతి, అత్ర 'వా ఛందసీ'తి దీర్ఘత్వాభావః. (కః) (ఉ) వితర్కే (తే) తవ, (శమితా) యజ్ఞస్య కర్తా, (కవిః) సర్వశాస్త్రవిత్. ॥౩౯॥

అన్వయః :-హే అధ్యేతస్త్వా త్వాం క ఆచ్ఛతి. కస్త్వా విశాస్తి? కస్తే గాత్రాణి శమ్యతి? క ఉ తే శమితా? కవిరధ్యాపకోఽస్తి? ॥౩౯॥

భావార్థః :-అధ్యాపకా అధ్యేతౄన్ ప్రత్యేవం పరీక్షాయాం పృచ్ఛేయుః.కే యుష్మాక మధ్యయనం ఛిందంతి? కే యుష్మానధ్యయనాయోపదిశంతి?, కేఽంగానాం శుద్ధిం యోగ్యాం చేష్టాం చ జ్ఞాపయన్తి కోఽధ్యాపకోఽస్తి కిమధీతం కిమధ్యేతవ్యమస్తీత్యాది పృష్ట్వా సుపరీక్ష్యోత్త మానుత్సాహ్యాధమాన్ ధిక్కృత్వా విద్యావృన్నయేయుః. ॥౩౯॥

పదార్థము :-చదువుకొను విద్యార్థీ! (త్వా) నిన్ను (కః) ఎవడు (ఆచ్ఛతి) ఛేదించుచున్నాడు? [విభాజనమొనర్చుచున్నాడు?] (కః) ఎవడు (త్వా) నిన్ను (విశాస్తి) బాగుగ చదివించుచున్నాడు? (కః) ఎవడు (తే) నీయొక్క (గాత్రాణి) అంగములకు (శమ్యతి) శాంతిని చేకూర్చుచున్నాడు? (కః) ఎవడు (ఉ) చక్కగా (తే) నీచే (శమితా) యజ్ఞమును జేయించువాడు? (కవిః) సకలశాస్త్రములజ్ఞాతయై చదివించువాడు?॥౩౯॥

భావార్థము :-ఓ విద్యార్థులారా! ఎవడు మీ చదువును నరకుచున్నారు? అనగా విఘ్నము కలిగించుచున్నారు? ఎవరు మీకు చదువుట ప్రోత్సహించుచున్నారు? ఎవరు అంగముల శుద్ధి మరియు యోగ్యచేష్టల నెరుగుదురు? ఎవరు మిమ్ము చదివించుచున్నారు? చదువదగిన దేది? ఇత్యాదిప్రశ్నలు శిష్యులను అధ్యాపకులు ప్రశ్నించి, పరీక్షించి ఉత్తమ విద్యార్థుల కుత్సాము గలిగించి, దుష్టస్వభావులను ధిక్కరించి విద్యాభ్యాసముల నున్నతినొందించవలయును. ॥౩౯॥

39. O student, who admonishes Thee? Who imparts thee sound instruction? Who pacifies thy orgns? Who is thy teaher who is well versed in religious lore and performs the Yajnas?

౧౩౪౬.ఋతవ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ప్రజా దేవతాః, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః స్త్రీపురుషాః కథం వర్తేరన్నిత్యాహ. స్త్రీపురుషు లెటుల ప్రవర్తించవలయును?

౧౩౪౬ ఋతవస్తఽ ఋతుథా పర్వ శమితారో విశాసతు ।

సంవత్సరస్య తేజసా శమీభిః శమ్యన్తు త్వా ॥౪౦॥

ప.విః- ఋతవః, తే, ఋతుథేత్యృతు+థా, పర్వ, శమితారః, వి, శాసతు, సంవత్సరస్య, తేజసా, శమీభిః, శమ్యన్తు, త్వా.॥౪౦॥

పదార్థః :-(ఋతవః) వసంతాద్యాః, (తే)తవ, (ఋతుథా)ఋతుభ్యః, (పర్వ) పాలనమ్, (శమితారః) అధ్యయనాధ్యాపనాఖ్యే యజ్ఞే శమాదిగుణానాం ప్రాపకాః. (వి,శాసతు)

విశేషేణోపదిశంతు, (సంవత్సరస్య) (తేజసా) జలేన. తేజ ఇత్యుదకనా, నిఘం. ౧. ౧౨ (శమీభిః) కర్మభిః (శమ్యంతు) (త్వా) త్వామ్.॥౪౦॥

అన్వయః :-హే విద్యార్థిన్! యథా తే ఋతవ ఋతుథా పర్వేవ శమితారోఽధ్యేతారం విశాసతు. సంవత్సరస్య తేజసా శమీభిస్త్వా త్వాం శమ్యంతు తాంస్త్వం సదైవ సేవస్వ. ॥౪౦॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా ఋతవః పర్యాయేణ స్వాని స్వాని లింగాన్యభిపద్యంతే, తథైవ స్త్రీపురుషాః పర్యాయేణ బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థ సంన్యాసాశ్రమాన్ కృత్వా బ్రాహ్మణా బ్రాహ్మణ్యశ్చాఽధ్యాపయేయుః. క్షత్రియాః ప్రజా రక్షంతు. వైశ్యాః కృష్యాదికమున్నయంతు, శూద్రాశ్చైతాన్ సేవంతామితి.॥౪౦॥

పదార్థము :- ఓ విద్యార్థీ! ఎట్లు (తే) నీయొక్క (ఋతవః) వసంతము మున్నగు ఋతువులు (ఋతుథా) తమ స్వగుణములను (పర్వ) పాలించునో (శమితారః) అట్లే చదివి చదివించునట్టి యజ్ఞమునందు శమదమాది గుణములను ప్రాప్తిగలిగించు అధ్యాపకులు తమ శిష్యులకు (వి, శాసతు) విశేషముగ ఉపదేశించవలెను (సంవత్సరస్య) సంవత్సరపు (తేజసా) జలములు మరియు (శమీభిః) కర్మలచే (త్వా) నీకు (శమ్యన్తు) శాంతిని గలిగింతురుగాక! సదా నీవు వారిని సేవించుము. ॥౪౦॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఋతువులు తమ వంతుల ప్రకారము తమ చిహ్నముల నెట్లు పొందుచున్నవో, అట్లే స్త్రీ పురుషులు వరుసగా బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమ ధర్మములను నిర్వహించి వానప్రస్థులై వనములందు గడపి తపమునొనర్చుట మరియు సన్న్యాసాశ్రమమునందు బ్రాహ్మణ, బ్రాహ్మణీమణులు చదివించుచు ఉపదేశించవలయును. క్షత్రియులగు స్త్రీపురుషులు ప్రజారక్షకులై యుండవలయును. వైశ్యస్త్రీపురుషులు పాడిపంటల నభివృద్ధి పరచవలయును, శూద్రులగు స్త్రీపురుషులు పై వర్ణముల కృషియందు తోడ్పడుచు, సేవించుచు అన్నివిధముల యభివృద్ధి నొందవలయును. ॥౪౦॥

40. May the truly learned persons, bestowers of peace, give necessary instructions for rearing the subjects. O people, may they paciy ye by means of king's dignity, and peaceful expedients!.

౧౩౪౭. అర్ధమాసా ఇత్యస్య ప్రజాపతిరృషిః, ప్రజా దేవతాః, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

అథ బాలకేషు మాత్రాదయః కథం వర్తేరన్నిత్యాహ. బాలురందు మాత్రాదు లెటుల మెలగవలయును?

౧౩౪౭ అర్ధమాసాః పరూꣳషి తే మాసాఽఆ చ్ఛ్యన్తు శమ్యన్తః।

అహోరాత్రాణి మరుతో విలిష్టꣳసూదయన్తు తే ॥౪౧॥

ప.వి:- అర్ధమాసా ఇత్యర్ధ+మాసాః, పరూంషి, తే, మాసాః, ఆ,చ్ఛ్యన్తు, శమ్యన్తః,
అహోరాత్రాణి, మరుతః, విలిష్టమితి వి +లిష్టమ్, సూదయన్తు, తే.॥౪౧॥

పదార్థః:-(అర్ధమాసాః) కృష్ణశుక్లపక్షాః (పరూంషి) కఠోరాణి వచనాని, (తే) తవ, (మాసాః) చైత్రాదయః. (ఆ)సమంతాత్ (ఛ్యన్తు) ఛిందంతు, (శమ్యంతః) శాంతిం ప్రాపయంతః, (అహోరాత్రాణి) (మరుతః) మనుష్యాః, (విలిష్టమ్) విరుద్ధమల్పమపి వ్యసనమ్ (సూదయంతు) దూరీకారయంతు (తే) తవ. ॥౪౧॥

అన్వయః :- హే విద్యార్థిన్నహోరాత్రాణ్యర్ధమాసా మాసాశ్చాయూంషీవ తే తవ పరూంషి శమ్యంతో మరుతః దుర్వ్యసనాన్యాఛ్యన్తు. తే తవ మాసా విలిష్టం సూదయంతు.॥౪౧॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యది మాతాపితృధ్యాపకోపదేశకాతిథయో బాలానాం దుర్గుణాన్న నివర్తయేయుస్తర్హి తే శిష్టాః కదాచిన్న భవేయుః. ॥౪౧॥

పదార్థము :- విద్యార్థులారా! (అహోరాత్రాణి) దివారాత్రములు (అర్ధమాసాః) శుక్ల, కృష్ణ పక్షములు మరియు (మాసాః) చైత్రము మున్నగు మాసములు ఎట్లు ఆయువును తగ్గించుచున్నవో అట్లే (తే) నీ యొక్క (పరూంషి) కఠోరవచనములకు (శమ్యన్తః) శాంతిని గలిగించుచు (మరుతః) ఉత్తమ మానవులు దుష్టకర్మలను (ఆచ్ఛ్యన్తు) వినాశపరచెదరుగాక! (తే) నీయొక్క (విలిష్టమ్) కొద్దిపాటి దుర్వ్యసనములున్నను (సూదయన్తు) దూరమొనర్చుదురుగాక! ॥౪౧॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉపదేశకులు, అతిథులు మున్నగువారు బాలుర దుర్గుణములను తొలగించకున్న వారు శిష్టులు, అనగా ఉత్తములెప్పుడును కాజాలరు. ॥౪౧॥

41. O King, may day and night, half months and months, affording felicity, adorn the different periods o thy life. May the learned remove thy doubt!.

౧౩౪౮.దైవ్యా ఇత్యస్య ప్రజాపతి ఋషిః భురిగుష్ణిక్ ఛందః. ఋషభః. స్వరః.

అథాధ్యాపకాదయః కథం వర్తేరన్నిత్యాహ. చదివించువారు మొ॥ సజ్జను లెటుల ప్రవర్తించవలయును?

౧౩౪౮ దైవ్యా॒ అధ్వర్యవస్త్వాచ్ఛ్యన్తు వి చ శాసతు।
గాత్రాణి పర్వశస్తే సిమాః కృణ్వన్తు శమ్యన్తీః॥౪౨॥

ప.వి:- దైవ్యాః, అధ్వర్యవః, త్వా, ఆ, ఛ్యన్తు, వి, చ, శాసతు, గాత్రాణి, పర్వశ ఇతి పర్వ+శః, తే, సిమాః, కృణ్వన్తు, శమ్యన్తీః.॥౪౨॥

పదార్థః :- (దైవ్యాః) దేవేషు విద్వత్సు కుశలాః, (అధ్వర్యవః) ఆత్మనో౽హింసాఖ్య యజ్ఞమిచ్ఛన్తః, (త్వా) త్వామ్ (ఆ) (ఛ్యన్తు) ఛిందన్తు, (వి) (చ) (శాసతు) ఉపదిశన్తు. (గాత్రాణి) అంగాని (పర్వశః) సంధితః (తే) తవ, (సిమాః) ప్రేమబద్ధాః, (కృణ్వన్తు) (శమ్యన్తీః) దుష్టస్వభావం నివారయన్త్యః.॥౪౨॥

అన్వయః :-హే విద్యార్థిన్ విద్యార్థిని వా! దైవ్యా అధ్వర్యవస్త్వా విశాసతు చ తే తవ దోషానాచ్ఛ్యన్తు పర్వశో గాత్రాణి పరీక్షన్తాం సిమాః శమ్యన్తీః సత్యో మాతరో౽ప్యేవం శిక్షాం కృణ్వన్తు.॥౪౨॥

భావార్థః :-అధ్యాపకోపదేశకా౽తిథయో యదా బాలకాన్ శిక్షయేయుస్తదా దుర్గుణాన్ వినాశ్య విద్యాం ప్రాపయేయురేవమధ్యాపికోపదేశికా విదుష్యః స్త్రియో౽పి కన్యాః ప్రత్యాచరేయుః వైద్యకశాస్త్రరీత్యా శరీరావయవాన్ సమ్యక్ పరీక్ష్యౌషధాన్యపి ప్రదద్యుః. ॥౪౨॥

పదార్థము :-ఓ విద్యార్థీ విద్యార్థినులరా! (దైవ్యాః) విద్వాంసులలో కుశలురు (అధ్వర్యవః) తమ రక్షణా రూపయజ్ఞము నపేక్షించు అధ్యాపకోపదేశకులు (త్వా) నీకు (వి,శాసతు) విశేషరూపములో ఉపదేశమొనర్తురుగాక! (చ) మరియు (తే) నీ దోషములను (ఆ, ఛ్యన్తు) నాశమొనర్తురు గాక! (పర్వశః) ప్రతిసంధులనుండి (గాత్రాణి) అంగములను పరీక్షింతురుగాక! (సిమాః) ప్రేమచే బంధింపబడిన (శమ్యన్తీః) దుష్టస్వభావములను మాత మున్నగు స్త్రీలు దూరము (కృణ్వన్తు) చేయుదురుగాక! ॥౪౨॥

భావార్థము :-అధ్యాపకులు, ఉపదేశకులు, అతిథులు మున్నగువారు బాలబాలికలకు శ్రేష్ఠముగ ఉపదేశించి నేర్పినప్పుడు వారు ఉత్తము లగుదురు. ఇట్లు విద్యాభ్యాసము, ఉపదేశముల నొనర్చి మహిళలు కన్యలను తీర్చిదిద్దవలెను. వైద్యశాస్త్రానుసారము వారి సర్వాంగముల పరీక్షించి ఓషధులద్వారా చక్కపరచ వలెను.॥౪౨॥

42. O male and female students, may the learned teachers and preachers give ye special instructions; and thereby eliminate your weaknesses. May they examine each joint of your limbs. May your mother and other female relations bound in the ties of affection, give ye similar instrutions!.

౧౩౪౫.ద్యౌరిత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజా దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునరధ్యాపకాదయః కీదృశా భవేయురిత్యాహ. అధ్యాపకాదు లెటువంటివారుగ నుండవలయును?

౧౩౪౯ ద్యౌస్తే పృథివ్యన్తరిక్షం వాయుశ్ఛిద్రం పృణాతు తే।
సూర్యస్తే నక్షత్రైః సహ లోకం కృణోతు సాధుయా॥౪౩॥

ప.విః- ద్యౌః, తే, పృథివీ, అన్తరిక్షమ్, వాయుః, ఛిద్రమ్, పృణాతు, తే, సూర్యః, తే, నక్షత్రైః, సహ, లోకమ్, కృణోతు, సాధుయేతి సాధు+యా.॥౪౩॥

పదార్థః :-(ద్యౌః) ప్రకాశరూపా విద్యుత్ (తే) తవ, (పృథివీ) భూమిః, (అంతరిక్షమ్) ఆకాశమ్, (వాయుః) పవనః (ఛిద్రమ్) ఇంద్రియమ్ (పృణాతు) సుఖయతు (తే) తవ, (సూర్యః) సవితా (తే) తవ, (నక్షత్రైః) (సహ) (లోకమ్) దర్శనీయమ్, (కృణోతు)(సాధుయా)సాధు సత్యమ్. ॥౪౩॥

అన్వయః :-హే శిష్యేఽధ్యాపికే వా! యథా ద్యౌః పృథివ్యంతరిక్షం వాయుః సూర్యో నక్షత్రైః సహ చంద్రశ్చ తే ఛిద్రం పృణాతు. తే తవ వ్యవహారం సాధ్నోతు. తథా తే తవ సాధుయా లోకం కృణోతు.॥౪౩॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా పృథివ్యాదయః సుఖప్రదాః సూర్యాదయః ప్రకాశకాః పదార్థాః సంతి తథైవాధ్యాపకా ఉపదేశకాశ్చాఽధ్యాపికా అప్యుపదేశికాశ్చ సర్వాన్ సన్మార్గస్థాన్ కృత్వా విద్యాప్రకాశం జనయంతు. ॥౪౩॥

పదార్థము :-విద్యార్థినులారా! అధ్యాపకులారా! ఎట్లు (ద్యౌః) ప్రకాశరూప విద్యుత్తు (పృథివీ) భూమి (అన్తరిక్షమ్) ఆకాశము (వాయుః) వాయువు (సూర్యః) సూర్యలోకము మరియు (నక్షత్రైః) తారాగణముతో (సహ) కూడ చంద్రలోకము నీయొక్క (ఛిద్రమ్) ప్రతి ఇంద్రియమునకు (పృణాతు) సుఖమునిచ్చునో (తే) అట్లే నీ వ్యవహారమును సిద్ధింపజేయుగాక! (తే) నీయొక్క (సాధుయా) ఉత్తమ సత్యము (లోకమ్) దర్శింపదగిన లోకమును (కృణోతు) సాధింపజేయుగాక! ॥౪౩॥

భావార్థము :- ఈ మంత్రమునందు వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ పృథివ్యాదులు సుఖముల నిచ్చునవి మరియు సూర్యాదిపదార్థములు ప్రకాశమునిచ్చునవియై యున్నవో, అదేవిధముగ చదివించు, మరియు ఉపదేశించు విద్వాంస, విదుషీమణులు బాలబాలికల నెల్లరను సన్మార్గమున నుంచి విద్యాప్రకాశమును వారియందుత్పన్నపరచవలయును. ॥౪౩॥

43. O female student or mistress, may Sky, Earth Space, Air, Sun and Moon with the stars of heaven, appease each organ of thine, grant success to thy undertaking; and prepare a nice, true, beautiful world for thee!.

౧౩౫౦. ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, రాజా దేవతా, ఉష్ణిక్ ఛందః ఋషభః స్వరః.

పునర్మాత్రాదిభిః కిం కర్తవ్యమిత్యాహ. మాత్రాదులేమి యొనర్చవలయును?

౧౩౫౦ శం తే పరేభ్యో గాత్రేభ్యః శమస్త్వవరేభ్యః।

శమస్థభ్యో మజ్జభ్యః శమ్వస్తు తన్వై తవ ॥౪౪॥

ప. విః- శమ్, తే, పరేభ్యః, గాత్రేభ్యః శమ్, అస్తు, అవరేభ్యః, శమ్, అస్థభ్య ఇత్యస్థ+భ్యః, మజ్జభ్య ఇతి మజ్జ+భ్యః, శమ్, ఉఀ ఇత్యూఀ, అస్తు, తన్వై తవ. ॥౪౪॥

పదార్థః :-(శమ్) సుఖమ్, (తే) తుభ్యమ్, (పరేభ్యః) ఉత్కృష్టేభ్యః (గాత్రేభ్యః) (శమ్) (అస్తు) (అవరేభ్యః) మధ్యస్థేభ్యో నికృష్టేభ్యో వా, (శమ్)(అస్థభ్యః) అస్థిభ్యః, 'ఛందస్యపి దృశ్యత' ఇత్యనేన హలాదావప్యనఙ్, (మజ్జభ్యః) (శమ్) (ఉ) (అస్తు) (తన్వై) శరీరాయ (తవ). ॥౪౪॥

అన్వయః:-హే విద్యామిచ్ఛో! యథా పృథివ్యాదితత్త్వం తవ తన్వై శమస్తు, పరేభ్యో గాత్రేభ్యః శమ్వవరేభ్యో గాత్రేభ్యః శమస్తు. అస్థభ్యో మజ్జభ్యః శమస్తు, తథా స్వకీయైరుత్తమ గుణకర్మస్వభావైరధ్యాపకాస్తే శంకరా భవంతు. ॥౪౪॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః, యథా మాతాపిత్రాఽధ్యాపకోపదేశకైః సంతానానాం దృఢాంగాని దృఢా ధాతవశ్చ స్యుర్యైః కల్యాణం కర్తుం మర్హేయుస్తథాఽధ్యాపనీయ ముపదేష్టవ్యం చ. ॥౪౪॥

పదార్థము :-విద్యాభిలాషీ! ఏవిధముగ పృథివ్యాదితత్త్వములు (తవ) నీయొక్క (తన్వై) శరీరమునకు (శమ్ అస్తు) సుఖహేతువులగుచున్నవో లేక (పరేభ్యః) అత్యుత్తమ (గాత్రేభ్యః) అంగములకు (శమ్) సుఖమును (ఉ) మరియు (అవరేభ్యః) ఉత్తమములకన్న న్యూనమ్, మధ్యమము మరియు నికృష్టాంగములకు (శమ్) సుఖరూపములు (అస్తు) అగుగాక! మరియు (అస్థభ్యః) ఎముకలు (మజ్జభ్యః) శరీరమున నుండి క్రొవ్వునకు (శమ్) సుఖహేతువగుచున్నదో, అదేవిధముగ తమ ఉత్తమ గుణ కర్మ స్వభావములచే అధ్యాపకులు (తే) నీకు సుఖము నిచ్చువా రగుదురుగాక. ॥౪౪॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. మాతాపితరులు, అధ్యాపకోపదేశకులు తమ సంతానముల బలపుష్ట్యంగములు మరియు పుష్టివంతమగు ధాతువు గలిగి, ఇతరుల కల్యాణమును గోరునట్టిరీతిలో వారికి విద్యాశిక్షణము, ఉపదేశముల నొనర్చవలయును. ॥౪౪॥

44. O student, just as the Erth contributes to the walfare of vital and minor organs of thy body, thy bones and marrow, so thy teachers with their qualitiecs, actions and noble nature add to thy pleasure!.

౧౩౫౧.కః స్విదిత్యస్య ప్రజాపతిర్ఋషిః, జిజ్ఞాసుర్దేవతా, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

అథ విదుషః ప్రతి ప్రశ్నా ఏవం కర్తవ్యా ఇత్యాహ. విద్వాంసుల నిటుల ప్రశ్నల నడుగవలయును.

౧౩౫౧ కః స్విదేకాకీ చరతి కఉ ఉ స్విజ్జాయతే పునః।

కిగ్ంస్విద్ధిమస్య భేషజం కిమ్వావపనం మహత్ ॥౪౫॥

ప.విః- కః, స్విత్, ఏకాకీ, చరతి, కః, ఉ॥ ఇత్యూ॥స్విత్, జాయతే, పునరితి పునః, కిమ్, స్విత్, హిమస్య, భేషజమ్, కిమ్, ఉ॥ ఇత్యూ॥ఆవపన మిత్యా+వపనమ్, మహత్.॥౪౫॥

పదార్థః:-(కః) (స్విత్) (ఏకాకీ) అసహాయోఽద్వితీయః (చరతి) ప్రాప్నోతి (కః) (ఉ) (స్విత్) అపి, (జాయతే) (పునః)(కిమ్) (స్విత్) (హిమస్య) శీతస్య, (భేషజమ్) ఔషధమ్, (కిమ్) (ఉ) (ఆవపనమ్) సమన్తాత్సర్వాధారమ్; (మహత్).॥౪౫॥

అన్వయః :-హే విద్వన్! అస్మిన్ సంసారే కః స్విదేకాకీ చరతి? క ఉ స్విత్పునర్జాయతే? కిం స్విద్ధిమస్య భేషజం? కిము మహదావపనమస్తీతి? వదస్వ.॥౪౫॥

భావార్థః :-అసహాయః కో భ్రమతి? శీతనివారకః కః? కః పునః పునరుత్పద్యతే మహదుత్పత్తిస్థానమ్ కిమస్తీత్యేతేషాం ప్రశ్నానాముత్తరేణ మంత్రేణ సమాధానాని వేదితవ్యాని. ॥౪౫॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! ఈ విశ్వమునందు (కః,స్విత్) ఎవడు (ఏకాకీ) ఒక్కడుమాత్రమే [తోడులేక] (చరతి) తిరుగును, నడచును లేక పొందును? (ఉ) మరియు (కః,స్విత్) ఎవడు (పునః) మాటిమాటికి (జాయతే) ఉత్పన్నమగును? (కిం,స్విత్) ఎయ్యది (హిమస్య) శీతమునకు [చలికి] (భేషజమ్) ఔషధము? (కిమ్, ఉ) మరియు నేది (మహత్) గొప్పదైన (ఆవపనమ్) ఉత్తమరూపములో సమస్త బీజములను విత్తుటకు గొప్ప ఆధారమో తెలుపుడు. ॥౪౫॥

భావార్థము :-నిస్సహాయముగా భ్రమించువాడెవడు? మాటిమాటికి ఉత్పన్నముగువా డెవడు? శీతనివృత్తి యొనర్చునదేది? మహా ఉత్పత్తిస్థానమేది? ఈ ప్రశ్నలకు సమాధానములు దిగువ మంత్రమున చూడవచ్చును.॥౪౫॥

45. Who moveth singly and alone? Who is brought forth to life again? What is the remedy of cold? What is the vast field for production.

౧౩౫౨.సూర్య ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, సూర్యాదయో దేవతాః, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునః పూర్వోక్తప్రశ్నోత్తరాణ్యాహ. పూర్వోక్త ప్రశ్నలకిచ్చుట ప్రత్యుత్తరము లివ్వబడుచున్నవి.

౧౩౫౨ సూర్యఽ ఏకాకీ చరతి చంద్రమా జాయతే పునః।

అగ్నిర్హిమస్య భేషజం భూమిరావపనం మహత్ ॥౪౬॥

పదార్థము :-ఓ మానవులారా! మీకు ఏ (రోహితః) సామాన్యముగు ఎఱ్ఱని (ధూమ్రరోహితః) ధూమ్రవర్ణపు ఎరుపు గలది మరియు (కర్కన్ధు రోహితః) పండిన రేగుపండువంటి ఎరుపువర్ణముగలది (తే) అవి (సౌమ్యాః) సోమదేవత అనగా సోమగుణము గలవి, ఏవి (బభ్రుః) ముంగిసవంటి ధూమ్ర వర్ణము గల (అరుణ బభ్రుః) ఎరుపును పొందుచున్న ముంగిసవంటి వర్ణముగలది (శుకబభ్రుః) చిలుక పచ్చవర్ణమును పొందుచున్న ముంగిసవంటి వర్ణము గలవియగు ఏ జంతువులు గలవో (తే) అవియన్నియు (వారుణాః) వరుణదేవతకు చెందిన శ్రేష్ఠమైనవియో (శితిరన్ధ్రః) మర్మస్థానములు మున్నగు స్థలములందు తెలుపు గలవి (అన్యతః శితిరన్ధ్రః) ఏవి ఇతర లింగములపై రంధ్రములవంటి తెలుపు మరకలు గలవియో (సమన్త శితిరన్ధ్రః) అన్నివైపులనుండి రంధ్రములవంటి తెలుపు చుక్కలు గల గుర్తులు గలవి (తే) అవి యన్నియును (సావిత్రాః) సవితాదేవత సంబంధమైనవి (శితిబాహుః) ముందరిభుజములపై తెల్లని చిహ్నములుగలవి (అన్యతః శితిబాహుః) వేని ఇతరాంగములనుండి ఇతర అంగములపై తెలుపు మచ్చలు గలవో, ఇట్టి పశువులన్నియు (సమన్త శితిబాహుః) ఏవి అన్నివైపులనుండి ముందరి కాళ్లపై తెల్లని చిహ్నములగల పశువులో (తే) అవి (బార్హస్పత్యాః) బృహస్పతి దేవత సంబంధమైన మరియు ఏవి (పృషతీ) అన్ని అంగములపై చక్కని చుక్కలు గలవి. (క్షుద్రపృషతీ) వేనికి చిన్న చిన్న వర్ణముల మచ్చలు మరియు (స్థూలపృషతీ) వేనికి పెద్దపెద్ద మచ్చలు గలవో (తాః) అవియన్నియును (మైత్రా వరుణ్యః) ప్రాణ మరియు ఉదాన దేవతా సంబంధమైనవిగా దెలిసికొనవలయును. ।।౨।।

భావార్థము :- చంద్రుడు మున్నగువాని ఉత్తమ గుణముల పశువులు ఏవి గలవో, వానిచే ఆ యా గుణముల అనుకూల కార్యములను మానవులు సాధించుకొనవలయును. ॥౨॥

2. The red goat, the smoky red, the jujube-red, these belong to Soma.

The brown, the ruddy brown, the parrot-brown, these beasts belog to Varuna. One with white ear holes, one with partly white, one with wholly white, belong to Savita. Beasts with white, partly white, wholly white arms belong to Brihaspati. Beasts speckled with spots, with small spots, with big spots, belong to pran and Udan.

౧౩౨౪.శుద్ధవాల ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః అశ్వ్యాదయో దేవతాః, నిచృదతిజగతీఛందః, నిషాదః స్వరః

పునః కీదృశగుణాః పశవః ఇత్యాహ. ఎటువంటిగుణములు గల పశువులున్నవి?

౧౩౨౪ శుద్ధవాలః సర్వశుద్ధవాలో మణివాలస్తఽఆశ్వినాః శ్యేతః శ్యేతాక్షోఽ
రుణస్తే రుద్రాయ పశుపతయే కర్ణా యామాఽఅవలిప్తా రౌద్రాః
నభోరూపాః పార్జన్యాః॥౩॥

ప.వి:- శుద్ధవాల ఇతి శుద్ధ+వాలః, సర్వశుద్ధవాల ఇతి సర్వ+శుద్ధవాలః, మణివాల ఇతి మణి+వాలః, తే, ఆశ్వినాః, శ్యేతః, శ్యేతాక్ష ఇతి శ్యేత+అక్షః, అరుణః, తే, రుద్రాయ, పశుపతయ ఇతి పశు+పతయే, కర్ణాః యామాః, అవలిప్తా ఇత్యవ+లిప్తాః, రౌద్రాః నభోరూపా ఇతి నభః+రూపాః, పార్జన్యాః.॥౩॥

పదార్థః :-(శుద్ధవాలః) శుద్ధా వాలా యస్య సః, (సర్వశుద్ధవాలః) సర్వే శుద్ధా వాలా యస్య సః, (మణివాలః) మణిరివ వాలా యస్య సః, (తే) (ఆశ్వినాః) సూర్యచంద్ర దేవతాకాః, (శ్యేతః) శ్యేతవర్ణః, (శ్యేతాక్షః) శ్యేతే అక్షిణీ యస్య సః, (అరుణః) రక్తవర్ణః, (తే) (రుద్రాయ) దుష్టానాం రోదకాయ, (పశుపతయే) పశూనాం పాలకాయ, (కర్ణాః) యైః కార్యాణి కుర్వంతి తే, (యామాః) వాయుదేవతాకాః, (అవలిప్తాః) అవలిప్తాన్యుపచితాన్యంగాని యేషాం తే, (రౌద్రాః) ప్రాణాదిదేవతాకాః, (నభోరూపాః) నభ ఇవ రూపం యేషాం తే, (పార్జన్యాః) మేఘదేవతాకాః.॥౩॥

అన్వయః :- హే మనుష్యాః! యుష్మాభిర్యే శుద్ధవాలః సర్వశుద్ధవాలో మణివాలశ్చ సంతి త ఆశ్వినాః. యే శ్యేతః శ్యేతాక్షోఽరుణశ్చ సంతి తే పశుపతయే రుద్రాయ. యే కర్ణాః సంతి తే యామాః. యేఽవలిప్తాః సంతి తే రౌద్రాః యే నభోరూపాః సంతి తే పార్జన్యాశ్చ వేదితవ్యాః.॥3॥

భావార్థః :- యో యస్య పశోర్దేవతాఽస్తి స తద్గుణోఽస్తీతి వేద్యమ్.॥3॥

పదార్థము :- ఓ మానవులారా! మీకు ఎట్టి (శుద్ధవాలః) చక్కని వెంట్రుకలు లేక శుద్ధమగు చిన్న చిన్న అంగములు (సర్వశుద్ధవాలః) వేనికి సర్వము శుద్ధ వెంట్రుకలు గలవో (మణి వాలః) మణులవలె మెరయుచుండు వెంట్రుకలు గలవి ఏ యే పశువులు గలవో (తే) అవియన్నియును (ఆశ్వినాః) సూర్యచంద్రదేవతల సంబంధ, అనగా సూర్యచంద్రులవంటి దివ్యగుణములు గలవి. ఏవి (శ్యేతః) తెల్లనివర్ణముతో (శ్యేతాక్షః) వేనికి తెల్లని కన్నులు గలవియో మరియు (అరుణః) ఏవి ఎరుపు వర్ణము గలవియో (తే) అవి (పశుపతయే) పశువులరక్షించు, (రుద్రాయ) దుష్టులనేడ్పించు వారివలె నుండు (కర్ణాః) కార్యములొనర్చునవి (యామాః) వాయుదేవతా సంబంధమైనవి (అవలిప్తాః) వేని శరీరములు స్థూలమైయుండునో (రౌద్రాః) ప్రాణవాయువు మున్నగు దేవతాసంబంధమైనవి మరియు (నభోరూపాః) ఆకాశమువంటి నీలవర్ణము గల పశువులేవి గలవో అవియన్నియును (పార్జన్యాః) మేఘదేవతా సంబంధమైనవిగా యెరుగవలయును.॥3॥

భావార్థము :- ఏవి యే పశువుల దేవతలో అవి యా. గుణములు గల పశువులుగా నెంచవలయును. ॥3॥

3. The bright haired, the wholly bright haired, the jewel-haired beasts possess the qualities of the sun and moon. The white, the white - eyed, the reddish beasts, possess the qualities of fire, the protector of cattle. Beasts of burden possess the qualities of air. Beasts with heavy limbs possess the qualities of vital breaths. Sky-coloured beasts belong to the cloud.

౧౩౭౫.పృశ్నిరిత్యస్య ప్రజాపతిర్ఋషిః, మారుతాదయో దేవతాః, విరాడతిధృతిశ్ఛందః, షడ్జః, స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౩౭౫ పృశ్నిస్తిరశ్చీనపృశ్నిరూర్ధ్వపృశ్నిస్తే మారుతాః ఫల్గూర్లోహితోర్ణీ
పలక్షీతాః సారస్వత్యః ప్లీహాకర్ణః శుణ్ఠాకర్ణోఽధ్యాలోహకర్ణస్తే
త్వాష్ట్రాః కృష్ణగ్రీవః శితికక్షోఽఞ్జిసక్థస్తఽఐన్ద్రాగ్నాః
కృష్ణాఞ్జిరల్పాఞ్జిర్మహాఞ్జిస్తఽఉషస్యాః॥4॥

ప.వి:- పృశ్నిః, తిరశ్చీనపృశ్నిరితి తిరశ్చీన+పృశ్నిః, ఊర్ధ్వపృశ్నిరిత్యూర్ధ్వ+పృశ్నిః, తే, మారుతాః, ఫల్గూః, లోహితోర్ణీతి లోహిత+ ఊర్ణీ, పలక్షీ, తాః, సారస్వత్యః, ప్లీహాకర్ణః, ప్లీహాకర్ణ ఇతి ప్లీహ+కర్ణః, శుంఠాకర్ణః శుణ్ఠకర్ణ ఇతి శుణ్ఠ+కర్ణః, అధ్యాలోహకర్ణ ఇత్యధ్యాలోహ+కర్ణః, తే, త్వాష్ట్రాః, కృష్ణగ్రీవ ఇతి కృష్ణ+గ్రీవః, శితికక్ష ఇతి శితి+కక్షః, అఞ్జిసక్థఇత్యఞ్జి + సక్థః, తే, ఐన్ద్రాగ్నాః, కృష్ణాఞ్జి రితి కృష్ణ+అఞ్జిః, అల్పాఞ్జి రిత్యల్ప+అఞ్జిః, మహాఞ్జి రితి మహా+అఞ్జి:, తే, ఉషస్యాః.॥౪॥

పదార్థః :- (పృశ్నిః) ప్రష్టవ్యః, (తిరశ్చీనపృశ్నిః) తిరశ్చీనః పృశ్నిః స్పర్శో యస్య సః, ఊర్ధ్వపృశ్నిః ఊర్ధ్వ ఉత్కృష్టః పృశ్నిఃద స్పర్శో యస్య సః, (తే) (మారుతాః) మరుద్దేవతాకాః, (ఫల్గూః) యా ఫలాని గచ్ఛతి ప్రాప్నోతి సా, లోహితోర్ణీ లోహితా ఊర్ణా యస్యాః సా, (పలక్షీ) పలే చంచలే అక్షిణీ యస్యాః సా, (తాః) (సారస్వత్యః) సరస్వతీదేవతాకాః, (ప్లీహాకర్ణః) ప్లీహేవ కర్ణే యస్య సః, (శుంఠాకర్ణః) శుంఠౌ శుష్కౌ కర్ణౌ యస్య సః, (అధ్యాలోహకర్ణః) అధిగతం చ తల్లోహం చ సువర్ణం తద్వద్వర్ణో యస్య సః. లోహమితి హిరణ్యనా....నిఘం. ౧.౨ (తే) (త్వాష్ట్రాః) త్వష్టృదేవతాకాః, (కృష్ణగ్రీవః) కృష్ణా గ్రీవా యస్య సః, (శితికక్షః) శితీ శ్వేతౌ కక్షౌ పార్శ్వౌ యస్య సః, (అంజిసక్థః) అంజీని ప్రసిద్ధాని సక్థీని యస్య సః, (తే) (ఐంద్రాగ్నాః) వాయువిద్యుద్దేవతాకాః, (కృష్ణాంజిః) కృష్ణా విలిఖితా అంజిర్మతిర్యస్య సః, అల్పాంజిః-అల్పగతిః, (మహాంజిః) మహాగతిః, (త్రే) (ఉషస్యాః) ఉషోదేవతాకాః ॥౪॥

అన్వయః :-హే మనుష్యా యే పృశ్నిస్తిరశ్చీనపృశ్నిరూర్ధ్వపృశ్నిశ్చ సంతి తే మారుతాః. యాః ఫల్గూ ర్లోహితోర్ణీ పలక్షీ చ సంతి తాః సారస్వత్యః. యే ప్లీహాకర్ణః శుంఠాకర్ణోఽధ్యాలోహకర్ణశ్చ సంతి తే త్వాష్ట్రాః. యే కృష్ణగ్రీవః శితికక్షోఽఞ్జిసక్థశ్చ సంతి త ఐంద్రాగ్నాః. యే కృష్ణాంజిరల్పాంజిర్మహాంజిశ్చ సంతి త ఉషస్యాశ్చ భవంతీతి వేద్యమ్.॥౪॥

భావార్థః :-యే పశవః పక్షిణశ్చ వాయుగుణా,యే నదీగుణా, యే సూర్యగుణా, యే వాయువిద్యుద్గుణా, యే చోషోగుణాః సంతి, తైస్తదనుకూలాని కార్యాణి సాధనీయాని.॥౪॥

పదార్థము :-ఓ మానవులారా! (పృశ్నిః) ప్రశ్నించదగిన (తిరశ్చీన పృశ్నిః) స్పర్శ అడ్డముగా గలది

(ఊర్ధ్వపృశ్నిః) ఉన్నత మరియు ఉత్తమ స్పర్శగలది (తే) అవి (మారుతః) వాయుదేవతాసంబంధముగలవి. ఏవి (ఫల్గ్వాః) ఫలములను పొందు (లోహితోర్ణీ) ఎఱ్ఱని ఉన్ని అనగా వెంట్రుకలు గలవి (పలక్షీ) చంచల చపలమైన కన్నులు గల పశువులు గలవో (తాః) అవి (సారస్వత్యః) సరస్వతీ దేవత సంబంధము గలవి (ప్లీహాకర్ణః) వేని చెవులందు ప్లీహరోగమువంటి చిహ్నములు గలవో (శుణ్ఠాకర్ణః) వేని చెవులు ఎండిపోయినట్లుండునో మరియు వేనికి (అధ్యా లోహకర్ణః) చక్కగా ప్రాప్తించిన సువర్ణమువంటి చెవులుండునో (తే) అట్టి పశువులన్నియు (త్వాష్ట్రాః) త్వష్ట్ర దేవతా సంబంధముగలవి (కృష్ణగ్రీవః) నల్లని కంఠముగల (శితికక్షః) ప్రక్కలకు తెల్లని అంగములు గల మరియు (అంజిసక్థః) ఏవి స్థూలమగు తొడలు వేరూగా నున్నట్లు గానవచ్చు పశువులు గలవో (తే) అవియన్నియును (ఐన్ద్రాగ్నాః) వాయువు మరియు విద్యుద్దేవతా సంబంధమైనవి. (కృష్ణాంజిః) ఎర్రని నడక ఎగిరినట్లుండునో (అల్పాంజిః) మెల్లగా నడచునది మరియు (మహాంజిః) వేగవంతమగు నడకగల ఏ పశువులు గలవో అవియన్నియును (ఉషస్యాః) ఉషాదేవత సంబధము గలవని తెలిసికొనవలెను. ॥౪॥

భావార్థము :- ఏ పశుపక్ష్యాదులు వాయుగుణములు, నదీగుణములు, సూర్యగుణములు, విద్యుద్గుణములు సంధ్యాకాల గుణములు గలవియో తెలిసికొని వానిగుణముల కనుకూలమగు కార్యములను మానవులు సాధించుకొనవలెను. ॥౪॥

4. Speckled, transversely speckled, upward speckled beasts belong to the Marutas. The beasts fond of fruits, red-haired, sharp- eyed belong to saraswati.

The beasts having ears like spleen, dry ears, golden ears belong to Twasta. The black-necked, the white-flanked, the bulky-thighed beasts belong to Indra and Agni. Beasts with faltering, feeble, fast gaits belong to the Dawn.

౧౩౭౬. శిల్పా ఇత్యస్య ప్రజాపతిరృషిః విశ్వేదేవా దేవతాః, నిచృద్ బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నవ్విషయమే.

౧౩౭౬ శిల్పా వైశ్వదేవ్యో రోహిణ్యస్త్ర్యవయో వాచేఽవిజ్ఞాతాఽ
అదిత్యై సరూపా। ధాత్రే వత్సతర్యో దేవానాం పత్నీభ్యః॥౫॥

ప.వి:- శిల్పాః, వైశ్వదేవ్య ఇతి వైశ్వ+దేవ్యః, రోహిణ్యః, త్ర్యవయ ఇతి త్రి+అవయః, వాచే అవిజ్ఞాతా ఇత్యవి+జ్ఞాతాః, అదిత్యై,సరూపా ఇతి స+రూపాః, ధాత్రే, వత్సతర్యః, దేవానామ్, పత్నీభ్యః.॥౫॥

పదార్థః :-(శిల్పాః) సురూపాః శిల్పకార్యసాధికాః, (వైశ్వదేవ్యః) విశ్వదేవదేవతాకాః, (రోహిణ్యః) ఆరోఢుంయోగ్యాః, (త్ర్యవయః)(త్రివిధాశ్చ తా అవయాశ్చ తాః, (వాచే) (అవిజ్ఞాతాః) విశేషేణాజ్ఞాతాః, (అదిత్యై) పృథివ్యై, (సరూపాః) సమానం రూపం యాసాం తాః, (ధాత్రే) ధారకాయ, (వత్సతర్యః) అతిశయేన వత్సా అల్పవయసః, (దేవానామ్) దివ్యగుణానాం విదుషామ్, (పత్నీభ్యః) భార్యాభ్యః. ॥౫॥

అన్వయః :-హే మనుష్యాః! యుష్మాభిర్యాః శిల్పా వైశ్వదేవ్యో వాచే రోహిణ్యస్త్ర్యవయోఽదిత్యా అవిజ్ఞాతాః ధాత్రే సరూపా దేవానాం పత్నీభ్యో వత్సతర్యశ్చ తా విజ్ఞేయాః.॥౫॥

భావార్థః :-యే సర్వే విద్వాంసః శిల్పవిద్యయాఽనేకాని యానాదీని రచయేయుః పశూనాం చ పాలనం కృత్వోపయోగం గృహ్ణీయుస్తే శ్రీమంతః స్యుః. ॥౫॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు (శిల్పాః) సుందరరూపముగల మరియు శిల్పకార్యముల సిద్ధింపజేయునవి (వైశ్వదేవ్యః) విశ్వేదేవాదేవతలుగల (వాచే) వాణికొరకు (రోహిణ్యః) క్రిందినుండి పైకి ఎక్కతగినవి (త్ర్యవయః) మూడు రకముల గొఱ్ఱెలు (అదిత్యై) పృథివికొరకు (అవిజ్ఞాతాః) విశేషముగ గాన్పించునట్టి గొఱ్ఱెలు మున్నగునవి (ధాత్రే) ధారణమొనర్చుటకు (సరూపాః) ఏక రూపముగలవి మరియు (దేవానామ్) దివ్యగుణములు గల విద్వాంసుల (పత్నీభ్యః) స్త్రీలకొరకు (వత్సతర్యః) అతి చిన్న వయస్సుగల దూడలని దెలియవలయును. ॥౫॥

భావార్థము :-విద్వాంసు లెల్లరును శిల్ప మరియు జంతువిద్యలద్వారా అనేక విధములగు యానములు మున్నగునవి నిర్మించి, పశుపాలనమొనర్చుచు వానిద్వార యోగ్యమగు ఉపయోగమును పొంది ధనాఢ్యులు గావలయును. ॥౫॥

5. The beautiful beasts useful in arts, belong to the all-gods. Beasts used for riding and protected by three agencies belong to vak. The unknown beasts belong to Aditi. Beasts of the same colour belong to their protector. Tender-aged goats and sheep possess the qualities of consorts of the gods.

౧౩౭౭.కృష్ణగ్రీవా ఇత్యస్య ప్రజాపతిరృషిః, అగ్న్యాదయో దేవతాః, విరాడుష్ణిక్ ఛందః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౩౭౭ కృష్ణగ్రీవా ఆగ్నేయాః శితిభ్రవో వసూనాꣳ రోహితా రుద్రాణాꣳశ్వేతాఽఅవ । రోకిణ ఆదిత్యానాం నభోరూపాః పార్జన్యాః ॥౬॥

ప.వి:- కృష్ణగ్రీవా ఇతి కృష్ణ+ గ్రీవాః, ఆగ్నేయాః, శితిభ్రవ ఇతి శితిభ్రవః, వసూనామ్,

రోహితాః, రుద్రాణామ్, శ్వేతాః, అవరోకిణ ఇత్యవ+రోకిణః, ఆదిత్యానామ్, నభోరూపా ఇతి నభః+రూపాః, పార్జన్యాః.।౬॥

పదార్థః :-(కృష్ణగ్రీవా) కృష్ణా కర్షికా గ్రీవా నిగరణం యేషాం తే, (ఆగ్నేయాః) అగ్నిదేవతాకాః, [శితిభ్రవః] శితిశ్శ్వేతా భ్రూ భ్రుకుటి ర్యాసాం తాః, (వసూనామ్) పృథివ్యాదీనామ్, (రోహితాః) రక్తవర్ణాః (రుద్రాణామ్) ప్రాణాదీనామ్, శ్వేతాః)శ్వేతవర్ణాః (అవరోకిణః) అవరోధకాః, (ఆదిత్యానామ్) సూర్యసంబంధినాం మాసానామ్, (నభోరూపాః) నభ ఉదకమివ రూపం యేషాం తే (పార్జన్యాః) మేఘదేవతాకాః. ।౬॥

అన్వయః :-హే మనుష్యా యే కృష్ణగ్రీవాస్త ఆగ్నేయాః. యే శితిభ్రవస్తే వసూనాం, యే రోహితా స్తే రుద్రాణాం, యే శ్వేతా అవరోకిణస్త ఆదిత్యానాం యే నభోరూపాస్తే చ పార్జన్యాః బోధ్యాః.।౬॥

భావార్థః :-మనుష్యైరగ్నేరాకర్షణక్రియయా పృథివ్యాదీనాం ధారణక్రియయా వాయూనాం ప్రరోహణక్రియయా ఆదిత్యానామవరోధికా మేఘానాం చ జలవర్షికాః క్రియయా విదిత్వా కార్యేషూపయోజ్యాః.।౬॥

పదార్థము :-ఓ మానవులారా! (కృష్ణగ్రీవాః) ముడుచుకొనియున్న కంఠముగలిగి లాగుకొని మేతను మ్రింగునట్టివి (ఆగ్నేయాః) అగ్ని దేవతా సంబంధముగలవి (శితిభ్రవః) తెల్లని కంటిరెప్పలు గలిగినవి (వసూనామ్) పృథివి మున్నగు వసువులకు చెందినవి (రోహితాః) ఎఱుపువర్ణము గలిగినవి (రుద్రాణామ్) ప్రాణము మున్నగు ఏకాదశ రుద్రుల సంబంధముగలవి (శ్వేతాః)తెల్లని వర్ణము గలవి మరియు (అవరోకిణః)అవరోధించునవి, అనగా నిలిపి వేయునవి (ఆదిత్యానామ్) సూర్య సంబంధముగల నెలలు [ద్వాదశాదిత్యుల సంబంధము] (నభోరూపాః) జలమువంటి రూపము గల జీవులు (పార్జన్యాః) మేఘదేవతా, అనగా మేఘములవంటి గుణములు గలవి యని తెలిసికొనవలయును.।౬॥

భావార్థము :-మనుష్యులు అగ్నియొక్క లాగునట్టి [ఆకర్షణము] పృథివ్యాదుల ధారణ మొనర్చు, పవనముల ఉత్తమ రీతిలో పైకెగయు, సూర్యాదుల నిలిపివేయు, మేఘముల జలముల వర్షింపజేయు క్రియలను చక్కగా దెలిసికొని సమస్త కార్యములందు నిరంతరము యథాయోగ్యముగ వినియోగించుకొనవలయును.।౬॥

6. Black necked animals possess the qualities of fire. White browed animals possess the qualities of Vasus. Red coloured animals possess the qualities of Rudras. Bright animals who prevent others from going astray possess the qualities of Adityas. Water coloured animals possess the qualities of clouds.

౧౩౭౮. ఉన్నత ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ఇంద్రాదయో దేవతాః, అతిజగతీ ఛందః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నవ్విషయమే.

౧౩౭౮ ఉన్నతఽ ఋషభో వామనస్తఽ ఐన్ద్రావైష్ణవాఽ ఉన్నతః శితిబాహుః

శితిపృష్ఠస్తఽ ఐన్ద్రాబార్హస్పత్యాః శుకరూపా వాజినాః కల్మాషాఽ

ఆగ్నిమారుతాః శ్యామాః పౌష్ణాః॥౭॥

ప.వి:-ఉన్నత ఇత్యుత్ + నతః, ఋషభః, వామనః, తే, ఐన్ద్రావైష్ణవాః, ఉన్నత ఇత్యుత్ + నతః, శితిబాహురితి శితి + బాహుః, శితిపృష్ఠ ఇతి శితి + పృష్ఠః, తే, ఐన్ద్రాబార్హస్పత్యాః, శుకరూపా ఇతి శుక+రూపాః, వాజినాః, కల్మాషాః, ఆగ్నిమారుతా ఇత్యాగ్ని + మారుతాః, శ్యామాః, పౌష్ణాః.॥౭॥

పదార్థః:-(ఉన్నతః) ఉచ్ఛ్రితః, (ఋషభః) శ్రేష్ఠః, (వామనః) వక్రాంగః,(తే) (ఐంద్రావైష్ణవాః) విద్యుద్వాయు దేవతాకాః, (ఉన్నతః) (శితిబాహుః) శితీ స్తనాకర్తారౌ బాహూ ఇవ బలం యస్య సః,(శితిపృష్ఠః) శితి స్తనాకరణం పృష్ఠం యస్య సః, (తే) (ఐంద్రాబార్హస్పత్యాః) వాయుసూర్య దేవతాకాః, (శుకరూపాః) శుకస్య రూపమివ రూపం యేషాం తే, (వాజినాః)వేగవంతః, (కల్మాషాః) శ్వేతకృష్ణవర్ణాః, అగ్ని (మారుతాః) అగ్నివాయు దేవతాకాః, (శ్యామాః) శ్యామవర్ణాః, (పౌష్ణాః) పుష్టినిమిత్త మేఘదేవతాకాః.॥౭॥

అన్వయః:-హే మనుష్యా భవద్భిర్యే ఉన్నత ఋషభో వామనశ్చ సంతి త ఐంద్రావైష్ణవాః. య ఉన్నతః శితిబాహుః శితిపృష్ఠశ్చ సంతి త ఐంద్రాబార్హస్పత్యాః. యే శుకరూపా వాజినాః కల్మాషాః సంతి త అగ్ని మారుతాః. యే శ్యామాః సంతి తే చ పౌష్ణాః విజ్ఞేయాః.॥౭॥

భావార్థః:-యే మనుష్యాః పశూనామున్నతిం పుష్టిం చ కుర్వంతి తే నానావిధాని సుఖాని లభంతే. ॥౭॥

పదార్థము :- ఓ మానవులారా! మీకు ఏ (ఉన్నతః) ఎత్తైన (ఋషభః) శ్రేష్ఠమగు (వామనః) వంకర అవయవములు గలిగి పొట్టిగానుండు (తే) అవి (ఐన్ద్రా వైష్ణవాః) విద్యుత్తు మరియు పవనదేవతాసంబంధము

గలవి (ఉన్నతః) ఎత్తైన (శితిబాహుః) ఇతర పదార్థములకొరికివేయు, వేరుపరచు బాహువులవంటి బలము మరియు (శితిపృష్ఠః) చిన్నవీపుగల పశువులు (తే) అవియన్నియును (ఐన్ద్రాబార్హస్పత్యాః) వాయువు మరియు సూర్యదేవతా సంబంధము గలవి (శుకరూపాః) చిలుకవంటి రూపముగల (వాజినః) వేగవంతమైన (కల్మాషాః) పలురకపు వర్ణములు గలవి యన్నియు (ఆగ్నిమారుతాః) అగ్ని మరియు పవన దేవతా సంబంధము గలిగినవి ఏవి (శ్యామాః) నల్లని వర్ణము గలవియో, అవి యన్నియు (పౌష్ణాః) మేఘదేవతల పుష్టి పరచునవి యని దెలిసికొనవలెను. ॥౭॥

భావార్థము :- పశువులను ఉన్నతము, మరియు పుష్టివంతముగ నొనర్చి ప్రేమతో యోగ్యములగు కార్యములను సాధించుకొని సుఖములనొందవలెను. ॥౭॥

7. The tall, the sturdy, the animals with distorted organs possess the qualities of electricity and air. Animals possessing the strength of arms that cut and shear things, and delicate back, possess the qualities of air and sun. The parrot-coloured, fast, variegated animals possess the qualities of fire and air. Dark-coloured possess the qualities of a cloud.

౧౩౭౮. ఏతా ఇత్యస్య ప్రజాపతిరృషిః, ఇంద్రాగ్న్యాదయో దేవతాః విరాట్ బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదేవిషయము.

౧౩౭౮ ఏతా౨ ఐన్ద్రాగ్నా ద్విరూపా౨ అగ్నీషోమీయా వామనా౨ అనడ్వాహ౨

ఆగ్నావైష్ణవా వశా మైత్రావరుణ్యో౨ న్యత ఏన్యో మైత్ర్యః ॥౮॥

ప.వి:- ఏతాః, ఐన్ద్రాగ్నాః, ద్విరూపా ఇతి ద్వి+రూపాః, అగ్నీషోమీయాః, వామనాః అనడ్వాహః, ఆగ్నావైష్ణవాః, వశాః, మైత్రావరుణ్యః, అన్యతఏన్య ఇత్యన్యతః+ఏన్యః, మైత్ర్యః. ॥౮॥

పదార్థః :-(ఏతాః) పూర్వోక్తాః (ఐంద్రాగ్నాః) వాయువిద్యుత్సంగినః (ద్విరూపాః) ద్వే రూపే యాసాం తాః, (అగ్నీషోమీయాః) సోమాగ్నిదేవతాకాః, (వామనాః) వక్రావయవాః, (అనడ్వాహః) వృషభాః, (ఆగ్నావైష్ణవాః) అగ్నివాయుదేవతాకాః (వశాః) వంధ్యా గావః (మైత్రావరుణ్యః) ప్రాణోదానదేవతాకాః, (అన్యతఏన్యః) యా అన్యతో యంతి ప్రాప్నువంతి తాః (మైత్ర్యః) మిత్రస్య ప్రియే వర్తమానాః. ॥౮॥

అన్వయః :-హే మనుష్యా యుష్మాభిర్యా ఏతా ద్విరూపాః సంతి తా ఐంద్రాగ్నాః. యే వామనా అనడ్వాహః సంతి తే౨ గ్నీషోమీయా ఆగ్నావైష్ణవాశ్చ. యా వశాః సంతి తా మైత్రావరుణ్యః. యా అన్యత ఏన్యః సంతి తాశ్చ మైత్ర్యో విజ్ఞేయాః. ॥౮॥

భావార్థః :- యే మనుష్యా వాయ్వగ్న్యాది గుణాన్ పశూన్ పాలయంతి తే సర్వోపకారకా భవంతి.॥౮॥

పదార్థము :- మానవులారా! మీరు (ఏతాః) ఈ పూర్వోక్తమైన (ద్విరూపాః) ద్విరూపములు [రెండేసి రూపములు] గల పశువులు (ఐన్ద్రాగ్నాః) వాయువు మరియు విద్యుత్సంబంధము గలవి (వామనాః) వంకర అంగములు గలిగి కురచగా నున్న (అనడ్వాహః) ఎద్దు లేవి గలవో యవి (అగ్నీషోమీయాః) సోమ మరియు అగ్ని దేవతా సంబంధమైనవి (ఆగ్నావైష్ణవాః) అగ్ని మరియు వాయుదేవతా సంబంధమైనవి ఏ (వశాః) వంధ్య [గొడ్డు] ఆవులు గలవో, యవి (మైత్రావరుణ్యః) ప్రాణ, ఉదాన దేవతాసంబంధమైనవి. మరియు నేవియైనను (అన్యత ఏన్యః) ఎచ్చటినుండి ప్రాప్తించినను అవి (మైత్ర్యః) మిత్రుని ప్రియ వ్యవహారమందుండునవి అని యెరుగుడు.॥౮॥

భావార్థము :- వాయువు, అగ్ని మున్నగు గుణములు గలిగినట్టి గోవులు మొదలగు ఏ పశువులు గలవో, వానిని ప్రేమతో ఎవరు చక్కగా పోషించెదరో వారు సర్వప్రాణులకు ఉపకారమొనర్చినవా రగుదురు. ॥౮॥

8. These two-coloured animals possess the qualities of air and lightning. Animals with distorted organs and the oxen possess the qualities of Soma and fire, and fire and air. Barren cows possess the qualities of Pran and Udan. Partly variegated animals possess the qualities of a friend.

౧౩౮౦. కృష్ణగ్రీవా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, అగ్న్యాదయో దేవతాః, నివృత్పంక్తిశ్ఛందః, పంచమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౮౦ కృష్ణగ్రీవాఽఆగ్నేయా బభ్రవః సౌమ్యాః శ్వేతా వాయవ్యాఽఅవిజ్ఞాతాఽ

అదిత్యై సరూపా ధాత్రే వత్సతర్యో దేవానాం పత్నీభ్యః॥౯॥

ప. వి:- కృష్ణగ్రీవా ఇతి కృష్ణ+గ్రీవాః, ఆగ్నేయాః, బభ్రవః, సౌమ్యాః, శ్వేతాః, వాయవ్యాః, అవిజ్ఞాతా ఇత్యవి + జ్ఞాతాః, అదిత్యై, సరూపా ఇతి స+ రూపాః, ధాత్రే, వత్సతర్యః, దేవానామ్, పత్నీభ్యః.॥౯॥

పదార్థః :- (కృష్ణగ్రీవాః) కృష్ణకంఠాః, (ఆగ్నేయాః) అగ్నిదేవతాకాః, (బభ్రవః) నకులవర్ణ వద్వర్ణయుక్తాః (సౌమ్యాః) సోమదేవతాకాః (శ్వేతాః) (వాయవ్యాః) వాయుదేవతాకాః (అవిజ్ఞాతాః) న విశేషేణ జ్ఞాతా విదితాః, (అదిత్యై) అఖండితాయై జనిత్వక్రియాయై, అదితిర్జ నిత్వమితి మంత్రప్రామాణ్యాదత్రాదితిశబ్దేన గృహ్యతే, (సరూపాః) సమానం రూపం యాసాం

తాః (ధాత్రే) ధారకాయ వాయవే (వత్సతర్యః) అతిశయేన వత్సాః (దేవానామ్) సూర్యాదీనామ్,(పత్నీభ్యః) పాలికాభ్యః క్రియాభ్యః.॥౯॥

అన్వయః :- హే మనుష్యా యుష్మాభిర్యే కృష్ణగ్రీవాస్త ఆగ్నేయాః, యే బభ్రవస్తే సౌమ్యాః. యే శ్వేతాస్తే వాయవ్యాః. యేऽవిజ్ఞాతాస్తేऽదిత్యై, యే సరూపాస్తే ధాత్రే. యా వత్సతర్యస్తాశ్చ దేవానాం పత్నీభ్యో విజ్ఞేయాః.॥౯॥

భావార్థః:- యే పశవః కర్షకా నిగలకాస్తే అగ్నివద్వర్తమానాః యు ఓషధీవద్ధారకాః, యు ఆవరకాస్తే వాయువద్వర్తమానాః. యేऽవిజ్ఞాతాస్తే ప్రజననాయ, యే ధాతృగుణాస్తే ధారణాయ, యే సూర్యకిరణవద్వర్తమానాః పదార్థాః సంతి తే వ్యవహారసాధనే ప్రయోజ్యాః. ॥౯॥

పదార్థము :-హే మానవులారా! ఏవి (కృష్ణగ్రీవాః) నల్లని కంఠము గలవి (ఆగ్నేయాః) అగ్ని దేవతా సంబంధముగలవి, ఏవి (బభ్రవః) ముంగిసరంగు గలవియోనవి (సౌమ్యాః) సోమదేవతగలవి (శ్వేతాః) తెల్లని జంతువులు (వాయవ్యాః) వాయుదేవతగలవి (అవిజ్ఞాతాః) విశేష చిహ్నములచే చెప్పరానివి [తెలిసికొనరానివి] (అదిత్యై) నాశరహితమైన ఉత్పత్తి క్రియకు ఏవి (సరూపాః) ఒకే రూపులలో నుండునవి (ధాత్రే) ధారణ మొనర్చునట్టి పవనముకొరకు (వత్సతర్యః) చిన్నచిన్న దూడలు (దేవానామ్) సూర్యాది లోకముల (పత్నీభ్యః) పాలనమొనర్చు క్రియలని ఎరుగవలయును.॥౯॥

భావార్థము :-ఏ పశువులు దున్నుట మరియు మ్రింగునవియగు పశువులు అగ్నివలె, ఔషధమువంటి గుణములను ధారణ మొనర్చునవి, కప్పునవి పవనమువలె, తెలిసికొనజాలనట్టివి, ఉత్పత్తికొరకు ధారణమొనర్చుటవంటి గుణములతో గూడినవి ధారణమొనర్చుకొనుటకు మరియు సూర్యకిరణములవలె నుండు పదార్థములేవియో నవి వ్యవహారములను సాధించుటయందు చక్కగా యుక్తపరచుకొనదగినవి యని ఎరుగవలయును. ॥౯॥

9. Black-necked animals possess he qualities of fire. Animals with brown colour like that of an ichneumon possess the qualities of Soma. White animals belong to air. The undistinguished animals possess the qualities of Earth. Animals of the same colour, possess the qualities of air. Tender - aged calves belong to the protective forces of the sun.

౧౩౮౧.కృష్ణా భౌమా ఇత్యస్య ప్రజాపతి ర్ఋషిః,అంతరిక్షాదయో దేవతాః,విరాడ్ గాయత్రీ ఛందః,షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౮౧ కృష్ణా భౌమాధూమ్రాऽఆన్తరిక్షా బృహన్తో దివ్యాః

శబలా వైద్యుతాః సిధ్మాస్తారకాః ॥౧౦॥

ప.వి:- కృష్ణాః, భౌమాః, ధూమ్రాః, ఆన్తరిక్షాః, బృహన్తః, దివ్యాః, శబలాః, వైద్యుతాః సిధ్మాః, తారకాః.॥౧౦॥

పదార్థః :-(కృష్ణాః) కృష్ణవర్ణా విలేఖననిమిత్తా వా (భౌమాః) భూమిదేవతాకాః (ధూమ్రాః) ధూమ్రవర్ణాః (ఆంతరిక్షాః) అంతరిక్షదేవతాకాః (బృహంతః) వర్ధకాః (దివ్యాః) దివ్యగుణకర్మస్వభావాః (శబలాః) కించిచ్ఛ్వేతాః (వైద్యుతాః) విద్యుద్దేవతాకాః (సిధ్మాః) మంగలకారిణః (తారకాః) దుఃఖస్య పారే కారిణః.॥౧౦॥

అన్వయః:- హే మనుష్యా యుష్మాభిర్యే కృష్ణాస్తే భౌమాః. యే ధూమ్రాస్త ఆంతరిక్షాః. యే దివ్యా బృహంతః శబలాస్తే వైద్యుతాః, యే సిధ్మాస్తే చ తారకా విజ్ఞేయాః.॥౧౦॥

భావార్థః:-యది మనుష్యాః కర్షణాదికార్యసాధకాన్ పశ్వాదిపదార్థాన్ భూమ్యాదిషు సంయోజయేయుస్తర్హి తే మంగలమాప్నుయుః.॥౧౦॥

పదార్థము :- ఓ మానవులారా! మీకు ఏవి (కృష్ణాః) నల్లనివర్ణము మరియు భూములను దున్నునవి (భౌమా) అవి భూమిదేవతకు సంబంధించనవి ఏవి (ధూమ్రాః) ధూమ్రవర్ణముగలవి కలవో అవి (ఆన్తరిక్షాః) అంతరిక్ష దేవతకు చెందినవి ఏవి (దివ్యాః) దివ్య గుణ కర్మ స్వభావముతో గూడినవియో (బృహన్తః) వృద్ధినొందుచు మరియు (శబలాః) కొద్దిపాటి తెలుపువర్ణము గలవి (వైద్యుతాః) విద్యుద్దేవతా సంబంధమైనవి మరియు ఏవి (సిధ్మాః)శుభములను గలిగించునవియై యున్నవో అవి (తారకాః) దుఃఖములనుండి తరింపజేయునవి యని తెలిసికొనవలయును.॥౧౦॥

భావార్థము :-ఒక వేళ మనుష్యులు దున్నుటమున్నగు కార్యముల సాధించునట్టి పశువులు మున్నగు సాధకములను భూమి మున్నగువాని యందు సంయుక్త పరచికొనినచో వారు ఆనందశుభములను పొందగలుగుదురు. ॥౧౦॥

10. Black animals used for ploughing the land belong to the Earth. Smoke coloured animals belong to the Firmament. Animals with good nature, actions, and habits, tall in size, and whitish belong to the Lightning. Animals conducive to bliss alleviate our sufferings.

౧౩౮౨.ధూమ్రానిత్యస్య ప్రజాపతిర్ఋషిః, వసంతాదయో దేవతాః, విరాడ్ బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౩౮౨ ధూమ్రాన్ వసన్తాయాలభతే శ్వేతాన్ గ్రీష్మాయ కృష్ణాన్ వర్షాభ్యో

ఽరుణాఞ్ఛరదే పృషతో హేమంతాయ పిశఙ్గాఞ్ఛిశిరాయ ॥౧౧॥

ప.వి:- ధూమ్రాన్, వసంతాయ, ఆ, లభతే, శ్వేతాన్, గ్రీష్మాయ, కృష్ణాన్, వర్షాభ్యః, అరుణాన్, శరదే, పృషతః, హేమంతాయ, పిశఙ్గాన్, శిశిరాయ.॥౧౧॥

పదార్థః :-(ధూమ్రాన్) ధూమ్రవర్ణాన్ పదార్థాన్ (వసంతాయ) వసంతర్తౌ సుఖాయ (ఆ) సమంతాత్ (లభతే) ప్రాప్నోతి (శ్వేతాన్) శ్వేతవర్ణాన్ (గ్రీష్మాయ) గ్రీష్మర్తౌ సుఖాయ (కృష్ణాన్) కృష్ణవర్ణాన్ కృషిసాధకాన్ వా (వర్షాభ్యః) వర్షర్తౌ కార్యసాధనాయ (అరుణాన్) ఆరక్తాన్ (శరదే) శరదృతౌ సుఖాయ (పృషతః) స్థూలాన్ (హేమంతాయ) హేమంతర్తౌ కార్యసాధనాయ (పిశంగాన్) రక్తపీతవర్ణాన్ (శిశిరాయ) శిశిరర్తౌ వ్యవహారసాధనాయ ॥౧౧॥

అన్వయః:-యో మనుష్యో వసంతాయ ధూమ్రాన్, గ్రీష్మాయ శ్వేతాన్, వర్షాభ్యః కృష్ణాన్, శరదేఽరుణాన్, హేమంతాయ పృషతః, శిశిరాయ పిశంగానాలభతే స సతతం సుఖీ భవతి.॥౧౧॥

భావార్థః:-మనుష్యైర్యస్మిన్నృతౌ యే పదార్థాః సంచయనీయాః సేవనీయాశ్చ స్యుస్తాన్ సంచిత్యసంసేవ్యారోగా భూత్వా ధర్మార్థకామమోక్షసాధనాన్యనుష్ఠాతవ్యాని.॥౧౧॥

పదార్థము :- ఏ మనుష్యుడు (వసన్తాయ) వసంతఋతువునందు సుఖమునకై (ధూమ్రాన్) ధూమ్ర వర్ణపు పదార్థములను (గ్రీష్మాయ) గ్రీష్మఋతువునందు ఆనందమునకై (కృష్ణాన్) నల్లని వర్ణపు మరియు పంటలను, వ్యవసాయపు కార్యములను సాధించునవి (శరదే) శరదృతువునందలి సుఖములకొరకు (అరుణాన్) ఎఱ్ఱని వర్ణపు (హేమన్తాయ) హేమంతఋతువునందు కార్యసాధనమునకు (పృషతః) స్థూలమగు మరియు (శిశిరాయ) శిశిరఋతు సంబంధ వ్యవహారములను సాధించుటకై (పిశఙ్గాన్) ఎరుపుతో గూడిన పసుపు వర్ణపు పదార్థములను (ఆ లభతే) చక్కగా పొందునాతడు నిరంతరము సుఖవంతుడగును. ॥౧౧॥

భావార్థము :-మానవులెల్లరును ఏ ఋతువులందు ఏ పదార్థములు సేకరించదగినవి, సేవించదగినవి లభ్యమగునో ఆ ఋతువులందు ఆ యా వస్తువులను సేకరించి, సేవించుచు నిరంతరము సుఖవంతులై ధర్మార్థకామమోక్షవ్యవహారముల నాచరణయందుంచవలయును. ॥౧౧॥

11. Man should wear smoke coloured clothes in Spring, white in Summer; black in the Rains; red in Autumn; bulky in Winter; reddish-yellow in the Dewy Season.

౧౩౮౩. త్ర్యవయ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, అగ్న్యాదయో దేవతాః, విరాడనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల వదే విషయము.

౧౩౮౩ త్ర్యవయో గాయత్ర్యై పఞ్చావయస్త్రిష్టుభే దిత్యవాహో ।
జగత్యై త్రివత్సాఽ అనుష్టుభే తుర్యవాహ ఉష్ణిహే॥౧౨॥

ప.వి:- త్ర్యవయ ఇతి త్రి + అవయః, గాయత్ర్యై, పంచావయ ఇతి పంచ+అవయః, త్రిష్టుభే, త్రిస్తుభ ఇతి త్రి+స్తుభే, దిత్యవాహ ఇతి దిత్య+వాహః, జగత్యై, త్రివత్సాఽ ఇతి త్రి+వత్సాః, అనుష్టుభే, అనుస్తుభ ఇత్యను + స్తుభే, తుర్యవాహ ఇతి తుర్య+వాహః, ఉష్ణిహే.॥౧౨॥

పదార్థః :-(త్ర్యవయః) తిస్రోఽవయో యేషాం తే (గాయత్ర్యై) గాయతో రక్షికాయై (పంచావయః) పంచ అవయో యేషాం తే. (త్రిష్టుభే) త్రయాణాం శారీరవాచికమానసానాం సుఖానాం స్తంభనాయ స్థిరీకరణాయ (దిత్యవాహః) దితౌ ఖండనే భవా దిత్యా న దిత్యా అదిత్యాస్తాన్ యే వహంతి ప్రాపయంతి తే దిత్యవాహః (జగత్యై) జగద్రక్షణాయై క్రియాయై (త్రివత్సాః) త్రయో వత్సాస్త్రిషు వా నివాసో యేషాం తే (అనుష్టుభే) అనుస్తవ్నాయ, (తుర్యవాహః) యే తుర్యం చతుర్థం వహంతి తే (ఉష్ణిహే) ఉత్కృష్టతయా స్నిహ్యతి యయా తస్యై క్రియాయై.॥౧౨॥

అన్వయః :- యే త్ర్యవయో గాయత్ర్యై పంచావయస్త్రిష్టుభే దిత్యవాహో జగత్యై త్రివత్సా అనుష్టుభే తుర్యవాహ ఉష్ణిహే చ ప్రయుతేరఽస్తే సుఖినః స్యుః.॥౧౨॥

భావార్థః :-యథా విద్వాంసో ఽధీతైర్గాయత్ర్యాది ఛందోఽర్థైః సుఖాని వర్ధయంతే తథా పశుపాలకా ఘృతాదీని వర్ధయేయుః.॥౧౨॥

పదార్థము :-(త్ర్యవయః) మూడు పశువులుగలవారు (గాయత్ర్యై) గాయనమొనర్చు వారి రక్షణ యొనర్చు దానికై (పఞ్చావయః) ఐదుగోవులు గలవారు (త్రిష్టుభే) మూడు అనగా శరీర, వాణి మరియు మనస్సంబంధ సుఖములను స్థిరపరచుకొనుటకు (దిత్యవాహః) వినాశమునందు ప్రసిద్ధి గానివానిని ప్రాప్తింపజేయునవి (జగత్యై) జగత్తును రక్షణయొనర్చు క్రియకొరకు (త్రివత్సాః) మూడు స్థానములందు నివాసము గలవి (అనుష్టుభే) వెనకనుండి నిలిపివేయు క్రియకొరకు (తుర్యవాహః) తన పశువులందు నాల్గవదానిని ప్రాప్తింపజేయువారు (ఉష్ణిహే) ఏ క్రియద్వారా ఉత్తమత్వమును మరియు ప్రసన్నతను గలిగింతురో అట్టి క్రియకొరకు చక్కని ప్రయత్నమొనర్చి సుఖులు గావలెను ॥౧౨॥

భావార్థము :- విద్వాంసులెట్లు చదివిన గాయత్ర్యాది ఛన్దస్సుల అర్థములతో సుఖములను పెంపొందజేయుచున్నారో అటులనే పశుపాలకులును ఘృతాది పదార్థములను వర్ధిల్లజేయవలెను. ॥౧౨॥

12. Animals protected in the three stages of life belong to the Gayatri metre. Animals well protected with five vital breaths belong to the Trishtup. Beasts of burden belong to Jagati. Grown up animals belong to the Anushtup. The aged beasts belong to Ushnih.

౧౩౮౪. పష్ఠవాడిత్యస్య ప్రజాపతిర్ఋషిః, విరాజాదయో దేవతాః, నిచృదనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౮౪ పష్ఠవాహో విరాజఽ ఉక్షాణో బృహత్యాఽ ఋషభాః।

కకుభేఽనడ్వాహః పఙ్క్త్యై ధేనవోఽతిఛన్దసే ॥౧౩॥

ప.వి:- పష్ఠవాహ ఇతి పష్ఠ+వాహః, విరాజ ఇతి వి+రాజే, ఉక్షాణః, బృహత్యై, ఋషభాః, కకుభే, అనడ్వాహః, పఙ్క్త్యై, ధేనవః, అతిఛన్దసఽఇత్యతి+ఛందసే. ॥౧౩॥

పదార్థః :-(పష్ఠవాహః) యే పష్ఠేన పృష్ఠేన వహంతి తే, (విరాజే) విరాట్ ఛందసే (ఉక్షాణః) వీర్యసేచనసమర్థాః (బృహత్యై) బృహతీఛందోఽర్థాయ (ఋషభాః) (బలిష్ఠాః) (కకుభే) కకుబుష్ణిక్ ఛందోఽర్థాయ (అనడ్వాహః) శకటవహనసమర్థాః (పంక్త్యై) పంక్తిచ్ఛందోఽర్థాయ (ధేనవః) దుగ్ధదాత్ర్యః (అతిఛందసే) అతిజగత్యాదిచ్ఛందోఽర్థాయ. ॥౧౩॥

అన్వయః:-యైర్మనుష్యైర్విరాజే పష్ఠవాహో బృహత్యా ఉక్షాణః కకుభే ఋషభాః పంక్త్యా అనడ్వాహోఽతిచ్ఛందసే ధేనవః స్వీక్రియంతే తేఽతిసుఖం లభంతే. ॥౧౩॥

భావార్థః:- యథా విద్వాంసో విరాడాది ఛందోభ్యో బహూని విద్యాకార్యాణి సాధ్నువంతి తథోష్ట్రాదిభ్యః పశుభ్యో గృహస్థా అఖిలాని కార్యాణి సాధ్నుయుః. ॥౧౩॥

పదార్థము :- ఏ మనుష్యులు (విరాజే) విరాట్ ఛందస్సుకొరకు (పష్ఠవాహః) వీపుపై బరువులు మోయుచు చేరవేయునవి (బృహత్యై) బృహతీఛందస్సు అర్థమునకై (ఉక్షాణః) వీర్యసేచన మొనర్చుటయందు సమర్థవంతములు (కకుభే) కకుప్, ఉష్ణిక్ ఛందస్సుల అర్థములకై (ఋషభాః) అత్యంతశక్తివంతమగు ప్రాణులు (పఙ్క్త్యై) పంక్తిఛందముయొక్క అర్థమునకై (అనడ్వాహః) బండ్లను, బరువులను లాగుటయందు

సమర్థవంతములగు ఎద్దులు (అతిచ్ఛందసే) అతిజగతీ మున్నగు ఛందస్సుల అర్థముకొరకు (ధేనవః) పాడియావులను స్వీకరించువారు అత్యంత సుఖములను పొందగలరు. ॥13॥

భావార్థము :- ఏ విధముగ విద్వాంసులు విరాట్ మున్నగు ఛందస్సులద్వారా విద్యా విషయక కార్యములను సాధించుకొనెదరో, అదేవిధముగ గోవులు, గొఱ్ఱె, మేకలు, ఒంటెలు మున్నగు పశువుల పాలనమొనర్చు గృహస్థులు సమస్త కార్యములను సాధించుకొనవలయును. ॥13॥

13. Animals who carry burden on the back belong to the virat. Full grown bulls belong to the Brihati. Stron bulls belong to the Kakup. Bulls who carry the cart belong to the Pankti. Milch cows belong to the Atichhand.

14. కృష్ణగ్రీవా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, అగ్న్యాదయో దేవతాః, భురిగతిజగతీ ఛందః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱలనదే విషయము.

14. కృష్ణగ్రీవా ఆగ్నేయా బభ్రవః సౌమ్యా ఉపధ్వస్తాః సావిత్రా

వత్సతర్యః సారస్వత్యః శ్యామాః పౌష్ణాః పృశ్నయో మారుతా

బహురూపా వైశ్వదేవా వశా ద్యావాపృథివీయాః॥14॥

ప.వి:- కృష్ణగ్రీవా ఇతి కృష్ణ+గ్రీవాః, ఆగ్నేయాః, బభ్రవః, సౌమ్యాః, ఉపధ్వస్తా ఇత్యుప+ధ్వస్తాః, సావిత్రాః, వత్సతర్యః, సారస్వత్యః, శ్యామాః, పౌష్ణాః, పృశ్నయః, మారుతాః, బహురూపా ఇతి బహు+రూపాః వైశ్వదేవా ఇతి వైశ్వ+దేవాః, వశాః, ద్యావాపృథివీయాః.॥14॥

పదార్థః :-(కృష్ణగ్రీవాః) కృష్ణకంఠాః (ఆగ్నేయాః) అగ్నిదేవతాకాః, (బభ్రవః) సర్వస్య ధారకాః పోషకా వా(సౌమ్యాః) సోమదేవతాకాః (ఉపధ్వస్తాః) ఉపాధఃపతితాః (సావిత్రాః) సవితృదేవతాకాః (వత్సతర్యః) హ్రస్వా వత్సా యాసాం తాః (సారస్వత్యః) వాగ్దేవతాకాః (శ్యామాః)శ్యామవర్ణాః (పౌష్ణాః) పుష్టికరమేఘదేవతాకాః (పృశ్నయః) ప్రష్టవ్యాః (మారుతాః) మనుష్యదేవతాకాః (బహురూపాః) బహూని రూపాణి యేషాం తే (వైశ్వదేవాః) విశ్వేదేవదేవతాకాః (వశాః) దేదీప్యమానాః (ద్యావాపృథివీయాః) ద్యావాపృథివీదేవతాకాః.॥14॥

అన్వయః :-హే మనుష్యా యుష్మాభిర్యే కృష్ణగ్రీవాస్త ఆగ్నేయాః. యే బభ్రవస్తే సౌమ్యాః. య ఉపధ్వస్తాస్తే సావిత్రాః. యా వత్సతర్యస్తాః సారస్వత్యః. యే శ్యామాస్తే పౌష్ణాః. యే

పృశ్నయస్తే మారుతాః. యే బహురూపాస్తే వైశ్వదేవాః. యే వశాస్తే చ ద్యావాపృథివీయా విజ్ఞేయాః.॥౧౪॥

భావార్థః :-యథా శిల్పినో ఉగ్న్యాదిభ్యః పదార్థేభ్యోఽనేకాని కార్యాణి సాధ్నువంతి తథా కృషీవలాః పశుభిర్బహూని కార్యాణి సాధ్నుయుః ॥౧౪॥

పదార్థము :-ఓ మానవులారా! మీకు ఏవి (కృష్ణగ్రీవాః) నల్లని కంఠము గలిగినవియో అవి (ఆగ్నేయాః) అగ్ని దేవతగా గలవి (బభ్రవః) సర్వమును ధారణ పోషణము నొనర్చునవి (సౌమ్యాః) సోమదేవతగా గలవి (ఉపధ్వస్తాః) క్రిందసమీపమున పడియున్నవి (సావిత్రాః) సవితా దేవతగా గలవి (వత్సతర్యః) చిన్నచిన్న లేగదూడలు (సారస్వత్యః) వాణీ దేవతగా గలవి (శ్యామాః) నల్లని వర్ణము గలవి (పౌష్ణాః) పుష్టిని గలిగించునట్టి మేఘ దేవతగా గలవి (పృశ్నయః) ప్రశ్నించదగినవి (మారుతాః) మనుష్యదేవతగా గలవి (బహురూపాః) అనేక రూపములు గలవి (వైశ్వదేవాః) సమస్త విద్వాంసులు దేవతలుగా గలవి (వశాః) నిరంతరము మెరయుచుండునవి (ద్యావాపృథివీయాః) పృథివీ ఆకాశములు దేవతలుగా గలవి యని మీరు తెలిసికొనుడు.॥౧౪॥

భావార్థము :- శిల్పవిద్య [ఇంజినీరింగ్] ఎరుగు విద్వాంసులు అగ్ని మున్నగు పదార్థములచే అనేక కార్యములను సాధించుకొనునట్లే వ్యవసాయము నొనర్చువారు పశువుల గుణస్వభావముల నెరిగి అనేక కార్యములను సాధించవలెను. ॥౧౪॥

14. Black-necked animals belong to Agni. Brown animals are clam by nature. Mixed-coloured belong to Savita. Weaned she-kids belong to Saraswati. Dark-coloured belong to cloud which brings rain. Cows full of milk belong to the agriculturists. Many coloured animals belong to the learned. All glittering substances belong to the Heaven and Earth.

౧౩౮౬. ఉక్తా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ఇంద్రాదయో దేవతాః, విరాడుష్ణిక్ ఛందః ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౩౮౬ ఉక్తాః సఞ్చరాఽ ఏతాఽఐన్ద్రాగ్నాః కృష్ణా వారుణాః।

పృశ్నయో మారుతాః కాయాస్తూపరాః ॥౧౫॥

ప.వి:-ఉక్తాః,సఞ్చరా ఇతి సమ్+చరాః, ఏతాః, ఐంద్రాగ్నాః, కృష్ణాః, వారుణాః, పృశ్నయః, మారుతాః, కాయాః, తూపరాః.॥౧౫॥

పదార్థః :- (ఉక్తాః) కథితాః, (సంచరాః) యే సమ్యక్ చరంతి తే, (ఏతాః) (ఐంద్రాగ్నాః) ఇంద్రాగ్నిదేవతాకాః (కృష్ణాః) కర్షకాః (వారుణాః) వరుణదేవతాకాః, (పృశ్నయః) విచిత్రచిహ్నాః (మారుతాః) (కాయాః) ప్రజాపతిదేవతాకాః (తూపరాః) హింసకాః.॥౧౫॥

అన్వయః :- హే మనుష్యా యుష్మాభిరేతా ఉక్తాః సంచరా ఐంద్రాగ్నాః కృష్ణాః వారుణాః పృశ్నయో మారుతాస్తూపరాః కాయాశ్చ సంతీతి బోధ్యమ్.॥౧౫॥

భావార్థః :- యే నానాదేశసంచారిణః ప్రాణినస్సంతి తైర్మనుష్యా యథాయోగ్యానుపకారాన్ గృహ్ణీయుః.॥౧౫॥

పదార్థము :- మానవులారా! (ఏతాః) ఈ (ఉక్తాః) చెప్పబడినట్టి (సంచరాః) చక్కగా నడచు కొనునట్టి ఏ పశువులు గలవో అవి (ఐన్ద్రాగ్నాః) ఇన్ద్రాగ్ని దేవతలుగా గలవి (కృష్ణాః) లాగుట మరియు దున్నుట మున్నగు పనులను చేయునవి (వారుణాః) వరుణుడు దేవతగా గలవి (పృశ్నయః) చిత్రవిచిత్ర చిహ్నములు గలవి (మారుతాః) మనుష్యుని స్వభావమువంటి (తూపరాః) హింసకములైనవి (కాయాః) ప్రజాపతి దేవతగా గలవి యని తెలిసికొనవలయును.॥౧౫॥

భావార్థము :- అనేక దేశములనుండి రాకపోకలు గల పశువు లేవి గలవో మానవులు వానిచే యథాయోగ్యమగు ఉపకారములను పొందవలయును. ॥౧౫॥

15. These animals who move nicely, have been described. They belong to Indra and Agni. The animals who plough the land and pull carts belong to Varuna. The speckled animals resemble man in nature. The violent animals belong to Prajapati.

౧౩౮౭. అగ్నయ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, అగ్న్యాదయో దేవతాః, శక్వరీ ఛందః, ధైవతః స్వరః.

పునః కస్మై కే రక్షణీయా ఇత్యాహ. దేని కొఱకేది రక్షించ తగియున్నది?

౧౩౮౭ అగ్నయేఽనీకవతే ప్రథమజానాలభతే మరుద్భ్యః సాన్తపనేభ్యః సవాత్యాన్

మరుద్భ్యో గృహమేధిభ్యో బష్కిహాన్ మరుద్భ్యః క్రీడిభ్యః

సꣳసృష్టాన్ మరుద్భ్యః స్వతవద్భ్యోఽనుసృష్టాన్ ॥౧౬॥

ప.వి:- అగ్నయే, అనీకవత ఇత్యనీక+వతే, ప్రథమజానితి ప్రథమ+జాన్, ఆ, లభతే, మరుద్భ్య ఇతి మరుత్+ భ్యః, సాన్తపనేభ్య ఇతి సామ్+తపనేభ్యః, సవాత్యానితి స+వాత్యాన్,

మరుద్భ్య ఇతి మరుత్+భ్యః, గృహమేధిభ్య ఇతి గృహ+మేధిభ్యః బష్కిహాన్, మరుద్భ్య ఇతి మరుత్+భ్యః, క్రీడిభ్య ఇతి క్రీడి+భ్యః, సంసృష్టానితి సమ్+సృష్టాన్, మరుద్భ్య ఇతి మరుత్+భ్యః, స్వతవద్భ్య ఇతి స్వతవత్+భ్యః, అనుసృష్టానిత్యను + సృష్టాన్.॥౧౬॥

పదార్థః :-(అగ్నయే) పావక ఇవ వర్తమానాయ సేనాపతయే (అనీకవతే) ప్రశంసిత సేనాయ (ప్రథమజాన్) ప్రథమాద్విస్తీర్ణాత్కారణాదుత్పన్నాన్ (ఆ) (లభతే) (మరుద్భ్యః) వాయువద్వర్తమానేభ్యో మనుష్యేభ్యః (సాంతపనేభ్యః) సమ్యక్ తపనం బ్రహ్మచర్యాద్యాచరణం యేషాం తేభ్యః (సవాత్యాన్) సమానవాతే భవాన్ (మరుద్భ్యః) ప్రాణ ఇవ ప్రియేభ్యః (గృహమేధిభ్యః) గృహస్థేభ్యః (బష్కిహాన్) చిరప్రసూతాన్, (మరుద్భ్యః) (క్రీడిభ్యః) ప్రశంసితక్రీడేభ్యః (సంసృష్టాన్) సమ్యగ్గుణయుక్తాన్, (మరుద్భ్యః) మనుష్యేభ్యః (స్వతవద్భ్యః) స్వతో వాసో యేషాం తేభ్యః (అనుసృష్టాన్) అనుషంగిణః.॥౧౬॥

అన్వయః :-హే మనుష్యా యథా విద్వాంసోఽనీకవతేఽగ్నయే ప్రథమజాన్ సాంతపనేభ్యో మరుద్భ్యః సవాత్యాన్, గృహమేధిభ్యో మరుద్భ్యో బష్కిహాన్, క్రీడిభ్యో మరుద్భ్యః సంసృష్టాన్, స్వతవద్భ్యో మరుద్భ్యోఽను సృష్టానాలభతే తథైవ యూయమేతానాలభధ్వమ్.॥౧౬॥

భావార్థః :-యథా విద్వద్భిర్విద్యార్థినః పశవశ్చ పాల్యంతే తథైవేతరైర్మనుష్యైః పాలనీయాః.॥౧౬॥

పదార్థము :-ఓ మానవులారా! ఎటుల విద్వాంసులు (అనీకవతే) ప్రశంసనీయ సైన్యములనుంచువారు (అగ్నయే) అగ్నివలె ప్రకాశవంతుడగు సేనాధీశునికొరకు (ప్రథమజాన్) విస్తారముతో గూడిన కారణముచే నుత్పన్నమైన (సాన్తపనేభ్యః) ఉత్తమమగు బ్రహ్మచర్యాచరణము గలవారు (మరుద్భ్యః) ప్రాణములవంటి ప్రీతి నుత్పన్నమొనర్చు మనుష్యులకొరకు (సవాత్యాన్) సమానవాతావరణమున నుత్పన్నపదార్థములుగల (గృహమేదిభ్యః) గృహములందు ధీరబుద్ధిగలవారు (మరుద్భ్యః) మనుష్యులకొరకు (బష్కిహాన్) చాల కాలము క్రింద పుట్టినట్టి (క్రీడిభ్యః) ప్రశంసిత విహారానందములు గల (మరుద్భ్యః) మనుష్యులకొరకు (సంసృష్టాన్) చక్కని గుణములతో గూడియున్న మరియు (స్వతవద్భ్యః) స్వంతనివాసములు గలిగిన (మరుద్భ్యః) స్వతంత్రమానవులకొరకు (అనుసృష్టాన్) కలయువారిని (ఆ లభతే) ప్రాప్తించుకొనునట్లు మీరును దీనిని పొందుడు. ॥౧౬॥

భావార్థము :-విద్వాంసులచే విద్యార్థులు మరియు పశువులు పాలించబడునట్లు మానవులును పాలనమొనర్చుట యోగ్యము. ॥౧౬॥

16. A learned person should secure first class high souled, highly educated persons for the commander of the army. For persons who observe celibacy and are affectionate, he should secure men born in virtuous surrounding. For wise householders, he should secure aged persons. For laudable, sportive pleasure-loving persons, he should secure well-merited associates. For the self - strong independent persons, he should secure willing followers.

౧౩౮౮. ఉక్తా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, ఇంద్రాగ్న్యాదయో దేవతాః, భురిగ్గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౩౮౮ ఉక్తాః సఞ్చరాఽఏతాఽఐన్ద్రాగ్నాః ప్రాశృఙ్గా మాహేన్ద్రాః ।
బహురూపా వైశ్వకర్మణాః ॥౧౬॥

ప.వి:- ఉక్తాః, సఞ్చరా ఇతి సమ్+చరాః, ఏతాః, ఐన్ద్రాగ్నాః, ప్రాశృఙ్గాః, ప్రశృఙ్గా ఇతి ప్ర+శృఙ్గాః, మాహేంద్రా ఇతి మహా+ ఇన్ద్రాః, బహురూపా ఇతి బహు+రూపాః, వైశ్వకర్మణా ఇతి వైశ్వ+కర్మణాః.॥౧౬॥

పదార్థః :-(ఉక్తాః) నిరూపితాః (సంచరాః) సంచరంతి యేషు తే మార్గాః, (ఏతాః) (ఐంద్రాగ్నాః) వాయువిద్యుద్దేవతాకాః (ప్రాశృంగాః) ప్రకృష్టాని శృంగాణి యేషాం తే, (మాహేంద్రాః) మహేంద్రదేవతాకాః (బహురూపాః) బహువర్ణయుక్తాః (వైశ్వకర్మణాః) విశ్వకర్మదేవతాకాః. ॥౧౬॥

అన్వయః:-హే మనుష్యా యుష్మాభిర్య ఏతా ఐంద్రాగ్నాః ప్రాశృంగా మాహేంద్రా బహురూపా వైశ్వకర్మణాః సంచరా ఉక్తాస్తేషు గంతవ్యమ్. ॥౧౬॥

భావార్థః:-యథా విద్వద్భిః పశ్వాదిపాలనమార్గా ఉక్తాస్తథైవ వేదే ప్రతిపాదితాః సంతి. ॥౧౬॥

పదార్థము :-ఓ మానవులారా! మీకు ఏ (ఏతాః) ఈ (ఐన్ద్రాగ్నాః) వాయువు మరియు విద్యుత్తు దేవతలుగా గల (ప్రాశృంగాః) చక్కని కొమ్ములుగలవి (మాహేన్ద్రాః) మహేంద్రదేవతలుగలిగిన లేక (బహురూపాః) అనేక వర్ణములతో గూడిన (వైశ్వకర్మణాః) విశ్వకర్మ దేవత గలవి (సంచరాః) శ్రేష్ఠముగా రాక పోకలు గలిగిన మార్గముల (ఉక్తాః) చెప్పబడిన మార్గములందు సంచారమొనర్చవలెను. ॥౧౬॥

భావార్థము :-పశుపాలనాదులందు విద్వాంసు లే మార్గముల జెప్పియున్నారో అటులనే ఆ మార్గములు వేదములందు ప్రతిపాదితములై యున్నవి. ॥౧౭॥

17. These paths have been mentioned in which roam the animals belonging to air and lightning; those with beautiful horns belonging to Mahendra, the many - coloured belonging to Vishvakarma.

౧౩౯౯. ధూమ్రా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః పితరో దేవతాః, భురిగతిజగతీ ఛందః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౯౯ ధూమ్రా బభ్రునీకాశాః పితౄణాం సోమవతాం బభ్రవో
ధూమ్రనీకాశాః పితౄణాం బర్హిషదాం కృష్ణా బభ్రునీకాశాః
పితౄణామగ్నిష్వాత్తానాం కృష్ణాః పృషన్తస్త్రైయమ్బకాః॥౧౮॥

ప.వి:- ధూమ్రాః, బభ్రునీకాశాః, బభ్రునికాశా ఇతి బభ్రు+నికాశాః, పితౄణామ్, సోమవతామితి సోమ+వతామ్, బభ్రవః, ధూమ్రనీకాశాః, ధూమ్రానికాశా ఇతి దూమ్ర+నికాశాః, పితౄణామ్, బర్హిషదామ్, బర్హిసదామితి బర్హి+సదామ్, కృష్ణాః, బభ్రునీకాశాః, బభ్రునికాశా ఇతి బభ్రు+నికాశాః, పితౄణామ్, అగ్నిష్వాత్తానామ్, అగ్నిస్వాత్తానామిత్యగ్ని+ స్వాత్తానామ్, కృష్ణాః, పృషన్తః, త్రైయమ్బకాః.॥౧౮॥

పదార్థః :- (ధూమ్రాః) ధూమ్రవర్ణాః (బభ్రునీకాశాః) నకులసదృశాః (పితౄణామ్) జనక జననీనామ్ (సోమవతామ్) సోమగుణయుక్తానామ్, (బభ్రవః) పుష్టికర్తారః, (ధూమ్రనీకాశాః) (పితౄణామ్) (బర్హిషదామ్) యే బర్హిషి సభాయాం సీదంతి తే, (కృష్ణాః) కృష్ణవర్ణాః (బభ్రునీకాశాః) పాలకసదృశాః (పితౄణామ్) (అగ్నిష్వాత్తానామ్) గృహీతాగ్ని విద్యానామ్ (కృష్ణాః) కృష్ణవర్ణాః (పృషంతః) స్థూలాంగాః (త్రైయంబకాః) త్రిష్వధికా రేష్వంబకం లక్షణం యేషాం తే.॥౧౮॥

అన్వయః :-హే మనుష్యా యుష్మాభిః సోమవతాం పితౄణాం బభ్రునీకాశాః ధూమ్రా బర్హిషదాం పితౄణాం కృష్ణా ధూమ్రనీకాశాః బభ్రవోఽగ్నిష్వాత్తానాం పితౄణాం బభ్రునీకాశాః కృష్ణాః పృషంత స్త్రైయంబకాశ్చ సంతీతి విజ్ఞేయాః.॥౧౮॥

భావార్థః :-యే జనకా విద్యాజన్మదాతారశ్చ సంతి తేషాం ఘృతాదిభిర్గవాదిదానైశ్చ యథాయోగ్యం సత్కారః కర్తవ్యః.॥౧౮॥

పదార్థము :- ఓ మానవులారా! (సోమవతామ్) సోమశాంతిగుణములతో గూడిన జన్మదాతలగు (పితౄణామ్) జననీ జనకులకు (బభ్రునీకాశాః) ముంగిసవంటి (ధూమ్రాః) ధూమపువర్ణముగల (బర్హిషదామ్) సభామధ్యన గూర్చుండునట్టి (పితౄణామ్) పాలనమొనర్చు విద్వాంసుల (కృష్ణాః) నల్లని వర్ణముగల (ధూమ్ర నీకాశాః) పొగవంటివి, అనగా ధూమ్రవర్ణముగల మరియు (బభ్రవః) పుష్టిని గలిగించునవి (అగ్నిష్వాత్తానామ్) అగ్నివిద్యను గ్రహించినట్టి (పితౄణామ్) పాలనమొనర్చు విద్వాంసుల (బభ్రునీకాశాః) పాలనమొనర్చునట్టి (కృష్ణాః) నల్లని వర్ణము గలవి (పృషన్తః) స్థూలాంగములు గలవి (త్రైయమ్బకాః) మూడు అధికారచిహ్నములుగల ప్రాణులు లేక పదార్థములను దెలిసికొనవలయును.॥౧౮॥

భావార్థము :-ఉత్పన్నమొనర్చిన విద్యలను ప్రసాదించినట్టి తల్లిదండ్రులు మరియు విద్వాంసులను ఘృతాది పదార్థములచే మరియు గోవులు మున్నగు వాని దానముద్వారా యథాయోగ్యముగా సత్కారమొనర్చ వలయును. ॥౧౮॥

18. The animals of peace-loving parents are smoke-coloured and of brownish hue. The animals of parents who sit in the assembly for performing yajnas are brown and smoky - looking. The animals of parents who know the science of fire are black and brownish - looking.

The animals of the learned who know the three forces are black and bulky.

౧౩౯౦.ఉక్తాః సంచరా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, వాయుర్దేవతా, త్రిపాద్గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౯౦ ఉక్తాః సఞ్చరాఽ ఏతాః శునాసీరీయాః।

శ్వేతా వాయవ్యాః శ్వేతాః సౌర్యాః ॥౧౯॥

ప.వి:- ఉక్తాః సఞ్చరా ఇతి సమ్+చరాః, ఏతాః, శునాసీరీయాః, శ్వేతాః, వాయవ్యాః,శ్వేతాః సౌర్యాః.॥౧౯॥

పదార్థః :-(ఉక్తాః) (సంచరాః) (ఏతాః) (శునాసీరీయాః) శునాసీరదేవతాకాః (కృషిసాధకాః) (శ్వేతాః) శ్వేతవర్ణాః, (వాయవ్యాః) వాయువద్దివ్యగుణాః (శ్వేతాః) (సౌర్యాః) సూర్యవత్ప్రకాశమానాః.॥౧౯॥

అన్వయః :- హే మనుష్యా! యూయం య ఏతాః శునాసీరీయాః సంచరా వాయవ్యాః శ్వేతాః సౌర్యాః శ్వేతాశ్చోక్తాస్తాన్ కార్యేషు సంప్రయుఙ్ధ్వమ్.॥౧౯॥

భావార్థః :- యా యస్య పశోర్దేవతా ఉక్తాః స తద్గుణో గ్రాహ్యః.॥౧౯॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు ఏ (ఏతాః) ఈ (శునాసీరీయాః) శునాసీరము [నాగేటికఱ్ఱు] అనగా పంటలను సిద్ధిపరచు (సంచరాః) వచ్చిపోవు (వాయవ్యాః) వాయువువంటి దివ్యగుణములుగల (శ్వేతాః) తెల్లని వర్ణముగల లేక (సౌర్యాః) సూర్యునివంటి ప్రకాశముగల (శ్వేతాః) తెల్లని వర్ణముగల పశువులు (ఉక్తాః) చెప్పబడియున్నవియో అట్టి పశువులనే మీరు కార్యములందు నిరంతరము నియుక్త మొనర్చుడు.॥౧౯॥

భావార్థము :- ఏది ఏ దేవతగా చెప్పబడినదో అట్టి పశువు ఆ యా దేవతాగుణములు గలదని తెలిసికొన వలయును. ॥౧౯॥

19. O men bring into use the pre-mentioned agricultural animals, and white animals possessing the qualities of air, and white animals shining like the sun!.

౧౩౯౧.వసంతా యేత్యస్య ప్రజాపతిర్ఋషిః వసంతాదయో దేవతాః, విరాడ్ జగతీ ఛందః, నిషాదః స్వరః.

పునః కస్మై కే సమాశ్రయితవ్యా ఇత్యాహ. దేనికొరకు వేనిని సమాశ్రయించవలయును.

౧౩౯౧ వసన్తాయ కపిఞ్జలానాలభతే గ్రీష్మాయ కలవిఙ్కాన్ వర్షాభ్యస్తిత్తిరీఞ్ఛరదే

వర్తికా హేమన్తాయ కకరాఞ్ఛిశిరాయ వికకరాన్॥౨౦॥

ప.వి:- వసన్తాయ, కపిఞ్జలాన్, ఆ, లభతే, గ్రీష్మాయ, కలవిఙ్కాన్, వర్షాభ్యః, తిత్తిరీన్,
శరదే, వర్తికాః, హేమన్తాయ, కకరాన్, శిశిరాయ వికకరానితి, వి+కకరాన్.॥౨౦॥

పదార్థః :-(వసంతాయ) (కపింజలాన్) పక్షివిశేషాన్,(ఆ) (లభతే) (గ్రీష్మాయ) (కలవింకాన్) చటకాన్ (వర్షాభ్యః) (తిత్తిరీన్)(శరదే) (వర్తికాః) పక్షివిశేషాః, (హేమంతాయ) (కకరాన్) పక్షివిశేషాన్, (శిశిరాయ) (వికకరాన్) వికిరకాన్ పక్షివిశేషాన్.॥౨౦॥

అన్వయః :-హే మనుష్యాః! పక్షివిజ్ఞనో వసంతాయ యాన్ కపింజలాన్ గ్రీష్మాయ కలవింకాన్ వర్షాభ్య స్తిత్తిరీఞ్ఛరదే వర్తికా హేమంతాయ కకరాఞ్ఛిశిరాయ వికకరానాలభతే తాన్ యూయం విజానీత.॥౨౦॥

భావార్థః :- యస్మిన్నస్మిన్నృతౌ యే యే పక్షిణః ప్రముదితా భవంతి తే తే తద్గుణా విజ్ఞేయాః. ॥౨౦॥

పదార్థము :- ఓ మానవులారా! పక్షులనెరుగువారు (వసన్తాయ) వసంతఋతువులకొరకు (కపిఞ్జలాన్) కౌజుపక్షియను పేరుగలవాని ((గ్రీష్మాయ) గ్రీష్మఋతువులకొరకు (కలవిఙ్కాన్) కలవింకలము [ఊరుపిచ్చుక] అను పేరుగల పక్షుల (వర్షాభ్యః) వర్షఋతువునకై (కకరాన్) కకరములను పక్షులను (శిశిరాయ) శిశిరఋతువునకై (వికకరాన్) వికకరములను పక్షులను (ఆ, లభతే) చక్కగా పొంది, వానిని మీరు తెలిసికొనుడు. ॥౨౦॥

భావార్థము :- ఏ యే ఋతువులందు ఏ యే పక్షులు చక్కని యానందమును పొందుచున్నవియో అవి ఆ యా గుణములు గలవిగా నెరుగవలెను. ॥౨౦॥

20. An expert in the knowledge of animals finds Kapinjalas in spring; sparrows in summer; partridger in the Rains; quails in Autumn; Kakras in Winter; Vikakras in the Dwy season.

౧౩౯౨. సముద్రాయేత్యస్య ప్రజాపతిర్ఋషిః, వరుణో దేవతా, విరాట్ ఛందః, మధ్యమః స్వరః.

పునః కే కిమర్థాః సేవనీయా ఇత్యాహ. ఏవి ఎందులకు సేవించదగినవి?

౧౩౯౨ సముద్రాయ శిశుమారానాలభతే పర్జన్యాయ మణ్డూకానద్భ్యో

మత్స్యాన్ మిత్రాయ కులీపయాన్వరుణాయ నాక్రాన్ ॥౨౧॥

ప.వి:- సముద్రాయ, శిశుమారానితి శిశు+మారాన్, ఆ, లభతే, పర్జన్యాయ, మణ్డూకాన్, అద్భ్య ఇత్యప్+భ్యః, మత్స్యాన్, మిత్రాయ, కులీపయాన్, వరుణాయ, నాక్రాన్. ॥౨౧॥

పదార్థః :- (సముద్రాయ) మహాజలాశయాయ (శిశుమారాన్) యే స్వశిశూన్ మారయంతి తాన్ (ఆ) (లభతే) (పర్జన్యాయ) మేఘాయ (మండూకాన్) (అద్భ్యః) (మత్స్యాన్) (మిత్రాయ) (కులీపయాన్) (వరుణాయ) (నాక్రాన్). ॥౨౧॥

అన్వయః:- హే మనుష్యా యథా జలజంతుపాలనవిత్ సముద్రాయ శిశుమారాన్ పర్జన్యాయ మండూకానద్భ్యో మత్స్యాన్ మిత్రాయ కులీపయాన్ వరుణాయ నాక్రానాలభతే తథా యూయమప్యాలభధ్వమ్. ॥౨౧॥

భావార్థః:- యథా జలచరజంతుగుణవిదస్తాన్ వర్ధయితుం విగ్రహీతుం వా శక్నువంతి తథాఽన్యేప్యాచరంతు. ॥౨౧॥

పదార్థము :- ఓ మానవులారా! ఏ విధముగా జలచరప్రాణుల పాలనము నెరుగువారు (సముద్రాయ) మహాజలాశయమగు సముద్రముకొరకు (శిశుమారాన్) స్వంత సంతానములనే నష్టపరచుకొను శిశుమారములను వానిని (పర్జన్యాయ) మేఘములకొరకు (మణ్డూకాన్) మణ్డూకము [కప్ప] లను (అద్భ్యః) జలములకొరకు (మత్స్యాన్) చేపలను (మిత్రాయ) మిత్రుని వలె సుఖముల ప్రసాదించు సూర్యునికొరకు (కులీపయాన్) కులీపములను [ఆరణ్యక పశువులను] (వరుణాయ) వరుణునికొరకు (నాక్రాన్) నకరము, మకరము మున్నగు జలచర జంతువులను (ఆ, లభతే) చక్కగా ప్రాప్తించుకొనునట్లు మీరును పొందుడు.॥౨౧॥

భావార్థము :- జలచర జీవుల గుణముల నెరుగువారు, వానిని వృద్ధిపరచుటకు, నిగ్రహ మొనర్చుటకు సమర్థులగునట్లు ఇతరు లెల్లరును గావలెను. ॥౨౧॥

21. An expert in the knowledge of watery beings, finds porpoises in the sea, frogs after rains, fishes in water, ducks outside water for sunshine, crocodiles in deep water.

౧౩౯౩. సోమాయేత్యస్య ప్రజాపతిర్‌ఋషిః, సోమాదయో దేవతాః. విరాడ్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౩౯౩ సోమాయ హంసానాలభతే వాయవే బలాకాఽ ఇన్ద్రాగ్నిభ్యాం క్రుఞ్చాన్ మిత్రాయ మద్గూన్వరుణాయ చక్రవాకాన్ ॥౨౨॥

ప.వి:- సోమాయ, హంసాన్, ఆ, లభతే, వాయవే, బలాకాః, ఇన్ద్రాగ్నిభ్యామితీన్ద్రాగ్ని+భ్యామ్, క్రుఞ్చాన్, మిత్రాయ, మద్గూన్, వరుణాయ, చక్రవాకానితి చక్ర+వాకాన్.॥౨౨॥

పదార్థః :-(సోమాయ) చంద్రాయౌషధిరాజాయ వా(హంసాన్) పక్షివిశేషాన్ (ఆ, లభతే) (వాయవే) (బలాకాః) బలాకానాం స్త్రియః, (ఇంద్రాగ్నిభ్యామ్) (క్రుఞ్చాన్) సారసాన్ (మిత్రాయ) (మద్గూన్) జలకాకాన్ (వరుణాయ) (చక్రవాకాన్).॥౨౨॥

అన్వయః :-హే మనుష్యా యథా పక్షిగుణవిజ్ఞానీ జనః సోమాయ హంసాన్ వాయవే బలాకా ఇంద్రాగ్నిభ్యాం క్రుంచాన్ మిత్రాయ మద్గూన్ వరుణాయ చక్రవాకానాలభతే తథా యూయమప్యాలభధ్వమ్.॥౨౨॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. మనుష్యై ర్య ఉత్తమాః పక్షిణః సంతి తే ప్రయత్నేన సంపాల్య వర్ధనీయాః.॥౨౨॥

పదార్థము :- ఓ మానవులారా! పక్షులగుణవిశేషముల నెరుగునట్టి మనుష్యులు ఎట్లు (సోమాయ) చంద్రుడు లేక ఓషధులందుత్తమమగు సోమలతకొరకు (హంసాన్) హంసలను (వాయవే) వాయువుకొరకు (బలాకాః) బకము [కొంగ] లను (ఇన్ద్రాగ్నిభ్యామ్) ఇన్ద్ర అగ్నులకొరకు [విద్యుత్తు, అగ్నికొరకు] (క్రుఞ్చాన్) సారసము [బెగ్గురు] పక్షులను (మిత్రాయ) మిత్రులకొరకు (మద్గున్) నీటికాకులు లేక నిప్పుకోడి (వరుణాయ) వరుణునికొరకు (చక్రవాకాన్) చకోరపక్షులను (ఆ,లభతే) సమకూర్చుకొనునట్లు మీరును పొందుడు.॥22॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. మానవులు ఉత్తమ పక్షులను ప్రయత్నపూర్వకముగా పోషించవలయును. ॥22॥

22. An expert in the knowledge of birds finds geese revelling in moonshine; female cranes near fire; water-crows in the sun; ruddy geese loving each other.

1394. అగ్నయ ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః అగ్న్యాదయో దేవతాః, పంక్తిశ్ఛందః. పంచమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నావిషయమే.

1394 అగ్నయే కుటరూనాలభతే వనస్పతిభ్యఽ ఉలూకానగ్నీషోమాభ్యాం

చాషా । నశ్విభ్యాం మయూరాన్ మిత్రావరుణాభ్యాం కపోతాన్ ॥23॥

ప.వి:- అగ్నయే, కుటరూన్, ఆ, లభతే, వనస్పతిభ్య ఇతి వనస్పతి+భ్యః, ఉలూకాన్, అగ్నీషోమాభ్యామ్, చాషాన్, అశ్విభ్యామిత్యశ్వి+భ్యామ్, మయూరాన్, మిత్రావరుణాభ్యామ్, కపోతాన్.॥23॥

పదార్థః :-(అగ్నయే) పావకాయ(కుటరూన్) కుక్కుటాన్(ఆ) (లభతే) (వనస్పతిభ్యః) (ఉలూకాన్) (అగ్నీషోమాభ్యామ్) (చాషాన్) (అశ్విభ్యామ్) (మయూరాన్) (మిత్రావరుణాభ్యామ్) (కపోతాన్).॥23॥

అన్వయః:-హే మనుష్యా యథా పక్షిగుణవిజ్ఞో౽గ్నయే కుటరూన్ వనస్పతిభ్య ఉలూకా నగ్నీషోమాభ్యాం చాషానశ్విభ్యాం మయూరాన్ మిత్రావరుణాభ్యాం కపోతానాలభతే తథైతాన్ యూయమ ప్యాలభధ్వమ్.॥23॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యే కుక్కుటాదీనాం పక్షిణాం గుణాన్ జానంతి తే సద్యైతాన్వర్ధయంతి. ॥23॥

పదార్థము :- ఓ మానవులారా! పక్షిజాతులగుణముల నెరుగువారు ఎట్లు (అగ్నయే) అగ్నికొరకు (కుటరూన్) కోళ్లను (వనస్పతిభ్యః) వనస్పతులు, అనగా పుష్పఫలముల నీయని వృక్షములకొరకు (ఉలూకాన్) ఉలూకము [గుడ్లగూబ] లను (అగ్నీషోమాభ్యామ్) అగ్ని మరియు సోమములకై (చాషాన్) నీలకంఠపక్షులను (అశ్విభ్యామ్) సూర్య చంద్రులకొరకు (మయూరాన్) మయూరముల [నెమళ్ల] ను మరియు (మిత్రావరుణాభ్యామ్) మిత్రవరుణులకు (కపోతాన్) పావురములను (ఆ, లభతే) ఉత్తమముగా పొందుచున్నాడో, మీరును పొందుడు.॥౨౩॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. కోళ్లు, నెమళ్లు మున్నగు పక్షిజాతుల గుణములనెరుగువారు సదా వానిని వృద్ధినొందింతురు.॥౨౩॥

23. An experrt in the knowledge of birds finds cocks enjoying the warmth ot fire; owls sitting on fruitless trees; blue jays enjoying the sun and Soma; peacocks sun and moon; pigeons fond of affection and mutual liking.

౧౩౯౫. సోమాయేత్యస్య ప్రజాపతిర్‌ఋషిః సోమాదయో దేవతాః, భురిక్ పంక్తిశ్ఛందః, పంచమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౩౯౫ సోమాయ లబానాలభతే త్వష్ట్రే కాలీకాన్గోషాదీర్దేవానాం పత్నీభ్యః

కులీకా దేవజామిభ్యోఽగ్నయే గృహపతయే పారుష్ణాన్ ॥౨౪॥

ప.వి:- సోమాయ, లబాన్,ఆ,లభతే, త్వష్ట్రే, కాలీకాన్,గోషాదీః,గోసాదీరితి గో+సాదీః, దేవానామ్, పత్నీభ్యః, కులీకాః, దేవజామిభ్య ఇతి దేవ+జామిభ్యః, అగ్నయే, గృహపతయ ఇతి గృహ+పతయే, పారుష్ణాన్.॥౨౪॥

పదార్థః :-(సోమాయ) ఐశ్వర్యాయ, (లబాన్) (ఆ) (లభతే) (త్వష్ట్రే) ప్రకాశకాయ (కాలీకాన్) పక్షివిశేషాన్ (గోసాదీః) యా గాః సాదయంతి హింసంతి తాః పక్షిణీః (దేవానామ్) విదుషామ్ (పత్నీభ్యః) స్త్రీభ్యః (కులీకాః) పక్షిణీవిశేషాః (దేవజామిభ్యః) విదుషాం భగినీభ్యః (అగ్నయే)అగ్నిరివ వర్తమానాయ(గృహపతయే)గృహపాలకాయ(పారుష్ణాన్)పక్షివిశేషాన్.॥౨౪॥

అన్వయః :- హే మనుష్యా యథా పక్షికర్మవిజ్ఞః సోమాయ లబాంస్త్వష్ట్రే కాలీకాన్ దేవానాం పత్నీభ్యో గోసాదీర్దేవజామిభ్యః కులీకా అగ్నయే గృహపతయే పారుష్ణానాలభతే తథా యూయ మప్యాలభధ్వమ్.॥౨౪॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యే మనుష్యాః పక్షిణాం స్వభావజాని కర్మాణి విదిత్వా తదనుకరణం కుర్వంతి తే బహుశ్రుతవద్భవంతి.॥౨౪॥

పదార్థము :- ఓ మానవులారా! పక్షుల కార్యముల నెరుగువారు (సోమాయ) ఐశ్వర్యములకై (లబాన్) లావుక [బురక] పిట్టలను (త్వష్ట్రే) ప్రకాశమునకై (కౌలీకాన్) కౌలికము అను పక్షులను (దేవానామ్) విద్వాంసుల (పత్నీభ్యః) పత్నులకొరకు (గోసాదీః) గోవులను హింసించునట్టి పక్షులను (దేవజామిభ్యః) విద్వాంసుల తోబుట్టువులకై (కులీకాః) కులీకము [వజ్రము] అను పక్షులు (అగ్నయే) అగ్నివలెనుండు (గృహపతయే) గృహస్థులకై (పారుష్ణాన్) పారుష్ణము అను పక్షులను (ఆ, లభతే) ప్రాప్తించుకొనునట్లు మీరును పొందుడు. ॥౨౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. పక్షుల గుణగణముల, స్వభావముల నెరుగు మనుష్యులు వాని కర్మల ననుసరించి కర్మలొనర్చుచుండినట్లైన వారు బహుశ్రుతుని వంటివారగుదురు.॥౨౪॥

24. An expert in the science of birds finds qualis for affuence; Kaulikas for fame; Goshadis for the Consorts of the learned; Kulikas for the sisters of learned; Parushnas for Lord of the Homestead, behaving like fire.

౧౩౯౬. అహ్న ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, కాలావయవా దేవతాః, విరాట్పంక్తిశ్ఛందః, పంచమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నదే విషయము.

౧౩౯౬ అహ్నే పారావతానాలభతే రాత్ర్యై సీచాపూరహోరాత్రయోః సన్ధిభ్యో జతూర్మాసేభ్యో దాత్యౌహాన్త్సంవత్సరాయ మహతః సుపర్ణాన్ ॥౨౫॥

ప.వి:- అహ్నే, పారావతాన్, ఆ, లభతే, రాత్ర్యై, సీచాపూః, అహోరాత్రయోః, సన్ధిభ్య ఇతి సన్ధి+భ్యః, జతూః, మాసేభ్యః, దాత్యౌహాన్, సంవత్సరాయ మహతః, సుపర్ణానితి సు+పర్ణాన్.॥౨౫॥

పదార్థః :- (అహ్నే) దివసాయ (పారావతాన్) కలరవాన్ (ఆ) (లభతే) (రాత్ర్యై) (సీచాపూః) పక్షివిశేషాన్ (అహోరాత్రయోః) (సంధిభ్యః) (జతూః) పక్షివిశేషాన్ (మాసేభ్యః) (దాత్యౌహాన్) కృష్ణకాకాన్ (సంవత్సరాయ) వర్షాయ (మహతః) (సుపర్ణాన్) శోభనపక్షాన్ పక్షిణః.॥౨౫॥

అన్వయః :-హే మనుష్యా యథా కాలవిజ్జనో ఽహ్నే పారావతాన్రాత్ర్యై సీచాపూరహోరాత్రయోః సన్ధిభ్యో జతూర్మాసేభ్యో దాత్యౌహాన్సంవత్సరాయ మహతః సుపర్ణానాలభతే తథా యూయమప్యేతానాలభధ్వమ్. ॥౨౫॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యే మనుష్యాః స్వస్వసమయానుకూల క్రీడకానాం పక్షిణాం స్వభావం కుర్యుస్తే బహువిదస్స్యుః. ॥౨౫॥

పదార్థము :- ఓ మానువులారా! ఎట్లు కాలము నెరుగువారు (అహ్నే) దినమునకై (పారావతాన్) కోమల శబ్దము నొనర్చు పావురముల (రాత్ర్యై) రాత్రికొరకు (సీచాపూః) సీచాపూ యను పేరుగల విహంగముల (అహోరాత్రయోః) రేబవళ్లకై (సన్ధిభ్యః) సంధుల అనగా ప్రాతఃసాయంసంధ్యలకై (జతూః) జతువులను పేరుగల పక్షులు (మాసేభ్యః) మాసముకొరకు (దాత్యౌహాన్) నల్లని కాకులు మరియు (సంవత్సరాయ) వత్సరములకొరకు (మహతః) పెద్దపెద్ద (సుపర్ణాన్) సుందర రెక్కలు గల పక్షులు (ఆ,లభతే) చక్కగా పొందుదురో మీరును అట్లే పొందుడు. ॥౨౫॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ మనుష్యులు తమతమ సమయమున కనుకూలమగునట్లు క్రీడలనొనర్చు పక్షుల స్వభావముల నెరిగి తమ స్వభావముల నట్లుజేసి కొనెదరో వారు గొప్ప జ్ఞానులగుదురు. ॥౨౫॥

25. An expert in the science of time should study pigeons in the beginning of the day; sichapus in the night; bats in the morning and evening, gallinules for the knowledge of months, birds with beautiful feathers for realizing the beauty of the year.

౧౩౯౭. భూమ్యా ఇత్యస్య ప్రజాపతిర్ఋషిః, భూమ్యాదయో దేవతాః, భురిగనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౩౯౭ భూమ్యా ఆఖూనాలభతే ఽన్తరిక్షాయ పాఙ్క్త్రాన్ దివే
కశాన్ దిగ్భ్యో నకులాన్ బభ్రుకానవాంతరదిశాభ్యః ॥౨౬॥

ప.వి:- భూమ్యై, ఆఖూన్, ఆ, లభతే, అన్తరిక్షాయ, పాఙ్క్త్రాన్, దివే, కశాన్, దిగ్భ్య ఇతి దిక్+భ్యః, నకులాన్, బభ్రుకాన్, అవాన్తరదిశాభ్య ఇత్యవాన్తర+దిశాభ్యః. ॥౨౬॥

పదార్థః :-(భూమ్యై) (ఆఖూన్) మూషకాన్ (ఆ) (లభతే) (అంతరిక్షాయ) (పాంక్త్రాన్) పంక్తిరూపేణ గంతవ్యాన్ (పక్షివిశేషాన్) (దివే) ప్రకాశాయ (కశాన్) పక్షివిశేషాన్

(దిగ్భ్యః) పూర్వాదిభ్యః (నకులాన్) (బభ్రుకాన్) నకులజాతివిశేషాన్ (అవాంతరదిశాభ్యః) ఉపదిశాభ్యః.॥౨౬॥

అన్వయః :- హే మనుష్యా యథా భూమిజంతుగుణవిజ్జనో భూమ్యా ఆఖూనంతరిక్షాయ పాంక్త్రాన్ దివే కశాన్ దిగ్భ్యో నకులానవాంతరదిశాభ్యో బభ్రుకానాలభతే తథా యూయమప్యాలభధ్వమ్.॥౨౬॥

భావార్థః:-హే మనుష్యా! భూమ్యాదివమ్మూషకాదిగుణాన్ విదిత్వోపకుర్యు స్తే బహువిజ్ఞానా జాయేరన్. ॥౨౬॥

శిష్యుడునునగు 'చతుర్వేదభాష్యానువాదభాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ
పీఠాధిపతులునైన 'పం.లోకమలహరి సిద్ధాంతాచార్యుల'చే నొనర్పబడిన ఆంధ్రానువాదము;
పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల
గ్రామవాస్తవ్యులు స్వ.శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కులప్రపూర్ణ, వేదతత్త్వ
వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు
లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య
'మల్లె కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన
ఇరువది యైదవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతి: శాంతి: శాంతి:.

యజుర్వేదభాష్యము

26వ అధ్యాయము - విషయసూచిక

ఇందులో 26 మంత్రములు, 26 ఛందస్సులు, 457 పదములు, 1061 అక్షరములు

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	పురుషార్థ ఫల వర్ణనము	౧
2.	అందరికి వేదపఠన శ్రవణాధికారము	౨
3.	పరమేశ్వర నిరూపణము	3,౧౮
4.	మానవు లేమి చేయవలయును?	౪-౭,౧౯
5.	రాజు సత్కారము	౧౦
6.	రాజకృత్యము	౧౧
7.	రాణీ సదుపకారము	౧౨
8.	సుసంతాన మెటుల తయారగును?	౨౦,౨౪
9.	విద్వాంసుని నిరూపణము	౮,౯,౧3-౧౭,౨౧-౨3,౨౫
10.	సుందర గృహనిర్మాణము	౨౬

అథ షడ్వింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే షడ్వింశన్మన్త్రాః సన్తీతివేదితవ్యమ్.

ఓం॥విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్నఽఆ సువ ॥య.30.3॥

౧౪౬౦. అగ్నిరిత్యస్య యాజ్ఞవల్క్య ఋషిః. అగ్న్యాదయో దేవతాః. అభికృతిశ్ఛన్దః, ఋషభః స్వరః.

అథ మనుష్యైస్తత్త్వేభ్య ఉపకారా యథావత్సంగ్రాహ్యా ఇత్యాహ.

మానవులు తత్త్వములతో యథావతుగా నుపకారమును పొందవలయునను విషయము వర్ణించబడెను.

౧౪౬౦ అగ్నిశ్చ పృథివీ చ సన్నతే తే మే సన్నమతామదో వాయుశ్చాన్తరిక్షం చ సన్నతే తే మే సన్నమతామదఽఆదిత్యశ్చ ద్యౌశ్చ సన్నతే తే మే సన్నమతా మదఽఆపశ్చ వరుణశ్చ సన్నతే తే మే సన్నమతామదః । సప్త సꣳసదో అష్టమీ భూతసాధనీ । సకామాꣳ॥ ఽఅధ్వనస్కురు సంజ్ఞానమస్తు మేఽముమా ॥౧॥

ప.వి:-అగ్నిః, చ, పృథివీ, చ, సన్నతేఽ ఇతి సమ్+ నతే, తే ఇతి తే, మే, సమ్, నమతామ్, అదః, వాయుః, చ, అన్తరిక్షమ్, చ, సన్నతే ఇతి సమ్+నతే, తే ఇతి తే, మే, సమ్, నమతామ్, అదః, ఆదిత్యః, చ, ద్యౌః, చ, సన్నతే ఇతి సమ్+నతే, తే ఇతి తే, మే, సమ్, నమతామ్, అదః, ఆపః, చ, వరుణః చ, సన్నతే ఇతి సమ్+నతే, తే ఇతి తే, మే, సమ్, నమతామ్, అదః, సప్త, సꣳసద ఇతి సమ్+సదః, అష్టమీ, భూతసాధనీతి భూత+సాధనీ, సకామానితి స+కామాన్, అధ్వనః, కురు, సంజ్ఞానమితి సమ్+జ్ఞానమ్, అస్తు, మే, అమునా. ॥౧॥

పదార్థః :-(అగ్నిః)పావకః (చ) (పృథివీ) (చ) (సన్నతే) (తే) (మే) మహ్యమ్, (సమ్) సమ్యక్ (నమంతామ్) అనుకూలం కుర్వాతామ్ (అదః) (వాయుః) (చ) (అన్తరిక్షమ్) (చ) (సన్నతే) అనుకూలే (తే) (మే) మహ్యమ్ (సమ్) (నమంతామ్) (అదః) (ఆదిత్యః) సూర్యః(చ)(ద్యౌః) తత్ప్రకాశః (చ) (సన్నతే) (తే) (మే) మహ్యమ్ (సమ్) (నమంతామ్) (అదః) (ఆపః) జలాని (చ) (వరుణః) తదవయవీ (చ) (సన్నతే) (తే) (మే) మహ్యమ్ (సమ్) (నమంతామ్) (అదః) (సప్త) (సంసదః) సమ్యక్ సీదన్తి యాసు తాః (అష్టమీ) అష్టానాం పూరణా (భూతసాధనీ) భూతానాం సాధికా (సకామాన్) సమానస్తుల్యః కామో యేషాం తాన్ (అధ్వనః) మార్గాన్ (కురు) (సంజ్ఞానమ్) సమ్యగ్జ్ఞానమ్ (అస్తు) (మే) మహ్యమ్ (అమునా) ఏవం ప్రకారేణ.॥౧॥

అన్వయః :-హే మనుష్యా! యథా యే మేఽగ్నిశ్చ పృథివీ చ సన్నతే తే అదః సన్నమతాం యే మే వాయుశ్చాన్తరిక్షం చ సన్నతే స్తస్తే అదః సన్నమంతామ్. యే మే ఆదిత్యశ్చ ద్యౌశ్చ సన్నతే తే అదః సన్నమంతామ్, యే మే ఆపశ్చ వరుణశ్చ సన్నతే స్తస్తే అదః సన్నమంతామ్. యా అష్టమీ భూతసాధనీ సప్త సంసదః సకామానధ్వనః కుర్యాత్ తథా కురు. అమునా మే సంజ్ఞానమస్తు తథైతత్సర్వం యుష్మాకమప్యస్తు.॥౧॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యద్యగ్న్యాదిపఞ్చభూతాని యథావద్విజ్ఞాయ కశ్చిత్ప్రయుఞ్జీత తర్హి తాని వర్తమానమందః సుఖం ప్రాపయన్తి. ॥౧॥

పదార్థము :-ఓ మానవులారా! ఎట్లు (మే) నాకొరకు (అగ్నిః) అగ్ని (చ) మరియు (పృథివీ) భూమి (చ) కూడ (సన్నతే) అనుకూలములో (తే) అవి (అదః) వీనిని (సన్నమతామ్) అనుకూలమొనర్చుగాక! ఏవి (మే) నాకొరకు (వాయుః) పవనము (చ) మరియు (అన్తరిక్షమ్) ఆకాశము (చ) కూడా (సన్నతే) అనుకూలములో (తే) అవి (అదః) వీనిని (సన్నమతామ్) అనుకూలపరచుగాక! ఏవి(మే) నాకొరకు (ఆదిత్యః) సూర్యుడు (చ) మరియు (ద్యౌః) దాని ప్రకాశము (చ) కూడ (సన్నతే) అనుకూములో (తే) అవి (అదః) వీనికి (సన్నమతామ్) అనుకూలమొనర్చుగాక! ఏవి (మే) నాకొరకు (ఆపః) జలములు (చ) మరియు (వరుణః) జలములు దేనికి అవయవములో అవి (చ) కూడ (సన్నతే) అనుకూలములో (తే) ఆ రెండును (అదః) వీనిని (సన్నమతామ్) అనుకూలపరచుగాక! ఏవి (అష్టమీ) ఎనిమిదవ (భూతసాధనీ) ప్రాణుల కార్యముల సాధింప జేయునట్టి లేక (సప్త) ఏడవ (సంపదః) చక్కగా జనులు స్థిరమైయుండునట్టి ఏ సభ గలదో (సకామాన్) సమానమగు కోరికలుగల (అధ్వనః) మార్గములనేర్పరుతురో అట్లు మీరు (కురు) చేయుడు (అమునా) ఈవిధముగా (మే) నాకొరకు (సంజ్ఞానమ్) ఉత్తమజ్ఞానము (అస్తు) ప్రాప్తించునో అట్లే ఇవన్నియును మీకును ప్రాప్తించుగాక!॥౧॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. అగ్న్యాది పంచతత్త్వములను యథా తథముగ నెరిగినవారు వానిని చక్కగా నుపయోగమొనర్చుకొనినచో నవి వర్తమానమైయున్న అత్యుత్తమ సుఖముల లభింపజేయును. ॥౧॥

1. Fire and Earth are favourable to me; may they be subservient to me in the accomplishment of that aim of mine.

Air and firmament are favourable to me; may they be subservient to me in the accomplishment of that aim of mine. Sun and his light are favourable to me; may they be subservient to me in the accomplishment of that aim of mine. Waters and clouds are favourable to me, may they be subservient to me in the accomplishment of that aim of mine. Out of these seven forces are the mainstay of all beings, the eighth is Earth which keeps every one under its sway. O God make all our paths pleasant and comfortable!.

౧౪౬౧ యథేమామిత్యస్య లౌగాక్షిర్ఋషిః ఈశ్వరో దేవతా, స్వరాడత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః స్వరః.

అథేశ్వరః సర్వేభ్యో మనుష్యేభ్యో వేదపఠనశ్రవణాధికారం దదాతీత్యాహ.

ఈశ్వరుడు సర్వమానవులకు వేదము చదువుటకు, వినుటకు అధికార మొసంగు చున్నాడు.

౧౪౬౧ యథేమాం వాచం కల్యాణీమావదాని జనేభ్యః। బ్రహ్మరాజన్యాభ్యాం
శూద్రాయ చార్యాయ చ స్వాయ చారణాయచ। ప్రియో దేవానాం
దక్షిణాయై దాతురిహ భూయాసమయం మే కామః
సమృధ్యతాముప మాదో నమతు ॥౨॥

ప.వి:- యథా, ఇమామ్, వాచమ్, కల్యాణీమ్, ఆవదానీత్యా+వదాని, జనేభ్యః, బ్రహ్మరాజన్యాభ్యామ్, శూద్రాయ, చ, అర్యాయ, చ, స్వాయ, చ, అరణాయ, ప్రియః, దేవానామ్, దక్షిణాయై, దాతుః, ఇహ, భూయాసమ్, అయమ్, మే, కామః, సమ్, ఋధ్యతామ్, ఉప, మా, అదః, నమతు.॥౨॥

పదార్థః :-(యథా) యేన ప్రకారేణ (ఇమామ్) ప్రత్యక్షీకృతామ్ (వాచమ్) వేదచతుష్టయీం వాణీమ్ (కల్యాణీమ్) కల్యాణనిమిత్తామ్ (ఆవదాని) సమన్తాదుపదిశేయమ్ (జనేభ్యః) మనుష్యేభ్యః (బ్రహ్మరాజన్యాభ్యామ్) బ్రహ్మ బ్రాహ్మణశ్చ రాజన్యః క్షత్రియశ్చ తాభ్యామ్ (శూద్రాయ) చతుర్థవర్ణాయ (చ) (అర్యాయ) వైశ్యాయ. అర్యః స్వామివైశ్యయోరితి పాణినిసూత్రమ్ (చ) (స్వాయ) స్వకీయాయ (చ)(అరణాయ) సల్లక్షణాయ ప్రాప్తాయాన్త్యజాయ (ప్రియః) కమనీయః (దేవానామ్) విదుషామ్ (దక్షిణాయై) దానాయ (దాతుః) దానకర్తుః (ఇహ) అస్మిన్ సంసారే (భూయాసమ్) (అయమ్) (మే) మమ (కామః) (సమ్) (ఋధ్యతామ్) వర్ద్ధతామ్ (ఉప) (మా)· మామ్ (అదః) పరోక్షసుఖమ్ (నమతు) ప్రాప్నోతు.॥౨॥

అన్వయః :-హే మనుష్యా యథాఽహమీశ్వరో బ్రహ్మరాజన్యాభ్యామర్యాయ శూద్రాయ చ స్వాయ చారణాయ చ జనేభ్య ఇహేమాం కల్యాణీం వాచమావదాని తథా భవన్తోఽప్యావదన్తు. యథాఽహం దాతుర్దేవానాం దక్షిణాయై ప్రియో భూయాసం, మేఽయం కామః సమృధ్యతాం, మాఽద ఉపనమతు తథా భవన్తోఽపి భవన్తు. తద్భవతామప్యస్తు. ॥౨॥

భావార్థః :-అత్రోపమాలఙ్కారః. పరమాత్మా సర్వాన్మనుష్యాన్ప్రతీదముపదిశతీయం వేదచతుష్టయీ వాక్ సర్వమనుష్యాణాం హితాయ మయోపదిష్టా నాఽత్ర కస్యాప్యనధికారోఽస్తీతి. యథాఽహం పక్షపాతం విహాయ సర్వేషు మనుష్యేషు వర్తమానః సన్ ప్రియోఽస్మి తథా భవన్తోఽపి భవన్తు. ఏవఙ్కృతే యుష్మాకం సర్వే కామాః సిద్ధా భవిష్యన్తీతి.॥౨॥

పదార్థము :- ఓ మానవులారా! ఈశ్వరుడనగు నేను (యథా) ఎట్లు (బ్రహ్మరాజన్యాభ్యామ్) బ్రాహ్మణ క్షత్రియులకొరకు (అర్యాయ) వైశ్యుల (శూద్రాయ) శూద్రుల (చ) మరియు (స్వాయ) వారిస్త్రీలు, సేవకులు మున్నగు (చ) మరియు (అరణాయ) ఉత్తమ లక్షణములతో గూడిన అంత్యజులకొరకు (చ) కూడ (జనేభ్యః) ఈ పై దెలిపిన మనుష్యులందరకొరకు (ఇహ) ఈ విశ్వమునందు (ఇమామ్) ఈ ప్రకటపరచబడిన (కల్యాణీమ్) సుఖములను ప్రసాదించు (వాచమ్) నాలుగువేదముల వాణిని (ఆవదాని) ఉపదేశించుచున్నాను. ఇదేవిధముగ మీరును ఉత్తమరీతిలో ఉపదేశించుచుండుడు. నేనెట్లు (దాతు) దానమొసగువారి సహవాసమున (దేవానామ్) విద్వాంసుల (దక్షిణాయై) దక్షిణ, అనగా దానాదులకొరకు (ప్రియః) మనోహర ప్రియుడను (భూయాసమ్) అగుదునో మరియు (మే) నాయొక్క (ఇయమ్) ఇట్టి (కామః) కామితము [కోరిక] (సమృధ్యతామ్) ఉత్తమముగా వృద్ధియగుగాక! మరియు (మా) నాకు (అదః) ఆ పరోక్షసుఖము ఎట్లు (ఉప, నమతు) ప్రాప్తమగుచున్నదియో, అట్లే మీకును అగును గాక! ఆ కోరికను మరియు సుఖములను మీకును ప్రాప్తమగునుగాక!॥౨॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. పరమేశ్వరుడు సమస్తమానవులను గూర్చి ఇట్లుపదేశించుచున్నాడు. ఓ మానవులారా! ఈ చతుర్వేదరూప కల్యాణప్రదమగు వాణిని సకల మానవుల హితమునకై నే నుపదేశించియున్నాను. వీనియందెవ్వరును అనధికారులు గారు. నే నెట్లు పక్షపాతములేక సమస్త మానవులందు వర్తమానమై యుండి ప్రియతముడనై యున్నానో, అట్లే మీరును అగుడు. ఇట్లొనర్చుటచే మీ సకల కార్యములు సిద్ధించగలవు.॥౨॥

2. I do hereby address this slautary speech for the benefit of humanity, for the Brahmanas, the Kshatriyas, the Shudras, the Vaishas, the kinsfolk and the men of lowest position in society.

Dear may I be to the learned and the guerdon -giver in this world, Fulfilled be this desire of mine. May I achieve my aim.

౧౪౬౨. బృహస్పత ఇత్యస్య గృత్సమద ఋషిః. ఈశ్వరో దేవతా, భురిగత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః స్వరః.

పునః స ఈశ్వరః కిం కరోతీత్యాహ.

మరల నా ఈశ్వరుడేమి చేయుచున్నాడను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౬౨ బృహస్పతే అతి యదర్యో అర్హాద్ద్యుమద్విభాతి క్రతుమజ్జనేషు।

యద్దీదయచ్ఛవసఋతప్రజాత తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్।

ఉపయామగృహీతోఽసి బృహస్పతయే త్వైష తే

యోనిర్బృహస్పతయే త్వా॥౩॥

ప.వి:- బృహస్పతే, అతి, యత్, అర్యః, అర్హాత్, ద్యుమదితి ద్యు+మత్, విభాతీతి వి+భాతి, క్రతుమదితి క్రతు+మత్, జనేషు, యత్, దీదయత్, శవసా, ఋతప్రజాతేత్యృత +ప్రజాత, తత్, అస్మాసు, ద్రవిణమ్, ధేహి, చిత్రమ్, ఉపయామగృహీత ఇత్యుపయామ +గృహీతః, అసి, బృహస్పతయే, త్వా, ఏషః, తే, యోనిః, బృహస్పతయే, త్వా.॥౩॥

పదార్థః :-(బృహస్పతే) బృహతాం ప్రకృత్యాదీనాం జీవానాం చ పాలకేశ్వర (అతి) (యత్) (అర్యః) స్వామీశ్వరః. అర్యః స్వామివైశ్యయోః. అర్య ఇతీశ్వరనా....నిఘం. ౨. ౨౨. (అర్హాత్) యోగ్యాత్ (ద్యుమత్) ప్రశస్తప్రకాశయుక్తం మనః (విభాతి) విశేషతయా ప్రకాశతే (క్రతుమత్) ప్రశస్తప్రజ్ఞాకర్మయుక్తమ్ (జనేషు) మనుష్యేషు (యత్) (దీదయత్) ప్రకాశయత్సత్ (శవసా) బలేన (ఋతప్రజాత) ఋతం సత్యం ప్రజాతం యస్మాత్తత్సంబుద్ధౌ (తత్) (అస్మాసు) (ద్రవిణమ్) ధనం యశశ్చ (ధేహి) (చిత్రమ్) ఆశ్చర్యమ్ (ఉపయామగృహీతః) ఉపగతయమైర్విదితః (అసి) (బృహస్పతయే) బృహత్యా వాచః పాలనాయ (త్వా) త్వామ్ (ఏషః) (తే) తవ (యోనిః) ప్రమాణమ్ (బృహస్పతయే) బృహతామాప్తానాం పాలకాయ (త్వా) త్వామ్.॥3॥

అన్వయః :-హే బృహస్పతే యస్త్వముపయామగృహీతోఽసి, తం త్వా బృహస్పతయే యస్యైష తే యోనిరస్తి తస్మై బృహస్పతయే త్వా వయం స్వీకుర్మః. హే ఋతప్రజాతార్యస్త్వం జనేష్వర్హాద్యద్ద్యుమత్ క్రతుమదతివిభాతి యచ్ఛవసా దీదయదస్తి తచ్చిత్రం విజ్ఞానం ద్రవిణం చాస్మాసు ధేహి.॥3॥

భావార్థః:-హే మనుష్యా! యస్మాన్మహాన్దయాలుర్న్యాయకార్యణీయాన్కశ్చిదపి పదార్థో నాస్తి యేన వేదావిర్భావద్వారా సర్వే మనుష్యా భూషితా, యేనాద్భుతం విజ్ఞానం ధనం చ విస్తారితం,యో యోగాభ్యాస గమ్యోఽస్తి,స ఏవేశ్వరోఽస్మాభిః సర్వైరుపాసనీయతమోఽస్తీతి విజానీత.॥3॥

పదార్థము :-(బృహస్పతే) మహాప్రకృత్యాది పదార్థముల మరియు జీవులను పాలించునట్టి పరమేశ్వరుడవగు నీవు (ఉపయామగృహీతః) ప్రాప్తించినట్టి నియమములు మున్నగు యోగసాధనములద్వారా దెలిసికొనబడువాడవై (అసి) ఉన్నావు. అట్టి (త్వా) నిన్ను (బృహస్పతయే) గొప్ప వేదవాణిని పాలించుకొరకు మరియు ఏ (తే) నీయొక్క (ఏషః) ఈ (యోనిః) ప్రమాణములుగలవో, ఆ (బృహస్పతయే) గొప్పగొప్ప ఆప్తవిద్వాంసులను పాలనమొనర్చువారికై (త్వా) నిన్ను మేము స్వీకరించుచున్నాము. ఓ జగదీశ్వరా! (ఋతప్రజాత) ఎవరిచే సత్యమగు ఉత్తమతత్త్వము ఉత్పన్నమైయున్నదో,అట్టి (అర్యః) పరమాత్మవగు నీవు (జనేషు) మానవులందు (అర్హాత్) యోగ్యమగు కార్యముచే (యత్) ఏ (ద్యుమత్) ప్రశంసనీయ, ప్రకాశయుక్తమగు మనస్సు లేక (క్రతుమత్) ప్రశంసనీయబుద్ధి మరియు కర్మతో గూడిన మనస్సు (అతివిభాతి) విశేషముగ ప్రకాశమానమై యున్నదియో లేక (యత్) ఎయ్యది (శవసా) బలముచే (దీదయత్) ప్రకాశవంతమై యున్నదియో (తత్) అట్టి (చిత్రమ్) ఆశ్చర్యరూప [విచిత్ర] మగు జ్ఞానము (ద్రవిణమ్) ధనము మరియు యశములను (అస్మాసు) మాయందు (ధేహి) స్థాపనమొనర్చుము. ॥3॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవనికన్న గొప్ప దయాళువు న్యాయకారి, అత్యంత సూక్ష్మమగు పదార్థవేదియునను లేదో మరియు నెవడు వేదమును ప్రకాశపరచుటద్వారా మానవులనెల్లరను సుశోభితమొనర్చినాడో, ఎవడు అద్భుతమగు జ్ఞానము, ధనము విశ్వమునందు విస్తృతపరిచియున్నాడో, మరియు నెవడు యోగాభ్యాసముచేతనే పొందదగినవాడో, అట్టిపరమేశ్వరుడే మనందరకు అతిగా ఉపాసించదగినవాడని మీరు ఎరుగుడు. ॥3॥

3. O God, th guardian of mighty material objects and souls, Thou art realised through the practice of yoga. We accept Thee as the Protector of the Vedas, which symbolise The authority, and as the Nourisher of selfless scholars!.

O God, Truth is noble born of Thee. O God Thou adequately kindlest in men splendid refulgent mind, laudable wisdom and effectual active mind!.

Thou existest as a highly resplendent entity through self - force.

Grant us marvellous knowledge, riches and fame.

౧౪౬౩.ఇన్ద్రేత్యస్య రమ్యాక్షీ ఋషిః, ఇన్ద్రో దేవతాః, స్వరాడ్జగతీ ఛన్దః నిషాదః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ. మరల మానవులేమి చేయవలయునను విషయము చెప్పబడెను.

౧౪౬౩ ఇన్ద్ర గోమన్నిహా యాహి పిబా సోమఁశతక్రతో విద్యద్భిర్గ్రావభిః సుతమ్। ఉపయామగృహీతోఽసీన్ద్రాయ త్వా గోమత ఏష తే యోనిరిన్ద్రాయ త్వా గోమతే॥4॥

ప.వి:- ఇన్ద్ర, గోమన్నితి గో+మన్, ఇహ, ఆ, యాహి, పిబ, సోమమ్, శతక్రతో ఇతి శత +క్రతో, విద్యద్భిరితి విద్యత్+భిః, గ్రావభిరితి గ్రావ+భిః, సుతమ్, ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, ఇన్ద్రాయ, త్వా, గోమత ఇతి గో+మతే, ఏషః, తే, యోనిః, ఇన్ద్రాయ, త్వా, గోమత ఇతి గో+మతే.॥4॥

పదార్థః :-(ఇన్ద్ర)విద్వన్ మనుష్య (గోమన్) ప్రశస్తా గావ్వాణీ విద్యతే యస్య తత్సంబుద్ధౌ (ఇహ) అస్మిన్ సంసారే (ఆ) (యాహి) ప్రాప్నుహి (పిబ) అత్ర ద్వ్యచోఽతస్తిఙ

ఇతి దీర్ఘః (సోమమ్) రసమ్ (శతక్రతో) శతమసంఖ్యః క్రతుః ప్రజ్ఞా యస్య తత్సంబుద్ధౌ (విద్యద్భిః) విద్యమానైః. అత్ర వ్యత్యయేన పరస్మైపదమ్ ((గ్రావభిః) మేఘైః (సుతమ్) నిష్పన్నమ్ (ఉపయామగృహీతః) ఉపయామైర్గృహీతాని జితాని ఇన్ద్రియాణి యేన సః (అసి) (ఇన్ద్రాయ) ఐశ్వర్యాయ (త్వా) త్వామ్ (గోమతే) ప్రశస్తపృథివీరాజ్య యుక్తాయ (ఏషః) (తే) (యోనిః) నిమిత్తమ్ (ఇన్ద్రాయ) ప్రశస్తైశ్వర్యవతే (త్వా) త్వామ్ (గోమతే) ప్రశస్తవాగ్వతే.॥౪॥

అన్వయః :-హే శతక్రతో గోమన్నిన్ద్ర త్వమిహా యాహి విద్యద్భిర్గ్రావభిః సుతం సోమం పిబ యత స్త్వముపయామగృహీతోఽసి తస్మాత్గోమత ఇన్ద్రాయ త్వా యస్యైష తే యోనిరస్తి తస్మై గోమత ఇన్ద్రాయ త్వా చ వయం సత్కుర్మః.॥౪॥

భావార్థః :-యే వైద్యకశాస్త్రవిద్యాసిద్ధాని మేఘోత్పన్నాన్యౌషధాని సేవన్తే యోగం చాభ్యస్యన్తి తే సుఖైశ్వర్యయుక్తా జాయన్తే.॥౪॥

పదార్థము :-(శతక్రతో) అనేక విధములగు సద్బుద్ధిగల (గోమన్) ప్రశంసితవాణిగల (ఇన్ద్ర) ఓ విద్వాంసుడా! నీవు (ఆ, యాహి) రమ్ము (ఇహ) ఈ ప్రపంచమునందు (విద్యద్భిః) విద్యమానమై యున్న (గ్రావభిః) మేఘములచే (సుతమ్) ఉత్పన్నమైన (సోమమ్) సోమవల్లి మున్నగు ఓషధుల రసమును (పిబ) త్రాగుము. దీనిచే నీవు (ఉపయామ గృహీతః) యమనియమాదులచే గ్రహించబడిన అనగా ఇంద్రియములను, జయించిన వాడవై (అసి) ఉన్నావు. కావుననే (గోమతే) ప్రశస్తమగు పృథివీరాజ్యముతో గూడిన ధీరునికొరకు (ఇన్ద్రాయ) ఉత్తమ ఐశ్వర్యములకొరకు (త్వా) నీయొక్క మరియు ఏ (తే) నీ (ఏషః) ఈ (యోనిః) నిమిత్తకారణము గలదో, అట్టి (గోమతే) ప్రశంసితవాణి (ఇన్ద్రాయ) ప్రశంసిత ఐశ్వర్యముతో గూడిన ఉత్తమునికొరకు (త్వా) నిన్ను మేము సత్కరించెదము. ॥౪॥

భావార్థము :-వైద్యవిద్యాసాధకులు మేఘములనుండి ఉత్పన్నమైన ఓషధులను సేవించి యోగాభ్యాస మొనర్చువారు సుఖము మరియు ఐశ్వర్యములను పొందుదురు.॥౪॥

4. O learend person, possessing vast wisdom and knowledge of the vedas, come here, and drink the juice of medicines ripened by clouds. Thou hast controlled thy senses through yamas and niyamas. We accept thee as the master of worldly kingship and grand supremacy. This is thy home of knowledge. We accept thee as protector of vedic speech, and as full of glory!.

౧౩౭౪.ఇన్ద్రేత్యస్య రమ్యాక్షీ ఋషిః, సూర్యో దేవతా, భురిక్త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః.

పునర్మనుష్యైః కిం క్రియేత ఇత్యాహ.

మఱల మనుష్యులు ఏమి చేయవలయునను విషయము చెప్పబడెను.

౧౪౬౪ ఇన్ద్రాయాహి వృత్రహన్ పిబా సోమఀశతక్రతో ।
గోమద్భిః గ్రావభిః సుతమ్ । ఉపయామగృహీతో౽సీన్ద్రాయ త్వా
గోమత ఏష తే యోనిరిన్ద్రాయ త్వా గోమతే ॥౮॥

ప.వి:-ఇన్ద్ర, ఆ, యాహి, వృత్రహన్నితి వృత్ర+హన్, పిబ, సోమమ్, శతక్రతో ఇతి శత+క్రతో, గోమద్భిరితి గోమత్+భిః, గ్రావభిరితి గ్రావ+భిః, సుతమ్, ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, ఇన్ద్రాయ, త్వా, గోమత ఇతి గో+మతే, ఏషః, తే, యోనిః, ఇన్ద్రాయ, త్వా, గోమత ఇతి గో+మతే. ॥౮॥

పదార్థః :-(ఇన్ద్ర) పరమైశ్వర్యయుక్త (ఆ) సమన్తాత్ (యాహి) గచ్ఛ (వృత్రహన్) యో వృత్రం మేఘం హన్తి స సూర్యస్తద్వత్ (పిబ) అత్ర ద్వ్యచో౽తస్తిఙ ఇతి దీర్ఘః. (సోమమ్) ఐశ్వర్యకారకం రసమ్ (శతక్రతో) బహుప్రజ్ఞాకర్మయుక్త (గోమద్భిః)బహవో గావః కిరణా విద్యన్తే యేషు తైః (గ్రావభిః) గర్జనాయుక్తైర్మేఘైః (సుతమ్) నిష్పాదితమ్ (ఉపయామగృహీతః) సునియమైర్నిగృహీతాత్మా (అసి) (ఇన్ద్రాయ) ఐశ్వర్యాయ (త్వా) త్వామ్ (గోమతే) బహుధేన్వాదియుక్తాయ (ఏషః) (తే) తవ (యోనిః) గృహమ్ (ఇన్ద్రాయ) ఐశ్వర్యమిచ్ఛుకాయ (త్వా) త్వామ్ (గోమతే) ప్రశస్తభూమిరాజ్యయుక్తాయ. ॥౮॥

అన్వయః :-హే శతక్రతో వృత్రహన్నిన్ద్ర త్వం గోమద్భిర్గ్రావభిః సహాయాహి సుతం సోమం పిబ. యతస్త్వం గోమత ఇన్ద్రాయోపయామగృహీతో౽సి, తం త్వా యస్యైష తే గోమత ఇన్ద్రాయ యోనిరస్తి తం త్వా చ వయం సత్కుర్యామ. ॥౮॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా! యథా మేఘహన్తా సూర్యః సర్వస్య జగతో రసం పీత్వా వర్షయిత్వా సర్వం జగత్ప్రీణాతి తథైవ త్వం మహౌషధిరసాన్ పిబ, ఐశ్వర్యోన్నతయే ప్రయతస్వ చ. ॥౮॥

పదార్థము :-(శతక్రతో) గొప్పబుద్ధి మరియు కర్మ యుక్తడవు (వృత్రహన్) మేఘహంతకుడగు సూర్యునివలె శత్రువుల నిర్జించు (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు విద్వాంసుడా! నీవు (గోమద్భిః) ప్రకాశవంతమగు

అనేక కిరణములచే దేదీప్యమగు పదార్థముల (గ్రావభిః) గర్జనములతో గర్జించు మేఘములతో గూడ (ఆ, యాహి) రమ్ము (సుతమ్) ఉత్పన్నమైన (సోమమ్) ఐశ్వర్యప్రదమగు రసమును (పిబ) పానమొనర్చుము. ఏ కారణమున నీవు (గోమతే) పుష్కలముగ క్షీరములనిచ్చు గోవులతో గూడ (ఇన్ద్రాయ) ఐశ్వర్యమునకై (ఉపయామ గృహీతః) ఉత్తమ నియమములచే ఆత్మను గ్రహణమొనర్చినవాడవై (అసి) ఉన్నావో, అట్టి (త్వా) నిన్ను మరియు ఏ (తే) నీయొక్క (ఏషః) ఈ (గోమతే) ప్రశంసనీయ పృథివీరాజ్యముతో గూడిన (ఇన్ద్రాయ) ఐశ్వర్యము నాకాంక్షించువారికి (యోనిః) గృహమైయున్నదో అట్టి నిన్ను మేము సత్కరించెదము.॥౫॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఎట్లు మేఘహంతకుడగు సూర్యుడు విశ్వమంతటినుండి రసమును గ్రాగి వర్షరూపమున జగత్తును ప్రసన్న పరచునో, అట్లే మీరను మహామహోషధీరసముల పానమొనర్చి ఐశ్వర్యోన్నతికై ఉత్తమ ప్రయత్నమొనర్చుడు.॥౫॥

5. O exalted learned person, full of wisdom and deeds, slayer of foes like the cloud - dispeller sun, come, and drink deep the essence of knowledge produced by the knowers of the vedas. Thou hast controlled thy soul by yogic practices. We accept thee as the master of milk - yielding kine and grand supremacy. This is thy home of knowledge. We accept thee as the master of worldly possessions, and desirous of glory.

౧౪౬౨. ఋతావానమిత్యస్య ప్రాదురాక్షిరృషిః. వైశ్వానరో దేవతా, జగతీ ఛందః. నిషాదః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ.

మఱల మానవులేమి చేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౬౨ ఋతావానం వైశ్వానరమృతస్య జ్యోతిషస్పతిమ్। అజస్రం ఘర్మమీమహే।

ఉపయామగృహీతోఽసి వైశ్వానరాయ త్వైష తే యోనిర్వైశ్వానరాయ త్వా।౬॥

ప.వి:- ఋతావానమ్, ఋతవానమిత్యృత+వానమ్, వైశ్వానరమ్, ఋతస్య, జ్యోతిషః, పతిమ్, అజస్రమ్, ఘర్మమ్, ఈమహే, ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, వైశ్వానరాయ, త్వా, ఏషః, తే, యోనిః, వైశ్వానరాయ, త్వా.।౬॥

పదార్థః :-(ఋతావానమ్) య ఋతం జలం వనతి సంభజతి తమ్ (వైశ్వానరమ్) విశ్వేషాం నరాణాం మధ్యే రాజమానమ్ (ఋతస్య) జలస్య (జ్యోతిషః) ప్రకాశస్య (పతిమ్) పాలకమ్ (అజస్రమ్) నిరన్తరమ్ (ఘర్మమ్) ప్రతాపమ్ (ఈమహే) యాచామహే

(ఉపయామగృహీతః) సునియమైర్నిగృహీతాన్తఃకరణః (అసి) (వైశ్వానరాయ) విశ్వస్య నాయకాయ (త్వా) (ఏషః) (తే)(యోనిః) గృహమ్(వైశ్వానరాయ)(త్వా)త్వామ్.॥౬॥

అన్వయః :-హే మనుష్యా యథా వయమృతావానం వైశ్వానరమృతస్య జ్యోతిషస్పతిం ఘర్మమజస్రమీమహే తథా యూయమప్యేనం యాచత. యస్త్వం వైశ్వానరాయోపయామగృహీతోఽసి తం త్వా యస్యైష తే యోనిరస్తి తం త్వా చ వైశ్వానరాయ సత్కుర్మస్తథా యూయమపి కురుత.॥౬॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యోఽగ్నిర్జలాదీని మూర్తాని ద్రవ్యాణి స్వతేజసా భినత్తి నిరన్తరం జలమాకర్షతి చ తం విదిత్వా మనుష్యాః సర్వర్తు సుఖకారకం గృహమలంకుర్యుః.॥౬॥

పదార్థము :- ఓ మానవులారా! మే మెట్లు (ఋతువానమ్) జలములను సేవించునట్టిది. (వైశ్వానరమ్) సమస్త మానవులందు ప్రకాశమానమై యున్న (ఋతస్య) జలము (జ్యోతిషః) ప్రకాశముయొక్క (పతిమ్) పాలనమొనర్చు (ఘర్మమ్) ప్రతాపమును (అజస్రమ్) నిరంతరము (ఈమహే) యాచించుచుందుమో, అట్లే మీరును దీనిని యాచించుడు. మీ రెట్లు (వైశ్వానరాయ) విశ్వప్రభువునకై (ఉపయామగృహీతః) చక్కని నియమములద్వారా మనస్సును జయించి (అసి) ఉన్నారో, అట్టి (త్వా) నిన్ను మరియు ఏ (తే) నీయొక్క (ఏషః) ఈ (యోనిః) గృహముగలదో, అట్టి (త్వా) నిన్ను (వైశ్వానరాయ) సమస్త విశ్వహితమునకై సత్కారవంతులుగ నొనర్చుచున్నామో, మీరును అటులనే చేయుడు.॥౬॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. అగ్ని, జలము మున్నగు మూర్తివంతమగు పదార్థములను తన తేజముతో ఛిన్నాభిన్నమొనర్చి నిరంతరము జలములను లాగుకొని వర్షింపజేయు సూర్యుని దెలిసికొని మానవులు సకల ఋతువులందును సుఖమును గలిగించునట్టి గృహమును నిర్మించుకొని పూర్ణులైయుండవలెను.॥౬॥

6. We daily pray for the light of knowledge, unto God, the Lord of learning, the leader of humnity, and the Embodiment of Truth. Thou art realised through yogic practices. I accept Thee as the Leader of humnity ! This hearts is Thy home.

I accept Thee as being the Lover of all people.

౧౪౬౬.వైశ్వానరస్యేత్యస్య కుత్సఋషిః, వైశ్వానరోఽగ్నిర్దేవతా, జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ.

మఱల మనుష్యులేమి చేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౬౬ వైశ్వానరస్య సుమతౌ స్యామ రాజా హి కం భువనానామభిశ్రీః। ఇతో
జాతో విశ్వమిదం వి చష్టే వైశ్వానరో యతతే సూర్యేణ। ఉపయామ
గృహీతోऽసి వైశ్వానరాయ త్వైష తే యోనిర్వైశ్వానరాయ త్వా॥౭॥

ప.వి:- వైశ్వానరస్య, సుమతావితి సు+మతౌ, స్యామ, రాజా, హి, కమ్, భువనానామ్, అభిశ్రీరిత్యభి+శ్రీః, ఇతః, జాతః, విశ్వమ్, ఇదమ్, వి, చష్టే, వైశ్వానరః, యతతే, సూర్యేణ, ఉపయామ గృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, వైశ్వానరాయ, త్వా, ఏషః, తే, యోనిః, వైశ్వానరాయ, త్వా.॥౭॥

పదార్థః :-(వైశ్వానరస్య) విశ్వస్య నాయకస్య (సుమతౌ) శోభనాయాం బుద్ధౌ (స్యామ) భవేమ (రాజా) ప్రకాశమానః (హి)ఖలు (కమ్) సుఖమ్ (భువనానామ్) (అభిశ్రీః) అభితః సర్వతః శ్రియో యస్య సః (ఇతః) అస్మాత్ కారణాత్ (జాతః) ప్రకటః సన్ (విశ్వమ్) సర్వం జగత్ (ఇదమ్) (వి, చష్టే) ప్రకాశయతి (వైశ్వానరః) విద్యుదగ్నిః (యతతే) (సూర్యేణ) సూర్యమండలేన (ఉపయామగృహీతః) సునియమైః స్వీకృతః (అసి) వైశ్వానరాయ) అగ్నయే (త్వా) త్వామ్ (ఏషః) (తే) తవ (యోనిః) గృహమ్ (వైశ్వానరాయ) అగ్నికార్యసాధనాయ (త్వా) త్వామ్.॥౭॥

అన్వయః :-వయం యథా రాజా భువనానామభిశ్రీః కం హి సాధ్నోతి ఇతో జాతః సన్ విశ్వమిదం విచష్టే. యథా సూర్యేణ సహ వైశ్వానరో యతతే తథా వయం వైశ్వానరస్య సుమతౌ స్యామ. హే విద్వన్ యతస్త్వముపయామగృహీతోऽసి తస్మాద్వైశ్వానరాయ త్వా యస్యైష తే యోనిరస్తి తం త్వా చ వైశ్వానరాయ సత్కరోమి.॥౭॥

భావార్థః:-యథా సూర్యేణ సహ చన్ద్రమా రాత్రిం సుభూషయతి తథా సురాజ్ఞా ప్రజా ప్రకాశితా భవతి విద్వాన్ శిల్పిజనశ్చ వహ్నినా సర్వోపయోగీని కార్యాణి సాధ్నోతి.॥౭॥

పదార్థము :-మేమెట్లు (రాజా) ప్రకాశమానుడు (భువనానామ్) లోకముల మధ్య (అభిశ్రీః) అన్నివైపులనుండి ఐశ్వర్య శోభావంతుడగు సూర్యుడు (కమ్) సుఖములను (హి) కూడ సిద్ధపరచుచున్నాడో (ఇతః) ఈ కారణమున (జాతః) ప్రసిద్ధుడైనాడో (ఇదమ్) ఈ (విశ్వమ్) విశ్వమును (వి, చష్టే)

ప్రకాశమొనర్చుచున్నాడో, ఎట్లు (సూర్యేణ) సూర్యునితో బాటు (వైశ్వానరః) విద్యుద్రూపాగ్ని (యతతే) యత్నమొనర్చునదై యున్నదో, అట్లే మేమును (వైశ్వానరస్య) విశ్వపతియగు పరమేశ్వరుడు లేక ఉత్తమ సభాపతియొక్క (సుమతౌ) అత్యుత్తమముగ దేశకాలపరిస్థితుల నెరుగు కపటము, మోసము, టక్కరితనము లేని బుద్ధియందు (స్యామ) ఉందుముగాక! ఓ విద్వాంసుడా! దేనిచే నీవు (ఉపయామగృహీతః) చక్కని నియమములతో స్వీకృతుడవై (అసి) ఉన్నావో, దానిచే (వైశ్వానరాయ) అగ్నికొరకు (త్వా) నీకు మరియు ఏ (తే) నీ (ఏషః) ఈ (యోనిః) గృహము గలదో, అట్టి (త్వా) నీకును (వైశ్వానరాయ) అగ్నిసాధ్య కార్యమును సాధించుటకొరకు సత్కరించు చున్నాను. ॥౭॥

భావార్థము :-సూర్యునితో పాటు చంద్రుడును రాత్రులను సుశోభితమొనర్చునట్లు ఉత్తమరాజుతో గూడ ప్రజలు సుఖవంతులగుదురు. మరియు విద్వాంసులగు శిల్పులు (ఇంజనీయర్లు) అగ్నిద్వారా సర్వోపయోగ కార్యములను సాధింతురు. ॥౭॥

7. Just as the Sun, filled with the lustre of grandeur, in the midst of illuminated worlds, gives us pleasure, and therefore illuminates this world with his light, just as lightning exerts with the sun, so should we continue in God's grace.

O learned person thou art acceptable through beautiful restraints. I respect thee for thy knowledge of electricity. This is thy home. I respect Thee for thy accomplishing electrical projects!.

౧౪౬౭.వైశ్వానర ఇత్యస్య కుత్స ఋషిః, వైశ్వానరో దేవతా, జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునర్మనుష్యైః కింవత్ కిం కుర్యురిత్యాహ.

మరల మానవులు దేనివలె నేమి చేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౬౭ వైశ్వానరో న ఊతయఽఆ ప్ర యాతు పరావతః।
అగ్నిరుక్థేన వాహసా। ఉపయామగృహీతోఽసి వైశ్వానరాయ
త్వైష తే యోనిర్వైశ్వానరాయ త్వా।౮॥

ప.వి:- వైశ్వానరః, నః, ఊతయే, ఆ,ప్ర, యాతు, పరావతః, అగ్నిః, ఉక్థేన, వాహసా,. ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, వైశ్వానరాయ, త్వా, ఏషః, తే, యోనిః, వైశ్వానరాయ, త్వా.।౮॥

పదార్థః :-(వైశ్వానరః) విశ్వేషు నాయకేషు విద్వత్సు రాజమానః (నః) అస్మాకమ్ (ఊతయే) రక్షణాద్యాయ (ఆ) ((ప్ర, యాతు) గచ్ఛతు (పరావతః) దూరదేశాత్ (అగ్నిః) పావకవద్వర్తమానః (ఉక్థేన) ప్రశంసనీయేన (వాహసా) ప్రాపణేన (ఉపయామగృహీతః) విద్యావిచారసంయుక్తః (అసి) (వైశ్వానరాయ) ప్రకాశమానాయ (త్వా) త్వామ్ (ఏషః) (తే) తవ (యోనిః) గృహమ్ (వైశ్వానరాయ)(త్వా) త్వామ్. ।౮।।

అన్వయః :-యథా వైశ్వానరః పరావతో న ఊతయ ఆ ప్రయాతు తథాఽగ్నిరుక్థేన వాహసా సహాప్నోతు, యస్త్వం వైశ్వానరాయోపయామగృహీతోఽసి తం త్వా యస్యైష తే వైశ్వానరాయ యోనిరస్తి తం త్వా చ స్వీకుర్మః.।౮।।

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా సూర్యో దూరదేశాత్స్వప్రకాశేన దూరస్థాన్ పదార్థాన్ ప్రకాశయతి తథా విద్వాంసః స్వసూపదేశేన దూరస్థాన్ జిజ్ఞాసూన్ ప్రకాశయన్తి.।౮।।

పదార్థము :-ఏవిధముగ (వైశ్వానరః) సకలనాయకులందు ప్రకాశవంతుడగు విద్వాంసుడు (పరావతః) దూరమునుండి (నః) మాయొక్క (ఊతయే) రక్షణకొరకు (ఆ, ప్ర,యాతు) ఉత్తమముగా వచ్చునో, అటులనే (అగ్నిః) అగ్నివంటి తేజశ్శాలియగు మనుష్యుడు (ఉక్థేన) ప్రశంసించదగిన (వాహసా) వ్యవహారముతో ప్రాప్తించుగాక! ఏ నీవు (వైశ్వానరాయ) ప్రకాశవంతునికొరకు (ఉపయామగృహీతః) విద్యల ఆలోచనలతో (అసి) ఉన్నావో అట్టి (త్వా) నీకు మరియు ఏ (తే) నీయొక్క (ఏషః) ఈ గృహము (వైశ్వానరాయ) సమస్తనాయకులందుత్తమునికొరకు (యోనిః) గృహము కలదో, అట్టి (త్వా) నిన్నుకూడ మేము స్వీకరించెదముగాక! ।౮।।

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ దూరప్రదేశమునుండి సూర్యుడు తన ప్రకాశముచే దూరమందుండు పదార్థములను ప్రకాశపరచుచున్నాడో, అదేవిధముగ విద్వాంసులును తమ శ్రేష్ఠమగు చక్కని ఉపదేశములచే దూరస్థజిజ్ఞాసువులను ప్రకాశితమొనర్చవలయును.।౮।।

8. Just as a learned person foremost amongst the leaders comes for our protection from far away, so should a person brilliant like fire come in a commendable conveyance.

We accept thee full of literary thought for a learned person. We accept Thee, whose this house is meant for the leader of the learned.

౧౪౬౮.అగ్నిరిత్యస్య కుత్స ఋషిః, వైశ్వానరో దేవతా,జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునః కైః కస్మాత్ కిం యాచనీయమిత్యాహ.

మఱల నెవరు ఎవనినుండి నేమి కోరవలయును?

౧౪౬౮ అగ్నిరృషిః పవమానః పాఞ్చజన్యః పురోహితః। తమీమహే
మహాగయమ్। ఉపయామగృహీతోఽస్యగ్నయే
త్వా వర్చస ఏష తే యోనిరగ్నయే త్వా వర్చసే॥౯॥

ప.వి:- అగ్నిః, ఋషిః, పవమానః, పాఞ్చజన్య ఇతి పాఞ్చ+జన్యః, పురోహిత ఇతి పురః+హితః, తమ్, ఈమహే, మహాగయమితి మహా+గయమ్, ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, అగ్నయే, త్వా, వర్చసే, ఏషః, తే, యోనిః, అగ్నయే, త్వా, వర్చసే.॥౯॥

పదార్థః :- (అగ్నిః) పావకవద్విద్యయా ప్రకాశితః (ఋషిః) మన్త్రార్థవేత్తా (పవమానః) పవిత్రః (పాఞ్చజన్యః) పఞ్చానాం పఞ్చసు వా జనేషు సాధుః (పురోహితః) పురస్తాద్ధితకారీ (తమ్) (ఈమహే) యాచామహే (మహాగయమ్) మహాన్తో గయా గృహాణి ప్రజా ధనం వా యస్య తం. గయమితి గృహనా..నిఘం. 3.౪. అపత్యనా....నిఘం. ౨.౨, ధననా..చ నిఘం. ౨.౧౦. (ఉపయామగృహీతః) (అసి) (అగ్నయే) విదుషే (త్వా) త్వామ్ (వర్చసే) అధ్యాపనాయ (ఏషః) తే) (యోనిః) నిమిత్తమ్ (అగ్నయే) (త్వా) త్వామ్ (వర్చసే) విద్యాప్రకాశాయ.॥౯॥

అన్వయః:-హే మనుష్యా! యః పాఞ్చజన్యః పురోహితః పవమాన ఋషిరగ్నిరస్తి తం మహాగయం యథా వయమీమహే తథా త్వం వర్చసేఽగ్నయే ఉపయామగృహీతోఽసి తస్మాత్ త్వా యస్యైష తే యోని ర్వర్చసేఽగ్నయేఽస్తి తం త్వా చ వయమీమహే తథైతం యూయమపీహధ్వమ్. ॥౯॥

భావార్థః:-సర్వైర్మనుష్యైర్వేదశాస్త్రవిద్భ్యో విద్వద్భ్యః సదా విద్యాప్రాప్తిర్యాచనీయా యేన మహత్త్వం ప్రాప్నుయుః. ॥౯॥

పదార్థము :- ఓ మనుష్యులారా! (పాంచజన్యః) ఐదుగురు మనుష్యుల, లేక పంచప్రాణముల క్రియలందుత్తముడు (పురోహితః) మొదటినుండియే హితమొనర్చువాడు. (పవమానః)పవిత్రమైన (ఋషిః)

మంత్రద్రష్ట [మంత్రార్థవేత్త] (అగ్నిః) అగ్నివలె విద్యాప్రకాశకుడు (తమ్) అట్టి (మహాగయమ్) గొప్పగొప్ప గృహము, సంతానము మరియు ధనవంతులవలె మేము ఎట్లు (ఈమహే) యాచింతుమో, అట్లు నీవు (వర్చసే) చదివించునట్టి (అగ్నయే) విద్వాంసులు గలరో, ఎట్లు (త్వా) నిన్ను మేము ప్రార్థన యొనర్చు చున్నామో అటులనే మీరును చేయుడు. ॥౯॥

భావార్థము :- మానవులెల్లరును వేదవేత్తలగు విద్వాంసులను సదా విద్యాప్రాప్తికై ప్రార్థించవలెను. అందువల్ల సకల మానవులు మహత్త్వమును పొందగలుగుదురు. ॥౯॥

9. We pray to him, the master of five senses and lover of five castes, affectionate to all, pure, the knower of the significance of vedic texts, glowing like fire with the warmth of knowledge; the lord of wealth, offspring and palatial buildings. Thou art imbued with religious laws. I accept thee as a dignified literary person. This is thy home of knowledge. I accept thee as a dignified, literary, religious person.

౧౪౬౯. మహానిత్యస్య వసిష్ఠ ఋషిః, ఇన్ద్రో దేవతా, నిచృజ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

అథ రాజసత్కారమాహ. ఇపుడు రాజసత్కార విషయ మీ మంత్రమందు చెప్పబడుచున్నది.

౧౪౬౯ మహాꣳ ౨॥ఽ ఇన్ద్రో వజ్రహస్తః షోడశీ శర్మ యచ్ఛతు హన్తు

పాప్మానం యోఽస్మాన్ ద్వేష్టి। ఉపయామగృహీతోఽసి

మహేన్ద్రాయ త్వైష తే యోనిర్మహేన్ద్రాయ త్వా ॥౧౦॥

ప. వి:- మహాన్, ఇన్ద్రః, వజ్రహస్త ఇతి వజ్ర+ హస్తః, షోడశీ, శర్మ, యచ్ఛతు హన్తు, పాప్మానమ్, యః, అస్మాన్, ద్వేష్టి, ఉపయామగృహీత ఇత్యుపయామ+గృహీతః, అసి, మహేన్ద్రాయేతి మహా+ ఇన్ద్రాయ, త్వా, ఏషః, తే, యోనిః, మహేన్ద్రాయేతి మహా+ ఇన్ద్రాయ, త్వా. ॥౧౦॥

పదార్థః :- (మహాన్) బృహత్తమః (ఇన్ద్రః) పరమైశ్వర్యయుక్తో రాజా (వజ్రహస్తః) వజ్రో హస్తయోర్యస్య సః (షోడశీ) షోడశకలాయుక్తః (శర్మ) శృణ్వన్తి దుఃఖాని యస్మిన్ తద్గృహమ్. శర్మేతి గృహనా...నిఘం. 3.౧౪. (యచ్ఛతు) దదాతు (హన్తు) (పాప్మానమ్)

దుష్టకర్మకారిణమ్ (యః) (అస్మాన్) (ద్వేష్టి) అప్రీతయతి (ఉపయామగృహీతః) (అసి) (మహేన్ద్రాయ) మహద్గుణవిశిష్టాయ (త్వా) త్వామ్ (ఏషః) (తే) (యోనిః) నిమిత్తమ్ (మహేన్ద్రాయ) (త్వా) త్వామ్.॥౧౦॥

అన్వయః:-హే మనుష్యా! వజ్రహస్తః షోడశీ మహానింద్రః శర్మ యచ్ఛతు యోఽస్మాన్ ద్వేష్టి తం పాప్మానం హన్తు యస్త్వం మహేన్ద్రాయోపయామగృహీతోఽసి తం త్వా యస్యైష తే మహేన్ద్రాయ యోనిరస్తి తం త్వా చ వయం సత్కుర్యామ.॥౧౦॥

భావార్థః :-హే ప్రజాజనా యో యుష్మభ్యం సుఖం దద్యాత్ దుష్టాన్ హన్యాన్మహైశ్వర్యం వర్ధయేత్స యుష్మాభిః సదా సత్కర్తవ్యః.॥౧౦॥

పదార్థము :- ఓ మానవులారా! (వజ్రహస్తః) హస్తములందు వజ్రము గలవాడు (షోడశీ) షోడశకళలు [పదహారుకళలు] గలవాడు (మహాన్) మహోన్నతుడు (ఇన్ద్రః) పరమైశ్వర్యవంతుడగు రాజు (శర్మ) దుఃఖముల నష్టపరచునట్టి గృహమును (యచ్ఛతు) ఇచ్చుగాక! (యః) ఎవడు (అస్మాన్) మమ్ము (ద్వేష్టి) వైరభావముతో చూచునో, అట్టి (పాప్మానమ్) పాపాత్ముడగు దుష్కర్మలనొనర్చువారిని (హన్తు) చంపివేయుగాక! ఏ నీవు (మహేన్ద్రాయ) మహామహాగుణములతో గూడిన వానికై (ఉపయామగృహీతః) ప్రాప్తించిన నియమములచే గ్రహించబడినవాడవై (అసి) ఉన్నావో అట్టి (త్వా) నిన్ను మరియు ఏ (తే) నీయొక్క (ఏషః) ఇట్టి (మహేన్ద్రాయ) ఉత్తమ గుణశాలికొరకు (యోనిః) నిమిత్తమైయున్నదో, అట్టి (త్వా) నిన్నును సత్కరింతుముగాక!.॥౧౦॥

భావార్థము:-ఓ ప్రజలారా! దుష్టులను సంహరించి మీకు సుఖములను, ఐశ్వర్యములను పెంపొందజేయువానిని మీరు సదా సత్కరించుట యోగ్యమై యున్నది. ॥౧౦॥

10. May the mighty, thunder - armed, perfectly virtuous king grant us a comfortable home, may he slay the wicked man who hates us.

Thou art equipped with justice and statesmanship. We accept thee for the extreme supremacy. This is thy kingly palace. We accept thee as a paramount sovereign.

౧౪౭౦.తం వ ఇత్యస్య నోధా గోతమ ఋషిః, అగ్నిర్దేవతా,విరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునా రాజా కిం కుర్యాదిత్యాహ.

మఱల రాజు యేమి చేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౦ తం వో దస్మమృతీషహం వసోర్మన్దానమన్ధసః ।

అభి వత్సన్న స్వసరేషు ధేనవఽఇన్ద్రంగీర్భిర్నవామహే ॥౧౧॥

ప.వి:-తమ్, వః, దస్మమ్, ఋతీషహమ్, ఋతిసహమిత్యృతి+సహమ్,వసోః మన్దానమ్, అన్ధసః, అభి, వత్సమ్, న, స్వసరేషు, ధేనవః, ఇన్ద్రమ్, గీర్భిరితి గీః+ భిః, నవామహే.॥౧౧॥

పదార్థః :-(తమ్) (వః)యుష్మభ్యమ్ (దస్మమ్) దుఃఖోపక్షయితారమ్ (ఋతీషహమ్) గతిసహమ్.అత్ర సంహితాయామితి దీర్ఘః (వసోః) ధనస్య (మన్దానమ్) ఆనన్దన్తమ్ (అన్ధసః) అన్నస్య (అభి) సర్వతః వత్సమ్ (న) ఇవ (స్వసరేషు) దినేషు (ధేనవః) గావః (ఇన్ద్రమ్) పరమైశ్వర్యవన్తమ్ (గీర్భిః)వాగ్భిః(నవామహే)స్తువీమహే. ॥౧౧॥

అన్వయః :-హే మనుష్యా వయం స్వసరేషు ధేనవో వత్సం న యం దస్మమృతీషహం వసోరన్ధసో మన్దానమిన్ద్రం వో గీర్భిరభి నవామహే తథా తం భవన్తోఽపి సదా ప్రీతిభావేన స్తువన్తు.॥౧౧॥

భావార్థః :-అత్రోపమాలంకారః. యథా గావః ప్రతిదినం స్వం స్వం వత్సం పాలయన్తి తథైవ ప్రజారక్షకః పురుషః ప్రజా నిత్యం రక్షేత్, ప్రజాయై ధనధాన్యైః సుఖాని వర్ధయేత్. ॥౧౧॥

పదార్థము :- ఓ మానవులారా! మేము (స్వసరేషు) దినములందు (ధేనవః) గోవులు (వత్సమ్) దూడలనెట్లో (న) అట్లే (దస్మమ్) దుఃఖవినాశకుడు (ఋతీషహమ్) నడవడిని సహించువాడు (వసోః) ధనములను (అన్ధసః) అన్నమును మరియు (మన్దానమ్) ఆనందమును పొందియున్న (ఇన్ద్రమ్) పరమైశ్వర్య వంతుడగు సభాపతి (వః) మీకొరకు (గీర్భిః) వాణులతో (అభి, నవామహే) అన్నివైపుల నుండి స్తుతించునట్లు (తమ్) అట్టి సభాపతిని మీరు సదా ప్రీతిభావముతో స్తుతి యొనర్చుడు.॥౧౧॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. గోవులు తమ తమ బిడ్డలగు దూడలను ప్రతిదినము ఎట్లు పోషించుచున్నవియో, అట్లే ప్రజారక్షకుడగు రాజు ప్రజలను సదా రక్షించవలయును. ప్రజలను ధనధాన్యములు, అన్నము మున్నగువానిచే సుఖవంతులుగ నొనర్చవలెను.॥౧౧॥

11. O people, just as cows low to their calves all the day long, so with our songs we glorify for ye, this king the dispeller of affliction, the checker of assault, and the enjoyer of riches and foodgrains!.

౧౪౭౧.యద్వాహిష్ఠమిత్యస్య నోధా గోతమ ఋషిః,అగ్నిర్దేవతా,విరాడ్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునః సా రాజ్ఞీ కిం కుర్యాదిత్యాహ.

మఱల నా రాణి యేమి చేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౧ యద్వాహిష్ఠన్తదగ్నయే బృహదర్చ విభావసో।

మహిషీవ త్వద్రయిస్త్వద్వాజా ఉదీరతే ॥౧౨॥

ప.వి:- యత్,వాహిష్ఠమ్, తత్, అగ్నయే, బృహత్, అర్చ, విభావసో ఇతి విభా+వసో, మహిషీవేతి మహిషీ+ ఇవ, త్వత్, రయిః, త్వత్, వాజాః, ఉత్, ఈరతే.॥౧౨॥

పదార్థః :-(యత్) (వాహిష్ఠమ్) అతిశయేన వాహయితారమ్ (తత్) (అగ్నయే) పావకాయ (బృహత్) మహత్ (అర్చ) సత్కురు (విభావసో) ప్రకాశితధన (మహిషీవ) యథా రాజ్ఞీ తథా (త్వత్) తవ సకాశాత్ (రయిః) ధనమ్ (త్వత్) (వాజాః) అన్నాదీని (ఉత్) అపి (ఈరతే) ప్రాప్నువన్తి.॥౧౨॥

అన్వయః :-హే విభావసో అగ్నయే యద్ బృహద్వాహిష్ఠమస్తి తదర్చ. తద్వయమప్యర్చేమ మహిషీవ త్వద్రయిస్త్వద్వాజాశ్చోదీరతే తం వయం సత్కుర్యామ.॥౧౨॥

భావార్థః:-యథా రాజ్ఞీ సుఖప్రాపికా మహాధనప్రదా భవతి తథైవ రాజ్ఞః సకాశాత్సర్వే ధనమన్యాన్యుత్తమాని వస్తూని చ ప్రాప్నుయుః.॥౧౨॥

పదార్థము :-(విభావసో) ప్రకాశవంత ధనశాలివగు ఓ విద్వాంసుడా! (అగ్నయే) అగ్నికొరకు (యత్) ఎట్టి (బృహత్) గొప్పది మరియు (వాహిష్ఠమ్) అత్యంతముగ అందించునదియో, దానిని (అర్చ) సత్కరించుము (తత్) దానిని మేముకూడ సత్కరింతుముగాక! (మహిషీవ) రాణివంటి (త్వత్) నీచే (రయిః) ధనము (త్వత్) నీనుండి (వాజాః) అన్నాదిపదార్థములను కూడ (ఉత్, ఈరతే) లభించుచున్నవియో, అట్టి నిన్ను మేము సత్కరింతుముగాక! ॥౧౨॥

భావార్థము :-రాణి యెట్లు సుఖముల నందించునో, మరియు అనేక ధనముల నిచ్చునదగునో, అట్లే రాజువద్దనుండియు ఎల్లరును ధనాది ఉత్తమోత్తమ పదార్థముల పొందవలెను. ॥౧౨॥

12. O learned people honour the king who is great and giver of extreme comfort. Like the queen, riches and foodstuffs proceed from the King!.

౧౪౭౨. ఏహీత్యస్య భారద్వాజ ఋషిః, అగ్నిర్దేవతా, విరాడ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

విద్వద్భిః కిం కార్యమిత్యాహ. విద్వాంసు లేమి చేయువలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౨ ఏహ్యూషు బ్రవాణి తేఽగ్న ఇత్థేతరా గిరః। ఏభిర్వర్ధాస ఇన్దుభిః ॥౧౩॥

ప.వి:- ఆ, ఇహి, ఉం౺ఇత్యూ౺, సు,బ్రవాణి, తే, అగ్నే, ఇత్థా, ఇతరాః, గిరః, ఏభిః, వర్ధాసే, ఇన్దుభిరితీన్దు+భిః.॥౧౩॥

పదార్థః:-(ఆ) సమన్తాత్ (ఇహి) ప్రాప్నుహి (ఉ) వితర్కే (సు)శోభనే (బ్రవాణి) ఉపదిశేయమ్ (తే) తుభ్యమ్ (అగ్నే) ప్రకాశితప్రజ్ఞ (ఇత్థా) అస్మాద్ధేతోః (ఇతరాః) త్వయాఽజ్ఞాతాః (గిరః) వాచః (ఏభిః) (వర్ధాసే) వృద్ధో భవ (ఇన్దుభిః) జలాదిభిః.॥౧౩॥

అన్వయః:-హే అగ్నేఽహమిత్థా త ఇతరా గిరః సు బ్రవాణి యతస్త్వమేతా ఏహి ఉ ఏభిరన్దుభిర్వర్ధాసే. ॥౧౩॥

భావార్థః:-యయా శిక్షయా విద్యార్థినో విజ్ఞానేన వర్ధేరన్తామేవ విద్వాంస ఉపదిశేయుః. ॥౧౩॥

పదార్థము :-(అగ్నేః) ప్రకాశితబుద్ధిగల విద్వాంసుడా! నేను (ఇత్థా)ఈ హేతువుచే (తే) నీకొరకు (ఇతరాః) ఎద్దానిని నీవు తెలిసికొనలేదో అట్టి (గిరః) వాణులను (సు, బ్రవాణి) చక్కగా ఉపదేశింతును దీనివల్ల నీ వీ వాణులను (ఆ, ఇహి) చక్కగా పొందుము (ఉ) మరియు (ఏభిః) ఈ (ఇన్దుభిః) జలము మున్నగు పదార్థములచే (వర్ధాసే) వృద్ధిని పొందుము. ॥౧౩॥

భావార్థము :-ఎట్టి శిక్షణద్వారా విద్యార్థులు విజ్ఞానమును వృద్ధి చేసికొనగలరో అట్టి శిక్షణనే విద్వాంసులు ఉపదేశించుట యోగ్యమై యున్నది.॥౧౩॥

13. O wise, learned person, come, here I sing verily other songs to thee, With these praises shalt thou grow strong!.

౧౪౭౩.ఋతవ ఇత్యస్య భారద్వాజ ఋషిః, సంవత్సరో దేవతా. భురిగ్బృహతీ ఛన్దః. నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము చెప్పబడెను.

౧౪౭౩ ఋతవస్తే యజ్ఞం వితన్వన్తు మాసా రక్షన్తు తే హవిః।
సంవత్సరస్తే యజ్ఞం దధాతు నః ప్రజాం చ పరి పాతు నః॥౧౪॥

ప.వి:-ఋతవః, తే, యజ్ఞమ్, వి, తన్వన్తు, మాసాః, రక్షన్తు, తే, హవిః, సంవత్సరః, తే, యజ్ఞమ్, దధాతు, నః, ప్రజామితి ప్ర+జామ్, చ, పరి, పాతు, నః.॥౧౪॥

పదార్థః :-(ఋతవః) వసన్తాద్యాః (తే) తవ (యజ్ఞమ్) సత్కారాదివ్యవహారమ్ (వి) (తన్వన్తు) విస్తృణన్తు (మాసాః) కార్తికాదయః (రక్షన్తు) (తే) తవ (హవిః) హోతవ్యం వస్తు (సంవత్సరః) (తే) తవ (యజ్ఞమ్) (దధాతు) (నః) అస్మాకమ్ (ప్రజామ్) (చ) (పరి) (పాతు)రక్షతు (నః) అస్మాకమ్.॥౧౪॥

అన్వయః :-హే విద్వంస్తే యజ్ఞమృతవో వితన్వన్తు తే హవిర్మాసా రక్షన్తు. తే యజ్ఞం నః సంవత్సరో దధాతు. నః ప్రజాం చ పరిపాతు.॥౧౪॥

భావార్థః :-విద్వద్భిర్మనుష్యైః సర్వాభిః సామగ్రీభిర్విద్యావర్ధకో వ్యవహారః సదా వర్ధనీయో న్యాయేన ప్రజాశ్చ పాలనీయాః.॥౧౪॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! (తే) నీయొక్క (యజ్ఞమ్) సత్కారము మున్నగు వ్యవహారములను (ఋతవః) వసంతము మున్నగు ఋతువులు (వి, తన్వన్తు) విస్తృతమగునుగాక! (తే) నీయొక్క (హవిః) హోమించదగిన వస్తువులను (మాసాః) కార్తీకము మున్నగు మాసములు (రక్షన్తు) రక్షించుగాక! (తే) నీ యొక్క (యజ్ఞమ్) యజ్ఞమును (నః) మాయొక్క (సంవత్సరః) సంవత్సరములు (దధాతు) పుష్టమొనర్చునుగాక! (చ, నః) మరియు మా (ప్రజామ్) ప్రజలను (పరి, పాతు) అన్ని వైపులనుండి నీవు రక్షించుము. ॥౧౪॥

భావార్థము :- విద్వాంసులగువారు సమస్త సామగ్రులతో విద్యావర్ధక వ్యవహారములను సదా చేయవలెను. వారు న్యాయయుక్తముగా ప్రజలను రక్షణ జేయుట యోగ్యమై యున్నది. ॥౧౪॥

14. O learned person, the seasons spread thy yajna, the months protect thy offering. May our year srengthen thy yajna. May thou keep our children safe in every way!.

౧౪౨౪.ఉపహ్వర ఇత్యస్య వత్స ఋషిః. విద్వాన్ దేవతా । విరాడ్ గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయ మీ మంత్రమందు చెప్పబడినది.

౧౪౨౪ ఉపహ్వరే గిరీణాం సఙ్గమే చ నదీనామ్ । ధియా విప్రో అజాయత ॥౧౫॥

ప.వి:- ఉపహ్వర ఇత్యు+పహ్వరే, గిరీణామ్, సఙ్గమ ఇతి సమ్+గమే, చ, నదీనామ్, ధియా, విప్రః, అజాయత.॥౧౫॥

పదార్థః :-(ఉపహ్వరే) నికటే (గిరీణామ్) శైలానామ్ (సఙ్గమే) మేలనే (చ) (నదీనామ్) (ధియా) ప్రజ్ఞయా కర్మణా వా (విప్రః) మేధావీ. విప్ర ఇతి మేధావినామ. నిఘం. 3.౧౫ (అజాయత)జాయతే.॥౧౫॥

అన్వయః:-యో మనుష్యో గిరీణాముపహ్వరే నదీనాం చ సఙ్గమే యోగేనేశ్వరం విచారేణ విద్యాం చోపాసీత. స ధియా విప్రో అజాయత. ॥౧౫॥

భావార్థః:-యే విద్వాంసః పర్వత్యైకాన్తే విచారయన్తి తే యోగిన ఇవ ప్రాజ్ఞా భవన్తి.॥౧౫॥

పదార్థము :- ఏ మనుష్యుడు (గిరీణామ్) పర్వతముల (ఉపహ్వరే) సమీపమున (చ) మరియు (నదీనామ్) నదుల (సంగమే) కూడలియందు యోగాభ్యాసముచే పరమేశ్వరుని మనస్సునందుంచుకొని విద్య నుపాసించునో వాడు (ధియా) ఉత్తమబుద్ధి లేక కర్మతో గూడినవాడై (విప్రః) విచారశీలుడు మరియు బుద్ధిశాలి (అజాయత) కాగలడు. ॥౧౫॥

భావార్థము :-ఏ విద్వాంసులు స్వాధ్యాయమొనర్చి ఏకాంతమున గూర్చుండి మనన మొనర్చెదరో వారు యోగులవలె ఉత్తమ బుద్ధిశాలురగుదురు.॥౧౫॥

15. In the solitude of mountains and confluence of streams a sage develops his spiritual force, contemplating of God through yoga.

౧౪౭౫. ఉచ్చేత్యస్య మహీయవ ఋషిః అగ్నిర్దేవతా, నిచృద్ గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౫ ఉచ్చా తే జాతమన్ధసో దివి సద్భూమ్యాదదే । ఉగ్రꣳశర్మ మహి శ్రవః॥౧౬॥

ప.వి:- ఉచ్చా, తే, జాతమ్, అన్ధసః, దివి, సత్, భూమి, ఆ, దదే, ఉగ్రమ్, శర్మ, మహి, శ్రవః.॥౧౬॥

పదార్థః :-(ఉచ్చా) ఉచ్చమ్ (తే) తవ (జాతమ్) నిష్పన్నమ్ (అన్ధసః) అన్నాత్ (దివి) ప్రకాశే (సత్) వర్తమానమ్ (భూమి) అత్ర సుపాం సులుగితి విభక్తేర్లుక్. (ఆ,దదే) గృహ్ణామి (ఉగ్రమ్) ఉత్కృష్టమ్ (శర్మ) గృహమ్ (మహి) మహత్ (శ్రవః) ప్రశంసనీయమ్.॥౧౬॥

అన్వయః:-హే విద్వన్నహం తే యదుచ్చాఽన్ధసో జాతం దివి సదుగ్రం మహి శ్రవః శర్మాదదే తద్ భూమీవ భవతు. ॥౧౬॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. విద్వద్భిర్మనుష్యైః సూర్యకిరణవాయుమన్న్యన్నాదియుక్తాని మహాన్త్యుచ్చాని గృహాణి రచయిత్వా తత్ర నివాసేన సుఖం భోక్తవ్యమ్ ॥౧౬॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! నేను (తే) మీయొక్క ఏ (ఉచ్చ) ఉన్నత (అన్నసః) అన్నముద్వారా (జాతమ్) ప్రసిద్ధమైన (దివి) ప్రకాశమున (సత్) ఉన్నట్టి (ఉగ్రమ్) ఉత్తమమగు (మహి) గొప్ప (శ్రవః) ప్రశంసనీయ (శర్మ) గృహమును (ఆ, దదే) ఉత్తమముగా గ్రహించుచున్నానో అది (భూమి) పృథివివలె దృఢముగ నుండుగాక!॥౧౬॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. విద్వాంసులైన వారు సూర్యుని ప్రకాశము మరియు వాయువులు చక్కగా ప్రవేశించుచుండు అన్నాదులతో సమృద్ధమగు గొప్పగృహములందు వసించి సుఖులై యుండవలెను.॥౧౬॥

16. O learned person, ! admire thy house, high in altitude, full of foodstuffs, well ventilated and airy, grand in sight and extremely commendable. May it be durable like the Earth!.

౧౪౭౬.స న ఇత్యస్య మహీయువ ఋషిః, ఇంద్రో దేవతాః, నిచృద్ గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౬ స న ఇన్ద్రాయ యజ్యవే వరుణాయ మరుద్భ్యః। వరివోవిత్పరి స్రవ॥౧౭॥

ప.వి:- సః, నః, ఇన్ద్రాయ, యజ్యవే, వరుణాయ, మరుద్భ్య ఇతి మరుత్+భ్యః వరివోవిదితి వరివః+ విత్, పరి, స్రవ.॥౧౭॥

పదార్థః :-(సః) (నః) అస్మాకమ్ (ఇన్ద్రాయ) పరమైశ్వర్యాయ (యజ్యవే) సంగతాయ (వరుణాయ) శ్రేష్ఠాయ (మరుద్భ్యః) మనుష్యేభ్యః (వరివోవిత్) పరిచరణవేత్తా (పరి) (స్రవ) ప్రాప్నుహి. ॥౧౭॥

అన్వయః :-హే విద్వన్త్స మరుద్భ్యో న ఇన్ద్రాయ యజ్యవే వరుణాయ వరివోవిత్ సంస్త్వం పరిస్రవ.॥౧౭॥

భావార్థః:-యేన విదుషా యావత్సామర్థ్యం ప్రాప్యేత తేన తావతా సర్వేషాం సుఖం వర్ధనీయమ్.॥౧౭॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! (సః) అతడే (మరుద్భ్యః) మనుష్యులకొరకు (నః) మా (ఇన్ద్రాయ) పరమైశ్వర్యముయొక్క (యజ్యవే) సాంగత్యమునకై (వరుణాయ) శ్రేష్ఠజనులకొరకు (వరివోవిత్) సేవాకర్మలను దెలిసికొనుచు నీవు (పరిస్రవ) సకల దిశలనుండి ప్రాప్తించుము. ॥౧౭॥

భావార్థము :- విద్వాంసులగు వారు ఎవరెంతెంత సామర్థ్యము నార్జించియున్నారో, వారు తమ సామర్థ్యమును సమస్త మానవుల సుఖమునకై వినియోగించి సర్వప్రజల సుఖమును వృద్ధిపరచదగును. ॥౧౭॥

17. O amiable scholar, fully knownig the duty of service, flow the juice of lerning for the king, respectable sacrificer and us mortals!.

౧౪౭౭. ఏనేత్యస్య మహీయువ ఋషిః, విద్వాన్ దేవతా, స్వరాడ్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

ఈశ్వరః కథముపాస్య ఇత్యాహ.

ఈశ్వరు నెటు లుపాసించవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౭ ఏనా విశ్వాన్యర్య ఆ ద్యుమ్నాని మానుషాణామ్ । సిషాసన్తో వనామహే ॥౧౮॥

ప.వి:- ఏనా, విశ్వాని, అర్యః, ఆ, ద్యుమ్నాని, మానుషాణామ్, సిషాసన్తః, సిసాసన్త+ ఇతి సిసా+సన్తః, వనామహే. ॥౧౮॥

పదార్థః :-(ఏనా) ఏనాని (విశ్వాని) సర్వాణి (అర్యః) ఈశ్వరః (ఆ) (ద్యుమ్నాని) ప్రదీప్తాని యశాంసి (మానుషాణామ్) మనుష్యాణామ్(సిషాసన్తః) సేవితుమిచ్ఛన్తః (వనామహే) యాచామహే. ॥౧౮॥

అన్వయః:-యోఽర్యో మానుషాణామేనా విశ్వాని ద్యుమ్నాని శాస్తి తం సిషాసన్తో వయం సుఖాన్యావనామహే. ॥౧౮॥

భావార్థః:-యేనేశ్వరేణ మనుష్యాణాం సుఖాయ ధనాని వేదా భోజ్యాదీని వస్తూని చోత్పాదితాని తస్యైవోపాసనా సర్వైర్మనుష్యైః సదా కర్తవ్యా. ॥౧౮॥

పదార్థము :-(అర్యః) పరమేశ్వరుడు (మానుషాణామ్) మానవులయొక్క (ఏనా) ఈ (విశ్వాని) సమస్త (ద్యుమ్నాని) శోభావంతమగు కీర్తుల నుపదేశించుచున్నాడో నాతని (సిషాసన్తః) సేవించునిచ్ఛతో మేము (ఆ, వనామహే) సుఖములను వాంఛించుచున్నాము. ॥౧౮॥

భావార్థము :- ఏ పరమేశ్వరుడు మానవుల సుఖమునకై వేదజ్ఞాము, ధనము, ఆహార పానయోగ్యములైన పదార్థముల నుత్పన్నమొనర్చి యున్నాడో సమస్తమానవులు సదా యాతననే యుపాసింపదగును. ॥౧౮॥

18. God gives instruction for all these graceful glories of men. Willing to serve God, we pray for pleasures.

౧౪౭౮.అనువీరైరిత్యస్య ముద్గల ఋషిః, విద్వాంసో దేవతాః, త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ.

మరల మానవు లేమి చేయవలయు నను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౭౮ అను వీరైరను పుష్యాస్మ గోభిరన్వశ్వైరను సర్వేణ పుష్టైః।

అను ద్విపదాను చతుష్పదా వయన్దేవా నో యజ్ఞమృతుథా నయన్తు ॥౧౯॥

ప.వి:- అను, వీరైః, అను, పుష్యాస్మ, గోభిః, అను,అశ్వైః, అను, సర్వేణ, పుష్టైః, అను, ద్విపదేతి ద్వి+పదా, అను, చతుష్పదా, చతుఃపదేతి చతుః+ పదా, వయమ్, దేవాః నః, యజ్ఞమ్, ఋతుథేత్యృతు+ థా, నయన్తు.॥౧౯॥

పదార్థః :-(అను) (వీరైః) ప్రశస్తబలైః (అను) (పుష్యాస్మ) పుష్టా భవేమ (గోభిః) ధేనుభిః (అను) (అశ్వైః) (అను) (సర్వేణ) పుష్టైః (అను) ద్విపదా) మనుష్యాదినా (అను) (చతుష్పదా) గవాదినా (వయమ్) (దేవాః) విద్వాంసః (నః) అస్మాకమ్ (యజ్ఞమ్) ధర్మ్యంవ్యవహారమ్ (ఋతుథా) ఋతుభిః (నయన్తు) ప్రాపయన్తు.॥౧౯॥

అన్వయః :-హే విద్వాంసో యథా వయం పుష్టైర్వీరైరను పుష్యాస్మ పుష్టైర్గోభిరనుపుష్యేమ పుష్టైరశ్వైరనుపుష్యేమ, సర్వేణానుపుష్యేమ, ద్విపదాఽనుపుష్యేమ, చతుష్పదానుపుష్యేమ, తథా దేవా నో యజ్ఞమృతుథా నయన్తు.॥౧౯॥

భావార్థః :-మనుష్యైర్వీరపురుషాన్ పశూంశ్చ సంపోష్యానుపోషణీయమ్, సదా ఋత్వనుకూలో వ్యవహారః కర్తవ్యశ్చ.॥౧౯॥

పదార్థము :- ఓ విద్వాంసులారా! ఎట్లు (వయమ్) మేము (పుష్టైః) పుష్టిగల (వీరైః) ప్రశంసనీయ బలశాలురగు వీరపురుషుల (అనుపుష్యాస్మ) పుష్టిద్వారా పుష్టివంతులమగుదుమో అట్టి పుష్టిచే (గోభిః) గోవులు (అను) పుష్టివంతమగుగాక! బలముగల (అశ్వైః) అశ్వములు మున్నగువాని పుష్టిచే (అను) పుష్టివంతమగుగాక! (సర్వేణ) అన్నివిధములుగ పుష్టిచే (అను) పుష్టివంతమగుగాక! (ద్విపదా) ద్విపాదులగు మనుష్యులు మున్నగు ప్రాణుల పుష్టిచే (అను) పుష్టివంతమగుగాక! (చతుష్పదా) చతుష్పాదులగు గోవులు మున్నగునవి (అను) పుష్టిచే పుష్టివంతమగునట్లే (దేవాః) విద్వాంసులు (నః) మాయొక్క (యజ్ఞమ్) ధర్మయుక్త వ్యవహారములను (ఋతుథా) ఋతువులద్వారా (నయన్తు) పొందుదురుగాక!॥౧౯॥

భావార్థము :-మానవులు వీరపురుషులను, పశువులను చక్కగా పుష్టివంతమొనర్చినపిదప తాము పుష్టివంతులు గావలయును. మరియు ఎల్లప్పుడును వసంతము మున్నగు ఋతువుల కనుకూలముగ వ్యవహరించ వలయును.॥౧౯॥

19. May we be prosperous with strong, brave sons, strong kine, strong horses, the strength of all, strong quadrupeds and strong men about us. May the learned guide our sacrifice (yajna) season - wise.

౧౪౭౯.అగ్న ఇత్యస్య మేధాతిథిర్ఋషిః, విద్వాన్ దేవతా, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

కథమపత్యాని ప్రశస్తాని స్యురిత్యాహ. సంతాన మెటుల ఉత్తమము కాగలదు?

౧౪౭౯ అగ్నే పత్నీరిహా వహ దేవానాముశతీరుప। త్వష్టారꣳ సోమపీతయే ॥౨౦॥

ప.వి:- అగ్నే, పత్నీః, ఇహ, ఆ, వహ, దేవానామ్ ఉశతీః, ఉప, త్వష్టారమ్, సోమపీతయ ఇతి సోమ+పీతయే.॥౨౦॥

పదార్థః:-(అగ్నే) అధ్యాపకాఽధ్యాపికే వా (పత్నీః) (ఇహ) (ఆ) (వహ) ప్రాపయ (దేవానామ్) విదుషామ్ (ఉశతీః) కామయమానాః (ఉప) (త్వష్టారమ్) దేదీప్యమానమ్ (సోమపీతయే) సోమస్య పానాయ. ॥౨౦॥

అన్వయః:-హే అగ్నే త్వమిహ స్వసదృశాన్ పతీరుశతీర్దేవానాం పత్నీః సోమపీతయే త్వష్టారముపా వహ.॥౨౦॥

భావార్థః:-యది మనుష్యాః కన్యాః సుశిక్ష్య విదుషీః కృత్వా స్వయంవృతాన్ హృద్యాన్ పతీన్ ప్రాపయ్య ప్రేమ్ణా సన్తానానుత్పాదయేయుస్తర్హి తాన్యపత్యాన్యతీవ ప్రశంసితాని భవన్తి.॥౨౦॥

పదార్థము :-(అగ్నే) అధ్యాపక లేక అధ్యాపికా! నీవు (ఇహ) ఈ గృహస్థాశ్రమమున స్వంతగుణములవంటి గుణశీలురగు పతుల లేక (ఉశతీః) ఆకాంక్షాయుక్తులగు (దేవానామ్) విద్వాంసుల (పత్నీః) మహిళలను (సోమపీతయే) ఉత్తమ ఓషధీరసముల పానమొనర్చుటకై (త్వష్టారమ్) తేజోవంతుని (ఉప, ఆ, వహ) చక్కగా సమీపమున పొందెదరుగాక!॥౨౦॥

భావార్థము :-ఏ మనుష్యులు కన్యలకు ఉత్తమ శిక్షణనిచ్చి, విదుషీమణులనుగా జేసి, స్వయంవర విధిగా ప్రియపత్నులనుగా నొనర్చుకొని ప్రీతియుక్తముగ శ్రేష్ఠసంతానము నుత్పన్నమొనర్చెదరో అట్టి సంతానములు అత్యంత ప్రశంసనీయమగును.॥౨౦॥

20. O teachress bring thou near thee in this domestic life, for drinking the juice of medicines, husbands full of attributes like thee, and consorts of the learned; and may thy husband invite near him the lustrous scholars!.

౧౪౮౦. అభీత్యస్య మేధాతిథిర్ఋషిః, విద్వాన్ దేవతాః, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

కే విద్వాంసో భవేయురిత్యాహ. ఎవరు విద్వాంసు లగుదు రను విషయ మీ మంత్రమందు చెప్పడెను.

౧౪౮౦ అభి యజ్ఞం గృణీహి నో గ్నావో నేష్టః పిబ ఋతునా।
త్వꣳహి రత్నధా౨ అసి॥౨౧॥

ప.వి:- అభి, యజ్ఞమ్, గృణీహి, నః, గ్నావః, నేష్టరితి, నేష్టః, పిబ, ఋతునా, త్వమ్, హి, రత్నధా ఇతి రత్న+ధాః, అసి.॥౨౧॥

పదార్థః:- (అభి) ఆభిముఖ్యే (యజ్ఞమ్) ప్రశస్తవ్యవహారమ్ (గృణీహి) స్తుహి (నః) అస్మాకమ్ (గ్నావః) ప్రశస్తవాగ్మిన్. గ్నేతి వాఙ్ నా...నిఘం ౧. ౧౧. (నేష్టః) నేతః (పిబ) (ఋతునా) వసన్తాద్యేన సహ (త్వమ్) (హి) (రత్నధాః) రమణీయవస్తుధర్తా (అసి).॥౨౧॥

అన్వయః:-హే గ్నావో నేష్టస్త్వమృతునా సహ నో యజ్ఞమభి గృణీహి, యతస్త్వం హి రత్నధా అసి తస్మాత్ప్రదోషధిరసాన్ పిబ. ॥౨౧॥

భావార్థః:-యే సుశిక్షితాయా వాచః సఙ్గతం వ్యవహారం జ్ఞాతుమిచ్ఛేయుస్తే విద్వాంసో భవేయుః.॥౨౧॥

పదార్థము :-(గ్నావః) ప్రశస్త వాణి గల (నేష్టః) నాయకా! నీవు (ఋతునా) వసంతము మున్నగు ఋతువులతో గూడ (నః) మాయొక్క (యజ్ఞమ్) ఉత్తమవ్యవహారములను (అభి, గృణీహి) ఎదుటనే స్తుతించుము. ఏలన (త్వం, హి) నీవే (రత్నదాః) ప్రసన్నతకు హేతువైన వస్తువుల ధారణమొనర్చు కర్తవై (అసి) ఉన్నావు. కావున ఉత్తమ ఓషధీరసములను (పిబ) పానమొనర్పుము.॥౨౧॥

భావార్థము :- ఉత్తమ శిక్షణలను పొంది వేదానుకూల వ్యవహారముల నెరుగు నిచ్ఛగల వారు మాత్రమే శ్రేష్ఠ విద్వాంసులగుదురు. ॥౨౧॥

21. O eloquent leader, make our fair dealings worthy of praise. Thou art the giver of wealth. Drink the juice of medicines!.

౧౪౮౧. ద్రవిణోదా ఇత్యస్య మేధాతిథిర్ఋషిః, సోమో దేవతా, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః.

పునర్విద్వద్భిర్మనుష్యైః కిం కార్యమిత్యాహ.

విద్వాంసులైన మనుష్యు లేమిచేయవలయునను విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౮౧ ద్రవిణోదాః పిపీషతి జుహోత ప్ర చ తిష్ఠత। నేష్ట్రాదృతుభిరిష్యత॥౨౨॥

ప.వి:- ద్రవిణోదా ఇతి ద్రవిణః+దాః పిపీషతి, జుహోత, ప్ర, చ, తిష్ఠత, నేష్ట్రాత్, ఋతుభిరిత్యృతు +భిః ఇష్యత.॥౨౨॥

పదార్థః:-(ద్రవిణోదాః) యో ద్రవిణో ధనం యశో వా దదాతి సః (పిపీషతి) పాతుమిచ్ఛతి (జుహోత) (ప్ర,చ) (తిష్ఠత) ప్రతిష్ఠాం లభధ్వమ్ (నేష్ట్రాత్) వినయాత్ (ఋతుభిః) వసన్తాదిభిః సహ (ఇష్యత) ప్రాప్నుత.॥౨౨॥

అన్వయః:-హే మనుష్యా యథా ద్రవిణోదా ఋతుభిః సహ నేష్ట్రాద్రసం పిపీషతి తథా యూయం రసమిష్యత జుహోత ప్రతిష్ఠత చ. ॥౨౨॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే విద్వాంసో మనుష్యా యథా సద్వైద్యాః పథ్యేనోత్తమవిద్యయా స్వయమరోగాః సన్తోఽన్యాన్ రోగాత్ పృథక్కృత్య ప్రశంసాం లభన్తే తథైవ యుష్మాభిరప్యాచరణీయమ్.॥౨౨॥

పదార్థము :- ఓ మానవులారా! ఎట్లు (ద్రవిణోదాః) ధనము లేక యశస్సు నిచ్చువాడు (ఋతుభిః) వసంతాది ఋతువులతో గూడ (నేష్ట్రాత్) వినయముగా రసమును (పిపీషతి) త్రాగదలచునో, అట్లే మీరును రసమును (ఇష్యత) పొందుడు (జుహోత) గ్రహణమొనర్చుడు లేక హవనమొనర్చుడు (చ) మరియు (ప్ర తిష్ఠత) ప్రతిష్ఠను పొందుడు.॥౨౨॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ విద్వాంసుడా! ఉత్తమ వైద్యుడు చక్కని పథ్యభోజనము మరియు ఉత్తమవిద్యలచే స్వయముగా రోగరహితుడై ఇతరుల రోగములను దొలగించి ప్రశంసలను పొందునో అట్లు మీరును ఆలోచనా పుర్వకముగ ఆచరించి, ఇతరుల నాచరిప జేయవలెను. ॥౨౨॥

22. O men, just as the giver of wealth and fame, according to seasons, humbly desires to drink the juice, so should ye procure this juice, perform havan, and attain to glory!.

౧౪౮౨.తవాయమిత్యస్య మేధాతిథిర్ఋషిః, విద్వాన్ దేవతా. భురిక్పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౮౨ తవాయꣳ సోమస్త్వమేహ్యర్వాఙ్శశ్వత్తమꣳసుమనా అస్య పాహి।

అస్మిన్యజ్ఞే బర్హిష్యానిషద్యా దధిష్వేమం జఠరఽఇన్దుమిన్ద్ర ॥౨౩॥

ప.వి:- తవ, అయమ్, సోమః, త్వమ్, ఆ, ఇహి, అర్వాఙ్ శశ్వత్తమమితి శశ్వత్+తమమ్, సుమనా ఇతి సు+మనాః, అస్య, పాహి, అస్మిన్, యజ్ఞే, బర్హిషి, ఆ, నిషద్య, నిసద్యేతి ని+సద్య, దధిష్వ, ఇమమ్, జఠరే, ఇన్దుమ్, ఇన్ద్ర.॥౨౩॥

పదార్థః :-(తవ) (అయమ్) (సోమః) ఐశ్వర్యయోగః (త్వమ్) (ఆ, ఇహి) సమన్తాత్ప్రాప్నుహి (అర్వాఙ్) ఆభిముఖ్యం ప్రాప్తః (శశ్వత్తమమ్) అతిశయేన శశ్వదనాదిభూతమ్ (సుమనాః) ధర్మకార్యే ప్రసన్నమనాః (అస్య) (పాహి) (అస్మిన్) (యజ్ఞే) సంగన్తవ్యే (బర్హిషి) ఉత్తమే సాధుని(ఆ) (నిషద్య) నితరాం స్థిత్వా. అత్ర సంహితాయామితి దీర్ఘః. (దధిష్వ) ధర (ఇమమ్) (జఠరే) ఉదరాగ్నౌ (ఇన్దుమ్) రోగహరౌషధిరసమ్ (ఇన్ద్ర) పరమైశ్వర్యమిచ్ఛో.॥౨౩॥

అన్వయః :-హే ఇన్ద్ర విద్వన్యస్తవాయం సోమోఽస్తి, తం త్వమేహి సుమనా అర్వాఙ్ సన్నస్య శశ్వత్తమం పాహి. అస్మిన్ బర్హిషి యజ్ఞే నిషద్య జఠర ఇమమిందుం చాదధిష్వ.॥౨౩॥

భావార్థః :-విద్వాంసః సర్వైః సహాభిముఖ్యం ప్రాప్య ప్రసన్నమనసః సన్తః సనాతనం ధర్మం విజ్ఞానఞ్చోపదిశేయుః పథ్యమన్నాది సేవేరన్ సదైవ పురుషార్థే ప్రయతేరꣳశ్చ.॥౨౩॥

పదార్థము :-(ఇన్ద్ర) పరమైశ్వర్యముల నాకాంక్షించు విద్వాంసుడా! ఏ (తవ) నీయొక్క (అయమ్) ఏ (సోమః) ఐశ్వర్యయోగముగలదో దానిని (త్వమ్) నీవు (ఆ, ఇహి) చక్కగా ప్రాప్తించుకొనుము (సుమనాః) ధర్మకార్యములందు ప్రసన్నచిత్తము (అర్వాఙ్) ఎదుటనే ప్రాప్తించిన (అస్య) ఈ నీ యాత్మ యొక్క (శశ్వత్తమమ్) అధికతరమగు అనాదిధర్మమును (పాహి) కాపాడుము (అస్మిన్) ఇట్టి (బర్హిషి) ఉత్తమ (యజ్ఞే) పొందదగిన వ్యవహారములందు (నిషద్య) నిరంతరము స్థిరముగనుండి (జఠరే) జఠరాగ్నియందు (ఇమమ్) ఈ ప్రత్యక్ష (ఇన్దుమ్) రోగనాశక ఓషధులరసమును (ఆ, దధిష్వ) ఉత్తమరీతిలో ధారణమొనర్చుము.॥౨౩॥

భావార్థము :- విద్వాంసులగువారు సర్వజనుల ఎదుటకు చేరి ప్రసన్నచిత్తము గలవారై సనాతనధర్మము మరియు విజ్ఞానము నుపదేశించవలెను. పథ్యాన్నముల భుజించుచు సదా పురుషార్థములందు నిరతులై యుండవలయును. ౹౨౩౹

23. O learned person desirous of supremacy, secure well thy contact with powe.r In the performance of religious deeds, with a tranquil mind, protect this eternal soul of thine. Sitting steadfastly in this yajna, take into thy belly this efficacious medicinal juice!

౧౪౮౩. అమేవేత్యస్య గృత్సమద ఋషిః, విద్వాన్ దేవతా, జగతీ ఛందః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయ మీ మంత్రమందు చెప్పబడెను.

౧౪౮౩ అమేవ నః సుహవా ఆ హి గన్తన ని బర్హిషి సదతనా రణిష్టన ।

అథా మదస్వ జుజుషాణో అన్ధసస్త్వష్ట ర్దేవేభిర్జనిభిః సుమద్గణః ౹౨౪౹

ప.వి:- అమేవేత్యమా+ఇవ, నః, సుహవా+ ఇతి సు+హవాః, ఆ, హి, గన్తన, ని, బర్హిషి, సదతన, రణిష్టన, అథ, మదస్వ, జుజుషాణః, అన్ధసః, త్వష్టః, దేవేభిః, జనిభిరితి జని+భిః, సుమద్గణ ఇతి సుమత్+గణః. ౹౨౪౹

పదార్థః:-(అమేవ) ఉత్తమం గృహమివ (నః) అస్మాన్ (సుహవాః) శోభనాహ్వానాః (ఆ) (హి) కిల (గన్తన) గచ్ఛత (ని) నితరామ్ (బర్హిషి) ఉత్తమే వ్యవహారే (సదతన) సీదత (రణిష్టన) వదత (అథ) అనంతరమ్. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (మదస్వ) ఆనన్ద (జుజుషాణః) ప్రసన్నః సేవమానః (అన్ధసః) అన్నాదేర్మధ్యే (త్వష్టః) దేదీప్యమానః (దేవేభిః) దివ్యగుణైః (జనిభిః) జన్మభిః (సుమద్గణః) సుహర్షగణః. ౹౨౪౹

౧౬౦౯. ఆ న ఇత్యస్య జమదగ్నిర్ఋషిః, వాగ్దేవతా, భురిక్ పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౦౯ ఆ నో యజ్ఞం భారతీ తూయమేత్విడా మనుష్వదిహ చేతయన్తీ।
తిస్రో దేవీర్బర్హిరేదఀ స్యోనఀ సరస్వతీ స్వపసః సదన్తు ॥33॥

ప.వి:- ఆ,నః, యజ్ఞమ్, భారతీ, తూయమ్, ఏతు, ఇడా, మనుష్వత్, ఇహ, చేతయన్తీ, తిస్రః, దేవీః, బర్హిః, ఆ, ఇదమ్, స్యోనమ్, సరస్వతీ, స్వపస+ ఇతి సు+అపసః, సదన్తు.॥33॥

పదార్థః :-(ఆ) సమన్తాత్ (నః) అస్మభ్యమ్ (యజ్ఞమ్) శిల్పవిద్యాప్రకాశమయమ్ (భారతీ) ఏతద్విద్యా ధారికా క్రియా (తూయమ్) వర్ధకమ్ (ఏతు) ప్రాప్నోతు (ఇడా) సుశిక్షితా మధురా వాక్ (మనుష్వత్) మానవవత్ (ఇహ) అస్మిన్ శిల్పవిద్యా గ్రహణవ్యవహారే (చేతయన్తీ) ప్రజ్ఞాపయన్తీ (తిస్రః) (దేవీః) దేదీప్యమానాః (బర్హిః) ప్రవృద్ధమ్ (ఆ) (ఇదమ్) (స్యోనమ్) సుఖకారకమ్ (సరస్వతీ) విజ్ఞానవతీ ప్రజ్ఞా (స్వపసః) సుష్ఠ్వపాంసి కర్మాణి యేషాన్తాన్ (సదన్తు) ప్రాపయన్తు.॥33॥

అన్వయః :-హే మనుష్యా! యా భారతీ ఇడా సరస్వతీహ నస్తూయం యజ్ఞం మనుష్వచ్చేతయన్త్యస్మానైతు. ఇమాస్తిస్రో దేవీరిదం బర్హిః స్యోనం స్వపసోఽస్మా నా సదన్తు. ॥33॥

భావార్థః :-అత్ర శిల్పవ్యవహారే సుష్ఠూపదేశక్రియావిధిజ్ఞాపనం విద్యాధారణం చేష్యతే యదీమాః తిస్రోఽతీర్మనుష్యా గృహ్ణీయుస్తర్హి మహత్సుఖమశ్నువీరన్.॥33॥

పదార్థము :- ఓ మానవులారా! (భారతీ) శిల్పవిద్యను ధరించు క్రియను (ఇడా) చక్కని శిక్షిత మధురవాణి (సరస్వతీ) విజ్ఞానవంతమగు బుద్ధిని (ఇహ) ఈ శిల్పవిద్యయొక్క గ్రహణరూప వ్యవహారమునందు (నః) మమ్ము (తూయమ్) వృద్ధివంతమైన (యజ్ఞమ్) శిల్పవిద్యా ప్రకాశరూప యజ్ఞమును (మనుష్వత్) మనుష్యునివలె (చేతయన్తీ) బోధపరచునదై మాకు (ఆ,ఏతు) అన్నివైపులనుండి లభించుగాక! ఈ పూర్వోక్తమగు (తిస్రః) మూడు (దేవీః) ప్రకాశవంతమగు (ఇదమ్) ఇట్టి (బర్హిః) గొప్పదగు (స్యోనమ్) సుఖకారక కార్యమును (స్వపసః) శ్రేష్ఠకర్మవంతులమగు మాకు (ఆ,సదన్తు) చక్కగా ప్రాప్తింపజేయుడు.॥33॥

భావార్థము :-ఈ శిల్పవ్యవహారమున చక్కని ఉపదేశము క్రియావిధిని బోధించుట మరియు విద్యాధారణము అభీష్టమై యున్నది. ఒక వేళ ఈ మూడు విధులను మనుష్యులు గ్రహించినచో గొప్పసుఖముల ననుభవించగలరు.॥33॥

33. May Bharati, Ida, Saraswati in this mechanical work, come unto us from all sides, speedily expounding the secrets of mechanical science, like a thoughtful person. May these three intellectual forces, guide us, the performers of nice enterprises, in this mighty project, the source of comfort.

౧౬౧౦. య ఇమ ఇత్యస్య జమదగ్నిర్ఋషిః, విద్వాన్ దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౦ యఽఇమే ద్యావాపృథివీ జనిత్రీ రూపైరపిꣳశద్భువనాని విశ్వా ।

తమద్య హోతరిషితో యజీయాన్దేవం త్వష్టారమిహ యక్షి విద్వాన్ ॥౩౪॥

ప.వి:- యః, ఇమే ఇతీమే, ద్యావాపృథివీఽ ఇతి ద్యావాపృథివీ, జనిత్రీఽ ఇతి జనిత్రీ, రూపైః, అపిꣳశత్, భువనాని, విశ్వా, తమ్, అద్య, హోతః, ఇషితః, యజీయాన్, దేవమ్, త్వష్టారమ్, ఇహ, యక్షి, విద్వాన్. ॥౩౪॥

పదార్థః :-(యః) విద్వాన్ (ఇమే) ప్రత్యక్షే (ద్యావాపృథివీ) విద్యుద్భూమి (జనిత్రీ) అనేక కార్యోత్పాదికే (రూపైః) విచిత్రాభిరాకృతిభిః (అపింశత్) అవయువయతి (భువనాని) లోకాన్ (విశ్వా) విశ్వాని సర్వాన్ (తమ్) (అద్య) ఇదానీమ్ (హోతః) ఆదాతః (ఇషితః) ప్రేరితః (యజీయాన్) అతిశయేన యష్టా సఙ్గన్తా (దేవమ్) (త్వష్టారమ్) వియోగ సంయోగాదికర్తారమ్ (ఇహ) అస్మిన్ వ్యవహారే (యక్షి) సఙ్గచ్ఛసే (విద్వాన్) సర్వతో విద్యాప్తః. ॥౩౪॥

అన్వయః :-హే హోతర్యో యజీయానిషితో విద్వాన్యథేశ్వర ఇహ రూపైరిమే జనిత్రీద్యావాపృథివీ విశ్వా భువనాన్యపింశత్ తథా తం త్వష్టారం దేవమద్య త్వం యక్షి తస్మాత్సత్కర్తవ్యోఽసి. ॥౩౪॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. మనుష్యైర్యస్యాం సృష్టౌ పరమాత్మనో రచనావిశేషాన్ విజ్ఞాయ తథైవ శిల్పవిద్యా సంప్రయోజ్యా. ॥౩౪॥

పదార్థము :-(హోతః) గ్రహణమొనర్చు మానవా! (యః) నీవు (యజీయాన్) అతిగా సత్సంగ మొనర్చువాడవు (ఇషితః) ప్రేరణమొనర్చబడిన (విద్వాన్) అన్నిదిశలనుండి విద్యలను గ్రహించు విద్వాంసునివలె పరమేశ్వరుడు (ఇహ) ఈ వ్యవహారమునందు (రూపైః) చిత్రవిచిత్ర ఆకారములతో (ఇమే) ఈ (జనిత్రీ)

అనేక కార్యముల నుత్పన్నమొనర్చు (ద్యావాపృథివీ) విద్యుత్తు మరియు పృథివి మున్నగు (విశ్వా) సమస్త (భువనాని) లోకములకు (అపింశత్) అవయువరూపమునిచ్చునో, అట్లే (తమ్) అట్టి (త్వష్టారమ్) సంయోగవియోగముల, అనగా ఉత్పత్తి, ప్రలయము నొనర్చు (దేవమ్) పరమేశ్వరుని (అద్య) నేడు నీవు (యక్షి) సంగతమొనర్చు చున్నావు. కావున నీవు సత్కారార్హుడవై యున్నావు.॥౩౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచక లుప్తోపమాలంకారము గలదు. మానవులీ సృష్టియందు పరమాత్ముని రచనా విశేషములను చక్కగా దెలిసికొని అదేవిధముగ శిల్పవిద్యను ప్రయోగించదగును.॥౩౪॥

34.O seeker after knowledge, extremely fond of companionship, urged, receiving education from every where, thou deservest homage, as thou always rememberest that God, Who, in this world, creates different spheres, these Earth and Sun, the progenitors of various actions and brings about the creation and dissolution of the universe!.

౧౬౧౧.ఉపావసృజేత్యస్య జమదగ్నిర్ఋషిః, అగ్నిర్దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

ప్రత్యృతు హోతవ్యమిత్యాహ.

ప్రతి ఋతువునందు హోమము చేయవలయునను విషయము.

౧౬౧౧ ఉపావసృజ త్మన్యా సమఞ్జన్దేవానాం పాథఽఋతుథా హవీꣳషి।

వనస్పతిః శమితా దేవోఽఅగ్నిః స్వదన్తు హవ్యం మధునా ఘృతేన ॥౩౫॥

ప.వి:- ఉపావసృజేత్యుప+అవసృజ, త్మన్యా, సమఞ్జన్నితి సమ్+అఞ్జన్, దేవానామ్, పాథః, ఋతుథేత్యృతు+థా, హవీꣳషి, వనస్పతిః, శమితా, దేవః, అగ్నిః, స్వదన్తు, హవ్యమ్, మధునా, ఘృతేన.॥౩౫॥

పదార్థః :-(ఉపావసృజ) యథావద్దేహిః (త్మన్యా) ఆత్మనా (సమఞ్జన్) సమ్యక్ మిశ్రీకుర్వన్ (దేవానామ్) విదుషాం (పాథః) భోగ్యమన్నాదికమ్ (ఋతుథా) ఋతౌ (హవీంషి) ఆదాతవ్యాని (వనస్పతిః) కిరణానాం స్వామీ (శమితా) శాన్తికరః (దేవః) దివ్యగుణోపేతః (అగ్నిః) పావకః (స్వదన్తు) ప్రాప్నువన్తు (హవ్యమ్) అత్తవ్యమ్ (మధునా) మధురాదిరసేన (ఘృతేన) ఘృతాదినా.॥౩౫॥

అన్వయః :-హే విద్వంస్త్వం దేవానాం పాథో మధునా ఘృతేన సమఞ్జన్ త్మన్యా హవీంషి ఋతుథోపావసృజ తేన త్వయా దత్తం హవ్యం వనస్పతిః సమితాదేవోఽగ్నిశ్చ స్వదన్తు.॥౩౫॥

భావార్థః :- మనుష్యైః శుద్ధానాం పదార్థానామృతావృతౌ హోమః కర్తవ్యో యేన తద్ధుతం ద్రవ్యం సూక్ష్మం భూత్వా క్రమేణాగ్నిసూర్యమేఘాన్ ప్రాప్య వృష్టిద్వారా సర్వోపకారి స్యాత్.॥35॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! నీవు (దేవానామ్) విద్వాంసులు (పాథః) భుజించదగిన అన్నాదులను (మధునా) మృదుమధురాది రసయుక్తమగు (ఘృతేన) నేయి మున్నగు వానితో (సమఞ్జన్) చక్కగా కలుపుచు (త్మన్యా) నీ యాత్మచే (హవీంషి) స్వీకరించ, భుజించదగిన పదార్థములను(ఋతుథా) ప్రతిఋతువునందును (ఉపావసృజ) యథావతుగ నీయుము అనగా హోమమొనర్చుము. నీవు సమర్పించినట్టి (హవ్యమ్) భుజించదగిన పదార్థములను (వనస్పతిః) కిరణముల స్వామియగు సూర్యుడు (శమితా) శాంతికర్త (దేవః) ఉత్తమ గుణవంతములగు మేఘములు మరియు (అగ్నిః) అగ్ని (స్వదన్తు) పొందునుగాక, అనగా హవనమొనర్చిన పదార్థములు ఆతనిని చేరుగాక!॥35॥

భావార్థము :- మానవులు విశుద్ధపదార్థములను ప్రతిఋతువునందును హోమమొనర్చవలయును. అందువలన హవ్యద్రవ్యములు సూక్ష్మరూపమున క్రమముగ అగ్ని, సూర్యుడు, మేఘములను పొంది వర్షముద్వారా ఎల్లరకుపకారకము లగును. ॥35॥

35. O learned person, put into fire, at different seasons with devotion, in the form of oblations, eatables mixed with honey and butter, fit to be taken by the learned. May the Sun, cloud and fire receive thy oblations!.

౧౬౧౨.సద్య ఇత్యస్య జమదగ్నిర్ఋషిః, అగ్నిర్దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

కీదృగ్జనః సర్వానానన్దయతీత్యాహ.

మానవుడెట్లు సమస్తమున కానందము కలుగజేయుచున్నాడను విషయము.

౧౬౧౨ సద్యో జాతో వ్యమిమీత యజ్ఞమగ్నిర్దేవానామభవత్పురోగాః।

అస్య హోతుః ప్రదిశ్యృతస్య వాచి స్వాహాకృతꣳహవిరదన్తు దేవాః॥36॥

ప.వి:- సద్యః, జాతః, వి, అమిమీత, యజ్ఞమ్, అగ్నిః, దేవానామ్, అభవత్, పురోగా ఇతి పురః+గాః, అస్య, హోతుః, ప్రదిశీతి ప్ర+దిశి, ఋతస్య, వాచి, స్వాహాకృతమితి స్వాహా+కృతమ్, హవిః, అదంతు,దేవాః.॥36॥

పదార్థః :- (సద్యః) శీఘ్రమ్ (జాతః) ప్రకటీభూతః సన్ (వి) విశేషేణ (అమిమీత) మిమీతే (యజ్ఞమ్) అనేకవిధవ్యవహారమ్ (అగ్నిః) విద్యాప్రకాశితో విద్వాన్ (దేవానామ్) విదుషామ్ (అభవత్) భవతి (పురోగాః) అగ్రగామీ (అస్య) (హోతుః) అదాతుః (ప్రదిశి) ప్రదిశన్తి యయా తస్యామ్ (ఋతస్య) సత్యస్య (వాచి)వాణ్యామ్ (స్వాహాకృతమ్) సత్యేన నిష్పాదితం కృతహోమం వా (హవిః)అత్తవ్యమన్నాదికమ్ (అదన్తు) భుఞ్జతామ్ (దేవాః) విద్వాంసః. ॥36॥

అన్వయః :- హే మనుష్యాః! యస్సద్యో జాతోఽగ్నిర్హోతుర్ఋతస్య ప్రదిశి వాచి యజ్ఞం వ్యమిమీత దేవానాం పురోగా అభవదస్య స్వాహాకృతం హవిర్దేవా అదన్తు తం సర్వోపరి విరాజమానం మన్యధ్వమ్.॥36॥

భావార్థః :- అత్ర వాచక లుప్తోపమాలంకారః. యథా సూర్యః సర్వేషాం ప్రకాశకానాం మధ్యే ప్రకాశకోఽస్తి తథా యో విద్వత్సు విద్వాన్సర్వోపకారీ జనో భవతి స ఏవ సర్వేషామానన్దస్య భోజయితా భవతి.॥36॥

పదార్థము :- ఓ మానవులారా! (సద్యః) శీఘ్రముగ (జాతః) ప్రఖ్యాతముగు (అగ్నిః) విద్యచే ప్రకాశించు విద్వాంసుడు (హోతుః) గ్రహణమొనర్చువాని (ఋతస్య) సత్యముయొక్క (ప్రదిశి) నిర్దేశించునాని (వాచి) వాణియందు (యజ్ఞమ్) అనేక విధములగు వ్యవహారములను (వి,అమిమీతి) విశేషముగ నిర్మాణమొనర్చును. మరియు (దేవానామ్) విద్వాంసులందు (పురోగాః) అగ్రగామి (అభవత్) అగును (అస్య) దీని (స్వాహాకృతమ్) సత్యవ్యవహారము సాధించిన లేక హోమమొనర్చిన పిదప మిగిలియున్న (హవిః) భుజించదగిన అన్నాదులను (దేవాః) ఏ విద్వాంసులు (అదన్తు)భుజించెదరో, వారిని సర్వోన్నతుడై యున్న విద్వాంసునిగా నెంచుము. ॥36॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా సూర్యుడు సమస్త ప్రకాశక పదార్థములమధ్య ప్రకాశమానుడై యున్నాడో, అదేవిధముగ ఏ విద్వాంసుడు అందరికీ ఉపకారవంతుడగు చున్నాడో, ఆతడే ఎల్లరకును ఆనందము ననుభవింపజేయువా డగుచున్నాడు.॥36॥

36. The enlightened person, who speedily attains to fame, and manages different transactions, with truth-imbued of words of a learned fellow, and precedes scholars, and the remnants of whose properly performed homa are eaten by the learned, deserves all round veneration.

౧౬౧౩.కేతుమిత్యస్య మధుఛన్దా ఋషిః, విద్వాంసో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః

ఆప్తాః కీదృశా ఇత్యాహ. ఆప్తు లెటులుందురను విషయము.

౧౬౧౩ కేతుం కృణ్వన్నకేతవే పేశో మర్యా అపేశసే।
సముషద్భిరజాయథాః॥౩౭॥

ప.వి:- కేతుమ్, కృణ్వన్, అకేతవే, పేశః, మర్యాః, అపేశసే, సమ్, ఉషద్భిరిత్యుషత్ + భిః, అజాయథాః.॥౩౭॥

పదార్థః :-(కేతుమ్) ప్రజ్ఞామ్. కేతురితి ప్రజ్ఞా నా...నిఘం. ౩.౯. (కృణ్వన్) కుర్వన్ (అకేతవే) అవిద్యమాన ప్రజ్ఞాయ జనాయ (పేశః) హిరణ్యమ్ పేశ ఇతి హిరణ్యనా...నిఘం.౧.౨. (మర్యాః) మనుష్యాః (అపేశసే) అవిద్యమానం పేశః సువర్ణం యస్య తస్మై నరాయ (సమ్) సమ్యక్ (ఉషద్భిః) య ఉషన్తి హవి ర్దహన్తి తైర్యజమానైః (అజాయథాః). ॥౩౭॥

అన్వయః :-హే విద్వన్! యథా మర్యా అపేశసే పేశో ఽ కేతవే కేతుం కుర్వన్తి తైరుషద్భిః సహ ప్రజ్ఞాం శ్రియం చ కృణ్వన్ సద్భిస్త్వం సమజాయథాః.॥౩౭॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. త ఏవ ఆప్తా యే స్వాత్మవదన్యేషామపి సుఖమిచ్ఛన్తి తేషామేవ సంగేన విద్యాప్రాప్తి రవిద్యాహానిః శ్రియో లాభో దరిద్రతాయా వినాశశ్చ భవతి.॥౩౭॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! ఎట్లు (మర్యాః) మానవులు (అపేశసే) సువర్ణములేనివారికి (పేశః) సువర్ణమును మరియు (అకేతవే) బుద్ధిలేనివారికి (కేతుమ్) బుద్ధిని గలిగించెదరో, అట్టి (ఉషద్భిః) హోమమొనర్చు యజమానులకు నీవు కూడ బుద్ధి మరియు ధనమును (కృణ్వన్) కలిగించుచు (సమ్, అజాయతాః) చక్కగా ప్రసిద్ధిని పొందుము.॥౩౭॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. తన ఆత్మవలె ఇతరుల సుఖమును గోరువారే ఆప్తులు. అట్టివారి సాంగత్యముచేతనే విద్యాప్రాప్తి మరియు అవిద్యను దూరపరచుట, ధనలాభము, దరిద్రనాశమును గలుగ గలదని దలపవలయును. ॥౩౭॥

37. O men, making the illiterate, literate, the poor, rich, shine, with the beams of knowledge.

౧౬౧౪. జీమూతస్యేవేత్యస్య భారద్వాజ ఋషిః, విద్వాన్దేవతా, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పీరా రాజపురుషాః కిం కుర్యురిత్యాహ. వీరులై రాజపురుషు లేమి చేయవలయునను విషయము.

౧౬౧౪ జీమూతస్యేవ భవతి ప్రతీకం యద్వర్మీ యాతి సమదాముపస్థే।

అనావిద్ధయా తన్వా జయ త్వꣳస త్వా వర్మణో మహిమా పిపర్తు॥౩౮॥

ప.వి:- జీమూతస్యేవేతి జీమూతస్య+ ఇవ, భవతి, ప్రతీకమ్, యత్, వర్మీ, యాతి, సమదామితి స+మదామ్, ఉపస్థ ఇత్యుప+ స్థే, అనావిద్ధయా, తన్వా, జయ, త్వమ్, సః, త్వా, వర్మణః,మహిమా, పిపర్తు.॥౩౮॥

పదార్థః :- (జీమూతస్యేవ) యథా మేఘస్య (భవతి) (ప్రతీకమ్) యేన ప్రత్యేతి తల్లిఙ్గమ్ (యత్) (వర్మీ) కవచవాన్ (యాతి) ప్రాప్నోతి (సమదామ్) సహ మదేన హర్షేణ వర్తన్తే యత్ర యుద్ధేషు తేషామ్ (ఉపస్థే) సమీపే (అనావిద్ధయా) అప్రాప్తక్షతయా (తన్వా) శరీరేణ (జయ) (త్వమ్) (సః) (త్వా) త్వామ్ (వర్మణః) రక్షణస్య (మహిమా) మహత్త్వమ్ (పిపర్తు) పాలయతు.॥౩౮॥

అన్వయః :-యద్యో వర్మ్యనావిద్ధయా తన్వా సమదాముపస్థే ప్రతీకం యాతి స జీమూతస్యేవ విద్యుద్భవతి. హే విద్వన్! యత్త్వా వర్మణో మహిమా పిపర్తు స త్వం శత్రూన్ జయ.॥౩౮॥

భావార్థః :-అత్రోపమాలంకారః. యథా మేఘస్య సేనా సూర్యప్రకాశమావృణోతి తథా కవచాదినా శరీరమావృణుయాత్. యథా సమీపస్థయోః సూర్యమేఘయోః సంగ్రామో భవతి తథైవ వీరై రాజపురుషై ర్యోద్ధవ్యమ్. సర్వతో రక్షాపి విధేయా.॥౩౮॥

పదార్థము :-(యత్) ఏ (వర్మీ) కవచధారియగు యోధుడు (అనావిద్ధయా) ఏ మాత్రము గాయము తగలనట్టి (తన్వా) శరీరముతో (సమదామ్) ఆనందముగా పాల్గొనిన యుద్ధముల (ఉపస్థే) సమీపమున (ప్రతీకమ్) నిశ్చయించుకొనిన చిహ్నమును (యాతి) ప్రాప్తించునో (సః) అట్టి వాడు (జీమూతస్యేవ) మేఘములందు విద్యుదున్నట్లు (భవతి) ఉండును. ఓ విద్వాంసుడా! ఏ (త్వా) నీకు (వర్మణః) రక్షణమునకు (మహిమా) మహత్త్వము (పిపర్తు) పాలించునో అట్టి (త్వమ్) నీవు శత్రువులను (జయ) జయించుము.॥౩౮॥

భావార్థము :-ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఏవిధముగ మేఘసమూహములు సూర్యప్రకాశమును కప్పివేయునో, అదేవిధముగ శరీరమును కవచము మున్నగువానితో రణమునందు కప్పియుంచవలయును. ఏవిధముగా సమీపస్థమేఘములు మరియు సూర్యునియందు సంగ్రామము జరుగునో అదే విధముగా వీరులగు రాజపురుషులు యుద్ధము మరియు రక్షణనుకూడ యొనర్చుకొనుట తప్పనిసరియై యున్నది.॥౩౮॥

38. The warrior's look is like the thunderous ram-cloud, when, armed with mail, he seeks the lap of battle. Be thou victorious with unwounded body, and let the strength of thy armour save thee.

౧౬౧౫. ధన్వనేత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౫ ధన్వనా గా ధన్వనాజిం జయేమ ధన్వనా తీవ్రాః సమదో జయేమ ।
ధనుః శత్రోరపకామం కృణోతి ధన్వనా సర్వాః ప్రదిశో జయేమ ॥౩౯॥

ప.వి:- ధన్వనా, గాః, ధన్వనా, ఆజిమ్, జయేమ, ధన్వనా, తీవ్రాః, సమద ఇతి స+మదః, జయేమ, ధనుః, శత్రోః, అపకామమిత్యప+ కామమ్, కృణోతి, ధన్వనా, సర్వాః, ప్రదిశ ఇతి ప్ర+దిశః, జయేమ.॥౩౯॥

పదార్థః :-(ధన్వనా) ధనురాదిశస్త్రాస్త్రవిశేషేణ (గాః) పృథివీః (ధన్వనా) (ఆజిమ్) సఙ్గ్రామమ్. ఆజావితి సఙ్గ్రామనా...నిఘం.౨.౧౭. (జయేమ) (ధన్వనా) శతఘ్న్యాదిభిః శస్త్రాస్త్రైః (తీవ్రాః) తీవ్రవేగవతీః శత్రూణాం సేనాః (సమదః) మదేన సహ వర్తమానాః (జయేమ) (ధనుః) శస్త్రాస్త్రమ్ (శత్రోః) అరేః (అపకామమ్) అపగతశ్చాసౌ కామశ్చ తమ్ (కృణోతి) కరోతి (ధన్వనా) (సర్వాః) (ప్రదిశః) దిశోపదిశః (జయేమ).॥౩౯॥

అన్వయః :- హే వీరాః! యథా వయం యద్ధనుః శత్రోరపకామం కృణోతి. తేన ధన్వనా గా ధన్వనాఽఽజిం చ జయేమ. ధన్వనా తీవ్రాః సమదో జయేమ. ధన్వనా సర్వాః ప్రదిశో జయేమ. తథా యూయమప్యేతేన జయత.॥౩౯॥

భావార్థః :- యది మనుష్యా ధనుర్వేదవిజ్ఞానక్రియాకుశలా భవేయుస్తర్హి సర్వత్రైవ తేషాం విజయః ప్రకాశేత యది విద్యావినయశౌర్యాదిగుణైర్భూగోలైకరాజ్యమిచ్ఛేయుస్తర్హి కిమప్యశక్యం న స్యాత్.॥౩౯॥

పదార్థము :- ఓ వీరపురుషులారా! మే మెట్లు (ధనుః) అస్త్ర శస్త్రములచే (శత్రోః) శత్రువుల (అపకామమ్) కామితములను భంగము (కృణోతి) చేయుదుమో అట్లే (ధన్వనా) ధనుస్సులు మున్నగు విశేష అస్త్రశస్త్రములచే (గాః) భూములను మరియు (ధన్వనా) పై దెలిపిన శస్త్రాస్త్ర విశేషములలో (ఆజిమ్) సంగ్రామమును (జయేమ) జయించవలెను (ధన్వనా) పిరంగులు మున్నగు అస్త్రశస్త్రములతో (తీవ్రాః)

తీవ్రవేగవంతముగ (సమదః) ఆనందమునందు మునిగియున్న శత్రుసైన్యములను (జయేమ) జయించవలెను (ధన్వనా) ధనువులచే (సర్వాః) సమస్త (ప్రదిశః) దిశలు, ప్రదిశలను (జయేమ) జయించునట్లే మీరును ధనురాదులచే శత్రువులను జయించుడు.॥౩౯॥

భావార్థము:- ధనుర్వేద విజ్ఞాన క్రియలందు కుశలురగువారు తమ విజయము నంతట ప్రకాశింప జేయుదురు. విద్య, వినయము, శూరత్వము మున్నగు సద్గుణములచే విలసిల్లువారు భూగోళమంతటిని ఏకచ్ఛత్రాధిపత్యముగ పాలించవలయుననుకొన్న వారికది అశక్య విషయముగాదు.॥౩౯॥

39. With military weapons let us win the earth, with them the battle, with cannon let us win the ease-loving army of our foes. War-like weapons destroy the ambitions of the foeman. Armed with the bow may we subdue all regions.

౧౬౧౬ వక్ష్యన్తీవేత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౬ వక్ష్యన్తీవేదాగనీగన్తి కర్ణం ప్రియఙ్సఖాయం పరిషస్వజానా ।

యోషేవ శిఙ్క్తే వితతాధి ధన్వఞ్జ్యా ఇయఙ్సమనే పారయన్తీ ॥౪౦॥

ప.వి:- వక్ష్యన్తీవేతి వక్ష్యన్తీ + ఇవ, ఇత్, ఆగనీగన్తి, కర్ణమ్, ప్రియమ్, సఖాయమ్ పరిషస్వజానా, పరిషస్వజానేతి పరి+సస్వజానా, యోషేవేతి యోషా+ ఇవ, శిఙ్క్తే, వితతేతి వి+తతా, అధి, ధన్వన్, జ్యా, ఇయమ్, సమనే, పారయన్తీ.॥౪౦॥

పదార్థః :-(వక్ష్యన్తీవ) యథా వదిష్యన్తీ విదుషీ స్త్రీ తథా (ఇత్) ఏవ (ఆగనీగన్తి) భృశం బోధం ప్రాపయన్తి (కర్ణమ్) శ్రుతస్తుతిమ్ (ప్రియమ్) కమనీయమ్ (సఖాయమ్) సుహృద్వద్వర్తమానమ్ (పరిషస్వజానా) పరితః సర్వతః సంగం కుర్వాణా (యోషేవ) స్త్రీ (శిఙ్క్తే) శబ్దయతి (వితతా) విస్తృతా (అధి) ఉపరి (ధన్వన్) ధన్వని (జ్యా) ప్రత్యఞ్చా (ఇయమ్) (సమనే) సఙ్గ్రామే (పారయన్తీ) విజయం ప్రాపయన్తీ. ॥౪౦॥

అన్వయః :-హే వీరాః! యేయం వితతా ధన్వన్నధి జ్యా వక్ష్యన్తీవేదాగనీగన్తి కర్ణం ప్రియం సఖాయం పతిం పరిషస్వజానా యోషేవ శిఙ్క్తే సమనే పారయన్తీ వర్తతే తాన్నిర్మాతుం బద్ధుం చాలయితుం చ విజానీత.॥౪౦॥

భావార్థః :-అత్ర ద్వ్యుపమాలంకారౌ. యది మనుష్యా ధనుర్జ్యాదిశస్త్రాస్త్రరచనసమ్బన్ధ చాలనక్రియా విజ్ఞాయేరన్ తర్హీమాముపదేశికాం మాతరమివ సుఖప్రదాం పత్నీం విజయసుఖం చ ప్రాప్నుయుః.॥౪౦॥

పదార్థము :- ఓ వీరులారా! ఏ (ఇయమ్) ఈ (వితతా) విస్తారయుక్తమగు (ధన్వన్) ధనువులయందు (అధి) పైన బిగించినట్టి (జ్యా) అల్లెత్రాటిని (వక్ష్యన్తీవ) చెప్పుటకు సిద్ధమైనట్టి విదుషీరత్నము వలె (ఇత్) మాత్రమే (ఆగనీగన్తి) శీఘ్రముగా బోధించుము. ఎట్లు (కర్ణమ్) ఎవనిస్తుతి వినవలయునో (ప్రియమ్) ప్రియమైన (సఖాయమ్) మిత్రునివలెనున్న పతిని (పరిషస్వజానా) అన్ని దిశలనుండి సంగతమొనర్చుచు (యోషేవ) స్త్రీలు పలుకుచున్నట్లు (శింక్తే) శబ్దమొనర్చు (సమనే) సంగ్రామములందు (పారయన్తీ) విజయమును గలిగించుదానిని నిర్మించుట ధరించుట, ప్రయోగించుట నెరుగుము.॥౪౦॥

భావార్థము :- ఈ మంత్రమున రెండుపమాలంకారములు గలవు. ఏ మనుష్యుడు ధనువుయొక్క ప్రత్యంచము [అల్లెత్రాడు] మొదట సమస్తాస్త్రశస్త్రముల రచన మరియు ప్రయోగసంబంధ క్రియలను ఎరుగునో, యాతడు ఉపదేశించు తల్లివలె, సుఖమొసగు పత్నివలె విజయసుఖమును పొందగలుగును. ॥౪౦॥

40. This bow string strained on the bow whispers like a woman, and preserves us in the combat, as a wife, fain to speak, offerin advice, embraces her affectionate, praise worthy husband.

౧౬౧౭.త ఆచరన్తీ ఇత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౭ తేऽఆచరన్తీ సమనేవ యోషా మాతేవ పుత్రం బిభృతాముపస్థే। అప
శత్రూన్విధ్యతాᳬసంవిదానేऽఆర్త్నీऽఇమే విష్ఫురన్తీऽఅమిత్రాన్ ॥౪౧॥

ప.విః- తేऽఇతి తే, ఆచరన్తీ ఇత్యా+చరన్తీ సమనేవేతి సమనా + ఇవ యోషా, మాతేవేతి మాతా +ఇవ, పుత్రమ్, బిభృతామ్, ఉపస్థ ఇత్యుప+స్థే, అప, శత్రూన్, విధ్యతామ్, సంవిదానే ఇతి సమ్+విదానే, ఆర్త్నీ ఇత్యార్త్నీ, ఇమేऽ ఇతీమే, విష్ఫురన్తీ, విస్ఫురన్తీ ఇతి వి+స్ఫురన్తీ, అమిత్రాన్.॥౪౧॥

పదార్థః :- (తే) ధనుర్జ్యే (ఆచరన్తీ) సమంతాత్ప్రాప్నువత్యౌ (సమనేవ) సమ్యక్ ప్రాణ

ఇవ (ప్రియా (యోషా) విదుషీ స్త్రీ (మాతేవ) జననీవ (పుత్రమ్) సన్తానమ్ (బిభృతామ్) ధరేతామ్ (ఉపస్థే) సమీపే (అప) దూరీకరణే (శత్రూన్) అరీన్ (విధ్యతామ్) తాడయేతామ్ (సంవిదానే) సమ్యగ్విజ్ఞాననిమిత్తే (ఆర్త్నీ) ప్రాప్యమాణే (ఇమే) (విష్ఫురన్తీ) విశేషేణ చాలయన్త్యౌ (అమిత్రాన్) మిత్రభావరహితాన్.॥౪౧॥

అన్వయః :-హే వీరాః! యే యోషా సమనేవ పతిం మాతేవ పుత్రం బిభృతాముపస్థే ఆచరన్తీ శత్రూనప విధ్యతామిమే సంవిదానే ఆర్త్నీ అమిత్రాన్ విష్ఫురన్తీ వర్త్తేతే తే యథావత్ సంప్రయుఙ్గ్ధ్వమ్.॥౪౧॥

భావార్థః :-అత్ర ద్వావుపమాలంకారౌ. యథా హృద్యా స్త్రీ పతిం విదుషీ చ మాతా పుత్రం సమ్పోషయతస్తథా ధనుర్జ్యే సంవిదితక్రియే శత్రూన్ పరాజిత్య వీరాన్ ప్రసాదయతః.॥౪౧॥

పదార్థము :-ఓ వీరులారా! రెండుధనుస్సుల ప్రత్యంచము [అల్లెత్రాడు] (యోషా) విదుషీమణి (సమనేవ) ప్రాణములవంటి చక్కని పతికి ప్రియమైన స్వపత్నివలె మరియు (మాతేవ) మాత ఏవిధముగ (పుత్రమ్) తన సంతానమును (బిభృతామ్) ధారణమొనర్చునో, అట్లే (ఉపస్థే) సమీపమందు (ఆచరన్తీ) చక్కగా ప్రాప్తించినట్టి (శత్రూన్) శత్రువులను (అప, విధ్యతామ్) దూరమువరకు తరిమికొట్టునో (ఇమే) ఇట్టి (సంవిదానే) ఉత్తమ విజ్ఞానముకొరకు (ఆర్త్నీ) ప్రాప్తించినట్టి (అమిత్రాన్) శత్రువులను (విష్ఫురన్తీ) విశేషముగ నష్టపరచు చున్నవియో (తే) ఆ రెండింటిని యథావత్తుగా చక్కగా ప్రయోగించుము అనగా వానిని ఉపయోగమునకు దెమ్ము.॥౪౧॥

భావార్థము :- ఈ మంత్రమున రెండుపమాలంకారములు గలవు. ఏవిధముగ ఆర్ద్రహృదయరాలగు ప్రియమైన పత్ని తన పతిని మరియు విదుషీరత్నమగు మాత తన సంతానమును చక్కగా పుష్టి యొనర్చెదరో అదేవిధముగా చక్కగా ప్రసిద్ధకార్యమును నెరవేర్చు ధనువుయొక్క రెండు ప్రత్యంచములు శత్రువులను పరాజయమొనర్చి వీరులను ప్రసన్నులుగ నొనర్చగలవు. ॥౪౧॥

41. Just as a learned wife behaves towards her husabnd, and a mother towards her child, so these two bow - strings, well procured, togehter beat the foes, and in unison soatter asunder, the foes who hate us.

౧౬౧౮.బహ్వీనామిత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః, స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౮ బహ్వీనాం పితా బహురస్య పుత్రశ్చిశ్చాకృణోతి సమనావగత్య।
ఇషుధిః సఙ్కాః పృతనాశ్చ సర్వాః పృష్ఠే నినద్ధో జయతి ప్రసూతః ॥౪౨॥

ప.వి:- బహ్వీనామ్, పితా, బహుః, అస్య, పుత్రః చిశ్చా, కృణోతి, సమనా, అవగత్యేత్యవ + గత్య, ఇషుధిరితీషు+ధిః, సఙ్కాః, పృతనాః, చ, సర్వాః, పృష్ఠే, నినద్ధ ఇతి ని+ నద్ధః జయతి, ప్రసూత ఇతి ప్ర+సూతః. ॥42॥

పదార్థః :- (బహ్వీనామ్) జ్యానామ్ (పితా) పితృవద్రక్షకః (బహుః) బహుగుణః (అస్య) (పుత్రః) సన్తాన ఇవ సమ్బద్ధః (చిశ్చా)చిశ్చిశ్చేతి శబ్దం (కృణోతి) కరోతి (సమనా) సంగ్రామాన్. అత్రాకారాదేశః (అవగత్య) (ఇషుధిః) ఇషవో ధీయన్తే యస్మిన్సః (సంకాః) సమవేతా వికీర్ణా వా (పృతనాః) సేనాః (చ) (సర్వాః) (పృష్ఠే) పశ్చాద్భాగే (నినద్ధః) నిశ్చయేన నద్ధో బద్ధః (జయతి) (ప్రసూతః) ఉత్పన్నః. ॥42॥

అన్వయః :-హే వీరాః! యో బహ్వీనాం పితేవాస్య బహుః పుత్ర ఇవ పృష్ఠే నినద్ధ ఇషుధిః ప్రసూతః సన్ సమనావగత్య చిశ్చా కృణోతి యేన వీరః సర్వాః సంకాః పృతనాశ్చ జయతి తం యథావద్రక్షత. ॥42॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథాఽనేకాసాం కన్యానాం బహూనాం పుత్రాణాం చ పితాఽపత్యశబ్దైః సంకీర్ణో భవతి తథైవ ధనుర్జ్యేషుధయః సంమిలితా అనేకవిధశబ్దాన్ జనయన్తి. యస్య వామహస్తే. ధనుః పృష్ఠే ఇషుధిర్యో దక్షిణేన హస్తేనేషుం నిఃసార్య ధనుర్జ్యయా సంయోజ్య విముచ్యాఽభ్యాసేన శీఘ్రకారిత్వం కరోతి స ఏవ విజయీ భవతి.॥42॥

పదార్థము :-వీరులారా! (బహ్వీనామ్) అనేక ప్రత్యంచము [అల్లెత్రాడు]లను (పితా) తండ్రి వలె నుంచువాడు (అస్య) ఈ తండ్రియొక్క (బహుః) అనేకగుణములు గల (పుత్రః) పుత్రులవంటి సంబంధముగల (పృష్ఠే) వెనుక భాగమునందు (నినద్ధః) నిశ్చితముగ బంధించబడిన (ఇషుధిః)బాణములనుంచు అమ్ముల పొది, లేక ధనుస్సులను (ప్రసూతః) ఉత్పన్నమైన (సమనా) సంగ్రామములను (అవగత్య) ప్రాప్తించి (చిశ్చా) చిం, చిం, చిం వంటి శబ్దమును (కృణోతి) చేయునో (చ) మరియు ఎద్దానిచే వీరులు (సర్వాః) సమస్త (సంకాః) కూడియున్న లేక వ్యాపించియున్న (పృతనాః) సేనలను (జయతి) జయించుదురో అట్టి దానిని యథావతుగ రక్షించుడు.॥42॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా అనేక మంది పుత్రులు, పుత్రికలుగల తల్లిదండ్రులు అపత్య [సంతానవంతులు] అను శబ్దముతో గూడియుందురో అట్లే ధనువు ప్రత్యంచములు బాణములతో గూడి అనేక విధములగు శబ్దములనుత్పన్నమొనర్చునో, ఎవరు ఎడమచేతియందు

ధనుస్సు, వీపుపై అమ్ములపొది, కుడిచేతితో బాణమును దీసి ధనువుయొక్క వింటినారితో సంధించి వదలు అభ్యాసమును శీఘ్రముగ వేయుశక్తిని పెంచుకొందురో అట్టి వారే విజయవంతులగుదురు. ॥౪౨॥

42. With many a son, father of many daughters, he clangs and clashes as he goes to battle, with the quiver slung on the back, the born hero, vanquishes all the scattered arimes.

౧౬౧౯. రథ ఇత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౧౯ రథే తిష్ఠన్నయతి వాజినః పురో యత్రయత్ర కామయతే సుషారథిః ।
అభీశూనాం మహిమానం పనాయత మనః పశ్చాదను యచ్ఛన్తి రశ్మయః ॥౪౩॥

ప. వి:- రథే, తిష్ఠన్, నయతి, వాజినః, పురః, యత్రయత్రేతి యత్ర+యత్ర, కామయతే, సుషారథిః, సుసారథిరితి సు+సారథిః, అభీశూనామ్, మహిమానమ్, పనాయత, మనః, పశ్చాత్, అను, యచ్ఛన్తి, రశ్మయః. ॥౪౩॥

పదార్థః :-(రథే) రమణీయే భూజలాన్తరిక్షగమకే యానే (తిష్ఠన్) (నయతి) గమయతి (వాజినః) అశ్వానగ్న్యాదీన్వా (పురః) అగ్రే (యత్రయత్ర) యస్మిన్యస్మిన్ప్రశ్నావే దేశే వా (కామయతే) (సుషారథిః) శోభనశ్చాసౌ సారథిశ్చాఽస్వానామగ్న్యాదీనాం వా నియన్తా (అభీశూనామ్) అభితః సద్యో గన్తౄణామ్ (మహిమానమ్) మహత్త్వమ్ (పనాయత) ప్రశంసత (మనః) (పశ్చాత్) (అను) (యచ్ఛన్తి) నిగృహ్ణన్తి (రశ్మయః) రజ్జవః కిరణా వా. ॥౪౩॥

అన్వయః :- హే విద్వాంసః! సుషారథీ రథే తిష్ఠన్ యత్రయత్ర కామయతే. తత్ర తత్ర వాజినః పురో నయతి. యేషాం మనః సుశిక్షితం హస్తగతా రశ్మయః పశ్చాదశ్వాననుయచ్ఛన్తి తేషామభీశూనాం మహిమానం యూయం పనాయత. ॥౪౩॥

భావార్థః :-యది రాజరాజపురుషాః సామ్రాజ్యం ధ్రువం విజయం చేచ్ఛేయుస్తర్హి సుశిక్షితానమాత్యానశ్వాద్యన్యా చాలయిత్రీ అలంసామగ్ర్యధ్యక్షాఇన్ప్రాఽప్రాణి శరీరాత్మ బలం చావశ్యం సమ్పాదయేయుః. ॥౪౩॥

పదార్థము :- ఓ విద్వాంసులారా! (సుషారథిః) చతురుడగు సారథి అశ్వములను లేక అగ్న్యాదులను నియమమునందుంచువాడు (రథే) రమణ మొనర్పదగిన పృథివి, జలములు, ఆకాశమునందు నడచునట్టి యానములందు (తిష్ఠన్) కూర్చుండియుండి (యత్ర యత్ర) ఏ యే సంగ్రామములందు లేక దేశములందు (కామయతే) పోగోరునో ఆ యా ప్రదేశములకు (వాజినః) అశ్వముల లేక వేగవంతవములగు అగ్న్యాది పదార్థములను (పురః) ముందుగా (నయతి) నడుపును. ఎవని (మనః) మనస్సు ఉత్తమముగ శిక్షితము మరియు (రశ్మయః) కళ్లెపుత్రాడు లేదా కిరణములు హస్తగతములై యున్నవో (పశ్చాత్) వెనక నుండి గుఱ్ఱములను లేక అగ్న్యాదులను (అను,యచ్ఛన్తి) అనుకూలముగ నిగ్రహమొనర్చునో అట్టి (అభీశూనామ్) అన్నివైపులనుండి శీఘ్రముగ నడచువారి (మహిమానమ్) మహత్త్వమును మీరు (పనాయత) ప్రశంసించుడు. ॥౪౩॥

భావార్థము :- ఏ రాజు రాజపురుషులు సామ్రాజ్యమును నిశ్చలమగు విజయమును కోరినట్లైనచో చక్కని శిక్షణ, అనుభవము గల మంత్రి, అశ్వాదులు, నడిపించునట్టి ఇతర సామగ్రిని అధ్యక్షులను, అస్త్రశస్త్రములు మరియు శరీరాత్మలబలమును అశవ్యముగా సాధించుకొనవలెను. ॥౪౩॥

43. The skilful driver, sitting in the conveyance, guides his horses in the front, in whichever direction he likes. Just as mind keeps the organs under control, so reins from behind, control the horse. See and admire the strength of these controlling reins.

౧౬౨౦. తీవ్రానిత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరలనదే విషయము.

౧౬౨౦ తీవ్రాన్ఘోషాన్కృణ్వతే వృషపాణయోఽశ్వా రథేభిః సహ వాజయన్తః।
అవక్రామన్తః ప్రపదైరమిత్రాన్ క్షిణన్తి శత్రూఁ౧॥౨ రనపవ్యయన్తః ॥౪౪॥

ప.వి:- తీవ్రాన్, ఘోషాన్, కృణ్వతే, వృషపాణయ ఇతి వృష+పాణయః, అశ్వాః, రథేభిః, సహ, వాజయన్తః, అవక్రామన్త ఇత్యవ+క్రామన్తః, ప్రపదైరితి ప్ర+పదైః, అమిత్రాన్, క్షిణన్తి, శత్రూన్, అనపవ్యయన్త ఇత్యనప + వ్యయన్తః. ॥౪౪॥

పదార్థః :- (తీవ్రాన్) తీక్ష్ణాన్ (ఘోషాన్) శబ్దాన్ (కృణ్వతే) కుర్వన్తి (వృషపాణయః) రక్షకా వృషా బలిష్ఠా వృషభాదయ ఉత్తమాః ప్రాణినః పాణివద్యేషాం తే (అశ్వాః) ఆశుగమయి తారః (రథేభిః) రమణీయై ర్యానైః (సహ) (వాజయన్తః) వీరాదీన్ సద్యో గమయన్తః

(అవక్రామన్తః) ధర్షయన్తః (ప్రపదైః) ప్రకృష్టైః పాదగమనైః (అమిత్రాన్) మిత్రభావరహితాన్ (క్షిణన్తి) క్షయం ప్రాపయన్తి (శత్రూన్) అరీన్ (అనపవ్యయన్తః) అపవ్యయంవం ప్రాపయన్తః.॥౪౪॥

అన్వయః :- హే వీరాః! యే వృషపాణయో రథేభిః సహ వాజయన్తః ప్రపదైరమిత్రానవ క్రామన్తోఽశ్వాస్తీవ్రాన్ ఘోషాన్కృణ్వతేఽనపవ్యయన్తః సన్తః శత్రూన్ క్షిణన్తి తాన్ యూయం ప్రాణవత్పాలయత.॥౪౪॥

భావార్థః :- యది రాజపురుషా హస్త్యశ్వవృషభాదీన్భృత్యానధ్యక్షాంశ్చ సుశిక్ష్యానేకవిధాని యానాని నిర్మాయ శత్రూన్ విజేతుమభిలషన్తి తర్హి తేషాం ధ్రువో విజయో భవతి. ॥౪౪॥

పదార్థము :- ఓ వీరులారా! (వృషపాణయః) ఎవనికి శక్తివంతమగు వృషభాది ఉత్తమప్రాణులు హస్తముల వలె రక్షణయొనర్చునవియై యుండునో (రథేభిః) రమణమొనర్చదగిన యానములతో (సహ) కూడ (వాజయన్తః) వీరులు మున్నగువారిని త్వరగానడిపించునట్టి (ప్రపదైః) మార్గములందుత్తమ నడకలతో (అమిత్రాన్) మిత్రులుగానట్టి దుష్టులను (అవక్రామన్తః) బెదిరించుచు (అశ్వాః) శీఘ్రముగా నడిపించదగు అశ్వములు (తీవ్రాన్) ఉగ్రమగు (ఘోషాన్) శబ్దములను (కృణ్వతే) చేయునో మరియు (అనపవ్యయన్తః) వ్యర్థముగా వ్యయమొనర్చని యోధులు (శత్రూన్) వైరులను (క్షిణన్తి) క్షీణింపజేయుదురో, వారిని మీరు ప్రాణములను వలె సంరంక్షించుడు.॥౪౪॥

భావార్థము :- ఏ రాజు తన గజాశ్వవృషభాదులను, భృత్యులు మరియు అధ్యక్షులు మున్నగు వారిని చక్కని శిక్షణద్వారా అనేక విధములగు యానములనిర్మించుకొని శత్రువుల జయించదలచునో, అతడు నిశ్చల దృఢముగా విజయమును సాధించగలడు.॥౪౪॥

44. Warriors with arms in hand, conveying soldiers swiftly along coveyances, trample upon the foes devoid of friendship, with their forefeet.

Fst running horses neigh loudly. Soldiers not burdening their master economically, destroy their foes.

౧౬౨౧. రథవాహనమిత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౨౧ రథవాహనం హవిరస్య నామ యత్రాయుధం నిహితమస్య వర్మ।
తత్రా రథముప శగ్మం సదేమ విశ్వాహా వయం సుమనస్యమానాః ॥౪౫॥

ప.వి:- రథవాహనమ్, రథవాహనమితి రథ+వాహనమ్, హవిః, అస్య, నామ, యత్ర, ఆయుధమ్, నిహితమితి, ని+హితమ్, అస్య, వర్మ, తత్ర, రథమ్, ఉప, శగ్మమ్, సదేమ, విశ్వాహా, వయమ్, సుమనస్యమానా ఇతి సు+మనస్యమానాః ॥౪౫॥

పదార్థః :- (రథవాహనమ్) రథాన్వహన్తి గమయన్తి యేన తత్ (హవిః) ఆదాతవ్యాగ్నీన్ధన జలకాష్ఠధాత్వాది (అస్య) యోద్ధుః (నామ) (యత్ర) యానే (ఆయుధమ్) భుశుండి శతఘ్న్యసిధనుర్బాణశక్తిపద్మపాశాది (నిహితమ్) ధృతమ్ (అస్య) యోద్ధుః (వర్మ) కవచమ్ (తత్ర) తస్మిన్. అత్ర ఋచితును... ఇతి దీర్ఘః. (రథమ్) రమణసాధనం యానమ్ (ఉప) (శగ్మమ్) సుఖమ్ శగ్మమితి సుఖ...నా నిఘం.౩.౬.(సదేమ)ప్రాప్నుయామ (విశ్వాహా) సర్వేష్వహస్సు (వయమ్) (సుమనస్యమానాః) సుష్ఠు విచారయన్తః.॥౪౫॥

అన్వయః :-హే వీరా! అస్య యత్ర రథవాహనం హవిరాయుధమస్య వర్మ చ నామ చ నిహితం తత్ర సుమనస్యమానా వయం శగ్మం రథం విశ్వాహోప సదేమ.॥౪౫॥

భావార్థః :-హే మనుష్యాః! యస్మిన్యానేఽగ్న్యాదిరశ్వాదిశ్చ యుజ్యతే తత్ర యుద్ధ సామగ్రీః సంస్థాప్య నిత్యమన్వీక్ష్య స్థిత్వా సువిచారేణ శత్రుభిః సహ సంయుధ్య నిత్యం సుఖం ప్రాప్నుత. ॥౪౫॥

పదార్థము :- ఓ వీరవరులారా! (అస్య) ఈ యోధుని (యత్ర) ఏ వాహనము (రథవాహనమ్) విమానము మున్నగు యానములను నడపునట్టి (హవిః) గ్రహించదగిన అగ్ని, ఇంధనము, జలము, కాష్ఠములు, మరియు ధాతువు మున్నగు సామగ్రిని (ఆయుధమ్) ఫిరంగి, భుషుండీ, ఖడ్గము, ధనుర్బాణములు, శక్తి, పద్మపాశము మున్నగు శస్త్రాస్త్రములు (అస్య) ఈ యోధుని (వర్మ) కవచము (నామ) నామము [పేరు] (నిహితమ్) స్థిరపరచి యున్నవియో (తత్ర) ఆ యానములందు (సుమనస్యమానాః) చక్కనియాలోచనములతో (వయమ్) మేము (శగ్మమ్) సుఖముగ నా (రథమ్) రమణయోగ్యమగు యానమును (విశ్వాహా) ఎల్లప్పుడు (ఉప, సదేమ) సమీపముననే పొందెదముగాక! ॥౪౫॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ యానమునందు అగ్న్యాదులు, అశ్వాదులు, సంయుక్త పరచబడినవో దానియందు యుద్ధసామగ్రినుంచి, సదా దానిని సరిచూచుకొనుచు, దానియందు కూర్చుండి పవిత్రసంకల్పముతో శత్రువులతో చక్కగా యుద్ధమొనర్చి నిత్యవిజయసుఖమును ప్రాప్తించుకొనుడు. ॥౪౫॥

45. Let us honour that aeroplane, each day that passes, with hearts full of joy, in which are laid necessary ingredients for propelling it, and gun, cannon, shield, bow, arrow, armour and military equipment of this wrrior.

౧౬౨౨.స్వాదుషꣳసద ఇత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౨౨ స్వాదుషꣳసదః పితరో వయోధాః కృచ్ఛ్రేశ్రితః శక్తీవన్తో గభీరాః। చిత్ర
సేనాఽ ఇషుబలాఽఅమృధ్రాః సతోవీరాఽఉరవో వ్రాతసాహాః॥౪౬॥

ప.వి:- స్వాదుషꣳసదః, స్వాదుసꣳసద ఇతి స్వాదు+సꣳసదః, పితరః, వయోధా ఇతి వయః + ధాః, కృచ్ఛ్రేశ్రిత ఇతి కృచ్ఛ్రే+శ్రితః, శక్తీవన్తః, శక్తీవన్త ఇతి శక్తీ+వన్తః, గభీరాః, చిత్రసేనా ఇతి చిత్ర+సేనాః, ఇషుబలా ఇతీషు+బలాః అమృధ్రాః, సతోవీరా ఇతి సతః+వీరాః, ఉరవః. వ్రాతసాహాః, వ్రాతసహా ఇతి వ్రాత + సాహాః. ॥౪౬॥

పదార్థః :- (స్వాదుషꣳసదః) యే స్వాదుషు భోజ్యాద్యన్నేషు సమ్యక్ సీదన్తి తే (పితరః) పాలనక్షమాః (వయోధాః) యే దీర్ఘం వయో జీవనం దధతి తే (కృచ్ఛ్రేశ్రితః) యే కృచ్ఛ్రే కష్టేశ్రితః కష్టం సేవమానాః (శక్తీవన్తః) సామర్థ్యయుక్తాః. అత్ర ఛన్దసీర ఇతి వత్వమ్. (గభీరాః) అగాధాశయాః (చిత్రసేనాః) అద్భుతసైన్యాః (ఇషుబలాః) ఇషుభిః శస్త్రాస్త్రైస్సహ బలం సైన్యం యేషాన్తే (అమృధ్రాః) అకోమలాఙ్గా దృఢాఙ్గాః (సతోవీరాః) సతో విద్యమానస్య సైన్యస్య మధ్యే వీరాః ప్రాప్తయుద్ధవిద్యాశిక్షాః (ఉరవః) విశాలజఘనోరస్కాః (వ్రాతసాహాః) యే వ్రాతాన్ వీరాణాం సమూహాన్సహన్తే తే.॥౪౬॥

అన్వయః :-హే యోద్ధారో వీరా యూయం యే స్వాదుషంసదో వయోధాః కృచ్ఛ్రేశ్రితః శక్తీవన్తో గభీరాశ్చిత్రసేనా ఇషుబలా అమృధ్రా ఉరవో వ్రాతసాహాః సతోవీరాః పితరః స్యుస్తానాశ్రిత్య యుద్ధం కురుత. ॥౪౬॥

భావార్థః :-తేషామేవ సదా విజయో రాజ్యశ్రీః ప్రతిష్ఠా దీర్ఘమాయుర్బలం విద్యాశ్చ భవన్తి యే స్వాధిష్ఠాతౄణామాప్తానాం శాసనే తిష్ఠన్తి.॥౪౬॥

పదార్థము :- యుద్ధమొనర్చగల వీరులారా! మీరు (స్వాదుషంసదః) భుజించదగిన అన్నాదిపదార్థములను చక్కగా సేవించువారు (వయోధాః) అధికవయోవృద్ధులు (కృచ్ఛ్రేశ్రితః) ఉత్తమకార్యములను సాధించుచు కష్టమొనర్చువారు (శక్తీవన్తః) సామర్థ్యము గలవారు (గభీరాః) మహాశయులు (చిత్రసేనాః) ఆశ్చర్యగుణములు గల

సేనలుగలవారు (ఇషుబలాః) శస్త్రాస్త్రములు గలిగినసైన్యము గల (అమృధ్రాః) దృఢకాయులు (ఉరవః) విశాలమగు వక్షము మరియు తొడలుగల (వ్రాతసాహాః) వీరసమూహముల సహించువారు (సతోవీరాః) నిలిచియున్నసేనలమధ్య యుద్ధవిద్యలశిక్షణను పొందినవీరులు (పితరః) పాలన మొనర్చు రాజపురుషుల నాశ్రయించి యుద్ధముల నొనర్చుడు.॥౪౬॥

భావార్థము :- తమ అధిష్ఠాతలు, ఆప్తులు, సత్యవాదులు సజ్జనులగువారి శిక్షణమందు స్థిరమైయుండు వారే సదా విజయము రాజశ్రీ, ప్రతిష్ఠ, అధికవయస్సు బలము విద్యలను ప్రాప్తించుకొనగలరు.॥౪౬॥

46. Let our rulers, be pertakers of savoury food, long-lived, patient in adversity, powerful, deep-minded, armed with wondrous army, strong in arrows, robust, possessors of long legs and broad chests, invincible, and conquerors of numerous hosts.

౧౬౭౩. బ్రాహ్మణాస ఇత్యస్య భారద్వాజ ఋషిః, ధనుర్వేదాఽధ్యాపకా దేవతాః, విరాడ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

కే సత్కర్తవ్యా ఇత్యాహ. ఎవరిని సత్కరించవలయునను విషయము.

౧౬౭౩ బ్రాహ్మణాసః పితరః సోమ్యాసః శివే నో ద్యావాపృథివీఽఅనేహసా ।
పూషా నః పాతు దురితాదృతావృధో రక్షా మాకిర్నోఽ
అఘశꣳసఽఈశత॥౪౭॥

ప.వి:- బ్రాహ్మణాసః, పితరః, సోమ్యాసః, శివేఽఇతి శివే, నః, ద్యావాపృథివీఽఇతి ద్యావాపృథివీ, అనేహసా, పూషా, నః, పాతు, దురితాదితి దుః+ఇతాత్, ఋతావృధః, ఋతవృధ ఇత్యృత+వృధః, రక్ష, మాకిః, నః, అఘశꣳస ఇత్యఘ+శꣳసః, ఈశత.॥౪౭॥

పదార్థ ః:-(బ్రాహ్మణాసః) వేదేశ్వరవిదః (పితరః) పాలకాః (సోమ్యాసః) యే సోమగుణాన ర్హన్తి తే (శివే) కల్యాణకరే (నః) అస్మభ్యమ్ (ద్యావాపృథివీ) ప్రకాశభూమీ (అనేహసా) అవినాశినౌ (పూషా) పుష్టికరః (నః) అస్మాన్ (పాతు) (దురితాత్) దుష్టాన్యాయా చరణాత్ (ఋతావృధః) య ఋతం సత్యం వర్ధయన్తి తే (రక్ష). అత్ర ద్వ్యచోతస్తిఙ ఇతి దీర్ఘః. (మాకిః) నిషేధే (నః) అస్మాన్ (అఘశంసః) పాపప్రశంసీ స్తేనః (ఈశత) సమర్థో భవేత్. ॥౪౭॥

అన్వయః :- హే మనుష్యాః! యే సోమ్యాస ఋతావృధః పితరో బ్రాహ్మణాసో విద్వాంసో నః కల్యాణకరా అనేహసా ద్యావాపృథివీ చ శివే భవతః. పూషా పరమాత్మా నో దురితాత్ పాతు యతో నో హింసితు మఘశంసో మాకి రీశత తాన్ రక్ష. స్తేనాఞ్జహి.॥౪౭॥

భావార్థః :- హే మనుష్యాః! యే విద్వాంసో యుష్మాన్ ధర్మే కృత్యే ప్రవర్త్య దుష్టాచారాత్ పృథక్ రక్షన్తి, దుష్టాచారిణాం బలం నిరున్ధన్త్య స్మాకం పుష్టిఞ్చ జనయన్తి తే సదా సత్కర్తవ్యాః.॥౪౭॥

పదార్థము :- ఓ మానవులారా! (సోమ్యాసః) ఉత్తమానందకర గుణములకు దగినవారు (ఋతావృధః) సత్యమును వృద్ధిపరచువారు (పితరః) రక్షకులు (బ్రాహ్మణాసః) వేదము మరియు పరమేశ్వరు నెరిగినట్టి విద్వాంసులు (నః) మాకు శభములను గలిగించువారు (అనేహసా) కారణముచే అవినాశి (ద్యావాపృథివీ) పృథివి మరియు ప్రకాశములు (శివే) కల్యాణప్రదము లగుగాక! (పూషా) పుష్టిని గలిగించు పరమాత్మ (నః) మమ్ము (దురితాత్) దుష్ట అన్యాయాచరణమునుండి (పాతు) రక్షించుగాక! అందుచే (నః) మమ్ము హింసించుటకు (అఘశంసః) పాపములను ప్రశంసించు చోరులు (మాకిః, ఈశతః) సమర్థులుగాకుందురు గాక. విద్వాంసులను నీవు (రక్ష) రక్షించుము, చోరులను చంపివేయుము.॥౪౭॥

భావార్థము :- మానవులారా! ఏ విద్వాంసులు మిమ్ము ధర్మయుక్త కర్తవ్యములయందు ప్రవృత్తులనుగా జేసి, దుష్టాచరణములనుండి దూరమొనర్చి, దుష్టాచారుల బలమును నష్టపరచి, మిమ్ము బలపరచెదరో వారు సదా సత్కారార్హులు. ॥౪౭॥

47. May virtuous people, promoters of truth, protectors, knowers of God and the vedas, and the Heaven and Earth indestructible in nature, conduce to our welfare, May God, the Nourisher, save us from sinful conduct, guard us, and let not the evil-wisher master us.

౨౯.౪౮.సుపర్ణమిత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునః రాజధర్మమాహ. మరల రాజధర్మ విషయము.

౨౯.౪౮ సుపర్ణం వస్తే మృగో అస్యా దన్తో గోభిః సంనద్ధా పతతి ప్రసూతా ।
యత్రా నరః సం చ వి చ ద్రవన్తి తత్రాస్మభ్యమిషవః శర్మ యంసన్॥౪౮॥

ప.విః- సుపర్ణమితి సు+పర్ణమ్, వస్తే, మృగః, అస్యాః, దన్తః, గోభిః, సన్నద్ధేతి సమ్+నద్ధా. పతతి, ప్రసూతేతి ప్ర+సూతా, యత్ర, నరః. సమ్, చ, వి, చ, ద్రవన్తి, తత్ర అస్మభ్యమ్,

ఇషవః, శర్మ, యంసన్. ॥48॥

పదార్థః :- (సుపర్ణమ్) శోభనాని పర్ణాని పాలనాని పూరణాని యస్య తం రథాదికమ్ (వస్తే) ధరతి (మృగః) యో మార్ష్టి కస్తూర్యా సః (అస్యాః) (దన్తః) దామ్యతే జనైః సః (గోభిః) ధేనుభిస్సహ (సన్నద్ధా) సమ్యగ్బద్ధా (పతతి) (ప్రసూతా)ప్రేరితా సతీ (యత్ర) యస్యామ్. అత్ర ఋచితును... ఇతి దీర్ఘః. (నరః) నాయకాః (సమ్) సమ్యక్ (చ) (వి)విశేషేణ (చ) (ద్రవన్తి) గచ్ఛన్తి (తత్ర) (అస్మభ్యమ్) (ఇషవః) బాణాద్యాః శస్త్రవిశేషాః (శర్మ) సుఖమ్ (యంసన్) యచ్ఛన్తు దదతు.॥48॥

అన్వయః:- హే వీరా యత్ర సేనాయాం నరో నాయకాః స్త్యర్యా సుపర్ణం వస్తే యత్ర గోభిస్సహ దన్తో మృగ ఇవ ఇషవో ధావన్తి యా సన్నద్ధా ప్రసూతా శత్రుషు పతతి. ఇతస్తతశ్చాస్యా వీరాః సంద్రవన్తి వి ద్రవన్తి చ తత్రాస్మభ్యం భవన్తః శర్మ యంసన్. ॥48॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే రాజపురుషా యుష్మాభిః శత్రుభిరప్రధర్షిణీ హృష్టా పుష్టా సేనా సంపాదనీయా తస్యాం సుపరీక్షితా యోద్ధారోఽధ్యక్షాశ్చ రక్షణీయాస్తైః శస్త్రాస్త్రప్రక్షేపణేషు కుశలై ర్జనై ర్విజయః ప్రాప్తవ్యః.॥48॥

పదార్థము :- ఓ వీరులారా! (యత్ర) ఏ సేనయందు (నరః) నాయకులుందురో, ఎయ్యది (సుపర్ణమ్) సంపూర్ణముగ చక్కని రక్షణ సాధనములు గల యా రథాదులు (వస్తే) ధరించియుండునో మరియు నెచ్చట (గోభిః) గోవుల సహితముగ (దన్తః) అణచివేయబడిన (మృగః) కస్తూరిచే గుబాళించు [కస్తూరి] మృగమువలె (ఇషవః) బాణములు మున్నగు శస్త్రవిశేషములు నడచునో, ఎయ్యది (సన్నద్ధా) చక్కగా గోష్ఠి కూర్చబడిన (ప్రసూతా) ప్రేరణగలిగించిన శత్రువులందు (పతతి) పడుచున్నదో (చ) మరియు ఇచ్చట (అస్యాః) ఈ సేనయొక్క వీరపురుషులు (సమ్, ద్రవన్తి) చక్కగా నడచెదరో (చ) మరియు (వి) విశేషముగ పరుగెత్తెదరో (తత్ర) అట్టి సైన్యమునందు (అస్మభ్యమ్) మాకొరకు మీరు (శర్మ) సుఖములను (యంసనే) ఈయుడు.॥48॥

భావార్థము :- ఈ మంత్రమునందు వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ రాజపురుషులారా! మీరు శత్రువుల బెదిరింపులకు భయపడని శక్తి వంతము, హృష్టపుష్టముగల సేనలను సిద్ధపరచుడు, అందు చక్కగా పరీక్షింపబడిన యోధుడగు నాయకుని నియమించుడు. మీ అస్త్ర శస్త్రముల ప్రయోగించుటయందు నేర్పరులగువారిచే విజయమును ప్రాప్తింపజేసికొనుడు.॥48॥

48. O brave soldiers give us protection in the army, where there are commanders, adequate transport arrangements, where arrows and weapons are used swiftly like a deer, controlled with cow leather strings, which pounces upon the enemy forcibly, duly persuaded, and its warriors run together or go hither and thither in different directions!.

౧౬-౨౫. ఋజీత ఇత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, విరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మరల మానవు లేమి చేయవలయు నను విషయము.

౧౬-౨౫ ఋజీతే పరి వృఙ్ధి నోఽశ్మా భవతు నస్తనూః ।

సోమోఽఅధి బ్రవీతు నోఽదితిః శర్మ యచ్ఛతు॥౪౬॥

ప. విః- ఋజీతే, పరి, వృఙ్ధి, నః, అశ్మా, భవతు, నః, తనూః, సోమః, అధి, బ్రవీతు, నః, అదితిః శర్మ, యచ్ఛతు.॥౪౬॥

పదార్థః :-(ఋజీతే) సరలే వ్యవహారే (పరి) సర్వతః (వృఙ్ధి) వర్తయ (నః) అస్మాకమ్ (అశ్మా) యథా పాషాణః (భవతు) (నః) అస్మాకమ్ (తనూః) శరీరమ్ (సోమః) ఓషధిరాజః (అధి)(బ్రవీతు)(నః)అస్మభ్యమ్ (అదితిః) పృథివీ (శర్మ) గృహం సుఖం వా (యచ్ఛతు) దదాతు.॥౪౬॥

అన్వయః :-హే విద్వంస్త్వమృజీతే నోఽస్మాకం శరీరాద్రోగాన్ పరివృఙ్గ్ధి యతో నస్తనూరశ్మా భవతు యః సోమోఽస్తితం యా చాదితిరస్తి తే భవాన్నోఽధి బ్రవీతు నః శర్మ చ యచ్ఛతు.॥౪౬॥

భావార్థః :-యది మనుష్యా బ్రహ్మచర్యౌషధపథ్యసునియమసేవనేన శరీరాణి రక్షేయుస్తర్హి తేషాం శరీరాణి ద్దృఢాని భవేయుర్యథా శరీరాణాం పార్థివాది గృహమస్తి తథా జీవస్యేదం గృహమ్.॥౪౬॥

పదార్థము :-ఓ విద్వాంసా! నీవు (ఋజీతే) సరళ వ్యవహారమునందు (నః) మా శరీరముల నుండి వ్యాధులను (పరి, వృఙ్గ్ధి) అన్నివైపులనుండి తొలగించుము. అందువల్ల (నః) మాయొక్క (తనూః) శరీరములు (అశ్మా) శిలవలె దృఢముగ (భవతు) అగుగాక! ఏది (సోమః) ఉత్తమ ఓషధిగలదో మరియు ఏ (అదితిః) పృథివి గలదో, ఆ రెండింటిని గూర్చి నీవు (అధి,బ్రవీతు) అధికారమును ఉపదేశించుము. మరియు (నః) మాకొరకు (శర్మ) సుఖము లేక గృహమును (యచ్ఛతు) ఈయుము.॥౪౬॥

భావార్థము :- ఏ మనుష్యుడు బ్రహ్మచర్యము, ఔషధము, పథ్యము, మరియు శ్రేష్ఠనియమముల సేవనముచే శరీరరక్షణ మొనర్చుకొనునో ఆతని శరీరము దృఢమగును. ఎట్లు శరీరమునకు పృథివిమున్నగు పంచభూతములనిర్మిత మగు గృహమున్నదో, అదేవిధముగ జీవునకు ఈ శరీరము గృహమైయున్నది.॥౪౬॥

49. O learned person, drive straight awy diseases from our body, so that it may be strong like stone. Give us instructions about efficacious medicine and Earth, and grant us happiness!.

౨౯.౫౦. ఆజఙ్ఘన్తీత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, విరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునా రాజధర్మమాహ. మరల రాజధర్మ విషయము.

౨౯.౫౦ ఆ జఙ్ఘన్తి సాన్వేషాం జఘనాఀ౩॥ఉప జిఘ్నతే ।

అశ్వాజని ప్రచేతసోఽశ్వాన్త్సమత్సు చోదయ ॥౫౦॥

ప.వి:- ఆ, జఙ్ఘన్తి, సాను, ఏషామ్, జఘనాన్, ఉప, జిఘ్నతే,అశ్వాజనీత్యశ్వ+జని, ప్రచేతస ఇతి ప్ర+చేతసః. అశ్వాన్, సమత్స్వితి సమత్+సు, చోదయ.॥౫౦॥

పదార్థః :-(ఆ) సమన్తాత్ (జఙ్ఘన్తి) భృశం ఘ్నన్తి తాడయన్తి (సాను) అవయవమ్ (ఏషామ్) అశ్వాదీనామ్ (జఘనాన్) యూనః (ఉప) (జిఘ్నతే) ఘ్నన్తి గమయన్తి (అశ్వాజని) యా అశ్వాన్ జనయతి సుశిక్షితాన్ కరోతి తత్సమ్బుద్ధౌ (ప్రచేతసః) శిక్షయా ప్రకర్షేణ విజ్ఞాపితాన్ (అశ్వాన్) తురఙ్గాన్ (సమత్సు) సఙ్గ్రామేషు (చోదయ) ప్రేరయ. ॥౫౦॥

అన్వయః :- హే అశ్వాజని విదుషి రాజ్ఞి యథా వీరా ఏషాం సాను ఆజఙ్ఘన్తి. జఘనానుప జిఘ్నతే తథా త్వం సమత్సు ప్రచేతసోఽశ్వాఞ్చోదయ.॥౫౦॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా రాజా రాజపురుషాశ్చయానాశ్వచాలన యుద్ధవ్యవహారాన్ జానీయుస్తథా తత్స్త్రియోఽపి విజానన్తు ॥౫౦॥

పదార్థము :- (అశ్వాజని) అశ్వములకు శిక్షణనిచ్చు ఓ విదుషీ రాణీ! వీరవరు లెటుల (ఏషామ్) ఈ అశ్వాదుల (సాను) అవయవములను (ఆ, జఙ్ఘన్తి) ఉత్తమముగా శీఘ్రముగా దండించెదరో (జఘనాన్) యువ్వనులను (ఉపజిఘ్నతే) సమీపమునుండి నడింపిచెదరో అట్లే నీవు (సమత్సు) సంగ్రామములందు (ప్రచేతసః) శిక్షణద్వారా విశేషచైతన్య పరచిన (అశ్వాన్) అశ్వములకు (చోదయ) ప్రేరణనిమ్ము.॥౫౦॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా రాజు మరియు రాజపురుషులు విమానాదులను, రథములను, అశ్వములను నడుపుట మరియు యుద్ధవ్యవహారములను తెలిసికొనెదరో, అటులనే వారి పత్నులును ఎరిగియుండవలయును. ॥౫౦॥

50. O Queen, who trainest horses, just as heroes, whip sharply the back of these horses, and lead young soldiers, so shouldst thou drive sagacious chargers in the battles!.

౧౬౨౭.అహిరివేత్యస్య భారద్వాజ ఋషిః, మహావీరః సేనాపతిర్దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౨౭ అహిరివ భోగైః పర్యేతి బాహుం జ్యాయా హేతిం పరిబాధమానః। హస్త
ఘ్నో విశ్వా వయునాని విద్వాన్పుమాన్పుమాంసం పరి పాతు విశ్వతః ॥౫౧॥

ప.వి:- అహిరివేత్యహిః+ఇవ, భోగైః, పరి ఏతి, బాహుమ్, జ్యాయాః, హేతిమ్, పరిబాధమాన ఇతి పరి + బాధమానః, హస్తఘ్న ఇతి హస్త+ఘ్నః, విశ్వా, వయునాని, విద్వాన్ పుమాన్, పుమాంసమ్, పరి, పాతు, విశ్వతః.॥౫౧॥

పదార్థః :-(అహిరివ) మేఘ ఇవ గర్జన్. అహిరితి మేఘనా...నిఘం. ౧.౧౦.(భోగైః) (పరి) సర్వతః (ఏతి) ప్రాప్నోతి (బాహుమ్) బాధకం శత్రుమ్ (జ్యాయాః) ప్రత్యఞ్చాయాః (హేతిమ్) బాణమ్ (పరిబాధమానః) సర్వతో నివారయన్ (హస్తఘ్నః) యో హస్తాభ్యాం హన్తి సః (విశ్వా) సర్వాణి (వయునాని) విజ్ఞానాని (విద్వాన్) (పుమాన్) పురుషార్థీ (పుమాంసమ్) పురుషార్థినమ్ (పరి) సర్వథా (పాతు) రక్షతు (విశ్వతః) సంసారే భవాద్విఘ్నాత్.॥౫౧॥

అన్వయః :- హే మనుష్యా! యో హస్తఘ్నో విద్వాన్ పుమాన్ భవాన్ జ్యాయా హేతిం ప్రక్షిప్య బాహుం పరి బాధమానః పుమాన్సం విశ్వతః పరి పాతు సోఽహిరివ భోగైర్విశ్వా వయునాని పర్యేతి.॥౫౧॥

భావార్థః :- అత్రోపమాలంకారః. యో విద్వాన్ బాహుబలః శస్త్రాస్త్రప్రక్షేపణవిచ్ఛత్రూన్ని వారయన్పురుషార్థేన సర్వాన్ సర్వస్మాద్రక్షన్ మేఘవత్సుఖభోగవర్ధకః స్యాత్స సర్వాన్ మనుష్యాన్ విద్యాః ప్రాపయితుం సమర్థో భవేత్. ॥౫౧॥

పదార్థము :- ఓ మానవా! (హస్తఘ్నః) హస్తములతో చంపువాడవు (విద్వాన్) విద్వాంసుడవు (పుమాన్) పురుషార్థివి యగు నీవు (జ్యాయాః) ప్రత్యంచము [వింటినారి, అల్లెత్రాటి] చే (హేతిమ్) శరప్రయోగ మొనర్చి (బాహుమ్) బాధలను గలిగించు శత్రువులను (పరిబాధమానః) అన్నివైపులనుండి తొలగించుచు (పుమాంసమ్) పురుషార్థవంతుల (విశ్వతః) అన్ని విధములుగ (పరిపాతు) నలుదిశల నుండి రక్షణనొనర్చుము (అహిరివ) మేఘమువలె గర్జించుచు నీవు (భోగైః) ఉత్తమభోగముల సహితముగ (విశ్వా) సకల (వయునాని) విజ్ఞానములను (పరి, ఏతి) అన్నివైపులనుండి పొందుచుండెదవు.॥౫౧॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఏ విద్వాంసుడు భుజబలముగలవాడు, అస్త్రశస్త్రప్రయోగములనెరిగినవాడు, శత్రువులనిర్జించువాడు, పురుషార్థముచే ఎల్లరను రక్షించుచు మేఘమువలె సుఖభోగములను వర్షింపజేయువాడో, ఆతడే సర్వమానవులకు విద్యను గలిగించుటకు సమర్థుడగును. ।౫౧॥

51. May the energetic learned person, discharging arrow from the bow-string, and extirpating the opposing foe from all sides, protect the virile-person, in every way, and thundering like a cloud with his armies, acquire all sorts of worldly knowledge.

౧౬౫౨. వనస్పత ఇత్యస్య భారద్వాజ ఋషిః, సువీరో దేవతా, భురిక్ పంక్తిశ్ఛన్దః, పంచమః స్వరః.

పునా రాజప్రజాధర్మవిషయమాహ. మరల నదే విషయము.

౧౬౫౨ వనస్పతే వీడ్వఙ్గో హి భూయా౽ అస్మత్సఖా ప్రతరణః సువీరః ।
గోభిః సన్నద్ధో౽అసి వీడయస్వాస్థాతా తే జయతు జేత్వాని॥ ౫౨॥

ప.వి:- వనస్పతే, వీడ్వఙ్గ ఇతి వీడు + అఙ్గః, హి, భూయాః అస్మత్సఖేత్యస్మత్౽సఖా, ప్రతరణ ఇతి ప్ర+తరణః, సువీర ఇతి, సు+వీరః, గోభిః, సన్నద్ధ ఇతి సమ్+నద్ధః, అసి, వీడయస్వ, ఆస్థాతేత్యా+స్థాతా, తే, జయతు, జేత్వాని. ।౫౨॥

పదార్థః :-(వనస్పతే) కిరణానాం రక్షకః సూర్య ఇవ వనాదీనాం పాలక విద్వన్ రాజన్! (వీడ్వఙ్గః) ప్రశంసితాఙ్గః (హి)(భూయాః) భవేః (అస్మత్సఖా) అస్మాకం మిత్రమ్ (ప్రతరణః) శత్రుబలస్యోల్లఙ్ఘకః (సువీరః) శోభనా వీరా యస్య సః (గోభిః) పృథివ్యాదిభిః (సన్నద్ధః) తత్పరః సమ్బద్ధః (అసి) (వీడయస్వ) దృఢాన్ కురు (ఆస్థాతా) సమన్తాత్ స్థిరః సేనాపతిః (తే) తవ (జయతు) (జేత్వాని) జేతుం యోగ్యాని శత్రుసైన్యాని. ।౫౨॥

అన్వయః :-హే వనస్పతే! త్వమస్మత్సఖా ప్రతరణః సువీరో వీడ్వఙ్గో హి భూయాః. యతో గోభిః సన్నద్ధో౽స్యతో౽స్మాన్ వీడయస్వ త ఆస్థాతా వీరో జేత్వాని జయతు. ।౫౨॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా సూర్యేణ కిరణానాం కిరణైః సూర్యస్య నిత్యః సమ్బన్ధో౽స్తి తథా రాజసేనాప్రజానాం సమ్బన్ధో భవితుం యోగ్యః. యది సేనేశాదయో జితేంద్రియాః శూరవీరాః స్యుస్తర్హి సేనాః ప్రజా అపి తాదృశ్యో భవేయుః. ।౫౨॥

పదార్థము :- (వనస్పతే) కిరణముల రక్షకుడగు సూర్యునివలె వనాదులరక్షకుడవు, విద్వాంసుడవునగు ఓ రాజా! నీవు (అస్మత్సఖా) మారక్షకుడవు, మిత్రుడవు (ప్రతరణః) శత్రుబలము లక్ష్యపెట్టనివాడవు

(సువీరః) ఉత్తమ వీరపురుషులతో గూడినవాడవు (వీడ్వఙ్గః) ప్రశంసనీయముగు అవయవములు గలిగినవాడవు (హి) నిశ్చయముగ (భూయాః) అగుము. ఆ కారణముననే నీవు (గోభిః) పృథివ్యాదులతోగూడ (సన్నద్ధః) సంబంధమున తత్పరుడవై (అసి) ఉన్నావు. కావున మమ్ము (వీడయస్వ) దృఢవంతులుగ నొనర్చుము (తే) నీయొక్క (ఆస్థాతా) యుద్ధమునందు ఉత్తమముగ స్థిరమై యుండు వీరుడగు సేనాపతి (జేత్వాని) జయించదగిన శత్రువులను (జయతు) జయించుగాక! ॥౫౨॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ సూర్యునితో కిరణములకు మరియు కిరణములతో సూర్యునకు నిత్యసంబంధముండునో అదేవిధముగ రాజు, సేనలు, మరియు ప్రజల సంబంధము గలిగి యుండదగును. సేనాపతి మున్నగువారు జితేంద్రియులు శూరవీరులైరేని, సేనలు, ప్రజలును జితేంద్రియులై యుందురు. ॥౫౨॥

52. O king powerful like the Sun, be our friend, conqueror of foes, yoked with brave, victorious heroes, firm and strong in body!.

Thou art the possessor of varios parts of Earth, make us strong. May thy commander - in - chief win foes deserving defeat.

౧౬౨౯. దివ ఇత్యస్య భారద్వాజ ఋషిః, వీరో దేవతాః, విరాడ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మరల మానవు లేమి చేయువలయునను విషయము.

౧౬౨౯ దివః పృథివ్యాః పర్యోజ ఉద్భృతం వనస్పతిభ్యః పర్యాభృతꣳ సహః ।
అపామోజ్మానం పరి గోభిరావృత మిన్ద్రస్య వజ్రꣳ హవిషా రథం యజ ॥౫౩॥

ప. వి:- దివః పృథివ్యాః, పరి, ఓజః, ఉద్భృతమిత్యుత్+భృతమ్, వనస్పతిభ్య ఇతి వనస్పతి+భ్యః, పరి, ఆభృతమిత్యా+భృతమ్, సహః, అపామ్, ఓజ్మానమ్, పరి, గోభిః, ఆవృతమిత్యా+వృతమ్, ఇన్ద్రస్య, వజ్రమ్, హవిషా, రథమ్, యజ. ॥౫౩॥

పదార్థః :-(దివః) సూర్యాత్ (పృథివ్యాః) భూమేః (పరి) (ఓజః) పరాక్రమమ్ (ఉద్భృతమ్) ఉత్కృష్టతయా ధృతమ్ (వనస్పతిభ్యః) వటాదిభ్యః (పరి) (ఆభృతమ్) సమన్తాత్ పోషితమ్ (సహః) బలమ్ (అపామ్) జలానాం సకాశాత్ (ఓజ్మానమ్) పరాక్రమ యుక్తం రసమ్ (పరి) (గోభిః) కిరణైః (ఆవృతమ్) ఆచ్ఛాదితమ్ (ఇన్ద్రస్య) సూర్యస్య (వజ్రమ్) కులిశమివ (హవిషా) ఆదానేన (రథమ్) యానమ్ (యజ). ॥౫౩॥

అన్వయః :-హే విద్వంస్త్వం దివః పృథివ్యా ఉద్భృతమోజః పరి యజ వనస్పతిభ్య ఆభృతం సహః పరి యజ. అపాం సకాశాదోజ్మానం పరి యజ. ఇన్ద్రస్య గోభిరావృతం వజ్రం రథం హవిషా యజ.॥౫౩॥

భావార్థః :-మనుష్యైః పృథివ్యాదిభ్యో భూతేభ్యస్తజ్జాయాః సృష్టేశ్చ సకాశాద్ బలపరాక్రమౌ వర్ధనీయౌ తద్యోగేన చ విమానాదీని యానాని నిర్మాతవ్యాని.॥౫౩॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! నీవు (దివః) సూర్యుడు మరియు (పృథివ్యాః) పృథివిద్వారా (ఉద్భృతమ్) ఉత్కృష్టతతో ధారణ మొనర్చిన (ఓజః) పరాక్రమమును (పరి, యజ) అన్ని వైపులనుండి ఈయుము (వనస్పతిభ్యః) వటవృక్షము మున్నగు వనస్పతులచే (ఆభృతమ్) చక్కగా పుష్టపరచబడిన (సహః) బలమును (పరి) సకల దిశలనుండియును ఇమ్ము (అపామ్) జలసంబంధముతో (ఓజ్మానమ్) పరాక్రమవంతమగు రసమును (పరి) నలుదిశలనుండి ఈయుము (ఇన్ద్రస్య) సూర్యుని (గోభిః) కిరణములనుండి (ఆవృతమ్) కలిసి మెరయుచున్నట్టి (వజ్రమ్) వజ్రమువంటి (రథమ్) యానమును (హవిషా) గ్రహణముతో సంగతపరచుము.॥౫౩॥

భావార్థము :-మానవులు పృథివి మున్నగు మహాభూతములతో మరియు వానిచే ఉత్పన్నమైన సృష్టిసంబంధముతో బలపరాక్రమములను వృద్ధిపరచుకొనవలెను. మరియు వాని యోగముతో విమానాది యానములను నిర్మించవలెను.॥౫౩॥

53. O learned person, give us the vitality possessed by the Sun and Eath, the strength of trees, the vitalising juice of waters. Fill thy car with warlike weapons shining like the sun's rays!.

౧౬౩౦. ఇన్ద్రస్యేత్యస్య భారద్వాజ ఋషిః, వీరో దేవతా, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౦ ఇన్ద్రస్య వజ్రో మరుతామనీకం మిత్రస్య గర్భో వరుణస్య నాభిః।
సేమాం నో హవ్యదాతిం జుషాణో దేవ రథ ప్రతి హవ్యా గృభాయ ॥౫౪॥

ప.వి:- ఇన్ద్రస్య, వజ్రః, మరుతామ్, అనీకమ్, మిత్రస్య, గర్భః, వరుణస్య, నాభిః, సః, ఇమామ్, నః, హవ్యదాతిమితి హవ్య+దాతిమ్, జుషాణః, దేవ, రథ, ప్రతి, హవ్యా, గృభాయ.॥౫౪॥

పదార్థః :- (ఇన్ద్రస్య) విద్యుతః (వజ్రః) నిపాతః (మరుతామ్) మనుష్యాణామ్ (అనీకమ్) సైన్యమ్ (మిత్రస్య) సఖ్యుః (గర్భః) అన్తస్థ ఆశయః (వరుణస్య) శ్రేష్ఠస్య (నాభిః) ఆత్మనో మధ్యవర్తీ విచారః (సః) (ఇమామ్) ప్రత్యక్షామ్ (నః) అస్మాన్ (హవ్యదాతిమ్) దాతవ్యానాం దానమ్ (జుషాణః) సేవమానః (దేవ) దివ్యవిద్య (రథ) రమణీయస్వరూప (ప్రతి) (హవ్యా) ఆదాతుమర్హాణి వస్తూని (గృభాయ) గృహాణ.॥౫౪॥

అన్వయః :-హే దేవ! రథేమాం హవ్యదాతిం జుషాణస్సు త్వం య ఇన్ద్రస్య వజ్రో మరుతామనీకం మిత్రస్య గర్భో వరుణస్య నాభిరస్య తం నోఽస్మాన్ హవ్యా చ ప్రతి గృభాయ.॥౫౪॥

భావార్థః :-యేషాం మనుష్యాణాం సేనాఽతిశ్రేష్ఠా విద్యుద్విద్యా మిత్రాశయ ఆప్తవిచారో విద్యాదిదానఞ్చ స్వీకృతాని సన్త్యన్యేభ్యో దేయాని చ తే సర్వతో మఙ్గలావృతాః స్యుః.॥౫౪॥

పదార్థము :-(దేవ) ఉత్తమ విద్యావంతుడవు (రథ) రమణీయ స్వరూపుడవగు విద్వాంసుడా (ఇమామ్) ఈ (హవ్యదాతిమ్) ఈయదగిన పదార్థముల దానమును (జుషాణః) సేవించుచు (సః) పైన దెలిపిన నీవు (ఇన్ద్రస్య) విద్యుత్తు (వజ్రః) పాతము [పడుట] (మరుతామ్) మానవుల (అనీకమ్) సేన (మిత్రస్య) మిత్రుల (గర్భః) అంతఃకరణముయొక్క ఆశయము, మరియు (వరుణస్య) శ్రేష్ఠుని (నాభిః) ఆత్మయొక్క మధ్య వర్తిత్వాలోచనలను (నః) మరియు మమ్మును (హవ్య) గ్రహించదగిన పదార్థములను (ప్రతి గృభాయ) ప్రతిగ్రహించుము [స్వీకరించుము]. ॥౫౪॥

భావార్థము :-ఏ మనుష్యుల సేనలు అతిశ్రేష్ఠములు, విద్యుద్విద్యలు, మిత్రుల ఆశయములను, ఆప్తులగు సత్యవక్తల ఆలోచనములను మరియు విద్యాదులదానములను స్వీకరించుచు, ఇతరులకును ఇచ్చుచుండునో అవి అన్నివైపులనుండి శుభములను విజయములను పొందునవిగానుండును. ॥౫౪॥

54. O beautiful, highly educated person accepting gifts we offer, know the significance of the fall of lightning, realise the force of the army of men, the inner feelings of friends, the promptings of the soul of the virtuous, and enjoy our company, and all acceptable objects!.

౧౬౩౧. ఉపశ్వాసయేత్యస్య భారద్వాజ ఋషిః, వీరా దేవతాః, భురిక్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౧ ఉప శ్వాసయ పృథివీముత ద్యాం పురుత్రా తే మనుతా విష్ఠిత ఞ్జగత్।

స దున్దుభే సజూరిన్ద్రేణ దేవైర్దూరాద్దవీయోఽఅప సేధ శత్రూన్॥౫౫॥

ప. వి:- ఉప, శ్వాసయ, పృథివీమ్, ఉత, ద్యామ్, పురుత్రేతి పురు+ త్రా, తే, మనుతామ్, విష్ఠితమ్, విష్ఠితమితి వి+ స్థితమ్, జగత్, సః, దున్దుభే, సజూరితి సజూః, ఇన్ద్రేణ, దేవైః, దూరాత్, దవీయః, అప, సేధ, శత్రూన్. ॥౫౫॥

పదార్థః :- (ఉప) (శ్వాసయ) ప్రాణయ (పృథివీమ్) అన్తరిక్షమ్ (ఉత) అపి (ద్యామ్). విద్యుత్ప్రకాశమ్ (పురుత్రా) బహువిధమ్ (తే) తవ (మనుతామ్) విజానాతు (విష్ఠితమ్) వ్యాప్తమ్ (జగత్) (సః) (దున్దుభే) దున్దుభిరివ గమ్భీరగర్జన! (సజూః) సంయుక్తః (ఇన్ద్రేణ) ఐశ్వర్యేణ యుక్తైః (దేవైః) దివ్యైర్విద్వద్భిర్గుణైర్వా (దూరాత్) (దవీయః) అతిదూరమ్ (అప) (సేధ) దూరీకురు (శత్రూన్). ॥౫౫॥

అన్వయః :- హే దున్దుభే! సత్వమిన్ద్రేణ దేవైః సజూర్దూరాచ్ఛత్రూన్ దవీయోపసేధ పురుత్రా పృథివీముత ద్యాముపశ్వాసయ భవాన్ తాభ్యాం విష్ఠితం జగన్మనుతాం తస్య తే రాజ్యమానన్దితం స్యాత్. ॥౫౫॥

భావార్థః :- యే మనుష్యా విద్యుద్విద్యాజైరస్త్రైః శత్రూన్ దూరే ప్రక్షిప్యైశ్వర్యేణ విదుషో దూరాదాహూయ సత్కృత్య రన్తరిక్షవిద్యుద్భ్యాం వ్యాప్తం సర్వం జగద్విజ్ఞాయ వివిధా విద్యాః క్రియాః సాధయేయుస్తే జగదానన్దయితారః స్యుః. ॥౫౫॥

పదార్థము :-(దున్దుభే) భేరివలె గర్జించువాడా! (సః) నీవు (ఇన్ద్రేణ) ఐశ్వర్యవంతుడవు (దేవైః) ఉత్తమ విద్వాంసులతో లేక శ్రేష్ఠగుణములతో (సజూః) సంయుక్తముగ (దూరాత్) దూరమునుండియును (దవీయః) అతిదూరమునగల (శత్రూన్) శత్రువులను (అపసేధ) తరిమివేయుము (పురుత్రా) అనేక విధములగు (పృథివీమ్) ఆకాశమును, పృథివి (ఉత) మరియు (ద్యామ్) విద్యుత్ప్రకాశమును (ఉపశ్వాసయ) సమీపముననే జీవనధారణ మొనర్పజేయుము. నీవు అంతరిక్షము మరియు విద్యుత్తు చే (విష్ఠితమ్) వ్యాప్తమైయున్న (జగత్) సంసారమును (మనుతామ్) తెలిసికొనుము అట్టిచో (తే) నీ రాజ్యము ఆనందితమగును. ॥౫౫॥

భావార్థము :- ఏ మానవులు విద్యుద్విద్యచే సిద్ధపరచబడిన అస్త్రములచే శత్రువులను నాశమొనర్చి దూరస్థవిద్వాంసులను పిలుచుకొని ఐశ్వర్యములతో సత్కరించెదరో అంతరిక్షము మరియు విద్యుత్తుతో వ్యాప్తమైయున్న సర్వజగత్తును దెలిసికొని అనేక విధములగు విద్యలు మరియు క్రియలను సాధించెదరో వారు ప్రపంచమును ఆనందపరచు వారగుదురు. ॥౫౫॥

55. O commander, thundering aloud like the drum, being full of supremacy, with the help of the learned, drive thou afar, yea, very far, our foemen, Grant life to the denizens

of the Earth, and persons exalted like Heaven. Regqrd the world as pervaded with space and lightning. May thy rule give thee pleasure!.

౧౬౩౨. ఆక్రన్దయేత్యస్య భారద్వాజ ఋషిః, వాదయితారో వీరా దేవతాః, భురిక్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః

రాజపురుషైః కిం కర్తవ్యమిత్యాహ. రాజపురుషు లేమి చేయవలయునను విషయము.

౧౬౩౨ ఆ క్రన్దయ బల మోజో న ఆధా ని ష్టనిహి దురితా బాధమానః।

అప ప్రోథ దున్దుభే దుచ్ఛునా ఇత ఇన్ద్రస్య ముష్టిరసి వీడయస్వ ॥౫౬॥

ప. వి:- ఆ, క్రన్దయ, బలమ్, ఓజః, నః, ఆ, ధాః, నిః, స్తనిహి, దురితేతి దుః+ ఇతా, బాధమానః, అప, ప్రోథ, దున్దుభే, దుచ్ఛునాః, ఇతః, ఇన్ద్రస్య, ముష్టిః, అసి, వీడయస్వ. ॥౫౬॥

పదార్థః :-(ఆ) (క్రన్దయ) సమన్తాదాహ్వాయ రోదయ వా (బలమ్) (ఓజః) పరాక్రమమ్ (నః) అస్మభ్యమ్ (ఆ) (ధాః) ధేహి (నిః) నితరామ్(స్తనిహి) విస్తృణీహి (దురితా) దుష్టాని వ్యసనాని (బాధమానః) నివారయన్ (అప) (ప్రోథ) పరి ప్రాప్నుహి (దున్దుభే) దుందుభిరివ గర్జితసేన! (దుచ్ఛునాః) దుష్టాః శ్వాన ఇవ వర్తమానాః (ఇతః) సేనాయాః (ఇన్ద్రస్య) విద్యుతః (ముష్టిః) ముష్టిరివ (అసి) (వీడయస్వ) దృఢయ. ॥౫౬॥

అన్వయః :-హే దున్దుభే! దురితా బాధమానస్త్వం నో బలమాక్రన్దయౌజ ఆధాః సైన్యం ని ష్టనిహి యే దుచ్ఛునాస్తానపాక్రన్దయ యతస్త్వం ముష్టిరసి తస్మాదిత ఇన్ద్రస్య వీడయస్వ సుఖాని ప్రోథ. ॥౫౬॥

భావార్థః :- రాజపురుషైః శ్రేష్ఠాః సత్కర్తవ్యా దుష్టా రోదనీయాః సర్వేషాం దుర్వ్యసనాని దూరీకారయిత్వా సుఖాని ప్రాప్తవ్యాని. ॥౫౬॥

పదార్థము :- (దున్దుభే) భేరివలె గర్జించునట్టి సేనలు గల ఓ సేనాధిపతీ! (దురితా) దుర్వ్యసనములను (బాధమానః) వదలివేయుచు నీవు (నః) మా నిమిత్తము (బలమ్) బలమును (ఆ, క్రన్దయ) అందించుము (ఓజః) పరాక్రమమును (ఆ, ధాః) శ్రేష్ఠరూపమున ధారణ మొనర్పుము, సైన్యములను (నిష్టనిహి) విస్తృత పరచుము (దుచ్ఛునాః) దుష్టశునకముల వలె నుండువారిని (అప) వికృతరూపమున నేడ్పించుము. ఈ కారణమున నీవు (ముష్టిః) పిడికిళ్లవంటి ప్రబంధకర్తవునై (అసి) ఉన్నావు. కావున (ఇతః) ఈ సైన్యములతో (ఇన్ద్రస్య) విద్యుత్తు అంగవములను (వీడయస్వ) దృఢపరచుము మరియు సుఖములను (ప్రోథ) పూర్ణమొందించుము. ॥౫౬॥

భావార్థము :- రాజపురుషులు దుష్టులనేడ్పించుచు శ్రేష్ఠులను సత్కరించవలెను. మరియు సకల జనుల దుర్వ్యసనములను దొలగించి సుఖప్రాప్తిని గలిగించవలెను. ॥౫౬॥

56. O coomander, whose army thunders like the war drum, drive away all dangers, fill us full of vigour, gain supremacy, expand the army, make those weep, who behave like depraved dogs, let thy administration be well knit like the fist, make efficient arrangements for electricity in the army, and enjoy all comforts!

౧౬౩౩. ఆమూరిత్యస్య భారద్వాజ ఋషిః, వాదయితారో వీరా దేవతాః, భురిక్పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౩ ఆమూరజ ప్రత్యావర్తయేమాః కేతుమద్దున్దుభిర్వావదీతి ।
సమశ్వపర్ణాశ్చరన్తి నో నరో౽స్మాకమిన్ద్ర రథినో జయన్తు॥౫౭॥

ప.వి:- ఆ, అమూః, అజ, ప్రత్యావర్తయేతి ప్రతి+ ఆవర్తయ, ఇమాః, కేతుమదితి కేతుమత్, దున్దుభిః, వావదీతి, సమ్, అశ్వపర్ణా ఇత్యశ్వ+పర్ణాః, చరన్తి, నః, నరః, అస్మాకమ్, ఇన్ద్ర, రథినః, జయన్తు. ॥౫౭॥

పదార్థః :- (ఆ) సమన్తాత్ (అమూః) శత్రుసేనాః (అజ) ప్రక్షిప (ప్రత్యావర్తయ) (ఇమాః) స్వసేనాః (కేతుమత్) కేతః ప్రశస్తా ధ్వజా యాసు తాః. అత్ర స్త్రీప్రత్యయస్య లుక్. (దున్దుభిః) (వావదీతి) (సమ్) (అశ్వపర్ణాః) అశ్వానాం పర్ణాని పాలనాని యాసు సేనాసు తాః (చరన్తి) గచ్ఛన్తి (నః) అస్మాన్ (నరః) నాయకాః (అస్మాకమ్) (ఇన్ద్ర) పరమైశ్వర్యయుక్త (రథినః) ప్రశస్తరథయుక్తా వీరాః (జయన్తు). ॥౫౭॥

అన్వయః :- హే ఇన్ద్ర! త్వమమూరాజ ఇమాః కేతుమత్ ప్రత్యావర్తయ. యథా దున్దుభిర్వావదీతి తథా నో౽శ్వపర్ణాః సఞ్చరన్తి. యే౽స్మాకం రథినో నరః శత్రూఞ్జయన్తు తే సత్కృతాః స్యుః. ॥౫౭॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే రాజపురుషాః శత్రుసేనా నివర్తయితుం స్వసేనా యోధయితుం సమర్థాః స్యుస్తే సర్వత్ర శత్రూఞ్జేతుం శక్నుయుః. ॥౫౭॥

పదార్థము :- (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు రాజపురుషా! నీవు (అమూః) శత్రుసైన్యములను (ఆ, అజ) దూరముగా తరిమివేయుము (కేతుమత్) ధ్వజముగల (ఇమాః) ఈ మనసైన్యమును (ఆవర్తయ) తిరిగి

తీసికొని రమ్ము. ఎట్లు (దున్దుభిః) భేరి (వావదీతి) అత్యంతముగ మ్రోగునో (అస్మాకమ్) మాయొక్క (రథినః) ప్రశంసనీయ రథిక వీరులను (నరః) శత్రునాయకులను (జయన్తు) ఎవరు జయించెదరో వారు బాగుగా సత్కరించబడెదరు గాక! ॥౫౭॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ రాజపురుషులు శత్రుసైన్యములను పరాజయపరచి స్వంతసైన్యములను యుద్ధమొనర్చుటకు సమర్థవంతమొనర్చెదరో వారు సర్వత్ర శత్రువులపై విజయమును సాధించెదరు. ॥౫౭॥

57. O commander, drive thither away the troops of the enemy, and bring back ours safe after victory. Let our cavalry march forth, in accompaniment with the beating of war-drums. Let our car-warriors be triumphant!.

౧౬౩౪. ఆగ్నేయ ఇత్యస్య భారద్వాజ ఋషిః, విద్వాంసో దేవతాః, భురిగత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ కీదృశాః పశవః కింగుణా ఇత్యాహ. ఏ పశువు లెటువంటి గుణములుగలవి?

౧౬౩౪ ఆగ్నేయః కృష్ణగ్రీవః సారస్వతీ మేషీ బభ్రుః సౌమ్యః పౌష్ణః శ్యామః
శితిపృష్ఠో బార్హస్పత్యః శిల్పో వైశ్వదేవ ఐన్ద్రో ఽరుణో మారుతః
కల్మాష ఐన్ద్రాగ్నః సꣳహితో ఽధోరామః సావిత్రో వారుణః
కృష్ణ ఏకశితిపాత్పేత్వః ॥౫౮॥

ప.వి:- ఆగ్నేయః, కృష్ణగ్రీవ ఇతి కృష్ణ+గ్రీవః, సారస్వతీ, మేషీ, బభ్రుః సౌమ్యః పౌష్ణః, శ్యామః, శితిపృష్ఠ ఇతి శితి+పృష్ఠః, బార్హస్పత్యః, శిల్పః, వైశ్వదేవ ఇతి వైశ్వ + దేవః, ఐన్ద్రః, అరుణః, మారుతః, కల్మాషః, ఐన్ద్రాగ్నః, సꣳహిత ఇతి సమ్+హితః, అధోరామ ఇత్యధః +రామః, సావిత్రః,వారుణః, కృష్ణః, ఏకశితిపా దిత్యేక+శితిపాత్, పేత్వః.॥౫౮॥

పదార్థః :- (ఆగ్నేయః) అగ్నిదేవతాకః (కృష్ణగ్రీవః) కృష్ణా గ్రీవా యస్య సః (సారస్వతీ) సరస్వతీదేవతాకా (మేషీ) (బభ్రుః) ధూమ్రవర్ణః (సౌమ్యః) సోమదేవతాకః (పౌష్ణః) పూషదేవతాకః (శ్యామః) శ్యామవర్ణః (శితిపృష్ఠః) కృష్ణపృష్ఠః (బార్హస్పత్యః) బృహస్పతిదే

వతాకః. (శిల్పః) నానావర్ణః (వైశ్వదేవః) విశ్వదేవదేవతాకః (ఐన్ద్రః) ఇన్ద్రదేవతాకః (అరుణః) రక్తవర్ణః (మారుతః) మరుద్దేవతాకః (కల్మాషః) శ్వేతకృష్ణవర్ణః (ఐన్ద్రాగ్నః) ఇన్ద్రాగ్నిదైవత్యః (సంహితః) దృఢాఙ్గః (అధోరామః) అధఃక్రీడీ (సావిత్రః) సవితృదేవతాకః (వారుణః) వరుణదైవత్యః (కృష్ణః) (ఏకశితిపాత్) ఏకః శితిః పాదోఽస్య (పేత్వః) పతనశీలః.।౫౮॥

అన్వయః:- హే మనుష్యాః! యూయం య ఆగ్నేయః స కృష్ణగ్రీవో యా సారస్వతీ సా మేషీ యః సౌమ్యః స బభ్రుర్యః పౌష్ణః స శ్యామో, బార్హస్పత్యః స శితిపృష్ఠో యో వైశ్వదేవః స శిల్పో య ఐన్ద్రః సోఽరుణో యో మారుతః స కల్మాషః య ఐన్ద్రాగ్నః స సంహితో, యః సావిత్రః సోఽధోరామో య ఏకశిపాత్పేత్వః కృష్ణః స వారుణ శ్చేత్యేతాన్ విజానీత.।౫౮॥

భావార్థః :-హే మనుష్యాః! యుష్మాభిర్యద్యద్దైవత్యా యే యే పశవో విఖ్యాతాస్తే తత్తద్గుణా ఉపదిష్టాః సన్తీతి వేద్యమ్.।౫౮॥

పదార్థము :-ఓ మానవులారా! మీరు (ఆగ్నేయః) అగ్ని దేవతగల, అనగా అగ్నియొక్క గుణములతో గూడియున్న యా (కృష్ణగ్రీవః) నల్లనికంఠము గల ఏ పశువు (సారస్వతీ) సరస్వతి, అనగా వాణివంటి గుణములుగల (మేషీ) గొఱ్ఱె (సౌమ్యః) చంద్రుని గుణములుగల యా (బభ్రుః) ధూమ్రవర్ణముగల పశువు ఎయ్యది (పౌష్ణః)పుష్టి మున్నగు గుణములుగలది (శ్యామః) శ్యామవర్ణముగల పశువు ఏది (బార్హస్పత్యః) మహా ఆకాశాదుల పాలనాది గుణములుగల (శితిపృష్ఠః) నల్లని వీపుగల పశువు ఏది (వైశ్వదేవః) సకల విద్వాంసుల గుణములుగల యది (శిల్పః) అనేక వర్ణములతో గూడిన, ఎయ్యది (ఐన్ద్రః) సూర్యగుణములుగల యట్టి (అరుణః) ఎఱ్ఱనివర్ణముగల ఏది (మారుతః) వాయువుగుణములుగల అది (కల్మాషః) కల్మాష [కరక (ఖాకి)] వర్ణములతో గూడిన ఏది (ఐన్ద్రాగ్నః) సూర్యాగ్నుల గుణములుగల యది (సంహితః) లావు, దృఢమైన అంగములుగలది (సావిత్రః) సూర్యగుణములుగల యది (అధోరామః) క్రింద దిరుగుచుండు పక్షి ఏది (ఏకశితిపాత్) ఒక పాదమునలుపుగలిగి (పేత్వః) ఎగురునట్టి మరియు (కృష్ణః) నల్లని వర్ణముతో గూడిన యది (వారుణః) జలము శాంత్యాది గుణములు గలిగియుండునో ఈ విధముగా ఈ యన్నిటిని బాగుగా దెలిసికొనుము.।౫౮॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ యే దేవతగుణములు గల ఏ యే పశుపక్ష్యాదులు విఖ్యాతములై యున్నవో అవి ఆ యా గుణముల యుపదేశమొనర్చబడె వని మీరు తెలిసికొనుట యోగ్యమైయున్నది. ।౫౮॥

58. The balck necked nimal is ferocious like fire; the ewe is milk like speech; the brown animal is calm and pleasant like the Moon; the dusky animal is strong in body; the black - backed animal is fiery like the Sun; the dappled animal possesses various qualities; the red animal is full of heat like the Sun; the black and white coloured animal is fast like the air; the strong bodied animal possesses the qualities of the Sun and fire; the bird that flies low is furious like the Sun; the black coloured bird with one foot is calm and peaceful like water.

౧౬౩౫. అగ్నయ ఇత్యస్య భారద్వాజ ఋషిః, అగ్న్యాదయో దేవతాః, భురిగతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౫ అగ్నయేఽనీకవతే రోహితాఞ్జిరనడ్వా నధోరామౌ సావిత్రౌ పౌష్ణౌ
రజతనాభీ వైశ్వదేవౌ పిశఙ్గౌ తూపరౌ మారుతః, కల్మాషఽఆగ్నేయః
కృష్ణోఽజః సారస్వతీ మేషీ వారుణః పేత్వః॥౫౮॥

ప.వి:- అగ్నయే, అనీకవత ఇత్యనీక+వతే, రోహితాఞ్జిరితి రోహిత+అఞ్జిః, అనడ్వాన్, అధోరామావిత్యధః + రామౌ, సావిత్రౌ, పౌష్ణౌ, రజతనాభీ ఇతి, రజత+నాభీ, వైశ్వదేవావితి వైశ్వ+దేవౌ, పిశఙ్గౌ, తూపరౌ, మారుతః, కల్మాషః, ఆగ్నేయః, కృష్ణః, అజః, సారస్వతీ, మేషీ, వారుణః, పేత్వః.॥౫౮॥

పదార్థః :- (అగ్నయే) విజ్ఞానాదిగుణప్రకాశాయ (అనీకవతే) ప్రశస్తసేనాయుక్తాయ (రోహితాఞ్జిః) రోహితాః రక్తా అఞ్జయో అక్షణాని యస్య సః (అనడ్వాన్) వృషభః (అధోరామౌ) అధోభాగే శ్వేతవర్ణౌ (సావిత్రౌ) సవితృగుణౌ (పౌష్ణౌ) పూషదైవత్యౌ (రజతనాభీ) రజతవర్ణనాభియుక్తౌ (వైశ్వదేవౌ) (పిశఙ్గౌ)పీతవర్ణౌ (తూపరౌ) అవిద్యమానశృఙ్గౌ (మారుతః) మరుద్దైవత్యః (కల్మాషః) (ఆగ్నేయః) అగ్నిదైవత్యః (కృష్ణః) (అజః)(సారస్వతీ)వాక్గుణః (మేషీ) (వారుణః)జలగుణః (పేత్వః) శీఘ్రగామీ.॥౫౮॥

అన్వయః :-హే మనుష్యాః! యూయం యేఽనీకవతేఽగ్నయే రోహితాఞ్జిరనడ్వాన్ సావిత్రావధోరామౌ పౌష్ణౌ రజతనాభీ వైశ్వదేవౌ తూపరౌ పిశఙ్గౌ మారుతః కల్మాషః ఆగ్నేయః. కృష్ణోఽజః సారస్వతీ మేషీ వారుణః పేత్వశ్చాస్తి తాన్యథాగుణం సంప్రయోజయ.॥౫౮॥

భావార్థః :-అత్ర పశూనాం యావన్తో గుణా ఉక్తాస్తే సర్వే గుణా ఏకస్మిన్నగ్నౌ సంహితాః సన్తీతి వేద్యమ్.॥౫౮॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు (అనీకవతే) ప్రశంసనీయసైన్యములు గలవాడునగు (అగ్నయే) విజ్ఞానాది గుణములు గలిగిన సేనాపతికొరకు (రోహితాఞ్జిః) ఎఱుపుచిహ్నములుగల (అనడ్వాన్) ఎద్దులు

(సావిత్రౌ) సూర్యగుణములు గలవి (అధోరామౌ) క్రింది భాగమున శ్వేతవర్ణముగలవి (పౌష్ణౌ) పుష్టి మున్నగు గుణములతో గూడినవి (రజతనాభీ) వెండివంటి వర్ణముగల నాభి గలవి (వైశ్వదేవౌ) సమస్తవిద్వాంసుల సంబంధముగలవి (తూపరౌ) శృంగములు [కొమ్ములు] లేనివి (పిశఙ్గా) పసుపు వర్ణము గల రెండు పశువులు (మారుతః) వాయుదేవతగా గలవి (కల్మాషః) కరక [ఖాకీ] వర్ణముగలవి (ఆగ్నేయః) అగ్నిదేవతగలవి (కృష్ణః, అజః) నల్లని మేక (సారస్వతీ) వాణియొక్క గుణములు గలవి (మేషీ) గొఱ్ఱె మరియు (వారుణః) జలముల గుణముగలవి (పేత్వః) ఏ శీఘ్రగామి పశువులు గలవో ఆ యన్నిటిని వానిగుణముల ననుసరించి కార్యములందు వినియోగించుడు. ॥౫౯॥

భావార్థము :-ఈ మంత్రమున పశువులగుణములెన్ని తెలుపబడినవో అవి ఒక్క అగ్నియందే చేరియున్నవి. ఈ విషయమును తెలిసికొనవలయును. ॥౫౯॥

59. A red - marked ox is strong and strenuous like the learned commander of the army; animals with white spots below are active like the Sun; animals with silvery navel are full of force; yellow hornless animals are imbued with many qualities; balck and white animal is swift like air; the balck - faced he - goat is ferocious like fire; the ewe is sweet like speech; the fast running animal is fast like water.

౧౬౩౬. అగ్నయ ఇత్యస్య భారద్వాజ ఋషిః, అగ్న్యాదయో దేవతాః, పూర్వస్య విరాట్ ప్రకృతిః,

వైరాజాభ్యామిత్యుత్తరస్య ప్రకృతిశ్ఛన్దః, ధైవతః స్వరః.

కీదృశా జనాః కార్యాణి సాద్ధుం శక్నువన్తీత్యాహ.

ఎటువంటి మానవులు కార్యములను సాధించగల రను విషయము.

౧౬౩౬ అగ్నయే గాయత్రాయ త్రివృతే రాథన్తరాయాష్టాకపాలఽఇన్ద్రాయ త్రైష్టుభాయ పఞ్చదశాయ బార్హతాయైకాదశకపాలో విశ్వేభ్యో దేవేభ్యో జాగతేభ్యః సప్త దశేభ్యో వైరూపేభ్యో ద్వాదశకపాలో మిత్రావరుణాభ్యామానుష్టుభాభ్యామేక విꣳశాభ్యాం వైరాజాభ్యాం పయస్యా బృహస్పతయే పాఙ్క్తాయ త్రిణవాయ శాక్వ రాయ చరుః సవిత్రఽఔష్ణిహాయ త్రయస్త్రిꣳశాయ రైవతాయ ద్వాదశకపాలః ప్రాజాపత్యశ్చరురదిత్యై

విష్ణుపత్న్యై చరురగ్నయే వైశ్వానరాయ ద్వాదశ
కపాలో౽నుమత్యా౽అష్టాకపాలః॥౬౦॥

ప.వి:- అగ్నయే, గాయత్రాయ, త్రివృత ఇతి త్రి+వృతే, రాథన్తరాయేతి, రాథమ్ +తరాయ, అష్టాకపాల ఇత్యష్టా+కపాలః, ఇన్ద్రాయ, త్రైష్టుభాయ, త్రైస్తుభాయేతి త్రై+స్తుభాయ, పఞ్చదశాయేతి పఞ్చ+దశాయ బార్హతాయ, ఏకాదశకపాల ఇత్యేకాదశ+కపాలః, విశ్వేభ్యః, దేవేభ్యః, జాగతేభ్యః, సప్తదశేభ్య ఇతి సప్త+దశేభ్యః, వైరూపేభ్యః, ద్వాదశకపాల ఇతి ద్వాదశ+కపాలః, మిత్రావరుణాభ్యామ్, ఆనుష్టుభాభ్యామ్, ఆనుస్తుభాభ్యా మిత్యాను +స్తుభాభ్యామ్। ఏకవింశాభ్యామిత్యేక, వింశాభ్యామ్, వైరాజాభ్యామ్, పయస్యా, బృహస్పతయే, పాఙ్క్తాయ, త్రిణవాయ, త్రినవాయేతి త్రి+నవాయ, శాక్వరాయ, చరుః సవిత్రే, ఔష్ణిహాయ, త్రయస్త్రింశాయేతి త్రయః+త్రింశాయ,రైవతాయ, ద్వాదశకపాల ఇతి ద్వాదశ + కపాలః ప్రాజాపత్య ఇతి ప్రాజా + పత్యః, చరుః, అదిత్యై, విష్ణుపత్న్యా ఇతి విష్ణు+ పత్న్యై, చరుః, అగ్నయే, వైశ్వానరాయ, ద్వాదశ కపాల ఇతి ద్వాదశ+కపాలః, అనుమత్యా ఇత్యను+మత్యై, అష్టాకపాల ఇత్యష్టా+కపాలః.॥౬౦॥

పదార్థః :-(అగ్నయే) పావకాయ (గాయత్రాయ) గాయత్రాదిఛన్దోవిజ్ఞాపితాయ (త్రివృతే) యస్త్రిభిః సత్వరజస్తమోగుణైర్యుక్తస్తస్మై (రాథన్తరాయ) యో రథైః సముద్రాదీంస్తరతి తస్మై (అష్టాకపాలః) అష్టసు కపాలేషు సంస్కృతః (ఇన్ద్రాయ) ఐశ్వర్యాయ (త్రైష్టుభాయ) త్రిష్టుప్ఛందసా ప్రఖ్యాతాయ (పఞ్చదశాయ) పఞ్చ దశ చ యస్మిన్ సన్తి తస్మై (బార్హతాయ)

బృహతాం సవృద్ధినే (ఏకాదశకపాలః) ఏకాదశసు కపాలేషు సంస్కృతః పాకః (విశ్వేభ్యః) సమస్తేభ్యః (దేవేభ్యః) దివ్యగుణేభ్యో జనేభ్యః (జాగతేభ్యః) జగతీబోధితేభ్యః (సప్తదశేభ్యః) ఏతత్సఙ్ఖ్యయా సంఖ్యాతేభ్యః (వైరూపేభ్యః) వివిధస్వరూపేభ్యః (ద్వాదశకపాలః) ద్వాదశసు కపాలేషు సంస్కృతః (మిత్రావరుణాభ్యామ్) ప్రాణోదానాభ్యామ్ (అనుష్టుభాభ్యామ్) (ఏకవింశాభ్యామ్) ఏతత్సఙ్ఖ్యాయుక్తాభ్యామ్ (వైరాజాభ్యామ్) విరాట్ఛన్దోజ్ఞాపితాభ్యామ్ (పయస్యా) పయసి జలే కుశలౌ (బృహస్పతయే) బృహతాం పాలకాయ (పాఙ్క్తాయ) పఙ్క్తిషు సాధవే (త్రిణవాయ) త్రిభిః కర్మోపాసనా జ్ఞానైః స్తుతాయ (శాక్వరాయ) శక్తిజాయ (చరుః) పాకః (సవిత్రే) ఐశ్వర్యోత్పాదకాయ (ఔష్ణిహాయ) ఉష్ణిగ్బోధితాయ (త్రయస్త్రింశాయ) ఏతత్సఙ్ఖ్యాతాయ (రైవతాయ) ధనసవృద్ధినే (ద్వాదశకపాలః) ద్వాదశసు కపాలేషు సంస్కృతః (ప్రాజాపత్యః) ప్రజాపతిదేవతాకః (చరుః) స్థాలీపాకః (అదిత్యై) అఖణ్డితాయా అన్తరిక్షరూపాయై (విష్ణుపత్న్యై) విష్ణునా వ్యాపకేన పాలితాయై (చరుః) పాకః (అగ్నయే) విద్యుద్రూపాయ (వైశ్వానరాయ) విశ్వేషు సర్వేషు నరేషు రాజమానాయ (ద్వాదశకపాలః) (అనుమత్యై)యానుమన్యతే తస్యై (అష్టాకపాలః) అష్టసు కపాలేషు సంపాదితః.॥౬౦॥

అన్వయః:-హే మనుష్యాః! యుష్మభిస్త్రివృతే రాథన్తరాయ గాయత్రాయాగ్నయేఽష్టాకపాలః, పఞ్చదశాయ త్రైష్టుభాయ బార్హతాయేన్ద్రాయైకాదశకపాలో విశ్వేభ్యో జాగతేభ్యః సప్తదశేభ్యో వైరూపేభ్యో దేవేభ్యో ద్వాదశకపాల అనుష్టుభాభ్యామేకవింశాభ్యాం వైరాజాభ్యాం మిత్రావరుణాభ్యాం పయస్యా బృహస్పతయే పాఙ్క్తాయ త్రిణవాయ శాక్వరాయ చరురౌష్ణిహాయ త్రయస్త్రింశాయ రైవతాయ సవిత్రే ద్వాదశకపాలః. ప్రాజాపత్యశ్చరురదిత్యై విష్ణుపత్న్యై చరుర్వైశ్వానరాయాగ్నయే ద్వాదశకపాలోఽనుమత్యా అష్టా కపాలశ్చ నిర్మాతవ్యః.॥౬౦॥

భావార్థః:-యేఽగ్న్యాదిప్రయోగాయాష్టవిధాదీని యన్త్రాణి నిర్మిమీరంస్తే సృష్టైర్వ్యక్తైః పదార్థైరనేకాని కార్యాణి సాద్ధుం శక్నుయురితి.॥౬౦॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు (త్రివృతే) సత్వరజస్తమోగుణములు అను నీ మూడింటితో (రాథన్తరాయ) రథములు, అనగా జలయానములద్వారా సముద్రాదులను తరించునది (గాయత్రాయ) గాయత్రీ ఛందస్సు ద్వారా బోధించబడిన (అగ్నయే) అగ్నికొరకు (అష్టాకపాలః) ఎనిమిది మట్టి పాత్రలందు సంస్కరించబడినవి (పంచదశాయ) పదునైదు విధములగు (త్రైష్టుభాయ) త్రిష్టుప్ ఛందస్సుతో ప్రఖ్యాతమైనవి (బార్హతాయ) పెద్దవారితో సంబంధముంచునట్టి (ఇన్ద్రాయ) ఐశ్వర్యముకొరకు (ఏకాదశకపాలః) పదునొకండు పాత్రలందు సంస్కరించబడిన పాకము (విశ్వేభ్యః) సమస్తమును (జాగతేభ్యః) జగతీఛందస్సుతో

హెచ్చరించబడిన (సప్తదశేభ్యః) పదునేడవది (వైరూపేభ్యః) అనేక విధముల రూపములుగల (దేవేభ్యః) దివ్యగుణశాలురగు మనుష్యులకొరకు (ద్వాదశకపాలః) పండ్రెండు పాత్రలందు సంస్కారమొనర్చబడిన పాకము (అనుష్టుభాభ్యామ్) అనుష్టుప్ఛందస్సుతో ప్రకాశితమైన (ఏకవింశాభ్యామ్) ఇరువదొకటవ (వైరాజాభ్యామ్) విరాట్ ఛందస్సు ద్వారా ఉపదేశించబడిన (మిత్రావరుణాభ్యామ్) ప్రాణోదానములకు (పయస్యా) జలక్రియలందు కుశలురగు విద్వాంసులు (బృహస్పతయే) పెద్దవారి [గొప్పభక్తుల] రక్షకుడు (పాంక్తాయ) పంక్తులందుశ్రేష్ఠుడు (త్రిణవాయ) జ్ఞానకర్మ ఉపాసనలచే స్తుతించబడిన (శాక్వరాయ) శక్తిద్వారా ప్రకటితుడైన వానికొరకు (చరుః) పాకవిశేషము (ఔష్ణిహాయ) ఉష్ణిక్ ఛందస్సుచే జాగ్రత్తపరచబడిన (త్రయ స్త్రింశాయ) ముప్పదిమూడవ (రైవతాయ) ధనముతో సంబంధముగలవాడు (సవిత్రే) ఐశ్వర్యము నుత్పన్నమొర్చువారికొరకు (ద్వాదశకపాలః) పండ్రెండు పాత్రములందు సంస్కరించబడిన (ప్రాజాపత్యః) ప్రజాపతి దేవతగల (చరుః) నోరు వెడల్పు పాత్రయందు పాకమొనర్చబడిన అన్నము (అదిత్యై) అఖండితము (విష్ణుపత్న్యై) సర్వవ్యాపకుడగు పరమేశ్వరునిచే రక్షితమగు అంతరిక్షరూపమునకై (చరుః) పాకము (వైశ్వానరాయ) సకల మానవులందు ప్రకాశమైయున్న (అగ్నయే) విద్యుద్రూపాగ్నికొరకు (ద్వాదశకపాలః) పండ్రెండు పాత్రలందు పక్వమైయున్న మరియు (అనుమత్యై) తరువాత విశ్వసించువానికొరకు (అష్టాకపాలః) ఎనిమిది పాత్రలయందు సిద్ధపరచి పాకమొనర్చవలయును. ॥౬౦॥

భావార్థము :- ఏ మనుష్యులు అగ్ని మున్నగు వానిని ప్రయోగపరచుటకై ఎనిమిది విధములగు యంత్రాదులను సిద్ధపరచుకొనెదరో వారు అట్టి ప్రసిద్ధ పదార్థములచే అనేక కార్యములను సాధించుకొన గలరు. ॥౬౦॥

60. To the fiery soul possessing th qualities of Sativa, Rajas and Tamas, the crosser of ocean by means of ships, expounded in Gayatri metre, should be offered the food cooked in eight pot-herds.. To the highly strong soul, well-verse in fiften kinds of Trishtup metre, be offered the food cooked in eleven pot-herds. To the divine porsons, endowed with diverse qualities, as described in all the seventeenfold Jagati metre, should be offered the food cooked in twelve potherds. To Pran and Udan delineated in Anushtup and twentyone fold virat metres, should be offered a mess of curdled milk. To the protectors of the great, sublime in assemblies, renowned in action, contemplation and knowledge, celebrated for strength should be offered special food. To the man acquiring supremacy, coupled with thirty three kinds of wealth, mentioned in Ushnik metre, should be offered the food cooked in twelve pot-herds. To father and mother should be offered the food prepared in the cooking pot; the same be offered to the entire space protected by the All-pervading God. To the brilliant amongst all men, shining like lightning, be offered the food cooked in twelve pot-herbs. For the follower, refined food should be prepared in eight pot-herds.

అస్మిన్నధ్యాయే అగ్నివిద్వద్గృహప్రాణాపానాఽధ్యాపకోపదేశకవాగశ్వాగ్నివిద్వత్ప్రశంసనీయపదార్థగృహద్వార రాత్రిదినశిల్పిశ్రీశస్త్రాస్త్రసేనాజ్ఞాని రక్షా పృష్ట్యుపకారగ్రహణవిఘ్నవివారణశత్రుసేనాపరాజయస్వసేనాసంగరక్షణ పశుగుణయజ్ఞానాం నిరూపణాదేతదర్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహ సంగతిరస్తీతి బోధ్యమ్.

ఈ యధ్యాయమునందు అగ్ని, విద్వాంసులు, గృహములు, ప్రాణాపానములు, అధ్యాపకోపదేశకులు, వాణి, అశ్వములు, ప్రశస్త పదార్థములు, గృహద్వారములు, పగలు, రాత్రి, శిల్పము, శోభ, శస్త్రాస్త్రములు, సైన్యములు, జ్ఞానుల రక్షణ, సృష్టిద్వారా ఉపకారమును పొందుట, విఘ్ననివారణము, శత్రుపరాజయము, స్వంతసైన్యముల సంగతము, మరియు రక్షణము, పశువుల గుణములు, యజ్ఞనిరూపణములుండుటచే ఈ ధ్యాయము యొక్క అర్థమునకు పూర్వాధ్యాయమందు చెప్పబడిన అర్థముతో సంబంధముగలదని యెరుగవలయును.

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యాణాం పరమవిదుషాం శ్రీ విరజానంద సరస్వతీస్వామినాం శిష్యేణ పరమహంసపరివ్రాజకాచార్యేణ శ్రీమద్దయానంద సరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం విభూషితే సుప్రమాణయుక్తే యజుర్వేదభాష్యే ఏకోనత్రింశోఽధ్యాయః సంపూర్ణః.

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్యభాషావిభూషిత
యజుర్వేదభాష్యమునందలి ఇరువది తొమ్మిదవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండ
లాంతర్గత బీబీపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు,
శిష్యుడుననగు 'చతుర్వేద భాష్యానువాద భాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ
పీఠాధిపతులునైన 'పం. లోకమలహరి సిద్ధాంతాచార్యుల'చే నొనర్చబడిన ఆంధ్రానువాదము;
పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదము నందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల
గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కలాప్రపూర్ణ, వేదతత్త్వ
వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు
లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య
'మల్లెల కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన
ఇరువదితొమ్మిదవఅధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

30వ అధ్యాయము - విషయసూచిక

ఇందులో 22మంత్రములు, 23ఛందస్సులు, 438పదములు, 1408అక్షరములు

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	ఈశ్వరునేమి ప్రార్థించవలయును?	౧-౪
2.	ఈశ్వరుని వలె రాజు కూడ చేయవలయు నను విషయము	౫
3.	రాజపురుషులేమి చేయవలయును?	౬-౨౨

అథ త్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే ద్వావింశతిర్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం.విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ। యద్భద్రం తన్న ఆ సువ ॥య.30.3॥

౧౬౩౭.దేవేత్యస్య నారాయణ ఋషిః, సవితా దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

తత్రాదావీశ్వరాత్కిం ప్రార్థనీయ మిత్యాహ. ఈశ్వరు నేమి ప్రార్థించవలయును?

౧౬౩౭ దేవ సవితః ప్ర సువ యజ్ఞం ప్ర సువ యజ్ఞపతిం భగాయ।

దివ్యో గన్ధర్వః కేతపూః కేతన్నః పునాతు వాచస్పతిర్వాచన్నః స్వదతు॥౧॥

ప.వి:- దేవ, సవితరితి సవితః,ప్ర, సువ,యజ్ఞమ్, ప్ర, సువ, యజ్ఞపతిమితి యజ్ఞ+పతిమ్, భగాయ, దివ్యః, గన్ధర్వః, కేతపూరితి కేత+పూః, కేతమ్, నః, పునాతు, వాచః, పతిః, వాచమ్, నః, స్వదతు.॥౧॥

పదార్థః :-(దేవ) దివ్యస్వరూప (సవితః) సకలైశ్వర్యయుక్త జగదుత్పాదక (ప్ర) ప్రకర్షేణ (సువ) సంపాదయ (యజ్ఞమ్) రాజధర్మాఖ్యమ్ (ప్ర) (సువ) ఉత్పాదయ (యజ్ఞపతిమ్) యజ్ఞస్య రాజ్యస్య పాలకమ్ (భగాయ) ఐశ్వర్యయుక్తాయ ధనాయ. భగ ఇతి ధననా.॥.నిఘం ౨.౧౦. (దివ్యః) దివి శుద్ధస్వరూపే భవః (గన్ధర్వః) యో గాం పృథివీం ధరతి సః (కేతపూః) యః కేతం విజ్ఞానం పునాతి సః (కేతమ్) ప్రజ్ఞానమ్. కేత ఇతి ప్రజ్ఞానా.॥.నిఘం.3.౯(నః) అస్మాకమ్ (పునాతు) పవిత్రయతు (వాచస్పతిః) వాణ్యాః పాలకః (వాచమ్) వాణీమ్ (నః) అస్మాకమ్ (స్వదతు) ఆస్వాదయతు. ॥౧॥

అన్వయః :- హే దేవ సవితర్జగదీశ్వర! త్వం యో దివ్యో గన్ధర్వః కేతపూ రాజా నః కేతం పునాతు యో వాచస్పతిర్నో వాచం స్వదతు తం యజ్ఞపతిం భగాయ ప్రసువ యజ్ఞఞ్చ ప్రసువ.॥౧॥

భావార్థః:-యో విద్యాశిక్షావర్ధకః శుద్ధగుణకర్మస్వభావో రాజ్యం పాతుం యథాయోగ్యైశ్వర్యవర్ధకో ధార్మికాణాం పాలకః పరమేశ్వరోపాసకః సకలశుభగుణాఢ్యో భవేత్స ఏవ రాజా భవితుం యోగ్యో భవతి. ॥౧॥

పదార్థము :-(దేవ) దివ్యస్వరూపుడవు (సవితః) సకలైశ్వర్యయుక్తుడవు, జగత్తునుత్పన్న పరచినవాడవగు ఓ జగదీశ్వరా (దివ్యః) శుద్ధస్వరూపమునందున్న (గన్ధర్వః) పృథివిని ధరించువాడు (కేతపూః) విజ్ఞానమును పవిత్రపరచు రాజు (నః) మాయొక్క (కేతమ్) బుద్ధిని (పునాతు) పవిత్రపరచుగాక! మరియు నే (వాచః) వాణియొక్క (పతిః) రక్షకుడు(నః)మాయొక్క (వాచమ్) వాణిని (స్వదతు) మృదువుమధురము కోమలత్వము, ప్రియమ్మైనదిగ నొనర్చునో, అట్టి (యజ్ఞపతిమ్) రాజ్యరక్షకుడగు రాజునకు (భగాయ) ఐశ్వర్యయుక్త ధనము కొరకు (ప్ర,సువ) ఉత్పన్నమొనర్చుము. మరియు (యజ్ఞమ్)రాజధర్మరూప యజ్ఞమును కూడ (ప్ర, సువ) సిద్ధపరచుము.॥౧॥

భావార్థము :-ఏ విద్వాంసుడు విద్య మరియు శిక్షణలను వృద్ధిపరచి శుద్ధ గుణ కర్మ స్వభావములతో గూడిన రాజ్యమును రక్షణ యొనర్చుటకు యథాయోగ్యముగ ఐశ్వర్యములను పెంపొందించువాడు, ధర్మాత్ముల రక్షకుడు, పరమేశ్వరుని ఉపాసించువాడు మరియు సమస్త శుభగుణములతో శోభించువాడు మాత్రము రాజ్యపాలనమొనర్చుటకు యోగ్యుడు. ॥౧॥

1. O Divine God, create for wealth and supremacy, the king, who is glorious, the protector of the Earth, the purifier of knowledge, the cleanser of our wisdom, the master of speech, who renders our speech sweet, smooth, mild and lovely. Make his rule successful!.

౧౬౩౮.తత్సవితురిత్యస్య నారాయణ ఋషిః, సవితా దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౮ తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।

ధియో యో నః ప్రచోదయాత్ ॥౨॥

ప.విః- తత్, సవితుః, వరేణ్యమ్, భర్గః, దేవస్య, ధీమహి, ధియః,యః,నః, ప్రచోదయాదితి ప్ర+చోదయాత్.॥౨॥

పదార్థః :-(తత్) (సవితుః) సమగ్రస్య జగదుత్పాదకస్య సర్వైశ్వర్యప్రదస్య (వరేణ్యమ్) వర్త్తుమర్హమత్యుత్తమమ్ (భర్గః) భృజ్జన్తి దుఃఖాని యస్మాత్తత్ (దేవస్య) సుఖప్రదాతుః (ధీమహి) ధరేమ (ధియః) ప్రజ్ఞాః కర్మాణి వా (యః) (నః) అస్మాకమ్ (ప్రచోదయాత్) ప్రేరయేత్.॥౨॥

అన్వయః :-హే మనుష్యాః! యో నో ధియః ప్రచోదయాత్ తస్య సవితుర్దేవస్య యద్వరేణ్యం భర్గో యథా వయం ధీమహి తథా తదర్యామపి దధేధ్వమ్.॥౨॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా పరమేశ్వరో జీవానశుభాచరణాన్నివర్త్య శుభాచరణే ప్రవర్తయతి తథా రాజాపి కుర్యాత్. యథా పరమేశ్వరే పితృభావం కుర్వన్తి తథా రాజన్యపి కుర్యు ర్యథా పరమేశ్వరో జీవేషు పుత్రభావమాచరతి తథా రాజాపి ప్రజాసు పుత్రభావమాచరేత్. యథా పరమేశ్వరః సర్వదోషక్లేశాఽన్యాయేభ్యో నివృత్తోఽస్తి తథైవ రాజాపి భవేత్.॥౨॥

పదార్థము :- ఓ మానవులారా! (యః) ఏ (నః) మాయొక్క (ధియః) బుద్ధులు లేక కర్మలను (ప్రచోదయాత్) ప్రేరణనిచ్చునో, అట్టి (సవితుః) సమస్త జగత్తును ఉత్పన్నమొనర్చిన, సకలైశ్వర్యముల మరియు (దేవస్య) సుఖములను ప్రసాదించు పరమేశ్వరుని, ఏ (వరేణ్యమ్) గ్రహణమొనర్చదగిన అత్యుత్తమ (భర్గః) దుఃఖములను నాశమొనర్చునట్టి యా శుద్ధస్వరూపమును మే మెట్లు (ధీమహి) ధారణ మొనర్చెదమో, అట్లే (తత్) ఆ పరమేశ్వరుని శుద్ధస్వరూపమును మీరును ధారణ మొనర్చుడు.॥౨॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా పరమేశ్వరుడు జీవులను అశుభాచరణములనుండి దూరముగ నుంచి శుభాచరణములందు ప్రవృత్తుల నొనర్చునో, అదేవిధముగ రాజుగూడ చేయవలయును. ప్రాణు లేవిధముగ పరమేశ్వరునియందు పితృభావము నుంచునో అనగా నాతనిని తండ్రిగా విశ్వసించునో, అటులనే రాజును కూడ నెంచవలయును. ఏ రీతిగా పరమేశ్వరుడు జీవులందు పుత్రభావమును ఆచరించునో అటులనే రాజయును ప్రజలను కన్నబిడ్డలుగా పాలించవలయును. ఏవిధముగా పరమేశ్వరుడు సకల దోషములు, క్లేశములు, అన్యాయములచే నివృత్తుడైయున్నాడో, రాజుగూడ అట్లే యుండవలెను. ॥౨॥

2. LEt us adore the supremacy of that divine God, the Creator of the universe, Self-illumined, and Sublime. We invoke Him to direct our understanding aright.

౧౬౩౯. విశ్వానీత్యస్య నారాయణ ఋషిః, సవితా దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౩౯ విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ యద్భద్రం తన్న ఆ సువ ॥౩॥

ప.వి:- విశ్వాని, దేవ, సవితః, దురితానీతి దుః+ఇతాని, పరా, సువ, యత్, భద్రమ్, తత్, నః, ఆ, సువ ॥౩॥

పదార్థః :-(విశ్వాని) సమగ్రాని (దేవ) దివ్యగుణకర్మస్వభావ (సవితః) ఉత్తమగుణకర్మస్వభావేషు ప్రేరక పరమేశ్వర (దురితాని) దుష్టాచరణాని దుఃఖాని వా (పరా) దూరార్థే (సువ) గమయ (యత్) (భద్రమ్) భజనీయం ధర్మ్యాచరణం సుఖం వా (తత్) (నః) (అస్మభ్యమ్) (ఆ) సమన్తాత్ (సువ) జనయ.॥౩॥

అన్వయః :-హే దేవ సవితస్త్వమస్మద్విశ్వాని దురితాని పరా సువ యద్భద్రం తన్న ఆ సువ.॥3॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథోపాసితో జగదీశ్వరస్స్వభక్తాన్ దుష్టాచారాన్నివర్త్య శ్రేష్ఠాచారే ప్రవర్తయతి తథా రాజాఽపి ప్రజా అధర్మాన్నివర్త్య ధర్మే ప్రవర్తయేత్ స్వయమపి తథా స్యాత్.॥3॥

పదార్థము :-(దేవ) ఉత్తమ గుణ కర్మ స్వభావములతో నుండి (సవితః) ఉత్తమ గుణకర్మ స్వభావములందు ప్రేరణనిచ్చు ఓ పరమేశ్వరా! నీవు మాయొక్క (విశ్వాని) సర్వ (దురితాని) దుష్టాచరణములను మరియు దుఃఖములను (పరా, సువ) దూరమొనర్చుము. మరియు (యత్) ఏవి(భద్రమ్) కల్యాణ ప్రదములు ధర్మాచరణములు మరియు సుఖములు గలవో (తత్) వానిని (నః) మాకొరకు (ఆ, సువ) ఉత్తమముగా నుత్పన్నమొనర్చుము.॥3॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాంకారము గలదు. ఏవిధముగ ఉపాసించబడిన పరమేశ్వరుడు తన భక్తులను దురాచారములనుండి దొలగించి శ్రేష్ఠాచారములందు ప్రవృత్తపరమనో, అదేవిధముగ రాజుగూడ ప్రజలను అధర్మమునుండి నివృత్తులుగ నొనర్చి ధర్మమునందు ప్రవృత్తులుగ నొనర్చవలెను. మరియు తాను కూడ నుండవలయును.॥3॥

3. O God full of noble attributes, actions and nature, send far away al vices and calamities, and grant us virtues!.

౧౬౪౦. విభక్తారమిత్యస్య మేధాతిథిర్ఋషిః, సవితా దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౪౦ విభక్తారగ్ంహవామహే వసోశ్చిత్రస్య రాధసః। సవితారం నృచక్షసమ్ ॥4॥

ప.వి:- విభక్తారమితి వి+భక్తారమ్, హవామహే, వసోః చిత్రస్య రాధసః, సవితారమ్, నృచక్షసమితి నృ+చక్షసమ్ ॥4॥

పదార్థః :-(విభక్తారమ్) విభాజయితారమ్ (హవామహే) ప్రశంసేమ (వసోః) సుఖానాం వాసహేతోః (చిత్రస్య) అద్భుతస్య (రాధసః) ధనస్య (సవితారం) జనయితారమ్ (నృచక్షసమ్) నృణాం ద్రష్టారమ్ పరమాత్మానమ్. ॥4॥

అన్వయః :-హే మనుష్యాః! యం వసోశ్చిత్రస్య రాధసో విభక్తారం సవితారం నృచక్షసం వయం హవామహే తం యూయమప్యాహ్వయత. ॥4॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే రాజన్! యథా పరమేశ్వరః స్వస్వకర్మానుకూలం సర్వజీవేభ్యః ఫలం దదాతి తథా భవానపి దదాతు. యథా జగదీశ్వరో యాదృశం యస్య కర్మ పాపం పుణ్యం యావచ్చాఽస్తి తావదేవ తాదృశం తస్మై దదాతి. తథా త్వమపి యస్య యావద్వస్తు యాదృశం కర్మ చ తావత్తాదృశం చ తస్మై దేహి. యథా పరమేశ్వరః పక్షపాతం విహాయ సర్వేషు జీవేషు వర్తతే తథా త్వమపి భవ.॥౪॥

పదార్థము :- ఓ మానవులారా!(వసోః) సుఖముల నివాసమునకు హేతువు (చిత్రస్య) ఆశ్చర్యస్వరూపుడు (రాధసః) ధనములను (విభక్తారమ్) విభాజనమొనర్చువాడు (సవితారమ్) సర్వోత్పాదకుడు (నృచక్షసమ్) సర్వమానవులందు అంతర్యామిస్వరూపమున నుండి సకలకర్మలను జూచువాడు నగు పరమాత్మను మే మెట్లు (హవామహే) ప్రశంసించుచున్నామో మీరును యట్లే చేయుడు. ॥౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ రాజా! ఏవిధముగ పరమేశ్వరుడు తమ తమ కర్మల ననుసరించి జీవులకు ఫలము నిచ్చుచుండునో, నీవును అట్లే ఇమ్ము. జగదీశ్వరుడెట్లు వారివారి పాపపుణ్యముల ననుసరించి ఫలములనిచ్చునట్లు నీవును యొనర్చుము. పరమేశ్వరుడెట్లు పక్షపాతరహితుడై సకల జీవులందును వర్తించుచుండునో నీవును అదేవిధముగా వర్తించుచుండుము. అధర్మము, అన్యాయములను సదా దూరమునందే యుంచి ధర్మన్యాయములను ఆచరించుము. ॥౪॥

4. We praise God, the Procurer of comforts, the Distributor of wondrous wealth, the Creator, and the Seer of men.

౩౦.౫. బ్రహ్మణ ఇత్యస్య నారాయణ ఋషిః, పరమేశ్వరో దేవతా, స్వరాడతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.

ఈశ్వరవద్రాజ్ఞాపి కర్తవ్యమిత్యాహ. ఈశ్వరునివలె రాజుకూడ చేయవలయు నను విషయము.

౩౦.౫ బ్రహ్మణే బ్రాహ్మణం క్షత్రాయ రాజన్యం మరుద్భ్యో వైశ్యం తపసే
శూద్రం తమసే తస్కరం నారకాయ వీరహణం పాప్మనే క్లీబమాక్ర యా
యాఽ అయోగూం కామాయ పుంశ్చలూమతిక్రుష్టాయ మాగధమ్ ॥౫॥

ప.వి:- బ్రహ్మణే, బ్రాహ్మణమ్, క్షత్రాయ, రాజన్యమ్, మరుద్భ్య ఇతి మరుత్+భ్యః, వైశ్యమ్, తపసే, శూద్రమ్, తమసే, తస్కరమ్, నారకాయ, వీరహణమ్, వీరహనమితి వీర+హనమ్,

పాప్మనే, క్లీబమ్, ఆక్రయాయా ఇత్యా+క్రయాయై, అయోగూమ్, కామాయ, పుంశ్చలూమ్, అతిక్రుష్టాయేత్యతి+క్రుష్టాయ, మాగధమ్.॥౨॥

పదార్థః :-(బ్రహ్మణే) వేదేశ్వరవిజ్ఞానప్రచారాయ (బ్రాహ్మణమ్) వేదేశ్వరవిదమ్ (క్షత్రాయ) రాజ్యాయ పాలనాయ వా (రాజన్యమ్) రాజపుత్రం (మరుద్భ్యః)పశ్వాదిభ్యః ప్రజాభ్యః (వైశ్యమ్) విక్షు ప్రజాసు భవమ్ (తపసే) సన్తాపజన్యాయ సేవనాయ (శూద్రమ్) ప్రీత్యా సేవకం శుద్ధికరమ్ (తమసే) అన్ధకారాయ ప్రవృత్తమ్ (తస్కరమ్) చోరమ్ (నారకాయ)నరకే దుఃఖబన్ధనే భవాయ కారాగారాయ (వీరహణమ్) యో వీరాన్ హన్తి తమ్ (పాప్మనే) పాపాచరణాయ పవృత్తం (క్లీబమ్) నపుంసకమ్ (ఆక్రయాయై) ఆక్రమన్తి ప్రాణినో యస్యాం తస్యై హింసాయై ప్రవర్తమానం (అయోగూం) అయసా శస్త్రవిశేషేణ సహ గన్తారమ్ (కామాయ) విషయసేవనాయ ప్రవృత్తాం (పుంశ్చలూమ్) పుంభిః సహ చలితచిత్తాం వ్యభిచారిణీమ్ (అతికుష్టాయ) అత్యన్తనిన్దనాయ ప్రవర్తకమ్ (మాగధమ్) నృశంసమ్. ॥౨॥

అన్వయః:- హే పరమేశ్వర రాజన్! వా త్వమత్ర బ్రహ్మణే బ్రాహ్మణం క్షత్రాయ రాజన్యం మరుద్భ్యో వైశ్యం తపసే శూద్రం సర్వతోజనయ దూరే గమయ తమసే తస్కరం నారకాయ వీరహణం పాప్మనే క్లీబమాక్రయాయా అయోగూం కామాయ పుంశ్చలూమతిక్రుష్టాయ మాగధఞ్చ దూరే గమయ. ॥౨॥

భావార్థః :-హే రాజన్! యథా జగదీశ్వరో జగతి పరోపకారాయ పదార్థాన్ జనయతి దోషాన్నివారయతి తథా త్వమిహ రాజ్యే సజ్జనానుత్కర్షయ దుష్టాన్ నిఃసారయ దణ్డయ తాడయ చ యతః శుభగుణానాం ప్రవృత్తిర్దుర్వ్యసనానాఞ్చ నివృత్తిః స్యాత్.॥౨॥

పదార్థము :- ఓ పరమేశ్వరా! లేక రాజా! నీ వీ జగత్తునందు (బ్రహ్మణే) వేదము మరియు ఈశ్వరజ్ఞాన ప్రచారముకొరకు (బ్రాహ్మణమ్) వేదము మరియు ఈశ్వరుని దెలిసికొనువారిని (క్షత్రాయ) రాజ్యరక్షణమునకై (రాజన్యమ్) రాజపుత్రులను (మరుద్భ్యః) పశువులు మున్నగు ప్రజలకొరకు (వైశ్యమ్) ప్రజలయందు ప్రసిద్ధుడైనవారిని (తపసే) దుఃఖము [సంతాపము]లచే నుత్పన్నమగువాని సేవలకొరకు (శూద్రమ్) ప్రేమతో సేవించు మరియు శుద్ధిపరచు శూద్రులను అన్ని దిశలనుండి ఉత్పన్నమొనర్పుము (తమసే) అంధకారమునందు ప్రవృత్తుడగు (తస్కరమ్) చోరుని (నారకాయ) దుఃఖబంధనములకై యున్న కారాగారమునకై (వీరహాణమ్) వీరులను హింసించునట్టి (పాప్మనే) పాపాచరణమున ప్రవృత్తుడై యున్న (క్లీబమ్) నపుంసకుని (ఆక్రయాయై) ప్రాణులు భయపడి పారిపోవునట్టి హింసనిమిత్తము ప్రవృత్తులైయున్న (అయోగూమ్) లోహపు ఆయుధ విశేషములతో దిరుగుచుండు వారిని (కామాయ) విషయాసక్తురాలై

దిరుగుదానిని (పుంశ్చలూమ్) చంచలచిత్తురాలై పురుషులతో గూడ దిరుగు వ్యభిచార స్త్రీని మరియు (అతిక్రుష్టాయ) అధికముగా నిందల నొనర్పుటకై దిరుగుచుండు (మాగధమ్) భటులను దూరమొనర్పుము.॥౫॥

భావార్థము :- ఓ రాజా! ఏవిధముగా జగదీశ్వరుడు ప్రపంచమునందు పరోపకారముకొరకు పదార్థముల నుత్పన్నమొనర్చి దోషములను నివృత్తమొనర్చునో అదేవిధముగ నీవు రాజ్యమునందు సజ్జనుల నుత్పన్నమొనర్చుచు దుష్టులను వేరుపరచి బాగుగా దండించుము. ఇందువల్ల శుభగుణముల ప్రవృత్తి, దుర్వ్యసనముల నివృత్తి జరుగుచుండును. ॥౫॥

5. O God create a Brahmana, who knows the veda and God, for progpagating the knowledge of God and the veda; a Kshatriya prince for the safety of kingdom; a vaisha for rearing the cattle; a Shudra for hard labour and service. Cast side the thief, who steals in darkness; the destoryer of heroes, who passes his days in jail, the eunuch mentally disposed to licentiousness, the dacoit bent on looting and harming people; the harlot full of lust; and the bard disposed to abuse!.

౧౬౪౨.నృత్తాయేత్యస్య నారాయణ ఋషిః, పరమేశ్వరో దేవతా, నిచృదష్టిశ్ఛన్దః, మధ్యమః స్వరః.

పునా రాజపురుషైః కిం కర్తవ్యమిత్యాహ. మరల రాజపురుషు లేమి చేయవలయును?

౧౬౪౨ నృత్తాయ సూతం గీతాయ శైలూషం ధర్మాయ సభాచరం
నరిష్ఠాయై భీమలం నర్మాయ రేభꣳహసాయ కారిమానన్దాయ స్త్రీషఖం
ప్రమదే కుమారీపుత్రం మేధాయై రథకారం ధైర్యాయ తక్షాణమ్॥౬॥

ప.వి:- నృత్తాయ, సూతమ్, గీతాయ, శైలూషమ్, ధర్మాయ, సభాచరమితి సభా+చరమ్, నరిష్ఠాయై, భీమలమ్, నర్మాయ, రేభమ్, హసాయ, కారిమ్, ఆనన్దాయేత్యానన్దాయ, స్త్రీషఖమ్, స్త్రీసఖమితి స్త్రీ+సఖమ్, ప్రమద ఇతి ప్ర+మదే, కుమారీపుత్రమితి కుమారీ+పుత్రమ్, మేధాయై, రథకారమితి రథ+కారమ్, ధైర్యాయ, తక్షాణమ్.॥౬॥

పదార్థః :-(నృత్తాయ) నృత్యాయ (సూతమ్) క్షత్రియాద్ బ్రాహ్మణ్యాం జాతమ్ (గీతాయ) గానాయ (శైలూషమ్) గాయనమ్ (ధర్మాయ) ధర్మరక్షణాయ (సభాచరమ్) యః సభాయాం చరతి తమ్ (నరిష్ఠాయై) అతిశయితా దుష్టా నరాః సన్తి యస్యాం తస్యై

ప్రవృత్తం (భీమలం) యో భీమాన్ భయంకరాన్ లాత్యాదదాతి తమ్ (నర్మాయ) కోమలత్వాయ (రేభమ్) స్తోతారమ్. రేభ ఇతి స్తోతృనామ...నిఘం.3.౧౬ (హసాయ) హసనాయ ప్రవృత్తమ్ (కారిమ్) ఉపహాసకర్తారమ్ (ఆనన్దాయ) (స్త్రీషఖమ్) స్త్రియా మిత్రం పతిమ్ (ప్రమదే) ప్రమాదాయ ప్రవృత్తమ్ (కుమారీపుత్రమ్) వివాహాత్పూర్వం వ్యభిచారేణోత్పన్నమ్ (మేధాయై) ప్రజ్ఞాయై (రథకారమ్) విమానాదిరచకం శిల్పినమ్ (ధైర్యాయ) (తక్షాణం) తనూకర్తారమ్.॥ ౬॥

అన్వయః :- హే జగదీశ్వర రాజన్ వా త్వం నృత్తాయ సూతం గీతాయ శైలూషం ధర్మాయ సభాచరం నర్మాయ రేభమానన్దాయ స్త్రీషఖం మేధాయై రథకారం ధైర్యాయ తక్షాణమాసువ నరిష్ఠాయై భీమలం హసాయకారిం ప్రమదే కుమారీపుత్రం పరాసువ. ॥ ౬॥

భావార్థః :- రాజపురుషైః పరమేశ్వరోపదేశేన రాజాజ్ఞయా చ సర్వే శ్రేష్ఠా ధార్మికా జనా ఉత్సాహనీయా హాస్యభయప్రదా నివారణీయా అనేకాః సభాః నిర్మాయ సర్వా వ్యవస్థాః శిల్పవిద్యోన్నతిశ్చ కార్యా.॥ ౬॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! లేదా రాజా! నీవు (నృత్తాయ) నృత్యమొనర్చుటకై (సూతమ్) క్షత్రియునిచే బ్రాహ్మణవనిత కుత్పన్నమైన సూతుని (గీతాయ) గానమొనర్చుటకొరకు (శైలూషమ్) పాడునట్టి నటుని (ధర్మాయ) ధర్మరక్షణమునకు (సభాచరమ్) సభయందు పరామర్శించు సభాపతిని (నర్మాయ) కోమలత్వము కొరకు (రేభమ్) స్తుతియొనర్చువారిని (ఆనందాయ) ఆనందము ననుభవించుటకు (స్త్రీషఖమ్) స్త్రీ తో మిత్రత్వము నుంచు పతిని (మేధాయై) బుద్ధికొరకు (రథకారమ్) విమానాదులను నిర్మించు శిల్పులను (ధైర్యాయ) ధైర్యముకొరకు (తక్షాణమ్) సున్నితముగు పనిని జేయు వడ్రంగి నుత్పన్నపరచుము (నరిష్టాయై) అతి దుష్టనరుల గోష్ఠికొరకు ఉద్యుతుడైన (భీమలమ్) భయంకర విషయములను గ్రహించువారిని (హసాయ) నవ్వుటకొరకు ప్రవృత్తుడైన (కారిమ్) ఎగతాళి యొనర్చువారిని, మరియు (ప్రమదే) ప్రమాదముకొరకు ప్రవృత్తుడగు (కుమారీ పుత్రమ్) వివాహమునకు పూర్వమే వ్యభిచారముద్వారా ఉత్పన్నమైన వానిని దూరమున నుంచుము.॥ ౬॥

భావార్థము :- రాజపురుషులు పరమేశ్వరుని యుపదేశము మరియు రాజాజ్ఞచే సర్వశ్రేష్ఠ ధర్మాత్ములకు ఉత్సాహముగలిగించుచు, ఇచ్ఛకములు, ఎగతాళి, భయము మున్నగునవి గలుగజేయువారిని, వివాహాత్పూర్వమే కన్యకు జారునిద్వారా జన్మించిన వారిని అనేక సభలయందు చర్చించి దూరముగ నుంచవలెను. మరియు సర్వవ్యవస్థలు, శిల్పవిద్యల నున్నతమొనర్చవలయును. ॥ ౬॥

6. O God, create for dance a bard; for song public dancer; for duty one who administers justice; for sweetness a panegyrist; for pleasure a wife-lover husband; for dexterity a car-builder; for firmness a carpenter.

Cast aside, a debauchee who indulges in conversation with the dissolute; a ridiculs fond of derioson; an aillegitimate virgin's son addicted to carelessness.

౧౬౪౩. తపస ఇత్యస్య నారాయణ ఋషిః, విద్వాంసో దేవతాః, నిచృదష్టి శ్ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౪౩ తపసే కౌలాలం మాయాయై కర్మారగ్ం రూపాయ మణికారగ్ం శుభే వపగ్ం శరవ్యాయా౨ ఇషుకారగ్ం హేత్యై ధనుష్కారం కర్మణే జ్యాకారం దిష్టాయ రజ్జుసర్జం మృత్యవే మృగయుమన్తకాయ శ్వనినమ్ ॥౭॥

ప.వి:- తపసే, కౌలాలమ్, మాయాయై, కర్మారమ్, రూపాయ, మణికారమితి మణి+కారమ్, శుభే, వపమ్, శరవ్యాయై, ఇషుకారమితీషు+కారమ్, హేత్యై, ధనుష్కారమ్, ధనుఃకారమితి ధనుః+కారమ్, కర్మణే, జ్యాకారమితి జ్యా +కారమ్, దిష్టాయ, రజ్జు సర్జమితి రజ్జు+ సర్జమ్, మృత్యవే, మృగయుమితి మృగ+యుమ్, అన్తకాయ, శ్వనినమితి శ్వ+నినమ్. ॥౭॥

పదార్థః :-(తపసే) తపనాయ (కౌలాలమ్) కులాలపుత్రమ్ (మాయాయై) ప్రజ్ఞావృద్ధయే. మాయేతి ప్రజ్ఞానా. నిఘం. ౩.౯. (కర్మారమ్) యః కర్మాణ్యలంకరోతి తమ్ (రూపాయ) సురూపనిర్మాపకాయ (మణికారమ్) యో మణీన్ కరోతి తమ్ (శుభే) శుభాచరణాయ (వపమ్) యో వపతి క్షేత్రాణి కృషీవల ఇవ విద్యాదిశుభాన్ గుణాగ్ంస్తమ్ (శరవ్యాయై) శరాణాం నిర్మాణాయ (ఇషుకారమ్) య ఇషూన్ బాణాన్ కరోతి తమ్ (హేత్యై) వజ్రాదిశస్త్రనిర్మాణాయ (ధనుష్కారమ్) యో ధనురాదీని కరోతి తమ్ (కర్మణే) క్రియాసిద్ధయే (జ్యాకారమ్) యో జ్యాం ప్రత్యఞ్చాం కరోతి తమ్ (దిష్టాయ) దిశత్యతిసృజతి యేన తస్మై (రజ్జుసర్జమ్) యో రజ్జూః సృజతి తమ్ (మృత్యవే) మృత్యుకరణాయ ప్రవృత్తమ్ (మృగయుమ్) య ఆత్మనో మృగాన్ హన్తుమిచ్ఛతి తం వ్యాధమ్ (అన్తకాయ) యో అన్తం కరోతి తస్మై హితకరమ్ (శ్వనినమ్) బహుశ్వపాలమ్. ॥౭॥

అన్వయః:-హే జగదీశ్వర నరేశ! వా త్వం తపసే కౌలాలం మాయాయై కర్మారం రూపాయ మణికారం శుభే వపం శరవ్యాయై ఇషుకారం హేత్యై ధనుష్కారం కర్మణే జ్యాకారం దిష్టాయ రజ్జుసర్జమాసువ. మృత్యవే మృగయుమన్తకాయ శ్వనినం పరాసువ. ॥౭॥

భావార్థః :- రాజపురుషైర్యథా పరమేశ్వరేణ సృష్టౌ రచనావిశేషా దర్శితాస్తథా శిల్పవిద్యయా సృష్టిదృష్టాన్తేన చ రచనావిశేషాఃకర్తవ్యాః. హింసకాః శ్వపాలినశ్చాండాలాదయో దూరే నివాసనీయాః.॥౭॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! లేదా రాజా! నీవు (తపసే) మట్టిపాత్రలను కాల్చుతాపమును సహించుటకు (కౌలాలమ్) కుమ్మరివానిపుత్రుని (మాయాయై) బుద్ధినివృద్ధిపరచుటకై (కర్మారమ్) శోభావంతమగు ఉత్తమకార్యము లొనర్చుటకొరకు (రూపాయ) సుందర స్వరూపముచేయువానికొరకు (మణికారమ్) మణిని చేయువానిని (శుభే) శుభాచరణముకొరకు (వపమ్)కృషీవలుడు పొలమునందు వలె విద్యమొదలగు శుభగుణములను విత్తువానిని (శరవ్యాయై) బాణములను సిద్ధపరచుటకు (ఇషుకారమ్) బాణములు జేయువానిని (హేత్యై) వజ్రము మున్నగు ఆయుధములను నిర్మించుటకొరకు (ధనుష్కారమ్) ధనుష్యాదులనునిర్మించువానిని (కర్మణే) క్రియాసిద్ధికొరకు (జ్యాకారమ్) ప్రత్యంచము [వింటినారిని, అల్లెత్రాడు]లను సిద్ధపరచువానిని (దిష్టాయ) మరియు ఇంకా ఇతరములను సిద్ధపరచుటకొరకు (రజ్జుసర్జమ్) త్రాళ్లనుత్పన్నమొనర్చువాని నుత్పన్నమొనర్చుడు (మృత్యవే) హత్యలొనర్చు (మృగయుమ్) కిరాతకుని (అన్తకాయ) అంతమొనర్చు [చంపు] వారికి హితమొనర్చునట్టి (శ్వనినమ్) అనేక శునకములను పెంచువానిని దూరమునందు నివసింపజేయుము. ॥౭॥

భావార్థము :- ఏ విధముగా పరమేశ్వరుడు రచనా విశేషములను తన సృష్టియందు జూపుచున్నాడో అదేవిధముగ శిల్పవిద్యచే మరియు సృష్టి దృష్టాంతముచే విశేషరచనలను రాజపురుషులు చేసి చూపవలయును. హింసకులను మరియు కుక్కలను పోషించు చండాలురను గ్రామమునకు దూరమునందు నివసింపజేయవలయును.॥౭॥

7. O God, create for penance a potter's son; for sharpening intellect an artfificer; for beauty a jeweller; for welfare a sower; for arrows a maker of shafts; for destructive weapons a bowyer; for victory a bowstring maker; for control a ropemaker. Cast aside a hunter bent on murder; and a dog-rearer the helper of the murderer!.

౧౬౪౪.నదీభ్య ఇత్యస్య నారాయణ ఋషిః, విద్వాంసో దేవతాః, కృతిశ్ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౪౪ నదీభ్యః పౌఞ్జిష్ఠమృక్షీకాభ్యో నైషాదం పురుషవ్యాఘ్రాయ

దుర్మదం గన్ధర్వాప్సరోభ్యో వ్రాత్యం ప్రయుగ్భ్యఽఉన్మత్తᳪ

సర్పదేవజనేభ్యోఽప్రతిపదమయ్యేభ్యః కితవమీర్యతాయాఽ

అకితవం పిశాచేభ్యో విదలకారీం యాతుధానేభ్యః కణ్టకీకారీమ్॥౮॥

ప. వి:- నదీభ్యః, పౌఞ్జిష్ఠమ్, ఋక్షీకాభ్యః, నైషాదమ్, నైసాదమితి నై+సాదమ్, పురుష వ్యాఘ్రాయేతి పురుష+వ్యాఘ్రాయ, దుర్మదమితి దుః+మదమ్, గన్ధర్వాప్సరోభ్య ఇతి గన్ధర్వాప్సరః+భ్యః, వ్రాత్యమ్, ప్రయుగ్భ్య ఇతి ప్రయుక్+భ్యః, ఉన్మత్త మిత్యుత్ +మత్తమ్, సర్వదేవజనేభ్య ఇతి సర్వ+దేవజనేభ్యః, అప్రతిపద మిత్యప్రతి + పదమ్, అయేభ్యః,కితవమ్, ఈర్యతాయై, అకితవమ్, పిశాచేభ్యః, విదలకారీమితి విదల+కారీమ్, యాతుధానేభ్య ఇతి యాతు+ధానేభ్యః, కంటకీకారీమితి, కణ్టకీ+కారీమ్.॥౮॥

పదార్థః :-(నదీభ్యః) సరిద్వినాశాయ ప్రవృత్తం (పౌఞ్జిష్ఠమ్) పుక్కసం (ఋక్షీకాభ్యః) యా ఋషా గతీః కుర్వన్తి తాభ్యః ప్రవృత్తం (నైషాదం) నిషాదస్య పుత్రం (పురుషవ్యాఘ్రాయ) వ్యాఘ్రఇవ పురుషస్తస్మై హితం (దుర్మదమ్)దుర్గతో దుష్టో మదోఽభిమానం యస్య తం (గన్ధర్వాప్సరోభ్యః) గన్ధర్వాశ్చాప్సరసశ్చ తాభ్యః ప్రవృత్తం (వ్రాత్యం) అసంస్కృతం (ప్రయుగ్భ్యః) యే ప్రయుఞ్జతే తేభ్యః ప్రవృత్తం (ఉన్మత్తం) ఉన్మాదరోగిణం (సర్వదేవజనేభ్యః) సర్వాశ్చ దేవజనాశ్చ తేభ్యో హితం (అప్రతిపదమ్) అనిశ్చితబుద్ధిం (అయేభ్యః) య అయ్యన్తే ప్రాప్యన్తే పదార్థాస్తేభ్యః ప్రవృత్తం (కితవమ్) ద్యూతకారిణం (ఈర్యతాయై) కమ్పనాయ ప్రవృత్తం (అకితవం) అద్యూతకారిణం (పిశాచేభ్యః) పిశితానష్టాఽఽశా యేషాం తే పిశాచాః, అథవా పిశితమమయమీభూతం సరక్తం వా మాంసమాచామన్తి భక్షయన్తీతి పిశాచాః. ఉభయథా పృషోదరాదిత్వాత్సిద్ధిః. (విదలకారీమ్) యా విగతాన్ దలాన్ కరోతి తామ్ (యాతుధానేభ్యః) యాన్తి యేషు తే యాతవో మార్గాస్తేభ్యో ధనం యేషాన్తేభ్యః ప్రవృత్తమ్ (కణ్టకీకారీమ్) యా కంటకీం కరోతి తామ్.॥౮॥

అన్వయః :- హే జగదీశ్వర నృప వా త్వం నదీభ్యః పౌఞ్జిష్ఠమృక్షీకాభ్యో నైషాదం పురుషవ్యాఘ్రాయ దుర్మదం గన్ధర్వాప్సరోభ్యో వ్రాత్యం ప్రయుగ్భ్య ఉన్మత్తం సర్వదేవజనేభ్యోఽప్రతిపదమయేభ్యః కిత వమీర్యతాయా అకితవం పిశాచేభ్యో విదలకారీం యాతుధానేభ్యః కణ్టకీకారీం పరాసువ.॥౮॥

భావార్థః :-హే రాజన్! యథా పరమేశ్వరో దుష్టేభ్యో మహాత్మనో దూరే వాసయతి దుష్టాః పరమేశ్వరాదద్దూరే వసన్తి తథా త్వం దుష్టేభ్యో దూరే వస దుష్టాంశ్చ స్వతో దూరే వాసయ సుశిక్షయా సాధూన్ సమ్పాదయ వా.॥౮॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! లేదా రాజా! నీవు (నదీభ్యః) నదులను పాడుచేయుటకు ఉద్యుక్తులైన (పౌఞ్జిష్ఠమ్) అధములను (ఋక్షీకాభ్యః) నడచునట్టిస్త్రీలకొరకు ప్రవృత్తుడగు (నైషాదమ్) నిషాదపుత్రుని (పురుషవ్యాఘ్రాయ) వ్యాఘ్రమువలె హింసకునకు హితమొనర్చు (దుర్మదమ్) దుష్టాభిమానిని (గంధర్వాప్సరోభ్యః) గాననృత్యములొనర్చు స్త్రీలకొరకు ప్రవర్తించు (వ్రాత్యమ్) సంస్కారహీనుడగు మనుష్యుని (ప్రయుగ్భ్యః) ప్రయోగమొనర్చువారికొరకు ప్రవర్తించు (ఉన్మత్తమ్) ఉన్మాదరోగముగలవానిని (సర్పదేవజనేభ్యః) సర్పము మరియు మూర్ఖులకు హితకారియగు (అప్రతిపదమ్) సంశయాత్ముని (అయేభ్యః) ప్రాప్తించుకొనదగు పదార్థములకు ప్రవృత్తుడగు (కితవమ్) జూదరిని (ఈర్యతాయై) కంపనముకొరకై ప్రవృత్తుడైయున్న (అకితవమ్) జూదమాడనివారిని (పిశాచేభ్యః) దుష్టాచారము లొనర్చుటచే ఆశలు నష్టపరచు కొన్నవారిని లేక రక్తముతో నున్న పచ్చిమాంసమును దినుటకు ప్రవృత్తురాలైయున్న (విదలకారీమ్) వేరువేరు ముక్కలుగాజేయు స్త్రీని మరియు (యాతు ధానేభ్యః) మార్గములనుండి ధనము వచ్చుదానికై ప్రవృత్తురాలగు (కణ్టకీకారీమ్) ముండ్లను నాటుదానిని వేరుగా దూరముంచుము.॥౮॥

భావార్థము :- ఓ రాజా! ఏవిధముగ పరమేశ్వరుడు దుష్టులనుండి మహాత్ములను దూరముగ నుంచునో, దుష్టులు పరమేశ్వరునికి దూరమున నుందురో అదేవిధముగా నీవు దుష్టులనుండి దూరముగ నుండుము. నీ నుండి దుష్టులను దూరమందుంచుము. చక్కని శిక్షణనిచ్చి శ్రేష్ఠులుగ నొనర్చుము.॥౮॥

8. O God, cast aside the vile man who pollutes rivers; Nishada's son, hankering after libidionous women; a degrded arrogant man, friend of a person harmful like a tiger; an uneducated person attached to low dancing and singing women; the demented, given to the application of magical rites; an untrustworhty person who befriends the serpents and the fools; a gambler who acquires wealth by unlawful means; a non-gambler who creates unnecessary excitement; a woman who creates split amongst the Pishachas, the thorny woman who favours the freebooters!.

౧౬౪౫.సన్ధయ ఇత్యస్య నారాయణ ఋషిః, విద్వాన్ దేవతా, భురిగత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః, స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౪౫ సన్ధయే జారం గేహాయోపపతిమార్త్యై పరివిత్తం నిర్‌ృత్యై పరివివిదానమరాద్ధ్యా ఏదిధిషుః పతిం నిష్కృత్యై పేశస్కారీꣳ సంజ్ఞానాయ స్మరకారీం ప్రకామోద్యాయోపసదం వర్ణాయానురుధం బలాయోపదామ్॥౯॥

ప. వి:- సన్ధయ ఇతి సమ్+ధయే, జారమ్, గేహాయ, ఉపపతిమిత్యుప + పతిమ్, ఆర్త్యాఽఽ ఇత్యా+ఋత్యై, పరివిత్తమితి పరి+విత్తమ్, నిరృత్యా ఇతి నిః+ఋత్యై, పరివివిదానమితి పరి+వివిదానమ్, అరాధ్యై, ఏదిధిషుఃపతిమిత్యేదిధిషుః +పతిమ్, నిష్కృత్యై, నిఃకృత్యా ఇతి నిః + కృత్యై, పేశస్కారీమ్, పేశః కారీమితి పేశః+కారీమ్, సంజ్ఞానాయేతి సమ్+జ్ఞానాయ, స్మరకారీమితి స్మర+కారీమ్, ప్రకామోద్యాయేతి ప్రకామ + ఉద్యాయ, ఉపసదమిత్యుప+సదమ్ వర్ణాయ, అనురుధమిత్యను+రుధమ్, బలాయ, ఉపదామిత్యుప + దామ్.॥౯॥

పదార్థః :- (సన్ధయే) పరస్త్రీసమాగమనాయ ప్రవర్తమానమ్ (జారమ్) వ్యభిచారిణమ్ (గేహాయ) గృహపత్నీసఙ్గమాయ ప్రవృత్తమ్ (ఉపపతిమ్) యః పత్యుః సమీపే వర్తతే తమ్ (ఆర్త్యై) కామపీడాయై ప్రవృత్తమ్ (పరివిత్తమ్) కృతవివాహే కనిష్ఠే బన్ధావ వివాహితం జ్యేష్ఠమ్ (నిరృత్యై) పృథివ్యై ప్రవృత్తమ్. నిరృతిరితి పృథివీనా ...నిఘం. ౧.౧ (పరివివిదానమ్) అప్రాప్తదాయే జ్యేష్ఠే ప్రాప్తదాయం కనిష్ఠమ్ (అరాధ్యై) అవిద్యమాన సంసిద్ధయే ప్రవృత్తమ్ (ఏదిధిషుః పతిమ్) అకృతివివాహాయాం జ్యేష్ఠాయాం పుత్ర్యామూఢాకనిష్ఠా తస్యాః పతిమ్. (నిష్కృత్యై) ప్రాయశ్చిత్తాయ ప్రవర్తమానమ్ (పేశస్కారీమ్) రూపకర్త్రీమ్ (సఞ్జ్ఞానాయ) సమ్యక్ జ్ఞానమ్ కామప్రబోధనం తస్మై ప్రవృత్తామ్ (స్మరకారీమ్) యా స్మరం కామం కరోతి తాం దూతికామ్ (ప్రకామోద్యాయ) యః ప్రకృష్టైః కామైరుద్యత స్తస్మై (ఉపసదమ్) యః సమీపే సీదతి తమ్ (వర్ణాయ) స్వీకరణాయ ప్రవృత్తమ్ (అనురుధమ్) యోఽనురుణద్ధి తమ్ (బలమ్) బలవృద్ధయే (ఉపదామ్) ఉప సమీపే దీయతే తామ్.॥౯॥

అన్వయః :-హే జగదీశ్వర సభేశ రాజన్! వా త్వం సన్ధయే జారం గేహాయోపపతిమార్త్యై పరివిత్తం నిరృత్యై పరివివిదానమరాధ్యై ఏదిధిషుః పతి నిష్కృత్యై పేశస్కారీం సఞ్జ్ఞానాయ స్మరకారీం ప్రకామోద్యాయోప సదం, వర్ణాయానురుధం బలయోపదాం పరాసువ.॥౯॥

భావార్థః :- హే రాజన్! యథా పరమేశ్వరో జారాదీన్ దుష్టాన్ దణ్డయతి తథా త్వమేతాన్ దణ్డయ. యథేశ్వరః పాపత్యాగినోఽనుగృహ్ణాతి తథా త్వం ధార్మికాననుగృహాణ.॥౯॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! లేదా సభాపతివగు రాజా! నీవు (సన్దయే) పరస్త్రీగమనమునకై ప్రవృత్తుడగు (జారమ్) వ్యభిచారిని (గేహాయ) గృహపత్ని సంగమమునకై ప్రవృత్తుడగు (ఉపపతిమ్) భర్తగలిగియున్న నామెతో వ్యభిచరించువానిని (ఆర్త్యై) కామపీడితుడై ప్రవర్తించు (పరివిత్తమ్) తమ్ముని వివాహమై వివాహముకాని జ్యేష్ఠుని (నిఋృత్యై) పృథివికొరకు [భూమికొరకు] ప్రవృత్తుడగు వానిని (పరివివిదానమ్) జ్యేష్ఠుడు తన భాగమును పొందుటకు పూర్వమే,. భాగముపంచుకొనిన చిన్నతమ్ముని (ఆరాధ్యై) లేని పదార్థములను సాధించుటకై ప్రవర్తించువానిని (ఏదిధిషుపతిమ్) జ్యేష్ఠపుత్రికకు వివాహముగాకుండనే వివాహితురాలగు చిన్నకుమార్తె పతిని (నిష్కృత్యై) ప్రాయశ్చిత్తముకొరకు ప్రవృత్తురాలగు (పేశస్కారీమ్) విశేషరూపమున శృంగారించుకొను వ్యభిచారిణిని (సమ్ జ్ఞానాయ) ఉత్తమకామధేవును మేల్కొలుపుటకు ప్రవృత్తురాలగు (స్మరకారీమ్) కామదేవుని చైతన్యపరచి కూర్చున్నట్టి [కుంటెన] దూతికను (ప్రకామోద్యాయ) ఉత్కృష్టకార్యములచే ఉద్యుతుడైన వానికై (ఉపసదమ్) కూడియుండు వానిని (వర్ణాయ) స్వీకరించుటకు ప్రవృత్తుడైన (అనురుధమ్) వెనుకనుండి నిలుపుచేయు [ఆటంకపరచు] వానిని (బలాయ) బలమును వృద్ధిపరచుటకై (ఉపదామ్) కానుకలను [లంచములను] తొలగించి వేయుము.।౯॥

భావార్థము :- ఓ రాజా! పరమేశ్వరుడెట్లు జారులు మున్నగు దుష్టజనులను దండించునో అట్లే నీవును వారిని దండించుము. ఏవిధముగ జగదీశ్వరుడు పాపకర్మలను త్యజించువారిపై కృపను చూపునో అట్లే ధార్మికులపై అనుగ్రహము నుంచుము.।౯॥

9. O God, cast aside a lover, who cohabits with anothers, wife; a paramour having illicit connection with a domesitc woman; an unmarried elder brother suffering from the pangs of passion; younger brother who has married before his elder to inherit his father's property; the husband of a younger sister whose elder sister has not been married, for ulterior motives of greed; a licentions dorned woman who pretends for penance; a lustful go between woman bent on arousing passions; a by-sitter for garrulity, an obstinate man who insists upon acceptance; and him who offers presents in the shape of bribe, to gain strength.

౧౬౪౬.ఉత్సాదేభ్య ఇత్యస్య నారాయణ ఋషిః, విద్వాన్ దేవాతా, భురిగత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః. స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౪౬ ఉత్సాదేభ్యః కుబ్జం ప్రముదే వామనం ద్వార్భ్యః స్రామగ్ంస్వప్నాయాన్ధ

మధర్మాయ బధిరం పవిత్రాయ భిషజం ప్రజ్ఞానాయ నక్షత్రదర్శమా శిక్షా

యై ప్రశ్నినముపశిక్షాయా౨ అభిప్రశ్నినం మర్యాదాయై ప్రశ్నవివాకమ్॥౧౦॥

ప.వి:- ఉత్సాదేభ్య ఇత్యుత్+సాదేభ్యః కుబ్జమ్ ప్రముద ఇతి ప్ర+ముదే,వామనమ్, ద్వార్భ్య ఇతి ద్వాః+ భ్యః, స్రామమ్, స్వప్నాయ, అన్ధమ్, అధర్మాయ, బధిరమ్, పవిత్రాయ, భిషజమ్, ప్రజ్ఞానాయేతి ప్ర+జ్ఞానాయ, నక్షత్రదర్శమితి నక్షత్ర+దర్శమ్, ఆశిక్షాయా ఇత్యా+ శిక్షాయై, ప్రశ్నినమ్, ఉపశిక్షాయా ఇత్యుప+ శిక్షాయై అభిప్రశ్నినమిత్యభి+ప్రశ్నినమ్, మర్యాదాయై, ప్రశ్నవివాకమితి ప్రశ్న+వివాకమ్.॥౧౦॥

